RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 19 Issue No. 8(3) Monthly August 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



శంకరంబాడి సుందరాచారి



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 19 - Issue 8 (3) - August 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

Dr. PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.

ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Associate Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
HOD, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Narayanapuram.

15. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
Govt. Arts College, Rajahmundry.

16. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Potti Sriramulu University, Bommuru.

17. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

18. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

19. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

20. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

21. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

22. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGALADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

శంకరంబాడి సుందరాచారి

మా తెలుగు తల్లికి మల్లెపూదండా
మా కన్న తల్లికి మంగళారతులూ
కడుపులో బంగారు కనుచూపులో కరుణా
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి ॥ మా తెలుగు ॥

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతం రచయిత శంకరంబాడి సుందరాచారి. వీరు తెలుగు తల్లి కొలువైవున్న తెలుగునాట ప్రముఖమైన నదీనదాలను, సంస్కృతి, సాహిత్యాలను, చరిత్ర సుప్రసిద్ధ వ్యక్తులను సుందరాచారి తెలుగుతల్లి గేయంలో స్మరించారు.

సుందరాచారి 1914 సంవత్సరం ఆగష్టు 10వ తేదీన తిరుపతిలో జన్మించారు. స్వగ్రామంలోనే విద్యాభ్యాసం పూర్తి చేసి, మదనపల్లిలో బీసెంట్ థియోసాఫికల్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. సుందరాచారికి చిన్నతనం నుండే స్వతంత్ర భావాలు కలిగి ఉండేవాడు. భుక్తికోసం ఎన్నో ఉద్యోగాలు చేశారు. హోటల్ సర్వర్‌గా, అక్షరదోషాలు దిద్దే ప్రూఫ్‌రీడర్‌గా, అధ్యాపకుడిగా, పాఠశాల పర్యవేక్షకుడిగా ఎన్నో వైవిధ్య భరితమైన పనులు చేశారు.

పద్య కవిత్వంలో సుందరాచారి ప్రీతికరమైన కవితా ప్రక్రియ. వీరికి తేటగీతి అంటే ఎంతో ఇష్టమైన ఛందస్సు తేటగీతిలో ఎన్నో పద్యాలు రచించారు. సుందరాచారి 1942 సంవత్సరంలో 'మా తెలుగు తల్లి' గీతాన్ని దీనబంధు సినిమా కోసం రచించారు. కానీ ఆ చిత్ర నిర్మాతకు యుగళగీతంగా వాడడానికి నచ్చకపోవడంతో సినిమాలో చేర్చలేదు. టంగుటూరి సూర్యకుమారి అభేరిరాగంలో మధురంగా పాడిన మా తెలుగు తల్లికి గేయం గ్రామ్‌ఫోన్ రికార్డులో హెచ్.యం.వి సంస్థ ద్వారా విడుదల చేయగా విశేష ప్రజాదరణ లభించింది. "మా తెలుగు తల్లికి" గేయాన్ని కూడా తేటగీతిలోనే రాశారు. ఈ పద్య గేయం ఆయన రచనల్లో మణిపూస వంటిది. రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని రమ్యంగా వర్ణించిన ఈ గేయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రగీతంగా గుర్తించి గౌరవించింది. వీరి రచనల్లో బలిదానం, సుందర రామాయణం, సుందర భారతం, శ్రీనివాస శతకం, ఏకలవ్యుడు, కెరటాలు మొదలగు వీరి కొన్ని సినిమాలకు పాటలు రాశారు. మహాత్మగాంధీ, బిల్హణీయం, దీనబంధు మొదలైనవి. వీరి రచనలకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రసన్నకవి బిరుదుతో సత్కరించింది. భావకవి, అహంభావ కవి అనే బిరుదులు కూడా ఉన్నాయి. తాను ప్రేమించి పెళ్ళి చేసుకున్న భార్య మరణించడంతో సుందరాచారి మనోవేదనకు గురై జీవిత చరమాంకంలో విషాద జీవితాన్ని గడిపారు. తాగుడుకు బానిసై 1977 ఏప్రియల్ 8వ తేదీన తన స్వగ్రామంలోనే స్వర్గస్తులైనారు.

- సంపాదకవర్గం

Contents (విషయ సూచిక)

1.	జాషువా ''క్రీస్తు చరిత్ర'' - ధర్మబోధ	- డా॥. నందమూరి లక్ష్మీపార్వతి	6
2.	కందుకూరి అజ్ఞానమ్మ - గురజాడ వెంకమ్మ	- ఆచార్య అయ్యగారి సీతా రత్నం	10
3.	సురేష్ 'టైటానిక్' కథ : కార్మిక హక్కులు	- డా॥. వెంకట రామయ్య గంపా	14
4.	సమకాలీన తెలంగాణ కథానిక - స్థానికత	- డా॥. వి. గోపాల్	18
5.	'మహీధర' - 'నూరేళ్ళ క్రితం' నవల - చారిత్రక కోణం - పరిశీలన	- డా॥. డి. జ్యోతి	22
6.	''భారతదేశ చారిత్రక శిల్పాలు - ఒక అవలోకనం''	- డా॥. డి. సహదేవుడు & - డా॥. యం. రమేష్	26
7.	తెలుగులో బ్లాగులు - వాటి ప్రాముఖ్యత	- సుధామల్ల ప్రవంతి	29
8.	ఆదెళ్ళ శివకుమార్ నవలలు - వస్తు వైవిధ్యం	- ఆర్. విజయకుమారి	34
9.	ఆధునిక సాహిత్యం జీవన చిత్రణ విద్యార్థులపై ప్రభావం	- వి. అనిత	38
10.	తెలుగు ప్రజల జీవితాలలో భాగమైన జానపద కళా రూపాలు	- లక్ష్మీ కుమారి వాయిలపల్లి	42
11.	తెలంగాణ సాహిత్యాన్ని జాగృతం చేసిన కవులు	- జి. కృష్ణవేణి	49
12.	అమ్మకు ఆదివారం లేదా? కథలో - స్త్రీ జీవన చిత్రణ	- కె. నాగరాజు	55
13.	కాళోజీ కవిత్వం - రాజకీయాలు	- గంధసిరి రాజేష్	58
14.	తెలంగాణ కథా ప్రక్రియలో కులవృత్తుల జీవన చిత్రణ	- గడ్డిమీద మల్లేశం	62
15.	తెలుగు భాష ఆధునీకరణలో నేడు జరుగుతున్న ప్రయత్నాలు	- జి.చైతన్య	68
16.	పోతన భాగవతం - సామాజిక వ్యవస్థ	- ఆలకుంట్ల యాదయ్య	76
17.	తెలుగు కథా సాహిత్యం - మాతమ్మ వ్యవస్థ	- డా॥. యస్. ప్రవంతి	80
18.	"Karnan" – Film Review	- B. Arthi & - Dr. Y. Srinivasa Rao	86
19.	Culture and Psychology : A Perspective on Perspectival Discourse	- Sivannarayana Bandela	91
20.	The Impact of Covid-19 Pandemic on Academic Research : Responses of Students from Indian Universities	- Deepak Kumar Swain & - Dr. Sony Kunjappan	95
21.	The Political Press in the Telugu Language in Madras Presidency during Colonial Period ; 1919-1947	- Dr. Seelam Srinivasa Rao	103

22. Yerukula : An Endangered Language and It's Revitalization Measures	- M.S.Bhatath Kumar & - MCKesava Murty	111
23. An exploratory study on constraints faced by young consumers of Khadi in the Panipat district	- Monika Rohilla & - Dr. Anamika Gautam	119
24. Aesthetic Sustainable Wooden art of Bonupalli Village : a Survey and Study	- Mr. Muppidi Rambabu & - Dr. Musugu Srinivasa Rao	127
25. Ethnicity and identity crisis among the tribes of Northeast India: Critiquing the role of language and genealogy	- NgamtinlunTouthang	138
26. Cholanadu Madakovil Architectural - A Study	- P. Praveen Kumar & - Dr. V. Vivekanandam	150
27. Alangudi Guru Bhagavan Temple A Study	- S. Chandra Mohan & - Dr. V. Vivekanandam	155
28. Analysis of Trade and Operational Efficiency of Ports in India	- U. Ilayarasan & - Dr. K. Jayaraman	163
29. Inculcating cultural values through mentor (-ship) in Louise Erdrich Tracks	- Vinoth. M	175

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జాషువా "క్రీస్తు చరిత్ర" - ధర్మబోధ

- డా॥. నందమూరి లక్ష్మీపార్వతి, తెలుగు అకాడమీ చైర్మన్.

జాషువా బాల్యంలో క్రైస్తవాన్ని పుచ్చుకొన్నా ఏనాడూ ఆ మత పద్ధతుల్ని ఆచరించిన జాడలేదు.

కానీ మిత్రుల కోరిక మేరకు కొత్త నిబంధనను కావ్యరూపంగా మలిచాడు. క్రీస్తు జీవితానికి, మహిమలకు, ప్రబోధాలకు సంబంధించిన అనేక విషయాలు ఇందులో వర్ణించబడ్డాయి.

'క్రీస్తు చరిత్ర' రచనా నేపథ్యాన్ని గూర్చి జాషువా "మనవి" అనే శీర్షికలో ఇలా రచించాడు. "క్రీస్తు చరిత్ర కావ్యంగా వ్రాయాలన్న నా చిరకాల వాంఛితం తీరింది. మరే గ్రంథాలను అందులో బైబిల్‌ను ఛందోబద్ధం చేయడం కత్తిమీద సాము వంటిది. "నిరంకుశాః కవయః" అన్న ఆర్యోక్తి ఇక్కడ సరిపోదు. తీగమీద నడక ప్రత్యక్షర ప్రాధాన్యాన్ని పాటించే క్రైస్తమిత్రులు, కథకు తప్ప కవనానికట్టే చోటీయరు".

క్రీస్తు చరిత్రలోని సన్నివేశాలన్నీ క్రమ పరిణామాలతో సత్యమైనవిగా ఉన్నాయి. సృష్టి, క్రీస్తు జననం, జ్ఞానుల రాక మొదలైన సన్నివేశాలన్నీ క్రమపరిణామం కలిగి మూలం అనుసరించి ఉన్నాయి.

ఇందులో ఏమాత్రం కవి కల్పనలుగాని, అక్రమ పద్ధతిగాని లేవు. బైబిల్‌లోని యదార్థ సంఘటనలను తు.చ. తప్పక కొత్త నిబంధనను అనుసరించి ఛందోబద్ధం గావించారు. బైబిల్ సంప్రదాయాభిజ్ఞతను తెలుపుతున్న జాషువా 'క్రీస్తు చరిత్ర'లో క్రీస్తు ధర్మబోధను పరిశీలించడం ఈ వ్యాసం యొక్క ఉద్దేశ్యం.

జాషువా అభివర్ణించిన క్రీస్తు ధర్మబోధనలను పరిశీలిద్దాం :

'యుగ యుగ వయో విశిష్టం
బగణిత మహిమాభిరామ, మఖిలాఘ మహా
నిగళ చ్ఛేద కుఠారము
జగదుద్ధారకము, క్రీస్తు చరితంబు జుడీ!'

- క్రీస్తు చరిత్ర ప్రాశస్త్యం

అని క్రీస్తు చరిత్ర ప్రాశస్త్యం వర్ణింపబడింది. 'జగదుద్ధారకము' అనడం ద్వారా లోక కళ్యాణం కొరకైనా సదుపదేశాలను ధర్మశాస్త్రాను బద్ధంగా కలిగి ఉన్నదని భావం.

అజ్ఞాశ్చాశ్రద్ద... సంశయాత్మనః అనే భగవద్గీత శ్లోకం ప్రకారం ఆత్మజ్ఞానం లేనివాడు గురువాక్యంలోనూ, శాస్త్రంలోనూ, నమ్మకం లేని వాడును, సంశయ చిత్తుడును నశించును. సంశయాత్మునకు ఈ లోకంగాని, పరలోకంగాని, సుఖంగాని లేవని 'గీత' బోధిస్తుంది. శాస్త్రంలో నమ్మకం కలిగి ఉండాలి. అందుకే గీతలో కృష్ణుడు-

'యదాయదాహి ధర్మస్య
గ్లానిర్భవతి భారత!

"అర్జునా! ఎప్పుడెప్పుడు ధర్మమునకు హాని, అధర్మానికి వృద్ధి కలుగుతుందో అప్పుడప్పుడు నా మాయచేత పుట్టుచుండును" అని తన అవతార విశేషాన్ని చెప్పాడు."

"ధర్మ సంస్థాపనార్థాయ
సంభవామి యుగేయుగే"

అనే వాక్కును అనుసరించి భగదవతారాలు కలుగుచున్నాయి.

ధర్మాన్ని స్థాపించి, లోకం ఉద్ధరించడం కోసం దేవ దూతయై క్రీస్తు ప్రభువు జన్మించాడు. సర్వమతాల ముఖ్యోద్దేశం ధర్మ సంరక్షణమే.

"ఇతరులెవరు సాధించలేని మహాప్రభావాన్ని మానవ

జీవితాలపై సాధించి మానవానీకంలో పునరుజ్జీవం ప్రసాదించి, శాంతి ప్రదమగు మార్గం కల్పించి ఆ ఆదర్శ మూర్తిని ప్రపంచానికి ప్రసాదించిన మహాభాగ్యం క్రైస్తవ మతానికే దక్కింది" అని సుప్రసిద్ధ చరిత్రకారుడైన 'లెకీ' వక్కాణించాడు.

క్రీస్తు అవతారంలో దైవ సంకల్పం ఆవిష్కరించింది. ఏసుప్రభువు జ్ఞానం పరసంబంధమైంది. ధర్మశాస్త్రమంత. నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించుము" అనే ఒక్కమాటలో సంపూర్ణమై ఉంది. ఏసుప్రభువు ధర్మ శాస్త్రానికి బద్ధుడనడానికి ఈ క్రింది వాక్యాలు నిదర్శనాలు. "ధర్మశాస్త్రం నైనను, ప్రవక్తల వచనాలనైనను కొట్టివేయ వచ్చితినని తలంచవద్దు. నెరవేర్చడానికి గాని కొట్టివేయ డానికి నేను రాలేదు. ఆకాశం, భూమి గతించిపోయినా ధర్మశాస్త్రమంత నెరవేరేవరకు దానినుండి ఒక పొల్లయి నను, సున్నాయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" అని ప్రభువు పలుకులనే జాషువా తన పద్యంలో ఇలా ఛందోబద్ధంగా చెప్పాడు -

క్షితి మండలంబు గగనము
గతించినన్ బొల్లుగాని గడకొక నున్నేన్
గతియింపవు నా పల్కుల్
బ్రతుకున్ ఘన లేఖనాళి పండెడు వరకున్.

- 176వ పద్యం

పొల్లు, సున్నలు తెలుగు భాషకు చెందినవి. సాధా రణంగా తు.చ తప్పకుండా అనడం మన సంప్రదాయం.

ధర్మశాస్త్రం రాబోతున్న మేలుల ఛాయగలదేగాని, ఆ వస్తువులో నిజరూపం లేదు. ఒక్కడే ధర్మశాస్త్రాన్ని నియ మించి, న్యాయం విధించేవాడు. ఆయనే రక్షించడానికి, నశించడానికి శక్తిమంతుడై యున్నాడు. దీనిని బట్టి ఏసుప్రభువు దొంగలతో ఈ విధంగా పలికాడు...

"నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని. మంచి కాపరి గొఱ్ఱెల కోసం తన ప్రాణం పెట్టును" అని పరిశుద్ధ బైబిల్ గ్రంథం, యోహాను సువార్తలో చెప్పబడింది. రక్షణ గురించి ధర్మం ఇందులో ఇమిడి ఉంది. భూతదయ కూడా ఇందులో వ్యక్తమగుతుంది.

క్రీస్తు ప్రకృతి యెడల ఒక విలక్షణ భావాన్ని వెల్లడిం చాడు. ఆయన మానవ జాలిలోని సామాన్య భావాలను తీసుకొని వానిని సూత్రాలలోనో, ఆఖ్యాయి కలలోనో వ్యక్త పరచేవాడు. ఈ సూత్రాలను పశ్చాత్తాపంతో అంగీకరించే వారికి సంపూర్ణ జీవనాన్ని లభింపగలదని క్రీస్తు వాగ్దానం చేశాడు.

విత్తనాలు, వాటిని చల్లువాడు, తండ్రి - కొడుకులు, గొఱ్ఱెలు, వాటి కాపరిని గురించి లేదా ఒక యజమాని లేదా ఒక తోటమాలి ఇత్యాదులను గురించి ఆయన కథలను చెప్పేవాడు.

"విత్తువాడు పోయి విత్తనంబులు చల్లె;
రాచబాటకొన్ని రాలినేల
కొన్ని ముండ్లపొదల గురుసార లేరుభూమి
కొన్ని బడియె వానగురిసెనంత"

- 213వ పద్యం

"విత్తువాడు" అనే ఘట్టంలో జాషువా సత్య సువార్త లను గురించి రాస్తూ, ఒకచోట మొలకెత్తును, ఒకచోట కొంతవరకు పెరిగి నశించును, ఒకచోట పండి ఫలించు నని వివరించాడు.

వివాహాలను గురించికాని, విందులను గురించికాని, అప్పు పుచ్చుకొనుట గురించి కాని వెలుతురు, దీపాలను గురించి కాని మాట్లాడేవాడు. కలువలు, పిచ్చుకలు, నాణెములు నక్కలు. ఆయన కథల్లో దృష్టాంతాలుగా ఉండేవి.

క్రీస్తువి రెండు గొప్ప ఆదేశాలు - సర్వవ్యాప్తమైన ఈశ్వర ప్రేమను, ఆపదలో ఉన్న తోటి మానవుని యెడల సహానుభూతిని, యోగ్యమైన ఆత్మప్రేమను విధిస్తున్నవి. నీతిశాస్త్రంపై ఆధారపడ్డాయని చెప్పదగిన నీతిసూత్రాలను ఏవిధమైన వానిని ఆయన ప్రతిపాదించలేదు. కానీ, ఈశ్వర శక్తిని తెలుసుకోవడానికి అవసరమైన అంతర్దృష్టిని

ఆయన బోధించెను. 'నీతికోసం ఆకలిదప్పులు కలవారు ధన్యులు. వారు తృప్తి పరచబడుదురు' అన్న ఏసు వాక్యం నీతి గొప్పతనాన్ని చాటుతుంది.

నీతి నిమిత్తం హింసింపబడువారు ధన్యులు. పరలోక రాజ్యం వారిది' అని చెప్పడం ద్వారా నీతిని పాటించడం కోసం ఎటువంటి త్యాగమైన చేయవలెనని తెలుస్తుంది. నరహత్య చేయవద్దు. నరహత్య చేసేవాడు విమర్శకు లోనగును. అనే వాక్యం నరహత్య దుష్ఫలితాన్ని బోధిస్తుంది. అంతేకాదు మానవ ధర్మాన్ని కూడా బోధిస్తుంది. 'దేహానికి దీపం కన్నే కనుక నీ కన్ను తేటగా ఉన్నచో నీ దేహమంత వెలుగుమయమై ఉండును. నీ కన్ను చెడినదైతే నీ దేహమంత చీకటిమయమై ఉండును' ఈ వాక్యాలు నిర్మల దృష్టి, పరిశుభ్రం అవశ్యకాలని బోధిస్తుంది.

'ప్రేమించువారి మరలం
బ్రేమించిన ఫలము లేదు ద్వేషించు నరుల్
బ్రేమింపుడపుడు మోక్ష
స్వామి సమక్షమున గొప్ప ఫలము లభించున్'

- 161వ పద్యము

అని జాషువా ప్రేమ తత్త్వాన్ని వర్ణించారు. ప్రేమించిన వానిని ప్రేమించడం సామాన్య విషయం. గొప్ప పనికాదు. ద్వేషించిన వానిని ప్రేమించడంలో ఘనత కలదు. ఈ ధర్మబోధ విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని చాటుతుంది. క్రీస్తు ప్రభువునకు గల ప్రత్యేకతలలో ఇది ముఖ్యాంశం. దీనివల్లనే యేసు సర్వజనవందితుడు కాగలిగాడు. సుమతి శతక కారుడు కూడా ఈ విషయాన్నే ప్రస్తావించాడు. ఉపకారికి నుపకారము - పద్య భావము అదే. ప్రేమయే భగవంతుడు అని గాంధి చెప్పాడు. ఆయన దృష్టిలో అహింస ఆత్మధర్మం. 'ఒక చెంపపై కొట్టినచో, మరొక చెంప చూపడమే' సహనం, ప్రేమ అనబడుచున్నవి. ఈ సిద్ధాంతాలనే క్రీస్తు ప్రతిపాదించాడు.

చివరి రాత్రి - తుది బోధ అనే ఘట్టంలో -

'ప్రేమించుకొనుండొండరు
ప్రేమించితి మిమ్మునట్లు ప్రేమించుటయే
క్షేమంబగు నా తండ్రిన్
బ్రేమించిన వాడు నన్ను ప్రేమించు నిలన్'

- 400వ పద్యం

ఈ ప్రేమ సిద్ధాంతమే క్రీస్తు ప్రభువును సర్వోత్కృష్టునిగా చేసింది.

'సేవాధర్మమే యుక్తమోత్తమ మగున్' అని క్రీస్తు సేవాధర్మం ప్రాశస్త్యాన్ని వర్ణించాడు. 'మానవ సేవయే మాధవ సేవ' అనే సూక్తిని అనుసరించి లోకానికి తన సేవాధర్మాన్ని బోధించి, ఆచరించిన ఆదర్శజీవి. ఏ రూపంలోనైనా భగవంతుని సేవించడం ప్రధానమని భగవద్గీత చెప్తుంది. అర్జునుడు ''కొందరైనను నిన్ను సేవించడం లేదా'' అని శ్రీకృష్ణున్ని అడిగినప్పుడు, శ్రీకృష్ణుడు 'చతుర్విధాభజంతే...' అని శ్రీకృష్ణుడు వివరించాడు. కాబట్టి అన్ని మతాలలో భగవంతుని సేవించడం ప్రధానమని బోధిస్తుంది.

'విలపింపవలదునాకై
విలపింపుడు మరుకన్నబిడ్డలకై, రా'

- 466వ పద్యం

గల... అంటూ తనను గురించి దుఃఖపడవద్దని ధర్మాన్ని ఉపదేశించాడు.

'ఇన్నరులేమి యొనర్చుచు
నున్నారో యెరుగరనుచు...'

- 468వ పద్యం

సిలువ వేసే ఘట్టంలో దేవుని ప్రార్థించిన విధము క్రీస్తును ఏకైక ప్రభువుగా, లోకరక్షకునిగా, ఉత్తమ సహనశీలిగా తీర్చిదిద్దింది.

కోపపడిన వానిపై కోపిగించరాదు. ఒకడు తన్ను నిందించిన వానికి క్షేమంగానే పలుకవలయును అని మనుధర్మ శాస్త్రం చెబుతుంది. బైబిల్ కూడా ఈ ధర్మాన్నే ప్రతిపాదించింది.

పర్వతం మీద ప్రసంగంలో ధర్మబోధనలలో ముఖ్యమైనది.

"నీకంట దూలముండగ
వాకీనకుము నలుసు...

- 174వ పద్యము

ఇది అసూయ పనికిరాదని తెలుపు బోధనం. 'నీ కంటితో ఉన్న దూలాన్ని ఎంచక, నీ సహోదరుని కంటిలో ఉన్న నలుసును చూడడం ఏల? మొదట నీ కంటిలో ఉన్న దూలాన్ని తీసికొనుము. అప్పుడు నీ సహోదరుని కంటిలో ఉన్న నలుసును తీసి వేయడానికి నీకు తేటగా కనబడును' అని పై పద్య సారాంశం.

ఇతరుల తప్పుల నెన్నువారు తమ తప్పును పాటించరని భావం. దీనిని సుమతి శతక కారుడు కూడా విమర్శించాడు. ప్రజాకవి వేమన కూడా ఇతరుల దోషాల నెంచుట తగదని హితమును బోధించాడు. బైబిల్ కానీ మరి యే ఇతర మత గ్రంథాలు కానీ ఈ పరదోష నిరూపణను, అసూయను తీవ్రంగా ఖండించాయి.

ఒట్టు బెట్టుకొనకు మూర్వితోడని సృష్టి
విభున కడియ పాదపీఠమగు...

- 159వ పద్యము

"భూమితోడని అనవద్దు. అది ఆయన పాదపీఠము. యెరుషలేముతోడన వద్దు. అది మహారాజు పట్టణము. ఆకాశం తోడనవద్దు. అది దేవుని సింహాసనం" అని అప్రమాణం గురించి విమర్శనం చేసి, సత్ప్రమాణాలను ప్రభువుకు చెల్లించవలెనని క్రీస్తు బోధించాడు.

మానవుడు నైతికంగాను, ఆత్మీయంగాను నడుచు కొను పద్ధతులను తెలుపు దేవుని శాసనమే బైబిలు.

మనం ధర్మశాస్త్ర అనుసరించడం వల్ల రక్షింపబడమని, కొత్త నిబంధనలో పలు తావుల ఋజువులు కలవు. కొత్త నిబంధన వల్ల మనకు అనుగ్రహింపబడిన దేవుని కృపవలననే మనం రక్షింపబడాలి.

'గెత్సమనెవనము'లో మద్యంతో కూడిన పాత్రను క్రీస్తు తోచిపుచ్చినాడు. కాని తాగవలసిన ఘడియలు ఆసన్నము కాగా ఊహించవలసినవిగాని సమస్త సంకలనమైన ఆ పాత్రను మనకొరకు తాగి, పాపియైనాడు. పాపం మాయను ఆవరించినపుడు దైవసాన్నిధ్యాన్ని కోల్పో యాడు. పాపి చేతిని పట్టుకున్న రక్షకుని చేతిని దేవుడు విడిచిపెట్టడు. సిలువలోని మహావేదన ఇదియే...

అయినది సమాప్తమని, య
వ్యయుడు జగద్రక్షకుండు ప్రభువో తండ్రీ!

- 490వ పద్యము

ఆపదలలో, చివరి క్షణంలో ప్రార్థన ముఖ్యమని తాను పరమాత్మను ప్రార్థించి, తన ఆత్మను ఆయనకు అప్పగించి మహత్తర త్యాగ దీక్షను వెల్లడి చేశాడు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కందుకూరి అజ్ఞానమ్మ – గురజాడ వెంకమ్మ

– ఆచార్య అయ్యగారి సీతా రత్నం, బోర్డ్ అఫ్ స్టడీస్ చైర్మన్, తెలుగుశాఖ, ఆంధ్ర విశ్వకళా పరిషత్, విశాఖపట్నం.

"సహన శక్తిని చేర్చి ప్రహసనం బులు గూర్చి
పుడమిలో గల మరక కడిగి వేసెడి ఎరుక
గలిగి పొల్చినవాడు తెలుగు తీర్చిన వాడు
తెలివి మెచ్చినవాడు వెలుగు తెచ్చిన వాడు"

- మధునాపంతుల

కందుకూరి వీరేశలింగం గురజాడ అప్పారావు ఆధునిక సాహితీ వేగుచుక్కలు. ఇద్దరు సంఘ సంస్కరణ ప్రధానలక్ష్యంగా రచనలు చేశారు. అయితే కందుకూరి వారు సంస్కర్త హృదయ. గురజాడ వారు కేవలం సాహితీ సృజన ద్వారానే ఒక సార్వజనీన ఆలోచన స్రవంతి అందించారు. కందుకూరి వీరేశలింగం ప్రయోగ వాది. అందుకే స్వయంగా సామాజిక రుగ్మతలు

పోవడానికి ఎంతగానో ప్రయత్నించాడు. రాత్రి సృజన. పగలు సంస్కరణ..సాహిత్యాన్ని సంఘసంస్కరణకై ఆయుధంగా వాడుకున్నారు. సాహిత్యం ద్వారా శిధిలమై పోతున్న మానవ సంబంధాల్ని కాపాడడానికి అహర్నిశలు కృషి చేశారు. ముఖ్యంగా ప్రహసనాల ద్వారా ప్రజలలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నించారు. ప్రహసనం అంటే దశ రూపకాల్లో ఒకటి. జనసామాన్యంలో అన్నింటినీ నాటకం గానే పేర్కొంటున్నారు. కన్యాశుల్కం, బ్రాహ్మ వివాహం రెండూ ప్రదర్శన కొరకు రాయబడిన నాటకాలు. బ్రహ్మ వివాహం చిన్న నాటకం. అనేక సార్లు ప్రదర్శించ బడింది కూడా. రెండింటిలో కథావస్తువు కూడా ఒకటే.. బాల్య వివాహం వృద్ధ వివాహం వేశ్యా వృత్తి.. మొదలగు సాంఘిక దురాచారాల పట్ల విముఖత పెంచేవి. బ్రాహ్మ వివాహంలో రెండేండ్లు వెళ్ళిన పిల్ల చిన్నమ్మకి బాల్య వివాహం చేస్తారు. కన్యాశుల్కం లో ఎనిమిదేళ్ల సుబ్బు కి బాల్య వివాహ ప్రయత్నంచేశారు. సుబ్బు తల్లి వెంకమ్మ, చిన్నమ్మ తల్లి అజ్ఞానమ్మ. అజ్ఞానమ్మ కందుకూరి వారు సృష్టి ంచిన పాత్ర. వెంకమ్మ గురజాడ వారి సృష్టి.

అజ్ఞానమ్మ, వెంకమ్మ పాత్రలని తులనాత్మకంగా పరిశిలిస్తే ఇద్దరి రచనలలో భిన్నత్వాన్ని ఏకత్వాన్ని, గుర్తించగలము. నిజానికి అజ్ఞానమ్మ పాత్ర సృజన కన్నా ఫోటోగ్రఫీ అనడం మిన్న. స్త్రీలలో అజ్ఞానం ఉంది కాబట్టే స్త్రీ విద్యను ప్రోత్సహించాలని నిరంతరం కృషి చేశాడు కందుకూరి. కె.వి.రమణారెడ్డి గారు "ఆచారాలు, విశ్వాసాలు, పద్ధతులు, విలువలు వీటన్నిటిలోనూ ఆధునికమని చెప్పదగిన నిర్దిష్టమైన ధొరణలు ఆయన చేతుల మీదుగానే తెలుగు వారి జీవితంలోకి ప్రవేశించాయి." అని చెప్పారు.

బ్రాహ్మ వివాహానికి నాడు పెద్దయ్య గారి పెళ్లి పుస్తకం అనేవారుట. వినోదాన్ని, వివేచనని ప్రజలకి అందించింది. కందుకూరి వీరేశలింగం ప్రయోగ వాది కావడంతో రచనల్ని పదేపదే చూసి మెరుగుపరచడం శిల్పిలా చెక్కడం జరగలేదు. గురజాడ కేవలం సాహితీ స్రష్ట అవ్వడం మళ్ళీ మళ్ళీ చదివి మెరుగులు దిద్దారు. కందుకూరి బ్రహ్మ వివాహం 1880లోనే ప్రదర్శించబడింది గురజాడ కన్యా శుల్కం 1892లో ప్రదర్శించారు. ఒక దశాబ్దంలో పరిస్థితులు కొంత మారే ఉంటాయి. గురజాడ కన్యాశుల్కం తాను తర్వాత చదివే నని చెప్పారు గానీ బ్రహ్మ వివాహమే మూలంగా కనిపిస్తుంది. బ్రాహ్మణ వివాహంలో కన్యాశుల్కంలో వస్తువు ఒకటే అయినా పాత్రలు పెంచి నగిషీలు చెక్కి పూర్తి వ్యవహారికంలో కన్యాశుల్కాన్ని సార్వజనీన గంగా అందించారు. గురజాడ కేవలం తాత్కాలిక సంస్కరణ కోరుకోకుండా నూతన ఆలోచనా స్రవంతిని అందించారు.

బాల్య వివాహం, బ్రాహ్మణులలోనే మొదట ఉండేది. తర్వాత తర్వాత ఇతరులు కూడా బాల్య వివాహాలు జరపడం గుర్తించారు. కందుకూరి బ్రాహ్మ వివాహం రాసి

ప్రదర్శించి ప్రచారంలోకి తీసుకు వచ్చాక బాల్య వివాహం ఒక తీవ్ర సమస్యగానే సమాజం గుర్తించింది. 1884లో బొంబాయి నివాసులైన బెహరాజు మలబారీ అనే పార్సీ మతస్థుడు infant marriage in India and enforce widow hood. అనే చిన్న పరిశోధన ని అభిప్రాయ సేకరణ నిమిత్తం పంపితే దానికి స్పందించిన కందుకూరి వివేకవర్ధనిలో వ్యాసం రాసారు. ఇష్టాయిష్టాలుకి తావు లేకుండా జరగడం, వైధవ్యం వృద్ధ వివాహాలు దుఃఖానికి మూలమే కాకుండా ఆర్థిక హాని, ఆరోగ్య హాని అని స్పష్టం చేశారు. అందువల్లనే బాల్య వివాహాలు, దాని వల్ల వచ్చే అనర్థాలు, బ్రూణ హత్యలు అన్నింటినీ ప్రజలకు తెలిసేటట్లుగా వినోదాత్మకంగా అందించారు. ముఖ్యంగా స్త్రీల అజ్ఞానం కూడా ఉంది. కందుకూరి వీరేశలింగం పాత్ర పేరు అజ్ఞానమ్మ అని పెట్టి స్త్రీలలో ఉన్న అజ్ఞానం వలన వచ్చే పరిణామాలు తెలిపి వారిలో అజ్ఞానం పోవాలనే ఆవేదనని పఠితకు తెలిసేటట్లు గా రచించారు.

ఒక్క మాటలో చెప్పాలంటే కందుకూరి వీరేశలింగం అజ్ఞానమ్మ పాత్ర ద్వారా స్త్రీలు ఎలా ఉండకూడదో చెప్తే వెంకమ్మ ద్వారా గురజాడ అప్పారావు తల్లి పాత్రలో స్త్రీ ఎలా ఉండాలో తెలియ చెప్పారు.

స్త్రీల కష్టానికి కారణమైన దురాచారాలను స్త్రీలే నిరశసించాలని వెంకమ్మ పాత్రల ద్వారా తెలియజేశారు.

ఇంటికే పరిమితమై పిత్రుస్వామిక వ్యవస్థలో భర్తమాట విని, ధనానికి ఆశపడి కూతురు జీవితం నాశనం చేసి సామాజిక రుగ్మతలకి కారణభూతం అవుతున్నారో తెలుస్తుంది. 60 ఏళ్ల వాడికి కూతురిని ఇవ్వడానికి ముందు అంగీకరించకపోయినా వాళ్ళు ఇచ్చిన కన్యాశుల్కంతో బంగారం చేస్తానంటే ఆశపడి బాల్య వివాహానికి అంగీకరించింది. కానీ భర్త బంగారం నగలు చేయించడు .వ్యాపారంలో పెట్టి దివాలా తీసి మళ్లీ కూతురు మావ గారి మీదే ఆధారపడాలి అనుకుంటాడు. ఈ ప్రహసనంలో మానవ సంబంధాలు ఎంత మొరటుగా మారాయో అద్భుతంగా చిత్రీకరించారు కందుకూరి.

అసలు అజ్ఞానమ్మ పాత్ర పరిచయమే ఆమె విసుగు, బద్ధకం, తెలియజేస్తాయి. భర్త మాట వినాలని లేక పోయినా ఈ వ్యవస్థ నియమం వలన వింటుంది మాత్రమే. అతని పట్ల ప్రేమ వలన కాదు. రహస్యం చెబుతా వీధి తలుపు వేసి రమ్మంటే భర్త, ముందే చెప్పచ్చుగా ఖాళీగా ఉన్నానని ఏదో పని చెప్పడం కాకపోతే.. అంటూ తప్పదుగా.. అని వెళ్తుంది.

మూడేళ్ల బిడ్డకి పెళ్లి చేయడం ఏమిటంటే పెద్దాళ్ళ మయపోయామని ఏడ్చి సంబంధం చూడమంటుంది. నాలుగో పెళ్లి వాడ్ని 60 ఏళ్ళ వాణ్ని భర్త పెళ్ళికొడుకు గా చూస్తే వద్దని 40 ఏళ్ల తన మేనల్లుడికి ఇమ్మంటుంది.

ఒక ఏకాంతం చెబుతాను ఇలా రా అని.. భాగ్య వంతుడు. దీనికి ఒప్పుకుంటివా, నీకు అగువులు తగవులు బాగా జరుగుతాయి. బియ్యపు రాలేవి కనుక నీకు 5 రోజులు చీరలో మాడలూ దొరుకుతవి. వారు మనకు 800 ఇస్తామంటున్నారు నేను వెయ్యి రూపాయలు తక్కువ వల్ల పడదు అంటున్నా అందులో 400 రూపాయలతో నీకు నగలు కొన్ని పెడతాను. పడు పోవడానికి పట్టి మంచం చేయిస్తా. పెళ్ళికొడుకు బహు ముసలివాడు మహా బ్రతికితే పదేళ్ళు బ్రతుకుతాడు 12 ఏళ్ళు బ్రతుకుతాడు. అంతకన్నా బ్రతకడు. ముసలి ప్రాణం గుటుక్కుమంటుంది అతగాడి ఆస్తంతా మనదే.

ఆ మాటలతో డబ్బు మీద ఆశ తో నగలు వస్తాయని సంతోషంతో ఆయన చేస్తానంటూ ఉండడం నేను ముద్దు అంటూ ఉండడం బొత్తిగా బాగా ఉండదు పెనిమిటి ఆజ్ఞ మీరినానని వట్టి రవ్వ నాకెందుకు. వేగిరం ఆయనకి ఇష్టం వచ్చినవారికి పిల్లనిచ్చి వివాహం చేయమనండి. ఆయనకు ఏది సమాధానము నాకు అదే సమాధానం అంటుంది అజ్ఞానమ్మ.

గురజాడ కన్యాశుల్కంలో పెళ్లికి వచ్చి భర్త అగ్ని హోత్రావధానులు చిన్న కూతురు సుబ్బి నిలుబ్ధావధానులు 1800 కన్యాశుల్కం ఇస్తాడంటే భార్య వెంకమ్మ పెళ్ళికొడుకు ఎన్నేళ్లు అంటుంది. అంతేకాదు 60 ఏళ్ళు

అని తెలియగానే ''నాతో చెప్పకుండానే'' అని నిలదీస్తే ''ఆడ ముండలుతోనా ఆలోచన?''అని తీసిపారేసిన నా కూడా ఏదో లాగా ఆ పెళ్లి జరగకుండా ఆపాలని అనుకుంటుంది. అన్న కరటక శాస్త్రితో ''అన్నయ్య ఈ సంబంధం చేస్తే నేను నుయ్యో గొయ్యో చూసుకుంటా. పెద్దదాన్ని రొమ్ము మీద కుంపట్ల గా భరిస్తూనే ఉన్నాం ఆయనకు ఎంత ఈడొచ్చిన కష్టం సుఖం వొళ్ళు నాటక ఈ దౌర్భాగ్యం సంబంధం కల్పించు కొచ్చారు. నీ బతికి బాగుపడాలంటే ఈ పెళ్లి తప్పించు..'' అని కరటకశాస్త్రి ఎలా తప్పిస్తాడో కూడా తెలుసుకుంటుంది. బాల్య వివాహాల వలన, కన్యాశుల్కం వలన తన కూతురు జీవితం నాశనం కాకూడదని ధిక్కార స్వరం వినిపిస్తుంది. అజ్ఞానమ్మ లో మొరటు దనం వెంకమ్మలో కనిపించదు.

తర్వాత అజ్ఞానమ్మ ''అన్నయ్యా, చిన్న దానికి ఏమి ఆభరణాలు ఉంచుతారు..'' అని అడగడంలో ఆభరణాల మీద ఆశ, కూతురికి ఆభరణాలు చాలనుకునే అమాయ కత్వం కనపడుతుంది. పుల్లయ్యి తాంబూలం ఇమ్మంటే ఆకులు వక్కలు లేవని సైగ చేస్తుంది. అది పట్టించుకోడు భర్త. దాంతో ''తాంబూలంట... ఆకులు వక్కలు లేవు. ఆడదాన్ని నేను ఎక్కడి నుంచి తేగలను నా ప్రాణం విసిగి పోతుంది..'' అని విసుగు ఆత్మన్యూనత చూపిస్తుంది.

అజ్ఞానమ్మ ఒక అలక్ష్య జీవి. పెళ్లివారు వస్తూ ఉంటే మంచం మీద కునుకు తీస్తుంది. వచ్చి లేపి హారతి తెమ్మంటే హారతి పట్టడానికి పళ్ళెం ఎక్కడ ఉన్నదో.. తెలీదు అంటుంది. పెళ్లి కొడుక్కి వేడి నీళ్లు అంటే పని మనిషికి చెప్పాను అంటుంది. ''నేను ఎన్ని పనులు చేయను. అన్నింటికీ నేనొక్కదాన్నే కొట్టుకోవాలి.'' అని విసుక్కుంటుంది.

ఆరో అంకంల్లో నిద్రలేపి ఏడుస్తున్నకూతురు చిన్న మ్మాయి ''వీధిలో బాజాలు వాయిస్తున్నారు చూతాం ఊరుకో'' అని ఎత్తుకుని పల్లకీలో కూర్చోబెడుతుంది. తర్వాత తేలు కుడుతుంది అజ్ఞానమ్మని. నాయనా ఇహ బతకను.. అని గోల పెడుతుంది. అప్పుడే పరంధామయ్య జారిపడి చేయి ఇమ్మంటే నావల్ల కాదంటుంది. మొరటు తనం స్వార్థం నిండిన అజ్ఞానంనిండిన పాత్ర.

అప్పగింత లపుడు తెగ ఏడుస్తుంటేవద్దని పక్క వాళ్ళంటే ''లాంఛనానికి ఏడుస్తోంది. అది ఒక విధమైన వేడుక గాని మరేమీ కాదు'' అని అప్పగింతలు పాట పాడే ఆమె అంటే నిజమే అనుకొంటుంది.

సప్తమాం కంల్లో మళ్లీ ఈమె ప్రస్తావన వస్తుంది. పెళ్ళికొడుకు పెద్దయి ఇచ్చిన వెయ్యి రూపాయలు 400 రూపాయలు అప్పు అని చెప్పి పుల్లయ్య కొట్టేస్తాడు. ఇవ్వడు. మిగిలిన ఆరు వందలు వ్యాపారం లో పెట్టి ఇ నష్టపోతారు. మళ్లీ పెద్ద య్య ఇవ్వాలని ఆశపడతారు. అతను ఇవ్వడు. ''అల్లుడు చస్తే బాగుండు 70 ఏళ్ళ ముండాకొడుకుతో పెళ్లి ఎదిగి కాపురం చేసి ఏడుస్తుందా ఏమిటి'' అని అనడంలో ఆమె స్వార్థం స్పష్టమవుతుంది.

ఆ పాత్ర ముగింపు ఇలా చేశారు. ''ఆమె తల్లి యు కూతురు ముండ మోయడం వల్ల కలిగిన ఐశ్వర్యం కొంతకాలం అనుభవించి మనుమలు మనుమరాళ్ళ ను చూడకపోయినా కూతురు కడుపుతో ఉండడం మాత్రం చాలా సార్లు చూసి సంతోషించే లోకాంతర్గతులయిరి.''

ఇలాంటి మనుషులువలన సమాజం భ్రష్టమైపోతుం దనే బాధ ఈ పాత్రని పరిశీలించిన ప్రతి ఒక్కరికి కలుగు తుంది.

కన్యాశుల్కంలో వెంకమ్మ పాత్ర చిన్నదే అయినా తీవ్ర నిరసన తెలుపుతుంది. పెళ్లి కి వెళ్ళేటప్పుడు కూడా ఇన్ని బళ్ళు ఏంటి ఎందుకు ఈ వెధవ పటాటోపం అంతా అయినదానికి కానిదానికి ..అల్లుడు ఫకీరవుతాడు.అమ్మి ముష్టెత్తుకోవాలి. అని అనవసరపు పెళ్లి ఖర్చుల్ని వద్దం టుంది. పెళ్ళికి తరలి వెళ్ళిన వారికి మధ్యలోనే లుబ్ధా వధానికి మరో పెళ్లి అయిపోయింది అని తెలుస్తుంది.

అప్పుడు అగ్నిహోత్రావధానులుకి ఇలా సమాధానం ఇస్తుంది'' చాలు. ప్రయోజకత్వం తోచినప్పుడల్లా ఆడవాళ్లను పశువులని బాదినట్టు బాదడమే కదా

ఇప్పటికిన్ని. గొప్ప సంబంధం చేశారు లెండి మా వాళ్ళు కోపం వచ్చి రావడం మానేశారు.. అని తీవ్రంగానే గృహ హింస, ఆధిపత్యాన్ని గుర్తించి తిరస్కార భావం చూపిస్తుంది. ఆధునికత ఇష్టం వెంకమ్మకి. కొడుకుని ఇంగ్లీష్ చదువు చదివించడానికి భర్తని కాదని మరీ పంపిస్తుంది. అయితే ఆశ కూడా ఉంది. పోలీసో, మున్సిపు పనో వస్తే అగ్రహారం భూములన్నీ కొనేస్తాడు, అంటుంది. ఆచదువు ఖర్చుకు భర్త ఇష్ట పడక పోతే "మీకంత భారమని తోస్తే మా వాళ్ళు పసుపు కుంఖానికి ఇచ్చిన భూమి అమ్మేసి కుర్రాడికి చదువు చెప్పిస్తా" అని నిక్కచ్చిగా చెబుతుంది. మొత్తం మీద కందుకూరి వారు స్త్రీలలో అజ్ఞానం పోవాలని అదే వారి అభివృద్ధిని అడ్డుకుంటుందని తెలియజెప్పడానికి ప్రయత్నిస్తే గురజాడ వారు స్త్రీల ఐక్యతని, ఆచారాల పట్ల తిరస్కారాన్ని వెంకమ్మ పాత్ర ద్వారా తెలియజేశారు.

"బ్రతికి చచ్చియు ప్రజల
కెవ్వడు మేలుసేయునొ
వాడెధన్యుడు"

ఆధార గ్రంధాలు :

1. కందుకూరిప్రహసనాలు-వావిళ్ళ-ప్రచురణ
2. గురజాడ రచనలు-మనసు ఫౌండేషన్-ప్రచురణ
3. జండర్ స్పృహ-వరంగల్ విశ్వవిద్యాలయం -ప్రచురణ
4. సాధిత-డా.అయ్యగారిసీతారత్నం

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సురేష్ 'టైటానిక్' కథ : కార్మిక హక్కులు

- డా॥. వెంకట రాకుయ్య గంపా

ప్రపంచీకరణ మానవ హక్కులపై ప్రభావం చూపే కొత్త లక్షణాలను ప్రదర్శిస్తుందని చాలా మంది అంగీకరిస్తున్నారు. ప్రపంచీకరణ వలన పెరుగుతున్న మార్కెట్ ఆర్థిక వ్యవస్థ వలన కొత్త ఉత్పత్తి రూపాలను సంతరించుకుంటుంది. అందుకు సమాచార సాంకేతిక పరిజ్ఞానం తోడయ్యింది.. ఈ పరిణామాల నేపథ్యంలో మానవ హక్కులకు సంబంధించిన చర్చ ఎక్కువగా జరుగుతూ వుంది. ప్రపంచీకరణ స్వేచ్ఛా మార్కెట్ ఆర్థిక వ్యవస్థ విస్తరణతో కార్మిక హక్కులపై చర్చ జరుగుతూవుంది. పేద దేశాలలో పెట్టుబడిదారులు, బహుళజాతి సంస్థలు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్నారు. కార్మికుల హక్కులను అణచివేస్తున్నారు. లక్షల మంది కార్మికులు కనీస అవసరాలూ తీరకుండా జీవిస్తున్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి పోటీపడతాయి, బహుళ జాతి సంస్థలను తృప్తి పరచడానికి అనేక రాయితీలను ప్రకటిస్తున్నాయి. పన్ను ప్రోత్సాహకాల భరోసాలను అందిస్తాయి. వారికి అనుకూలంగా కార్మికులను తయారు చేస్తున్నాయి. కార్మికులు యంత్రాలుగా మారిపోతున్నారు. వస్తువు ఉపయోగం తీరిపోయిన తర్వాత పడేసినట్లు కార్మికుల అవసరం తీరగానే వారిని పనినుంచి తొలగించడం లేదా పరిశ్రమలను మూసివేయడం చేస్తున్నారు. ఈ విధానాలు మానవ హక్కులపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. ఆర్థిక భద్రత లేకపోవడం, జీవనోపాధి కోసం ప్రతిరోజు పోరాటం చేయటం, వలసలు వెళ్లటం కార్మికులకు సాధారణ ప్రక్రియగా మారిపోయింది.?

ప్రపంచీకరణ జరుగుతున్నది బహుళజాతి సంస్థలు మరియు ఫైనాన్సు పెట్టుబడుల రూపంలోనే. ఈ బహుళజాతి సంస్థలు మరియు ఫైనాన్సు పెట్టుబడులు సర్వ వ్యాప్తంగా కార్పొరేట్ సంస్థల్ని రూపొందిస్తున్నాయి. అన్ని రంగాలను క్రమంగా ప్రైవేటీకరించడం ద్వారా సత్వర అభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వం భావిస్తుంది. అందుకు అనుగుణంగా ప్రభుత్వం గుత్తాధిపత్యం గల సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నది. ఈ ప్రభుత్వరంగ సంస్థలను బహుళజాతి సంస్థలు కొనుగోలు చేసి తమ ఆధీనంలో పెట్టుకుంటున్నాయి బహుళజాతి కంపెనీలు కేవలం మార్కెట్ వరకు మాత్రమే పరిమితంకాలేదు. తమ మార్కెట్‌లను సురక్షితంగా ఉంచుకోవడానికి పెంపొందించుకోవడానికి ప్రభుత్వాలను అనునిత్యం ఉపయోగించుకొంటున్నాయి. ''బహుళజాతి సంస్థలు రాజకీయ పార్టీలకు నిధులెన్ని తమ చేతుల్లో ఉంచుకుంటున్నాయి. లంచాలనిచ్చి ప్రభుత్వ యంత్రాంగాలను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయి. రోజులు గడిచే కొద్ది ఎంతో బలోపేతమై వివిధ దేశాల్లో తమ ఆస్తులను పెంచుకుంటూ పోతున్నాయి.

బహుళజాతి కంపెనీల ప్రవేశంవల్ల భారత దేశానికి చెందిన ప్రతిష్టాత్మక కంపెనీలు సైతం వాటి చేతుల్లోకి పోతున్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల ప్రజలే ఇవాళ మెరుగైన జీవన ప్రమాణాలు అనుభవిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థకు పుష్టిచేకూర్చేది పారిశ్రామికీకరణ అని ఆర్థికవేత్తల అభిప్రాయం. కాని సరళీకరణ ఆర్థిక విధానాల తర్వాత పారిశ్రామిక విధానంలో మార్పు వచ్చింది. ప్రపంచీకరణ ద్వారా ప్రైవేటీకరణ జోరు కొనసాగుతున్నది. అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ప్రస్తుతం ఖాయిలా పడిన పరిశ్రమలను మూసి వేస్తున్నారు. ఈ ఖాయిలా పడిన పరిశ్రమల్లో అన్ని రకాల పరిశ్రమ

లున్నాయి. ఈ క్రమంలో అనేక ప్రభుత్వ పరిశ్రమలు మూతపడుతున్నాయి. ప్రభుత్వ సంస్థలన్ని ప్రైవేట్ వ్యక్తుల పరమైపోవడాన్ని వివరించే కథ "సురేష్' రాసిన 'టైటానిక్' కథ.

ఈ కథ 2001లో ప్రచురించబడిరది. విద్యాసాగర్, శ్రీహరి, రాజారావు, సత్యనారాయణ, జలీల్ మొదల్కెన పాత్రలు "ఆంధ్ర స్టీల్"పరిశ్రమలో పని చేశారు. కొంత కాలం తర్వాత పరిశ్రమలు మూత పడింది. పరిశ్రమలోని సామాగ్రిని తుక్కు కింద లెక్క కట్టడానికి వారు పరిశ్రమకు వచ్చారు. ఆ పరిశ్రమలు తాము పని చేసినప్పుడు ఉన్న పరిస్థితులను? మూతపడిన తర్వాత కార్మికుల పరిస్థితు లను గుర్తుకు తెచ్చుకొని చర్చించడం ఇందులోని కథా వస్తువు. శ్రీహరి అనే యువ ఇంజనీరు ఆంధ్ర స్టీల్స్ పరిశ్రమలు ఇంజనీర్ ట్రైనీగా ప్రవేశించినప్పుడు ఉన్న పరిస్థితులు ప్రస్తుతం పూర్తిగా మారి పోవడం గమనిం చాడు. కథలో "ఆంధ్ర స్టీల్" (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ) పరిశ్రమ ఒకప్పుడు నెలకు వేల టన్నులను ఉత్పత్తి చేసేది. కొన్ని వందల మంది కార్మికులు అందులో పనిచేసే వారు. వివిధ కారణాల వలన పరిశ్రమలు మూతపడి పోవడంతో కార్మికులందరూ రోడ్డున పడ్డారు. జీవనోపాధి కోసం ఒక్కొక్కరు ఒక దారి చూసుకున్నారు. కుటుంబాలు చిన్నాభిన్నం అయిపోయాయి.

"జస్ట్ ఊహించుకో బోసూ! కొన్ని వందల మంది ఉద్యోగులూ, కార్మికులూ, పరిగెత్తే లారీలూ.... చేతినిండా పనితో పాల్గొంచ నిండా చిన్నచిన్న వర్క్ షాపులూ, ఫౌండ్రీలూ, వాళ్ళ కుటుంబాలలో వేలకొద్దీ జనాలూ.... అన్నీ ఎవడో మాంత్రికుడు చెయ్యి ఊపినట్టు మాయమై పోయాయి. హిరోషిమా నగరాన్ని మనం ఎప్పుడూ చూడలేదు గానీ ఆ రోజు అక్కడ..." అని ఒక పాత్ర ద్వారా అక్కడ ఉన్న పరిస్థితిని వివరిస్తాడు రచయిత. కథలో అంతకు పూర్వం ఉన్నటువంటి పరిస్థితిని వివరిస్తూ "నువ్వేదో ఊహించుకొని ఇక్కడ జేరినట్టున్నావు- పదేళ్ళ క్రితం నేను జేరినట్టు. నిజాని కిదంత తీసివేయ దగ్గదేమీ కాదు. విశాఖ తర్వాత అంత పేరుంది. నెలనెలా వేలకొద్దీ టన్నుల ఆర్డర్లుండేవి. కార్మికరత్న, యాజమాన్య రత్న వగైరా అవార్డులొచ్చేవి ప్రతియేటా. 88లో ప్రభుత్వం ప్రకటించిన శ్వేత పత్రంలో మంది మూడో ఉత్తమ కంపెనీగా లెక్కగట్టారు. అయితే ఇప్పుడది గతించిపోయిన స్వర్ణయుగం" అని కథలో కనిపిస్తుంది. అంత గొప్పగా నడిచిన పరిశ్రమలు తర్వాత కాలంలో ప్రపంచీకరణ ఫలితంగా పెట్టుబడిదారుల రాజకీయాలకు బల్కె పోయాయి. వందల మంది కార్మికులు వారి కుటుంబాలు జీవనోపాధిని కోల్పోయారు. పరిశ్రమల యజమానులు తమ లాభం చోటు కార్మికుల సంక్షేమాన్ని కోరుకొని పరిశ్రమలు నడిపినట్లు అయితే వ్యవస్థ ఉత్తమ మార్గంలో ఉంటుంది. ఇది పారిశ్రామిక ఈ కాలంలో కూడా ఎంతో మంది పారిశ్రామికవేత్తలు తమ అభివృద్ధితో పాటు తమ సంస్థలో పని చేసే వారి పట్ల బాధ్యతగా వ్యవహరించారు. ఎంతోమంది ప్రముఖులు అందుకు ఉదాహరణగా ఉన్నారు. బహుళజాతి సంస్థలు ప్రవేశించిన తర్వాత పరిశ్రమలో పనిచేసే కార్మికుల పట్ల మానవతా దృక్పథం పూర్తిగా కనుమరుగైపోయింది. కేవలం వ్యాపార సంబంధాలు మాత్రమే ఉన్నాయి. వ్యాపార సంబంధాలు ఉన్నచోట రాజ్యాంగంలో కల్పించిన హక్కుల గురించి మాట్లాడుకోవడం తప్పితే ఆచరణలో ఎక్కడా కనిపించదు. చట్టంలో ఉన్న చిన్నపాటి లోపాలను తమకు అను కూలంగా మలుచుకుని కార్మికుల శ్రమను దోచుకునే ప్రయత్నం చేసి అవసరం తీరిన తర్వాత వారిని పరిశ్రమ నుంచి బయటకు పంపిస్తున్నారు.

శ్రమకు సంబంధించిన హక్కు రాజ్యాంగంలో ఉన్న ప్పటికీ వాటి అమలు తగినంత శ్రద్ధ లేదు. ఈ అంశాలకు సంబంధించి పలువురు రాజ్యాంగ నైతికత పేరుతో హక్కుల అమలులో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిం చారు. కార్మికుల శ్రమకు భద్రత లేదు. రాజ్యాంగంలో పేర్కొన్న ఆదేశ సూత్రాల లోని చాలా అంశాలు ఎవరు శ్రద్ధగా అమలుపరచడం లేదు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో అధికరణం 39లో :

"సి) ఉత్పత్తి పరికరాలు, సంపద కేవలం కొద్దిమంది చేతులలో కేంద్రీకృతమై, సామాన్యుల ప్రయోజనాలకు విఘాతం కలగని విధంగా ఆర్థిక విధాన రూపకల్పన."

అధికరణం 42 : పని చేసే ప్రదేశాలలో మానవీయత, ప్రసూతి సౌకర్యాలు :

ఉద్యోగులు లేక కార్మికుల పనిచేసేందుకు తగిన పరిస్థితులను కల్పించటం, ప్రసూతి సౌకర్యాలను కల్పించటం ప్రభుత్వ బాధ్యత.

అధికరణం 43-ఎ : ఫ్యాక్టరీల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం :

పారిశ్రామిక రంగానికి చెందిన ఫ్యాక్టరీలు, ఎస్టాబ్లిష్ మెంట్లు మొదలైనవాటి నిర్వహణలో కార్మికులను భాగస్వాములను చేసేందుకు తగిన శాసనాలను ప్రభుత్వాలు రూపొందించాలి. (1977లో జరిగిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ అధికరణం అదనంగా చేర్చబడింది)" అని ఉంది. కానీ పైన పేర్కొన్న అంశాలు ఏవి అమలైనట్లు కథలో కనిపించదు. అందుకు కారణాలు చాలానే ఉన్నాయి. సంస్థల నడిపించేవారు బాధ్యత తీసుకోకపోవడం, బహుళజాతి సంస్థల ప్రలోభాలకు లొంగి బాధ్యతల్లో ఉన్న వారు తప్పు దారిలో వెళ్లడం. అంతకు పూర్వం ఉన్నటువంటి అధికారి లంచాలకు అలవాటు పడడం, పరిశ్రమలు మూత పడటానికి కారణం. లాభాల్లో ఉన్న పరిశ్రమను ప్రైవేటు రంగ పరిశ్రమ 'స్వతంత్ర స్టీలు' తమ లాభాల కోసం వివిధ మార్గాల ద్వారా ప్రభుత్వ రంగ సంస్థను మూసి వేయడానికి ప్రయత్నం చేసి, సఫలీకృతం అయింది. దీని ఫలితంగా ప్రభుత్వ సంస్థలో పనిచేసే ఎంతో మంది కార్మికుల జీవితాలు అగమ్యగోచరంగా తయారయ్యాయి. "ఫ్యాక్టరీలో నిరవధికంగా లాకవుట్ ప్రకటించబడింది. వాగ్యుద్ధం... తోపులాట... టియర్ గ్యాస్.. తుపాకీ మందు వాసన. కాల్పుల్లో ఏడుగురు ప్రాణాలు వదిలారు. సనా, నాగభూషణం కూడా వాళ్ళల్లో ఉన్నారని మరుసటి రోజు పేపర్లో వచ్చింది. అంతకుముందు రోజు వచ్చిన దినపత్రిక ఒకటి జాజిచెక్క బల్ల మీద గత నాలుగేళ్ళుగా ఇంకా భద్రంగా అలాగే ఉంది. రాజారావు ఆ బల్ల దగ్గరికి నడిచి దాని మీది దుమ్ము దులిపి, గోధుమ రంగు చారికలతో అతుక్కుపోయిన పేజీలని జాగ్రత్తగా తెరిచి చూస్తున్నాడు. మొదటి పేజీలో హెడ్లైన్ ఉంది ఆ వార్త" అని కథలో రచయిత చెబుతారు. పని చేసే ప్రదేశాలలో మానవీయత, ప్రసూతి సౌకర్యాలు కల్పించాలి అనేటువంటి ఆదేశ సూత్రంలో మానవీయత ఎక్కడా కనిపించలేదు. ఫ్యాక్టరీల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలనేటువంటి ఆదేశ సూత్రం ఇక్కడ పూర్తిగా కనుమరుగై పోయింది కార్మికులకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా యాజమాన్యం పూర్తిగా విస్మరించింది. కార్మికులు పరిశ్రమను తమ శక్తి మేరకు నడుపుకోవడానికి ఇవ్వలేదు. పరిశ్రమలు నడిచిన కారణంగా ప్రపంచీకరణ ముఖ్య లక్షణమైన వస్తు సంస్కృతి ప్రారంభమయింది. వస్తువులను కొనడానికి వ్యక్తులు తాహతుకు మించి ఖర్చు చేయడం మొదలుపెట్టారు. సంపాదించిన మొత్తాన్ని వస్తువుల కొనుగోలుకు, విలాసాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. "ఏమి మిలియనీరో సారు. కొడుకు కాలేజీ చదువుకీ, బిడ్డ పెండ్లికీ, బారియ రోగాలకీ పాతికవేలు అప్పు పడిన. ఎంత చెట్టుకి అంత గాలన్నట్టు. మా తండల జనం నాలా ఈ రోగాల బారినపడి అప్పులు పాలవకుండా బతుకు నెట్టుకొచ్చిన్రు. నేను మాత్రం అయినకాడికి ఆ ఇల్లు కుదవబెట్టి మన కాలనీలో తేలిన. తండల ఉన్నప్పుడు గంజో గటకో తాగి బతకబడితిమి. ఇక్కడ కంపెనీ లెవెలు మెయింటెయిను జేయను ఫ్యాన్లు, టీవీలూ, గ్యాసు పొయ్యిలు, కాన్వెంటు చదువులు, కట్నాలు, మోపెడ్లు, అప్పులు," సనా ఇంకా ఆ గుమ్మంలో నిలబడి విస్మయం నిండిన గొంతుతో మాట్లాడుతూనే ఉన్నాడు. అని కథను పాత్ర ద్వారా ఈ కథలో తెలుస్తుంది. పరిశ్రమలు రావడం వల్ల తన కొత్త కొత్త రోగాలు రావడం మొదలయ్యాయి కానీ రోగాలు నయం చేసే ఎటువంటి వైద్య సదుపాయాలు లేక పోయాయి.

ఉపయోగించుకున్న పుస్తకాలు :

1. ప్రాథమిక ఆధారం : టైటానిక్ - సురేష్
2. ద్వితీయ ఆధార గ్రంథం : *భారత రాజ్యాంగం.* (అనువాద వ్యాఖ్యాత సత్యనారాయణ, పెండ్యాల.) విజయవాడ: సుప్రీం లా హౌస్, 2019.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సమకాలీన తెలంగాణ కథానిక - స్థానికత

- డా॥. ఐ. గోపాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్, పబ్లికేషన్స్, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

ఆధునిక కల్పనా సాహిత్య ప్రక్రియలన్నింటిలోనూ "కథానిక" ప్రముఖ స్థానాన్ని అలంకరించింది. తెలుగులో కథానికనే 'చిన్నకథ' అనీ, 'కథ' అనీ వ్యవహారం. అదే ఆంగ్లంలో దీన్ని షార్ట్ స్టోరీ అని అంటారు. సంస్కృతాలం కారికులు 'వ్యావ్యేషు నాటకం రమ్యం' అన్నారు. కాని కాలాన్ని బట్టి ఆలోచనలు మారుతూ ఉంటాయి. ప్రస్తుతం సమకాలీన సాహితీ ప్రక్రియల్ని చూస్తే 'కావ్యేషు కథా రమ్యం' అని అనక తప్పదు. పాశ్చాత్య రచయితల ప్రభావం వల్ల ఇతర భాషల్లో మాదిరిగానే భారతదేశంలోకి ప్రవేశించిన ఆధునిక వచన ప్రక్రియల్లో 'కథానిక' ఒకటి.

ఆధునిక వచన, రచనా ప్రక్రియల్లో కథానిక ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది. తెలుగు దేశ సాహిత్యవనంలో మూడు పువ్వులు, ఆరు కాయలుగా వెలుగొంది దినదిన ప్రవర్ధమానమవుతున్న సాహిత్య ప్రక్రియ 'కథానిక' నేడు సమాజంలో ఆబాలగోపాలాన్నీ ఉర్రూతలూగిస్తున్న ప్రక్రియ 'కథానిక'. మన సాహిత్యంలో తెలుగు కథ ఒక విశిష్టమైన స్థానాన్ని ఒక ప్రత్యేకమైన స్వరూపాన్ని సంతరించుకొంది.

బిడ్డపాటి కుటుంబరాయశర్మ ప్రకారం "సాధారణంగా నాతి విస్తృత క్షేత్రము కలిగి, ఒకానొక సంవేదనంతో కూడి స్వయం సంపూర్ణమైన దానిలోని విభిన్న తత్వములను ఏకోన్ముఖంగా చూపు ఇతివృత్తాత్మక గద్య కవితా శిల్పఖండమును కథానిక అనవచ్చు.

పోరంకి దక్షిణామూర్తి "కథానిక వాఙ్మయం" అనే పుస్తకంలో కథానిక లక్షణాలను ఈ విధంగా చెప్పారు. 1) సంక్షిప్తత 2) ఏకాంశవ్యగ్రత 3) నిర్భరతి 4) స్వయం సమగ్రత 5) సంవాద చాతుర్యం 6) ప్రతి పాద్య ప్రమాణత 7) ప్రభావాన్విత.

కథానికను ఒక ప్రత్యేక సాహిత్య ప్రక్రియగా గుర్తించి, ప్రపంచంలో మొట్టమొదటి సారిగా లక్షణ నిర్దేశం చేసిన ప్రతిష్ట అగ్ని పురాణానికి దక్కుతుంది. అందులో కథానిక, కథానిక ప్రక్రియను గూర్చి ఇలా నిర్వచించారు.

'భయానకం సుకతరం గర్భేచ కరుణో రసం:
అద్భుతాంతే సుఓస్తార్థాను దత్తా సా కథానిక'

ఆదిలో భయానకం, మధ్యలో కరుణం, అంతంలో అద్భుతం అనే మూడు రసాలుంటూ, క్లుప్తంగా అను దాత్తంగా చేసిన రచన కథానిక అని చెప్పవచ్చు.

తెలుగు సాహిత్యంలో అనంత వైవిధ్యంతో కథానికలు లెక్కలేనన్నివచ్చాయి. వాటిని నిశితంగా పరిశీలిస్తే 1) సాంఘిక కథలు 2) చారిత్రక కథలు 3) రాజకీయ కథలు 4) పౌరాణిక కథలు 5) జానపద కథలు 6) ఆర్థిక కథలు 7) మహావిశ్లేషణ కథలు 8) కాల్పనిక కథలు 9) అనువాద కథలు 10) చైతన్య స్రవంతి కథలని చెప్పవచ్చు.

తెలంగాణ తెలుగు కథ సమగ్రమైంది. ఒక స్వతంత్ర మైన భాషా సాహిత్యంలో ఒక ప్రక్రియలో ఎన్ని వాదాలు, ధోరణులు, స్వరాలు విన్పిస్తాయో తెలంగాణ తెలుగు కథలో అన్ని వాదాలు, ధోరణులు, స్వరాలు విన్పిస్తాయి. కొన్ని వాదాలు, ధోరణులు, స్వరాలు తెలంగాణ 'కథ' సాహిత్యంలోనే పుట్టాయి, వికసించాయి. తెలంగాణ తెలుగు కథ ఒక సమగ్రతతో వ్యుత్పన్నతతో కనిపిస్తుంది. స్వతంత్రత, మౌలికతలు తెలగాణ కథలో ఉన్నాయి.

ఆంధ్ర ప్రాంతాల సాహిత్యం ఇంగ్లీషు సాహిత్యం చేత ప్రభావితమై ఆధునికతలోకి అడుగు పెట్టింది. అంతేగాక ఒకప్పుడు యూరోపులో పురోగామ లక్షణంతో కొత్త వాదాలు, ప్రక్రియలతో అన్ని భాషా సాహిత్యాలకు అనుకరణీయంగా ఆదర్శంగా ఉన్న ఫ్రెంచ్ సాహిత్యం వంటిది భారతదేశంలో బెంగాల్ సాహిత్యం. అటువంటి

బెంగాల్ సాహిత్యం చేత కూడా ఆంధ్ర ప్రాంతాల సాహిత్యం ప్రభావితమైంది, ప్రేరణనందుకుంది. బెంగాల్‌లో 1827లో పురాణచంద్ర చటర్జీ రాసిన "మధుమతి" మొట్టమొదటి కథ. అయితే ఆ వెంటనే రవీంద్రనాథ్ ఠాగూర్ "గుల్పగుచ్ఛ" అనే కథల సంపుటిని ప్రచురించారు. దాంతోనే బెంగాల్ కథ ఒక స్థిరరూపంలో నిలబడింది. తెలుగులో మొట్టమొదటి ఆధునిక కథనురాసిన గురజాడ అప్పారావు రవీంద్రుని చేత చాలా ప్రభావితుడయ్యాడు. అందుకేనేమో తెలుగులో "కథ" ప్రక్రియను తేవాలని కథలను రాశాడు. గురజాడ వారి తెలుగు కథ "దిద్దుబాటు"తో ప్రారంభమైంది. 1910లో అప్పారావు గారు "దిద్దుబాటు" కథను "ఆంధ్రభారతి"లో ప్రచురించారు. మొదటిగా ఈ కథను గ్రాంథిక భాషలో రాశారు. తర్వాత వ్యావహారిక భాషల్లో మార్చి రాశారు. ఈ కథలో కథానిక లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. తెలుగు కథా సాహిత్యంలో "దిద్దుబాటు" కథ మొదటిది. ఇందులోని కథ సమాజ జీవితానికి ప్రతిబింబం. వేశ్యా వ్యామోహంలో పడిన గోపాలరావుకు, అతని భార్య కమలిని మెత్తగా చాలా చక్కగా బుద్ధి చెబుతుంది. తన భర్త పక్కదారిలో పడి చెడిపోయినప్పుడు అతనిని సన్మార్గం వైపు నడిపించే మంచి భార్య కథ ఇది. అందుచేతనే అప్పారావు గారు ఈ కథకు "దిద్దుబాటు" అనే పేరు పెట్టారు అని చెప్పవచ్చును. గురజాడ తెలుగులో మొట్టమొదటి కథను రాయడమేకాక, కథకు "దిద్దుబాటు" అని పేరు పెట్టడంలో కూడా కృతకృత్యులయ్యారు. గురజాడ వారు పెద్ద మసీదు, మీ పేరేమిటి?, మెట్టిల్డా, సంస్కృతి హృదయంఅనే కథల్ని రాసితెలుగు కథ రచయితలకు మార్గదర్శకం ఆయనే అని చెప్పవచ్చు.

తెలంగాణలో పునరుజ్జీవనోద్యమం 1901లో గ్రంథాలయోద్యమంతో మొదలైంది. 1926లో ఆంధ్ర జనసంఘం 1930లో ఆంధ్రమహాసభ స్థాపనతో ఆర్యసమాజ ఉద్యమంతో, కమ్యునిస్టులుద్యమంతో తెలంగాణలో సంస్కరణలు ఆరంభమయ్యాయి. అనాటి సంఘ సంస్కరణలను చిత్రిస్తూ లెంగాణ నుంచి ఆరంభ కాలంలో కథలు చాలా వచ్చాయి. మాడపాటి, సురవరం ప్రతాపరెడ్డి, కాళోజీ, వి.ఆర్.అవదాని వంటి వాళ్ళెందరో సంఘ సంస్కరణలను, స్త్రీ జనోద్ధరణను చిత్రించే కథలు రాశారు. సురవరం ప్రతాప్‌రెడ్డి హుసెన్ బీ, అపరాధం, వింత విడాకులు వంటి ఎన్నో కథల్లో ఆనాటి స్త్రీ దుస్థితిని చిత్రించాడు. షబ్నవీను 1921లో "బాలికా విలాపము"లో అంటరాని తనాన్ని చిత్రిస్తూ రాశాడు. 1936లో ఆంధ్ర మహాసభలో బాధ్యతాయుత ప్రభుత్వం కావాలని నిర్ణయం జరిగింది. అప్పటి నుండి బాహాటంగా రాజకీయాలను గురించి మాట్లాడటం నైజాంలో మొదలైంది. దాంతో ఏ అడ్డంకులు లేకుండా రచయితలు సామాజిక రాజకీయ సమస్యలను, ఉద్యమాలను చిత్రిస్తూ గొప్ప కథలు రాశారు. నైజాంలో వృత్తి పనుల వాళ్ళ వెట్టిచాకిరిని, దొరల ప్రభుత్వోద్యోగుల అధికార అహంకారాన్ని చిత్రిస్తూ గొప్ప కథలు రాశారు. నైజాంలో వృత్తి పనుల వాళ్ళ వెట్టిచాకిరిని, దొరల ప్రభుత్వోద్యోగుల అధికార అహంకారాన్ని చిత్రిస్తూ వట్టికోట "పరిగె", సురవరం "సంఘాల పంతులు", పొట్టంపల్లి రామారావు "న్యాయం", ఆవులపిచ్చయ్య "దొర", భాగ్యరెడ్డివర్మ "వెట్టిమాదిగ", కాంచనపల్లి "దావతు" వంటి ఎన్నో కథలు వచ్చాయి. రైతుల నుండి బలవంతంగా పంటపండినా పండక పోయినా శిస్తులను వసూలు చేసే దౌర్జన్యాలను చిత్రిస్తూ పి.వెంకటేశ్వరరావు "ఇది పంట కాదా", మంద రామారెడ్డి "సర్కారుకిస్తు", భాస్కరభట్ల "ఇజ్జత్" కథలు రాశారు. నిజాంకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ విమోచనోద్యమాన్ని, కమ్యునిస్టుల సాయుధ పోరాటాన్ని, రాజాకార్ల ఆగడాలను వర్ణిస్తూ తెలంగాణ కథకులు ఎన్నో కథలు రాశారు. పి.వి.నరసింహారావు "గొల్లరామవ్వ", అయోధ్య రామకవి "తెలంగాణ మంటల్లో", కె.ఎల్.ఎన్. "అమర వీరుడు", కాంచనపల్లి "ఆకలి", నిల్లూరి కేశవస్వామి "యుగాంతం" వంటి ఎన్నో కథలు వచ్చాయి. సామాన్యుల్లో సైతం ప్రతిఘటనా చైతన్యం ఎలా

పురివిప్పిందో ''అమరవీరులు'', ''గొల్ల రామవ్వ'' వంటి కథలు చిత్రించాయి. హిందూ ముస్లింల సఖ్యతను, సమైక్యతను చిత్రిస్తూ వట్టికోట, కాంచనపల్లి, నెల్లూరు కేశవస్వామి వంటి రచయితలు కథలు రాశారు. నిజాంతోవ్యతిరేకతే కాని ముస్లిం ప్రజలతో వైరమేమీ లేదని ఈ కథలు చాటాయి. పూడల్ వ్యవస్థకు, నిజాంకు వ్యతిరేకంగా హిందూ ముస్లింలు ఏకమైపోరాడారు. కాంచనపల్లి చిన వెంట రామారావు ''చెరువొడ్డున'' కథలో హిందూ ముస్లిం దొరలు నీటిని పొలాలకందకుండా ఎత్తువేస్తే హిందూ ముస్లిం రైతులు ఏకమై పోరాడి గెలిచే ఇతివృత్తం వుంది. ఈ విధంగా నైజాం పాలనలో ప్రజా జీవితాన్ని సమస్యలను అన్యాయాలను, దౌర్జన్యాలను రచయితలు అన్ని వర్గాల దృక్పథం నుంచి కథలు రాశారు.

హృదయశల్యము: మాడపాటి హనుమంతరావు :

నిజాం నిరంకుశ పాలనలో అక్షరాస్యత తక్కువ. ఇతర ప్రాంతాల వారితో అధాన, ప్రదానాలు లేవు. ఇంగ్లీషు మొదలైన సాహిత్యాల ప్రభావం ఇక్కడ లేదు. కాని తెలంగాణ గడ్డమీద మొదటి కథ రాసిన మాడపాటి హనుమంతరావు తెలంగాణ విమోచనోద్యమంలో అగ్రేసరుడుగా ఉన్నాడు. ఆయన ప్రేమ్‌చంద్ ఉర్దూ కథల చేత ప్రభావితుడయ్యాడు. ఆయన రాసిన ''హృదయశల్యము'' మొట్టమొదటి తెలంగాణ గడ్డ మీద రాసిన తెలుగు కథ. ఆ కథలో రాణి రుద్రమదేవి పాత్ర ఉండటం చేత చారిత్రక కథ అనిపించవచ్చు. కాని అది కల్పిత కథ. నమకాలీన నమన్య, స్త్రీ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కావాలని చెప్పే కథ. అది మచిలీపట్నం నుండి వచ్చే గురజాడ ''దిద్దుబాటు'' కథ అచ్చయిన ఆంధ్రభారతి పత్రికలోనే 1912 జనవరిలో అచ్చయింది. మాడపాటి రెండో కథ ''నేనే'లో హైమావతి తన భర్తను వేశ్యాగమనం నుంచి మళ్ళించి సంస్కరించే కథ. చమత్కార పూర్ణమైన సన్నివేశాలతో ఉంది. తర్వాత మాడపాటి హన్మంతరావు ప్రేమ్‌చంద్ కథలను ఉర్దూ నుంచి స్వేచ్ఛానువాదం చేశాడు. ఆ తర్వాత నెల్లూరి కేశవస్వామి కూడా ప్రేమ్‌చంద్ కథలను అనువదించి పుస్తకంగా అచ్చువేశాడు. ఆవిధంగా తెలంగాణా ''తెలుగు కథ'' ఆరంభంలోనే ప్రేమ్‌చంద్‌వంటి వారు రాసిన అభ్యుదయ కథల చేత ప్రభావితమైంది.

ప్రేమ పరీక్షణము: బండారు అచ్చమాంబ :

తెలంగాణ వైతాళికులలో ఒకడైన 1901లో తెలంగాణ భావ చైతన్యం తేవాలని గ్రంథాలయోద్యమాన్ని ప్రారంభించిన కొమర్రాజు లక్ష్మణరావు సోదరి. కొన్నాళ్ళు తెలగాణలో పెరిగింది. భర్తతో నాగపూర్‌లో స్థిరపడింది. తెలుగే కాక హిందీ, మరాఠీ, గుజరాతీ భాషలు నేర్చుకుంది. ఆమెకు సామాజిక, రాజకీయ స్పృహ అవగాహనలున్నాయి. సంఘ సంస్కరణల చేత ప్రభావితురాలయింది. ఆమె స్త్రీ జనోద్ధరణ భావాలు గల కథలను 1898 నుంచే రాసింది. అచ్చమాంబ తెలుగులో మొట్టమొదటి కథ ''ప్రేమపరీక్షణము''. ఇది 1898 జూలైలో రాసింది. ఇది రాయసం వెంకట శివుడు నిర్వహించే ''తెలుగు జనానా''లో అచ్చయింది. ఇతర భాషల పరిచయంతో ఆమెకు ఆధునిక కథ స్వరూపం బాగానే పట్టుబడింది. 1898 సెప్టెంబరులో ''ఎరుపు సొమ్ము పరుపు చేటు'' కథ అచ్చయింది. ఆ రెండు ఇప్పుదు దొరకడం లేదు. ఆమె 10 కథలు అచ్చయి లభిస్తున్నాయి. వాటిలో 1901లో రాసిన ''గుణపతియగు స్త్రీ'' దశకుమార చరిత్రలోని కథకు అనుకరణ. ఇక ఆ సంవత్సరంలోనే రాసిన ''లలితా శరాద'' తెలుగులో మొట్టమొదటి కథ అవుతుంది. అచ్చమాంబ రాసిన ''ధనత్రయోదశి, దంపతుల ప్రథమ కలహము, బీద కుటుంబము'' మంచి కథా శిలప్పంమున్న కథలు. అచ్చమాంబ స్త్రీ విద్యా, స్త్రీల వ్యక్తిత్వం నిర్మాణాలను వస్తువుగా తీసుకొని కథలు రాసింది. ఇవన్నీ సరళమైన గ్రాంథిక శైలిలో ఉన్నాయి. అచ్చమాంబ తన కథల్లో ''కచ్చె, పారి, తేప, అత్త'' మొదలైన తెలంగాణ పదాలను ప్రయోగించింది. కాబట్టి బండారు అచ్చమాంబ తెలంగాణ రచయిత్రి, తెలుగులో మొట్టమొదటి కథ రచించిన గౌరవం ఆమెకే దక్కుతుంది.

గరీబోణ్ణి : ఎన్.బి.సీతారామారావు :

1939లో రాసిన ''గరీబోణ్ణి'' కథంతా తెలంగాణ మాండలికంలో రాసిన కథ. తెలుగులో తెలంగాణ మాండలికంలో రాసిన మొదటి కథ ఇది. తెలంగాణ విమోచనోద్యమ కాలంలో ఎందరెందరో రచయితలు తెలంగాణ మాండలికంలో రాశారు. 1940లో చరుకుపల్లి రఘోత్తమరావు ''కోవిల్లో'' చరుకుపల్లి హరికృష్ణారావు ''పల్లెబడి'' కథలు కూడా కథనంతా మాండలికంలో రాసిన కథలు ''కమ్మతెమ్మరలు'' కథా సంకలనంలో అచ్చు య్యాయి. ఈ విధంగా కథనంతా మాండలికంలో రాయడం తెలంగాణలోనే ఆరంభమైంది. తర్వాత 1950-60 సంవతసర్రంలో సురమౌ, గూడూరి సీతారాం, పి.వెంకటరామారావు, యశోదారెడ్డి మొదలైనవారు కథనంతా మాండలికంలో రాశారు. రచయిత్రుల్లో కథ నంతా మాండలికంలో రాసిన ఏకైక కవయిత్రి యశోదా రెడ్డి. సమకాలిక కాలంలో మారుతున్న పల్లెలను పల్లెటూరి జీవన సంస్కృతిని ఈ రచయిత్రులు చిత్రించారు. ఈ రచయితల కథలు ప్రధాన స్రవంతి తెలుగు కథల్లో చేరలేదు. 1960ల్లో రచయిత్రులు రచనలు ముమ్మరంగా చేస్తున్నకాలంలో తెలంగాణ నుంచి యశోదారెడ్డి, మాదిరెడ్డి సులోచన, పాల్కంపల్లి శాంతాదేవి, ఇల్లిందల సరస్వతి, బొమ్మా హైమాదేవి రచనలు చేసి తెలంగాణ సాహిత్య గరిమను నిలిపారు.

తెలంగాణ భాషా సంస్కృతుల మీద అభిమానం, తెలంగాణ ప్రజా జీవితాన్ని, వ్యవసాయం వృత్తి పనుల విధ్వంసం, వలసలు, సెజ్‌ల పేరుతో భూమి అపహరణలు, అమ్మకాలు, భూసేకరణలు, భూములను కోల్పోయిన వాళ్ళ వెతలను, నీటి సమస్యను చిత్రిస్తూ పెద్దింటి అశోక్ కుమార్, బి.ఎస్.రాములు, కాలువ మల్లయ్య, కాసుల ప్రతాపరెడ్డి, జాత శ్రీ, దిలావర్, బోధనం నర్సరెడ్డి, మేరెడ్డి యాదగిరిరెడ్డి, బెజ్జారపు రవీందర్, బెజ్జారపు వినోద్ కుమార్, దొరవేటి, పసునూరి రవీందర్, ఆంబల్ల జనార్ధన్, కె.వి.నరేందర్, ఉదయ మిత్ర, జీవన్, నేరెళ్ళ శ్రీనివాసగౌడ్, ఎలికట్టె శంకరరావు, బి.వి.ఎస్.స్వామి, పంజాల జగన్నాథం, వెతా చంద్రయ్య, శిరంశెట్టి కాంతారావు, చిన్నయ్య, గీతాంజలి, అనిశెట్టి రజిత, ముదిగంటి సుజాతారెడ్డి, కరుణతాయారు, సి.హెచ్.మధు మొదలైన రచయితలెందరో కథలు రాశారు, రాస్తున్నారు. 1990ల నాటి వరకు తెలంగాణ కథ అంటే కేవలం పోరాట కథ తప్ప వేరే లేదన్న భ్రమను తొలిగిస్తూ ఈ రచయితలు తెలంగాణ తెలుగు జనజీవతపు భిన్న పార్శ్వాలను చిత్రిస్తున్నారు. తెలంగాణ తెలుగు కథకున్న మరో ప్రత్యేకత,విశిష్టత ఏమంటే అన్ని సమాజాల నుంచి రచయితలు బయలుదేరి సాహిత్య సృజనా చేసి సమాజ చిత్రణను సమగ్రం చేస్తున్నారు. ఇటువంటి అన్ని సమాజాల సమగ్ర చిత్రణ ఇతర ప్రాంతాల్లో కన్పించదు.

ఎన్నో వాదాలు, వాదాల్లో భిన్న ధోరణులు భిన్న స్వరాలు, నూతన వాదాల నిర్మాణం తెలంగాణ తెలుగు కథల్లో చోటుచేసుకున్నాయి. ఒక స్వతంత్రమైన భాషా సాహిత్యం ఎంత విస్తృతమైన భావజాలంలో ఎదుగు తుందో తెలంగాణ తెలుగు కథ అంత విస్తృతమైన భావజాంతో ఎదిగిఒక సమగ్ర కథా సాహిత్యంగా నాటికి నేటికి నిలిచింది. తెలంగాణ తెలుగు కథ తనదైన చారిత్రక భౌగోళిక సందర్భంలో తనదైన నేపథ్యంలో పుట్టి సంపూర్ణంగా వికసించింది.మొదటి నుంచి తెలంగాణ తెలుగు కథ ఇతర ప్రాంతాల తెలుగు కథకన్ని భిన్నమైన ఉనికిని, మౌలికతను, స్వతంత్ర అస్తిత్వాన్ని కలిగి ఉంది. విభిన్న భావజాలంతో వస్తు వైవిధ్యంతో వైశిష్ట్యంతో భాష భావ వ్యక్తీకరణలతో, శిల్ప నిర్మాణంతో తెలంగాణ తెలుగు కథ ప్రపంచంలోని ఏ గొప్ప సాహిత్యంలోని కథలో నైనా పోటీ పడేంతగా ఉన్నత దశను చేరుకుంది.

ఆధార గ్రంథాలు :

1) తెలంగాణ తెలుగు సాహిత్య చరిత్ర - ముదిగంటి సుజాతారెడ్డి
2) తెలుగు భారతి సాహితీ ప్రస్థానం - డా.డి.ఉదయకుమారి

★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

'మహీధర' – 'నూరేళ్ళ క్రితం' నవల – చారిత్రక కోణం – పరిశీలన

– డా॥. డి. జ్యోతి, సహాయ ఆచార్యులు, ప్రసారంగ (పబ్లికేషన్స్), ద్రవిడియన్ యూనివర్సిటీ, కుప్పం, చిత్తూరు జిల్లా.

నూరేళ్లక్రితం పెద్ద నవలను కథగా చెప్పారు రచయిత. దీనిలో ఆనాటి యుద్ధాలలో జరిగిన సంఘటనలు, బ్రిటీష్‌వారి హింసా ప్రవృత్తి, భారతీయులు పడిన పాట్లు వంటి సంఘటనలు వివరింపబడ్డాయి. ఇది కల్పన కాదు అలా అని పూర్తిగా వాస్తవము కాదు. దీనిలో బ్రిటీష్ వారు చేసిన యుద్ధాలలో ప్రముఖ పాత్ర వహించినవారి చిత్రాలను జత పరిచారు. వారిలో బహద్దూర్‌షా అరెస్ట్ చార్లెస్‌బాల్ వ్రాసిన ఇండియన్ 'మ్యూటిని'లోనిదని మిగిలిన నాలుగు వినాయక దామోదర సావర్కార్ రాసిన 'ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్' లో నుంచి తీశారని, ఆ చిత్రకారులకు బహిరంగంగా వందనాలు తెలియ జేశారు రచయిత. 1957లో మొట్టమొదటిసారి ఇంగ్లీషు వాళ్ళ పరిపాలన తుదముట్టించడం కోసం సాయుధ విప్లవం జరిగింది. అది జరిగి నూరేళ్లు అయిపోయింది. ఇంతవరకు అది ఓ సిపాయి తిరుగుబాటు గానో, పోయిన పెత్తనాలు తిరిగి సంపాదించటం కోసం జమీందారి వర్గం చేసిన ప్రయత్నంగానో మాత్రమే జనాలుకు తెలుసు. జాతియోద్యమం విజృంభనతో వివరం, విషయం తెలియకపోయినా దానిని స్వాతంత్య్ర పోరాటంగానే జమ కడుతున్నాము. ఆనాటి విప్లవగాధను తెలుగుదేశపు యువకులకు కథ మాదిరిగా చెప్పేటందుకు దీనిలో ప్రయత్నించారు. సాహిత్య ప్రక్రియలలో కథా ప్రక్రియకు గాని నవలా ప్రక్రియకు గాని ఈ రచన చెందదనే చెప్పాలి. తీసుకున్న ఇతివృత్తం ఒక్కటే. సన్నివేశాల ఆధారంగా ఉపశీర్షికలు ఇస్తూ సాగిన ఈ రచన ఓ ప్రయోగం అనే చెప్పాలి.

రాజకీయ అస్థిరత :

ఇంగ్లీషు వాళ్ళ పరిపాలన మనదేశంలో పూర్తిగా తొలగించేందుకు ఒక పెద్ద విప్లవం ప్రారంభమైంది. అది రెండేళ్లపాటు కొనసాగింది. దానిలో హిందువులు, మహమ్మదీయులు, రైతులు జమీందార్లు, బ్రాహ్మణులు, చమార్లు అనే తేడా లేకుండా మన దేశానికి స్వతంత్రం కావాలనే పట్టుదలతో అందరూ ఏకమయ్యారు. ఎంతో తెగువ మరెంతో పట్టుదల చూపించారు. ఎన్నెన్నో త్యాగాలు చేశారు. అయినా ఓడిపోయారు. దానికికారణం ఆంగ్లేయులు రక్తపుటేర్లు పారించి దానిని అణచివేశారు. ఇంగ్లీషు వాళ్ళు దీనిని చప్పరించేశారు. స్వలాభం కోసం సంస్థానాలు, జమీనులు, పోయిన మాజీ సంస్థానాదీశలు, తాలూకాదార్లు తెచ్చిన అల్లకల్లోలం తప్ప మరేమి కాదన్నారు. మనదేశంలోని కొందరు పెద్దలు ఆ యుద్ధాలలో ప్రధాన పాత్ర ఎవరు తీసుకున్న నాయకత్వం ఎవరు పట్టుకున్నా, వారంతా ఇంగ్లీషు వాళ్ళని దేశంలో నుంచి తరిమేయడానికి, దేశాన్ని స్వతంత్రం చేయడానికే దానిలో చేరారు. అందుకే దానిని మనం భారత స్వాతంత్ర్య యుద్ధం అని అంటున్నాం.

మీరట్ సంఘటన :

తలవని తలంపుగా మే 10వ తేదీన మీరట్‌లో సిపాయిలు తిరుగుబాటు చేసి మొదటి తుపాకీ పేల్చారు. మీరట్‌లో బలమైన సోల్జర్ల పటాలం వుంది. దానిని అడ్డం పెట్టుకుని మే మొదటివారంలో ఇంగ్లీషు అధికారులు 90మంది అశ్విక సైనికుల దళానికి క్రొవ్వు తూటాలనిచ్చి కాల్చమన్నారు. అయిదుగురు మాత్రం వాటిని ముట్టు కున్నారు. మిగిలిన ఎనభై అయిదు మంది వాటిని ముట్టుకోవడానికి కూడా ఒప్పుకోలేదు. వెంటనే ఆజ్ఞలను ధిక్కరించారు అన్న నేరం మోపి, వారందరిని నిర్భందిం చారు. మిగిలిన వాళ్ళందరికి గుణపాఠం నేర్పేటందుకు 9వ తేదిన సిపాయి పటాలాలన్నింటిని నిలబెట్టి వారి యెదుట విచారణ జరిపారు. ఒక్కొక్కరికి ఎనిమిది, పది

సంవత్సరాలు శిక్షలను విధించారు. అవమానించారు. చేతులకు, కాళ్ళకు బేడీలు వేసి నడిపించుకుపోయారు. తమతోటి వాళ్ళకు జరిగిన అన్యాయం చూసి సిపాయి లందరూ ఉడికిపోయారు. దీనితో పాటు మరికొన్ని సంఘటనల ద్వారా మీరట్‌లో అగ్నిజ్వాల లెగిచింది. అది క్షణక్షణం అంతంతై ఉత్తర భారతదేశాన్ని అలుముకుంది.

మీరట్ నుంచి ఢిల్లీకి ముప్పైరెండు మైళ్ళు. 10వ తేది చీకటి పడ్డాక మీరట్ నుంచి బయలుదేరిన సిపాయి పటాలాలు 11వ తేదీ తెల్లవారే సరికి ఢిల్లీకి చేరుకున్నాయి. ఈ పటాలాలు సమీపించే వరకు ఢిల్లీలోని తెల్ల అధికారు లకు మీరట్ తిరుగుబాటు వార్తే తెలియదు. ఆ వార్త తెలియగానే తమ చేతిలో వున్న సైనికులను సన్నద్ధం చేసి వారి మీదికి నడపడానికి ప్రయత్నించారు. కల్నల్ రిప్లే అనే సైనికాధికారి తమ పటాలాలని చేర్చి ప్రభు భక్తి మీద చిన్న ఉపన్యాసమిచ్చాడు. తమ పటాలాలలో రేగుతున్న స్వాతంత్ర్య భావాల గురించి వాళ్ళకి అంత బాగా తెలుసు. బహద్దూర్‌షా 70-80 ఏళ్ళ వృద్ధుడు పాండిత్యం గల కవిగా పేరున్న వాడే, కాని పరిపాలనా సామర్థ్యం, సైనిక విషయ పరిజ్ఞానం కలవాడు కాదు. చక్రవర్తిత్వం స్వీకరించడానికి బహద్దూర్‌షా సందేహిం చాడు. దానికి ఆయన అభ్యంతరాలు బహుముఖం కాని సైనిక ప్రతినిధులు తమ పుర ప్రముఖులు వదలలేదు. బహద్దూర్‌షా భార్య బేగం జీనత్ మహల్ కూడా వారితో చేరి భర్తమీద వత్తిడి తెచ్చింది. కానీ ఆయన సందేహాలు తీరలేదు. తన వద్ద ధనం లేదని, జీతాలు ఇవ్వలేనని ఒక అభ్యర్థనం. కానీ సైనిక ప్రతినిధులు, ఆ భయం అనవసరం మన్నారు. దేశంలోని ఖాజాలన్నింటి నుంచి తెచ్చి ఆయన ముందు పరుస్తామన్నారు. చిట్టచివరకు బహద్దూర్‌షా అంగీకరించారు. వెంటనే ఆయన భారత చక్రవర్తిగా నియమింపబడ్డాడు. తిరుగుబాటు చేసిన హిందూ సిపాయిలు మొగలాయి రాజ వంశీకుణ్ణి చక్రవర్తిగా ప్రతిష్టించి, సైనిక వందనం చేశారు.

పంజాబ్ సంఘటన :

మీరట్‌లో సిపాయిల తిరుగబడ్డారన్న వార్త తెలియ గానే పంజాబ్‌లోను సరిహద్దు రాష్ట్రాలలోను ఉన్న ఇంగ్లీషు అధికారులు అతివేగంగా జాగ్రత్తలు తీసుకున్నారు. రూపాయిలు గుప్పించి సరిహద్దుల్లో వున్న పటానుతెగల్ని కూడబెట్టుకున్నారు. ఉపాయాలతో పంజాబ్‌లో వున్న సిక్కులకు తమ హిందూ, ముస్లింలకు మధ్య పొత్తు ఏర్పడకుండా చేశారు. సిక్కుల్లో వున్న ఒక అమాయక విశ్వాసం ఢిల్లీ సింహాసనం పట్ల వాళ్లకు అమితమైన ద్వేషం, ఇంగ్లీషు వాళ్లకు బాగా తోడ్పడింది. సిక్కుల గురువు గోవింద సింగును ఔరంగజేబు హత్య చేయిం చాడు. ఆ ఔరంగజేబు వంశీకుడే బహద్దూర్‌షా ఆయన ఢిల్లీలో చక్రవర్తిగా ప్రకటించబడ్డాడు. తమ గురువును చంపించిన మొగలాయి వంశాన్ని నిర్మూలించడం సిక్కుల బాధ్యత అని ఇంగ్లీషు వాళ్ళు బోధించారు. తమ గురువును హత్యచేసిన దానికి ప్రతిక్రియగా ఓ రోజున సిక్కులు ఢిల్లీ నగరాన్ని నేలమట్టం చేస్తారంటూ భవిష్యవాణి ఉన్నట్లు సిక్కు ప్రజానికంలో ఓ కథ కూడా ప్రచారంలో వుంది.

ఢిల్లీకి దక్షిణంగా వున్న ఆలీఘర్ మొదలైన ప్రాంతా లలో సిపాయిల తిరుగుబాటుకి ఇంగ్లీషు వాళ్ళే ఒక విధంగా తోడ్పడ్డారు. అంతకు ముందే అధికారులు చిచ్చుపెట్టారు. మే నెలలో ఒక బ్రాహ్మణ యువకుడు బొలాంద్ అనే చోట జనంలోనూ సిపాయిలలోనూ విప్లవ ప్రచారం చేస్తుండగా అధికారులకు దొరికిపోయాడు. ఇంగ్లీషు వాళ్ళు ఆయనకు మరణశిక్ష వేశారు. ఇంక ఎవ్వరూ విప్లవం పేరు చెప్పడానికి కూడా భయపడేటట్లు చేయాలనుకున్నారు. మే 20వ తేదీన ఆలీఘర్ కవాత్ మైదానంలో, ఆలీఘర్‌లోనూ మెలాంద్‌లోనూ వున్న సిపాయి పటాలాల్లో నిలబెట్టి వారి ఎదుట ఆ యువకుడ్ని ఉరి తీశారు. బ్రతికుండగా ఆ యువకుడి ప్రయత్నాలు ఫలించాయో లేదో చెప్పలేము గానీ చనిపోయి మాత్రం సాధించాడు. ఆయన ఉరి తీయడంతో సైనికులు ఉడికిపోయారు. అంత వరకు మహా పెంకితనంగా నిలబడ్డ తెల్లవాళ్ల కాళ్ళు వణికాయి.

అంత ఆవేశంలో కూడా సిపాయులు వాళ్ళ మీద కసి తీర్చుకునేందుకు కూడా ప్రయత్నించలేదు. ప్రాణాల మీద ఆశ వుంటే నగరం వదిలి పొమ్మన్నారు. అంతే ఆ మాట వచ్చిందే చాలని తెల్లవాళ్ళంతా పెళ్ళాం పిల్లలతో నగరాన్ని వదిలిపోయారు. ఆలీఘర్ స్వాతంత్ర్యం ప్రకటించ బడింది. ఇది జరిగి రెండురోజులకు గానీ ఈ వార్త మీన్‌పూర్‌లో తెలియలేదు.

వారణాసి సంఘటన :

దేశమంతటా సిపాయి పటాలాలు ఒకదాని వెనుక ఒకటి విప్లవంలో చేరుతున్న వార్తలు వినగానే వారణాసి లోని బ్రిటీష్‌వాళ్ళు కళ్ళు తెరచి ముందుగా జాగ్రత్త పడ్డారు. మద్రాసు నుంచి జనరల్ నీల్ నాయకత్వాన బలమైన ఇంగ్లీష్ సైన్యం వారణాసి చేరాక నగరంలో వున్న సిపాయ పటాలాల చేతుల్లోంచి ఆయుధాలు తీసుకోవ డానికి ప్రయత్నించారు. సంస్థానాలకు సంపదలను పోగొట్టుకుని కాశివిశ్వేశ్వరుని సన్నిధిలో కాలం గడపటానికి వచ్చిన సిక్కురాజులు, తమ సర్దార్‌లు, వారి బలగాలు ఈ ప్రయత్నాలలో ఇంగ్లీషు వాళ్ళకి ఎంతో సేవ చేశారు. వారణాసి రాజు కూడా తన సర్వస్వాన్ని బ్రిటీష్ ప్రభుత్వాన్నే నిలబెట్టడానికి ప్రయత్నించాడు. బెనారస్ సమీపంలో వున్న ఆజీంఘర్ అనే చోట సిపాయి పటాలాలు జూన్ నెల 3వ తేదీన తిరగబడ్డాయి. ఆ సమయంలో అధికారులంతా పెద్ద విందులో వున్నారు. తుపాకీ చప్పుడు వినగానే వాళ్ళ ప్రాణాలు పైనవి పైనే పోయాయి. సామాన్యుల పరిస్థితి చూసి సిపాయులు జాలిపడ్డారు. వారికేమి హాని లేదని హామిచ్చారు. ఈ వార్త తెలియగానే జనరల్ నీల్ బెనారస్ లోని సిపాయి పటాలం నుంచి ఆయుధాలు లాగేయలను కున్నారు. వెంటనే వారిని కవాత్ మైదానానికి తెచ్చారు. బెనారస్ ఇంగ్లీషు వాళ్ళ చేతుల్లో సురక్షితంగా వుండి పోయింది. దానిని స్థావరంగా చేసుకుని ఆ ప్రతిహింసకు ఇచ్చిన తాత్విక నిర్వచనం. విప్లవం ప్రారంభమైనది మొదలు అక్కసుతో ఇంగ్లీషు వాళ్ళు చేసిన దారుణాలు జూన్ నెలాకరుకే కాన్పూర్‌లో ప్రతిధ్వనించాయి. ఆ ప్రతిహింసావేశంలో రమారమి 1000మంది ఇంగ్లీషు వాళ్ళు మగ, ఆడ, చిన్న, పెద్ద తేడాలేకుండా ప్రాణాలు పోగొట్టుకున్నారు. కాన్పూర్ వద్ద విప్లవ సైన్యాలకు నాయకత్వం వహించిన 'శ్రీమంత్ నానాసాహెబ్' పీష్వా వంశీయుడు. 1818లో కిర్కీ వద్ద జరిగిన యుద్ధంలో ఓడిపోయాక, రెండవ బాజీరావు పీష్వాను ఇంగ్లీషువాళ్ళు కాన్పూర్‌కు పన్నెండు మైళ్ళలో వున్న బీథూర్‌లో మకాం పెట్టించారు. ఆయనకు నానాసాహెబ్ దత్త పుత్రుడు. పీష్వా బాజీరావు, చనిపోయాక ఆయనకు ఇంగ్లీషు వాళ్ళు ఏటేట ఇస్తున్న భరణాన్ని నానాసాహెబ్‌కు ఎగబెట్టారు. నానాసాహెబ్, ఝాన్సీరాణి లక్ష్మీబాయి ఇద్దరూ బీథూర్‌లో పెరిగిన వారే.ఇద్దరూ బ్రిటీష్‌వారి అన్యాయాలకు బలైనవారే. జూన్ 26న విప్లవకారులకు స్వాధీనమైంది కాన్పూర్. ఇంగ్లీష్ వాళ్ళు చేసిన ఘోర దురంతాలు భారతీయులను కూడా రాక్షసులుగా మార్చే శాయి. వాళ్ళ గుండెరాయి చేసేసుకుని అంత క్రౌర్యం తోనూ కసితీర్చేసుకున్నారు.

అయోధ్య రాజధాని లక్నో. విప్లవ కాలం నాటికి అక్కడ బ్రిటీష్ అధికారి సర్ హెన్రీ లారెన్స్. తెలివి, సామర్థ్యం గలవాడు. మీరట్‌లో తిరుగుబాటు జరిగిన వార్త వినగానే ఆయన రెసిడెన్సీ కోటలోకి ఇంగ్లీషు వాళ్ళందరిని చేర్చి శిక్షణనిచ్చాడు. అనుకున్న ప్రకారం మే 31న లక్నోలో పటాలాల తిరగుబాటు చేసింది. జూన్ 10వ తేదీనాటికి రాష్ట్రంలో ఎక్కడా కూడా బ్రిటీష్ పరిపాలన నామ రూపాలు లేకుండా పోయింది. అయోధ్యలో విప్లవాన్ని గూర్చి చెప్పేటప్పుడు మౌలీ అహమ్మదుషాను గురించి చెప్పటం చాలా ముఖ్యం. ఈయన మొదట మద్రాసు ప్రాంతం నుంచి వచ్చారు. గొప్ప పండితుడు, వక్త. అయోధ్య రాష్ట్రంలో తాలూకాదారుడిగా పనిచేశాడు. అయోధ్యను బ్రిటీష్ వాళ్ళు కలిపేసుకున్నది మొదలుకుని ఆయన భారతదేశం నుంచి తెల్లవాళ్లను తరిమేయడమే తన జీవిత గమ్యం చేసుకున్నారు. ఇతర ప్రాంతాలలో విప్లవ నాయకులతో సంబంధాలు పెట్టుకున్నారని అరెస్టు చేశారు. రాజద్రోహ నేరంమోపి ఈయనకు ఉరిశిక్ష విధించారు. ఇక ఒకటి రెండు రోజుల్లో శిక్ష అమలు

జరుగుతుందనగానే జూన్ 9వ తేదీన ఫయిజాబాద్‌లో సిపాయిల తిరుగుబాటు చేశారు. జైళ్ళను బ్రద్దలు కొట్టారు. మౌల్వీ బయటకు రాగానే విప్లవానికి నాయకత్వం వహించారు, ఆయన మంచి పరిపాలనాదక్షుడు.

ఆగ్రా సంఘటన :

జూన్ 14న తిరుగుబాటు చేసి రాజును నాయకత్వం వహించమని పిలిచారు. విప్లవ సేనలు ఆగ్రాను పట్టుకోవాలని ఆలోచన చేశారు గాని వీలుపడలేదు. కానీ జూన్ నెల ఆఖరులో నసీరాబాద్ నీమచ్‌ల నుంచి విప్లవ సైన్యాలు ఆగ్రా మీదకి వచ్చాయి. యూరోపియన్లు అంతా కోటలో దూరి విప్లవ కారులతో యుద్ధం చేయడానికై కోట సంస్థానం పంపిన ఆశ్విక సేనను పంపించారు. కానీ ఆ ఆశ్విక సైన్యం విప్లవకార్లతో చేరిపోయింది. జులై 5వ తేదీన బ్రిటీష్ సైన్యం ఫిరంగులతో విప్లవకారుల్ని ఎదుర్కొన్నారు. కానీ వారు ఎంతో సేపు రంగంలో నిలబడలేక పోయారు. వచ్చిన 500మంది యూరోపియన్లలో 50మంది చనిపోయారు. ఆగ్రా కోటలోకి ఇంగ్లీషు వాళ్ళని నెట్టివేశాక సిపాయి పటాలాలు ఢిల్లీ వైపుగా బయలు దేరాయి. దారిలో వారిని అడ్డగించడానికి భరత్‌పూర్ రాజా తన సేనలను పంపించాలనుకున్నాడు. వారు విప్లవ కారులతో యుద్ధం చేయడానికి నిరాకరించారు. సింధియా లాగే ఇందూర్‌లో హోల్కార్ కూడా విప్లవం చేరడానికి అంగీకరించలేదు. కాని గ్వాలియర్‌లో లాగే ప్రజలు సైనికులు తిరగబడ్డారు.

ఇంగ్లీషు సైన్యాలు ఢిల్లీ నగరాన్ని ఆనుకొని వున్న గుట్టల వరసను ఆక్రమించి బైటాయించాయి. ఆశ వున్న ఢిల్లీని ముఖాముఖి ఎదిరించి పట్టుకోగలమన్న ధైర్యం వాళ్ళకి లేదు. ముట్టడేసి కూర్చుని సహాయ సైన్యాల కోసం కబుర్లు పంపారు. వాటి రాక కోసం నిరీక్షిస్తున్నారు. అయినా విప్లవ సేనలు వారిని కూర్చొందమన్నా కూర్చోనియలేదు. జూన్ 12, 17, 20, 23 తేదీలలో నాలుగు రోజులకి, మూడు రోజులకి ఒకసారి ఇంగ్లీష్ స్థావరాల మీదకి వచ్చి పడుతున్నారు. గెలుపో, ఓటమో శత్రువుని మాత్రం ఏమరిపాటు ఉండనీయడం లేదు. జూన్ నెలలో జరిగిన దాడులలో 20వ తేదీన నసీరాబాద్ సిపాయిల దాడి జరిగింది. 1857 సెప్టెంబర్ 14వ తేదీన ఇంగ్లీషు సేనలు నాలుగువైపుల నుంచి ఢిల్లీ పట్టుకునేందుకు బయలు దేరాయి. యుద్ధ విజ్ఞానం కొరవడినా విపరీతమైన పట్టుదల తమ ధైర్యంతో పోరాడిన సిపాయిలు, వీరీ ఎత్తులను చిత్తుచేశాయి. 66మంది సైనికోద్యోగులు 1100మందికి పైగా సైనికులు చనిపోయారు. ఆ చావులు చూసేసరికి ఇంగ్లీషు సేనలలో కంగారు పుట్టింది. వెనక్కి తిరిగిపోదామని కొందరు, ముందుకు నడవాల్సిందేనని కొందరు అభిప్రాయపడ్డారు. చివరకు ముందుకు నడవాల్సిందేనని నిర్ణయించి నిలబడ్డారు.

ముగింపు :

ఈ విధంగా 1857, 1858లలో జరిగిన బారత స్వాతంత్ర్య పోరాటం భారతీయుల ఓటమితో ముగిసింది. ఆ యోధులు పోయిన వారు వేసిన విత్తనం విఫలం కాలేదు. వారు వెలిగించిన జ్యోతి అనేక రూపాలలో వెలుగుతూనే వచ్చింది. వారి ప్రాణాహుతి 90 ఏళ్ళకు గాని ఫలించలేదు. ఈలోపున ఎన్ని వేలు,లక్షల మంది ఆ జ్యోతి వెలుగుతూనే ఉండటానికి తమ సర్వస్వం దార పోసారు. వారి త్యాగాలు ఫలించాయి. భారతభూమి స్వతంత్రమైనది. స్వతంత్ర భారతదేశం ఆనాటి యోధులకు జోహార్లిప్పిస్తుంది. 1957-58లలో జరిగిన భారత స్వాతంత్ర సంగ్రామమును ఆనాటి ఘట్టాలను సైన్యాలు పన్నిన ఎత్తును దేశం మరచిపోలేని దాడులను క్రమ పద్ధతిలో చెప్తూ ఏ సమయంలోనైనా తిరిగి అక్కడికి తీసుకెళ్ళగల సత్తా ఈ 'నూరేళ్ల క్రితం' రచనకు ఉంది. ఈ అనుభూతి కలిగించిన రచయిత గొప్పవారని చెప్పటంలో సందేహం లేదు.

ఆధార గ్రంథాలు :

1. 'నూరేళ్ళ క్రితం' నవల - మహీధర రామమోహనరావు
2. 'ముఖాముఖి'-'మహీధర'తో ఎ.బి. ఆనంద్, యూట్యూబ్

★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

"భారతదేశ చారిత్రక శిల్పాలు - ఒక అవలోకనం"

- డా॥. డి. సతీదేవుడు
చరిత్ర ఉపన్యాసకులు, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల (ఎ), అనంతపురము.

- డా॥. యం. రమేష్
చరిత్ర ఉపన్యాసకులు, ప్రభుత్వ పురుషుల కళాశాల (ఎ), కడప.

ప్రపంచంలో సృష్టి, స్థితిలయాది కృత్యములు నిర్వహించుటకు కారణకర్తయైన భగవంతుడున్నాడని వేదాది సమస్త శాస్త్రములు వక్కాణించుచున్నవి. ఆ భగవంతుడు కేవలము మనస్సంకల్పము చేతన సర్వదేవ, మానవ, పశు, పక్షి, క్రిమి, కీటకాదులను, నానాశైల, తరులతాదులను, సముద్ర, నదీ నిద సరోవరములను నిర్మించి రూపనామ రహితమైయున్న ఈ బట్టబయలును రూపనియ సహితమైన ప్రపంచముగా ప్రకాశింపజేసెను. ఇటువంటి సర్వబ్రహ్మాండ సమూహ నిర్మాణమునకు మూలపురుషుడగుచే, భగవంతునకు విశ్వకర్మయని నామంబిడిరి.

శిల్పములు :

శిల్పములు రెండు విధములు. దేవశిల్పము, మానుష శిల్పము. భగవంతుని సంకల్ప సృష్టిచే మనస్సునకు గోచరించిన నానా జీవస్వరూపములు సజీవాకారములై ఆ భగవంతుని గర్భగోళమను యీ జగత్తు నందు సంచరించుచున్నవి. శిల్ప బ్రహ్మ యొక్క సంకల్పజనిత మైన నానా దేవస్వరూపములు సజీవములో సంచరించుట లేనందున ఆ శిల్పి తన మనస్సంకల్ప సృష్టిచే గోచరించిన రూపములను శిలా, లోహ, మృత్తికాది ధాతువులతో నిర్మించి వేదమంత్రయంత్రాది సంస్కారములతో జీవకళా న్యాసాదులతో ప్రాణప్రతిష్ఠ గావించి బాహ్య ప్రపంచ ప్రజానీకములు సందర్శించునటు చేయుచున్నాడు. దేవశిల్పములు గల్పించునట్టి మహాశిల్పులకు వేదాచారి శాస్త్రపరిజ్ఞానముండి తీరవలెను. ఇట్టి విజ్ఞాన సంపత్తి గల మహానీయుడే శిల్పపుంగవుడన బడుచున్నాడు.

శిల్పాలలో ప్రధానంగా స్థల, రూప, భావలనే మూడు అంశాల మధ్య సమన్వయం చూడవచ్చు. శిల్పాలు మతేతరమైన, లౌకిక, ప్రాకృతికాంశాలును కూడా సమన్వయం చేస్తాయి. శిల్పాలలో శిల్పికి స్వేచ్ఛ వుంటుంది. అంతడు శిల్పాన్ని తీర్చిదిద్దడంలో కాని శిల్ప సందర్భాన్ని అలంకరించడంలో సంపూర్ణమైన అధికారం కలిగి ఉంటారు.

మానవుడు పుట్టినప్పటి నుండి కడతేరేవరకు శిల్ప శాస్త్రంతో సంబంధం కలిగియున్నాడు. అతని ఇహపరలోక జీవితములకు, పారమార్థిక జీవితమునకు శిల్పం అత్యంతావశ్యకమై యొప్పుచున్నది. అందువల్లనే భారతదేశంలో శిల్పశాస్త్రం బహుముఖాలుగా విస్తరిల్లినది. శిల్పశాస్త్ర గ్రంథములలో మనకీనాడు దాదాపు నాలుగు వందలకు పైబడిన గ్రంథముల సంఖ్య గోచరించుచున్నది. మయ బ్రహ్మగ్రంథము మయవాస్తు, మయ శిల్పం, మయమతం, విష్ణుధర్మోత్తరం మొదలైన గ్రంథములు నేడు లభించుచున్నవి. విష్ణుధర్మోత్తరం అను గ్రంథమువాపీ కూపతటాకాది నిర్మాణములను గృహ, భవన ప్రాసాదాది నిర్మాణములను, దేవాలయ, మంటప, గోపురాది నిర్మాణములను ప్రకటించుచున్నవి.

భారత చరిత్రలో శిల్పులకు విశిష్టస్థానమున్నది. రాజుల ప్రోత్సాహము వలన ఆసేతు హిమాలయ పర్యంతం దేవాలయాలు, స్థూపాలు, విహారాలు, రాజ మందిరములెన్నో నిర్మింపబడినవి. శిల్పులు తమ నైపుణ్యమును చూపుట కాకాలమునందు సంపూర్ణావకాశము లభించినది. జక్కనాచార్యులు, డక్కనాచార్యులు, నాగ్నజిత్తు మున్నగు మహాశిల్పులు పెక్కురు శిల్ప శాస్త్రమును రచించినారు. అజంతా, నాగార్జునకొండ,

అమరావతి ఎల్లోరాలోని కైలాస దేవవాలయంలోను ప్రసిద్ధి శిల్పములు సృష్టింపబడినవి. ఎన్నో విగ్రహములను మనం చూస్తున్నాము. ఈ విగ్రహ నిర్మాణము చాల గొప్పది. దీనినే ఇంగ్లీషులో 'ఐకనోగ్రఫి' అంటారు.

భారతీయ శిల్పాలు - చారిత్రక పరిణామం :

క్రీ.పూ. మూడు వేల సంవత్సరముల నాడే శిల్పకళ ఉచ్ఛస్థితిలో ఉన్నదని మొహంజదారో, హరప్పానగరాలలో దొరికిన శిల్పావిశేషముల వలన తెలియుచున్నది. ఉత్తర హిందూస్థానములో మౌర్యచక్రవర్తుల, కనిష్కుని, గుప్తరాజుల హర్షవర్ధనుని కాలములలోను, దక్షిణభారత దేశమున శాతవాహన, చోళ, చేర, పాండ్య, కాకతీయ రాజుల కాలంలోను శిల్పకళ ధారావాహికంగా అభివృద్ధి చెందెను. మౌర్య చక్రవర్తులలో ముఖ్యుడైన అశోకుని కాలంలోను అనగా క్రీ.పూ. 232 ప్రాంతంలోబౌద్ధధర్మ సూత్రాలు చెక్కబడిన శిలాశాసనాలు, స్థంభశాసనాలు, సాంచి, బుద్ధగయ మొదలగు స్థూపాలు జగత్ప్రసిద్ధి గాంచినవి. క్రీ.పూ. ఒకటవ శతాబ్దంలో పరిపాలించిన కనిష్కుడు గొప్ప శిల్ప కళాభిమాని. తక్షశిల యందు రమణీయమైన బౌద్ధస్థూపాలను కట్టించెను. ఇతని కాలంలోనే బౌద్ధ గ్రీక్ శిల్పకళల కలయిక వలన "గాంధార శిల్పమును" ఒక అభినవ శిల్ప కళారూపం భారతదేశంలో ఉదయించినది. గుప్త రాజుల కాలాన్ని భారతదేశ చరిత్రలో స్వర్ణయుగం అంటారు. ఈ కాలంలో బౌద్ధస్థూపాలతో పాటు శిల్పభూయిష్టమైన శైవ, వైష్ణవ దేవాలయాలు కూడా విరివిగా కట్టబడినది. ప్రపంచ విఖ్యాతి గాంచిన అజంతా గుహశిల్పాలు గుప్తరాజుల కాలంలోనే పూర్తి చేయబడినది. భారత శిల్ప కళారీతులు బర్మా, సయాం, కంబోడియా, జపాన్, చైనా, ఇండోనేషియా, టిబెట్టు మొదలగు ఆసియా దేశాలకు వ్యాపించెను.

క్రీ.శ. 13వ శతాబ్దము నుండి 17వ శతాబ్దము వరకు అనగా భారతదేశంలో పాశ్చాత్యులు ప్రవేశించే వరకు క్రమముగ అరబిక్ కళారూపాలు కూడా భారతదేశమున అచ్చటచ్చట కాననగును. శాలివాహన శకములో అమరావతిలో కట్టబడిన పాలరాతిస్థూపాలపై బుద్ధదేవుని జన్మవృత్తాంతము, జాతక కథలు ఆకర్షణీయమైన రూపంలో చెక్కబడినవి. నాగార్జున కొండ శిల్పరాశి, ఆంధ్ర మహాశిల్పుల ఘనతను వెల్లడించుచున్నది. చోళ రాజులలో గొప్పవాడగు రాజరాజు తన దిగ్విజయ యాత్రలకు సంబంధించిన దృశ్యాలను బృహదీశ్వరాలయ కుడ్యాలపై అత్యంత కళానైపుణ్యముతో చెక్కించెను. పల్లవరాజుల కాలంలో మహాబలిపురంలో బ్రహ్మాండమైన ఏకశిలా రాతిరథాలును తయారుచేసిరి. భారతీయ అజ్ఞాత మహా శిల్పులు అజంతా కొండలలో గుహలను తొలచి గుహలలో బుద్ధదేవున చరిత్రకు ఆనాటి సాంఘిక సంస్కృతిక జీవితానికి సంబంధించిన దృశ్యాలను మరియు వివిధ జంతువుల ప్రకృతి సిద్ధమైన స్వరూపాల ప్రతిరూపాలను అపురూంగా మలచిరి. అజంతా గుహా శిల్పం భారతీయ శిల్పకళకు ప్రసిద్ధి చెందింది.

భారతీయ శిల్పకళ అపూర్వమైనది. శాస్త్రసమ్మత మైనది. గుణాత్మకంగాను మరియు కళాత్మకంగాను కొన్ని వేల సంవత్సరములనాడే ఉత్తమ స్థాయి నందుకొన్నది. ప్రాచీన భారతీయ శిల్పకారులు కల్పనారూపాలకంటే వాస్తవ రూపాలకే ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చియున్నారు.

శాస్త్ర వైదుష్యానికి, నిర్మాణ కౌశలంతో మెరుగుపెట్టిన వారు భారతీయ మహాశిల్పులు. శిల్పశాస్త్రము నందేగాక వాస్తుశాస్త్రము నందు వీరు అత్యంత నిపుణులు. గ్రామ గృహ నిర్మాణము నందును వీరిది అందెవేసిన చేయి. ధ్యానము, తపస్సు, దేవతారాధన, యోగానుష్ఠానము లేనిదే శిల్పికానేకాదు. భక్తి జ్ఞాన వైరాగ్యములతో బాటు లోకసేవా నిరతి, మానవ కళ్యాణ దీక్ష వీరికి సహజంగా కలవు. వీరు కేవలం ధనార్జనకే పాటు పడలేదు. భోజన మిడినంత మాత్రముననే భూనభోంతరాళములను సైతము వ్రయ్యలు చేసి అత్యద్భుత శిల్పకళా మండలములను సృష్టించిన కళావేత్తలు వీరు. నిష్కాను నిరాడంబర సేవ వీరికి ఉగ్గుపాలతో నేర్చుకొనిన విద్య. ఇంతటి

మహాశిల్పములను నిర్మించియు, వానిపై మారు మూలనైనను వారి పేర్లు చెక్కుకొనలేదు. వీరందరు అజ్ఞాత శిల్పులే.

ఉపసంహారం :

భారతదేశపు ప్రాచీన నాగరికతను కండ్లకు కట్టి చూపెట్టిన వారు శిలా శిల్పులు. తొలి భారత ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ ''భారతదేశంలోని శిల్పాలు ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా తత్వము, సాహిత్యాన్ని ప్రతిఫలిస్తూ అవిచ్ఛిన్న క్రమాన్ని వ్యక్తం చేస్తూ భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయి'' అని కొనియాడారు. భారతీయులు తమ ప్రాచీన నాగరికతను విదేశీయులకు చూపి గర్వించుచున్నారు. నేటికిని ప్రపంచపు నలువైపుల నుండి వచ్చు విదేశీయుల పొగడ్తలను వీరు అందుకొనుచున్నారు. భారతీయ శిల్పుల కీర్తి చంద్రికలు దశ దిశల వ్యాపించి యున్నది.

భారతీయ శిల్పాలు కేవలం మతపరమైన అభిప్రాయాలను వ్యక్తీకరించడమే కాక ప్రకృతికి, మానవ జీవితానికి గల దగ్గరతనాన్ని పరస్పర ప్రభావాన్నిద్యోతకం చేస్తున్నాయి. అందువల్లనే మానవ స్వభావంలోని సాత్విక, రాజసిక, తామసిక ధోరణులన్నీ ఈ శిల్పాలలో అభివ్యక్తం అవుతున్నాయి. ఈ శిల్పాలు పరిశీలించడం ద్వారా ఆ కాలం చరిత్రలో మానవ నాగరికత, మానవ స్వభావం ఏయే పరిణామాలకు గురి అయి ఉంటాయో చెప్పడం వీలవుతుంది.

ఉపయుక్త గ్రంథాలు :

1) ఎలిమెంట్స్ ఆఫ్ హిందూ ఐకనోగ్రఫీ - టి.ఏ. గోపినాథరావు
2) హిందూ ఐకనోగ్రఫి - ఎస్.పి. తివారి
3) స్టడీస్ ఇన్ బుద్ధిస్ట్ ఐకనోగ్రఫీ - డి.సి. భట్టాచార్య
4) ఇండియన్ ఆర్కిటెక్చర్స్, హిందూ, బుద్ధిస్ట్, జైన్ - పెర్సిబ్రౌన్
5) ఇండియన్ ఆర్ట్ అండ్ ఆర్కిటెక్చర్ - జెంజిమన్ రోలాండ్

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగులో బ్లాగులు – వాటి ప్రాముఖ్యత

– సుధామల్ల ప్రవంతి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం.

భారతదేశంలో సమాచార వ్యవస్థ గత రెండు మూడు దశాబ్దాలుగా చాలా వేగంగా విస్తరించిందని చెప్పవచ్చు. ఈ సమాచార వ్యవస్థలో మొబైలు ఫోన్లు, ఇంటర్నెట్ కూడా అంతర్భాగంగా ఉండి తమదైన శైలిలో ఈ అభివృద్ధిలో భాగం పంచుకున్నాయి. నేడు ఇంటర్నెట్ అందుబాటులో లేని ప్రాంతం దేశంలో లేదు అని చెప్పడం అతిశయోక్తి కాదు.

ఇంటర్ నెట్ మన ఇంట్లో వుంటే సమస్త విజ్ఞాన భాండాగారం మన ఇంట్లో ఉన్నట్టే ఒక అడుగు ప్రయాణంలో ఉండే ఈ విజ్ఞాన భాండాగారం (కంప్యూటర్ పెట్టె) లో మనం ప్రపంచంలో ఏ వింత కాంచాలన్నా కాంచవచ్చు. భూగోళం చివరన ఉన్న వ్యక్తికయినా సమాచారాన్ని ఇవ్వవచ్చు. అందుకోవచ్చు. ఫలితంగా దేశాల మధ్య రాష్ట్రాల మధ్య సరిహద్దులు చెల్లాచెదురయ్యాయి. దూరప్రాంతాలు దగ్గరయ్యాయి. ప్రపంచమే ఓ చిన్న గ్రామంలా మారి భూతలస్వర్గంగా భాసిస్తోంది.

ఇంటర్ నెట్ అనేది ప్రపంచ వ్యాప్తంగా కలుపబడిన ప్రసార అల్లిక వ్యవస్థ. ఈ వ్యవస్థ వివిధ రకాలైన కంప్యూటర్ల మధ్య కలుపబడిన కొన్ని లక్షల వ్యక్తులకు సేవలందిస్తుంది. ఈ ఇంటర్ నెట్ అనేది వివిధ రకాల కప్యూటర్ ఆపరేటింగ్ సిస్టమ్ ల మధ్య కూడా సమ స్వయం కుదిర్చి సమాచారాన్ని బట్వాడా చేస్తుంది.

విశ్వవ్యాప్తమైన ఈ ఇంటర్ నెట్‌లో మీ ప్రోగ్రామ్ లోని సమాచారాన్ని ప్రపంచంలోని ఏ మారుమూల ప్రదేశానికైనా ఇంటర్ నెట్ కనెక్షన్ ఉన్న మరొక కంప్యూటర్ కు సమాచారాన్ని పంపిణి చేయవచ్చు. ఈ ఇంటర్ నెట్ కనెక్షన్ ద్వారా ఒక్కటేమిటి దేశాల సరిహద్దులు, ఆటలు, వార్తాపత్రికలు, క్లాస్ రూం పాఠాలు, జోకులు, పాటలు, సినిమా, వీడియో ఇలా చెప్పుకుంటూ పోతే అసలు ఇంటర్ నెట్ లేనివి ఏమిటా అని వెదకాలి. ఇంటర్ నెట్ గురించి సంక్షిప్తంగా చెప్పుకోవాలంటే ఇంటర్ నెట్ ను విశ్వంతో పోలిస్తే అందులో ఉన్న చిన్న చిన్న నక్షత్రల లాంటివి మన కంప్యూటర్ లు. అందుకే ఇంటర్ నెట్ ఈజ్ దా నెట్ వర్క్ ఆప్ దా నెట్ వర్స్ అంటారు.

ఇంటర్నెట్ చరిత్ర 1950లో ఆరంభమైన నెట్ వర్కింగ్ లతో పాటే ఆరంభమైంది అని చెప్పవచ్చు. 1950లో ఆరంభమైన ఈ కంప్యూటర్ల అనుసంధానం ఆ కంప్యూటర్ల మధ్య సమాచార వినిమయానికి అవకాశాన్ని కల్పించింది. 1990 నాటికి ఇలా అనుసంధానమైన కంప్యూటర్ల సంఖ్య విస్త్ర్రుతంగా పెరిగిపోవడంతో సమాచార వినమయం కూడా చాలా పెద్ద ఎత్తున జరిగింది. దీనితో ఎలక్ట్రానిక్ మొయిల్, మెసేజింగ్, ఇంటర్నెట్ ఫోన్ వీడియో కాల్స్, ఫోరంలు, బ్లాగులు, సోషల్ నెట్ వర్కులు, ఆన్ లైన్ షాపింగ్ల వంటి సేవలతో ఇంటర్నెట్ విశ్వవ్యాప్తంగా సంస్కృతి, వ్యాపారాలపైన తనదైన ప్రభావాన్ని చూపే స్థాయికి ఎదిగింది.

ఇంటర్నెట్ ఆసియాఖండంలోకి 1980 లలో ప్రవేశించింది. 1990 నాటికి ఇంటర్నెట్ సౌకర్యం ఆసియా ఖండంలోని దాదాపు అన్ని దేశాలలో అందుబాటులోకి వచ్చింది. ఇంటర్నెట్ ను వినియోగించుకోవడం తొలుత కాస్త క్లిష్టం అనిపించినా, తర్వాతి కాలంలో కంప్యూటర్ రంగంలో వచ్చిన మార్పులు ఈ సేవలను వినియోగించు కోవడాన్ని సులభతరం చేశాయి.

బ్లాగ్ అంటే ఆన్ లైన్ డైరీ అని నిర్వచించుకోవచ్చు. Web - log అనే రెండు ఆంగ్ల పదాల కలయిక నుండి పుట్టిన పదమే బ్లాగ్. డిసెంబర్17,1997 న జాన్ బర్గర్ అనే ఆయన మొదటిసారిగా ఈ పదాన్ని ఉపయోగించాడు. 1999 లో పీటర్ మెర్హోల్జ్ అనే వ్యక్తి Web log ని

సరదాగా విడగొట్టి We blog అని తన బ్లాగ్ లో పొందు పరిచారు, బ్లాగ్ అనేది Weblogకి పొట్టి పదంగాను, దాని క్రియగాను భావించారు, క్రమేణా Weకి blog అనే పేరు స్థిరపడింది. ఔవఎ అనే పదానికి నిఘంటు అర్థం సాలెగూడు అయినప్పటికీ ఆఅర్థం మరుగునపడి అంతర్జాలం అనే అర్థం ప్రాచుర్యం లోకి వచ్చింది. log అంటే రోజువారీ వ్యాపారపు లెక్కలు. అయితే ఈ అర్థం కూడా పోయి రోజువారి, తేదిలవారీగా దినచర్యల్ని అంతర్జాలంలోని బ్లాగులు ప్రచురించు కోవడం అనే అర్థమే నేడు కనబడుతుంది. ఆంగ్లంలోని ఎశ్రీశీస్త్ర అనే ఆంగ్ల పదాన్ని యధాతథంగా తెలుగులోనికి తెచ్చుకుని ఆ పదాన్నే మనమూ వాడు తున్నాం.

బ్లాగుల్లో వ్యాసాలు, సలహాలు, విమర్శలు, వైద్యం, సాంకేతికం, చరిత్ర, హాస్యం, ఛాయాచిత్రాలు, సమీక్షలు, సాహిత్యం ఇలా అన్ని అంశాలను చేర్చుకుంటూ ముందుకు పోవటం మనం గమనించవచ్చు. మనం ఒకసారి రాసిన విషయాన్ని ప్రచురిస్తే దాన్ని టపా అని పిలుస్తా. అంటే బ్లాగు రచయిత ఈ టపా ద్వారా పాఠకుల్ని పలకరిస్తాడు.

ఇంకా చెప్పాలంటే ఇది అంతర్జాల దినచర్య పుస్తకం అని చెప్పుకోవచ్చు. డైరీలో రాసుకునే విషయాలకి నియమ నిబంధనలు ఉండవు. అంటే మనసులో నుండి వచ్చే ప్రతిమాటని డైరీలో రాసుకుంటాము. డైరీ పూర్తిగ వ్యక్తిగతమైనది. అది అందరికి ప్రదర్శనగా ఉంచలేము. బ్లాగు కూడా డైరీ వంటిదే అయినా అది అంతర్జాలంలో ప్రచురించాక బ్లాగ్ పాఠకులందరికీ దాన్ని చూసే అవకాశం కలుగుతుంది. (అందువల్ల బ్లాగు రచయిత ఈ విషయాన్ని ద ృష్టిలో వుంచుకుని బ్లాగు టపాలను రాయడంలో జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. పూర్తిగా వ్యక్తిగత విషయాలను అశ్లీల, సామాజిక, వ్యతిరేకాంశాలను బ్లాగుల్లో ప్రచురించకుండా ఉంటే మంచిది.)

ఒక బ్లాగులో ఎన్నో రకాలైన అంశాలను టపాలుగ ప్రచురించవచ్చు. బ్లాగు టపాలను ప్రతిరోజు రాయాలన్న నియమ నిబంధనలేమీ ఉండవు. వ్యక్తిగత బ్లాగులు రాసేవాళ్లకి లేదా తమ బ్లాగుల్ని తాము ఎంచుకున్న పాఠకులకి మాత్రమే కన్పించేలా చేసుకునే సౌలభ్యం కూడా ఈ బ్లాగుల్లో ఉంటుంది.

బ్లాగులలో చర్చలు, వాదోపవాదాలు జరుగుతూ ఉంటాయి. అందువల్ల పాఠకుడు కూడా ఇంకొకరి బ్లాగుల్లో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం కూడా ఉంటుంది. ఒకరకంగా చెప్పాలంటే బ్లాగు కూడా ఒక వెబ్ సైట్ వంటిదే. ఈ బ్లాగులన్నీ ఉచితంగా ఏర్పాటు చేసుకునే వీలుంది. బ్లాగు ఒక మీడియాలాగ పని చేస్తుంది. ఇప్పుడు మనకు అందుబాటులో ఉన్న టి.వి. రేడియో, న్యూస్ పేపర్ వంటి మాధ్యమాలు ప్రజలకి ఎంత వరకు అందుబాటులో ఉన్నాయో మనకు తెలి సిందే. వారు ఒక వార్తను ప్రకటించిన తర్వాత ఒక పౌరుడు తన అభిప్రాయాన్ని తెలియ జేయడానికి అవకాశం ఉం డదు. వారికి మన అభిప్రాయాన్ని తెలియజేసినా వారు వెంటనే ప్రచురించే అవకాశం ఉండదు. ఒకవేళ మీడియా వారు పౌరుని అభిప్రాయాన్ని తిరిగి ప్రచురించేలోగ ఆ సమస్య, దేశ రాజకీయాలు వెంటవెంటనే మారిపోతూ ఉంటాయి. టి.వీ ల వంటి వాటిలో వారికి అందు బాటులో ఉన్న ప్రజలతో మాత్రమే చర్చలు నిర్వహించి అభిప్రాయ సేకరణలు చేస్తారు.

అయితే బ్లాగుల్లో మాత్రం ఒక టపా ప్రకటించిన వెంటనే దాన్ని అంతర్జాలం లోకి ప్రసారం చేసే అగ్రిగేటర్లు ఉన్నాయి. ఉదా : మాలిక, కూడలి, జల్లెడ, హారం. అత్యంత వేగవంతమైన ఈ వ్యవస్థ వల్ల బ్లాగు త్వరగా ప్రచురించటం చేత అందరికీ అందుబాటులోకి వస్తుంది. బ్లాగుని చదివిన పాఠకులు ఆ సమస్యలపై గాని లేదా దాని మీద అభిప్రాయం గాని వెంటనే తెలియజేసే అవకాశం బ్లాగులోకే ఉంటుంది. దానివల్ల ఆ అంశం మీద పాఠకులు ఎంతమందైనా స్పందించి తమ విభిన్న మైన అభిప్రాయాలను చెప్పటం వల్ల ఆలోచనాత్మక మైన చర్చలు జరిగే అవకాశం ఉంటుంది. ఈ పరిణామాలను

మనం పరిశీలిస్తే ఇతర మాధ్యమాల కన్నా బ్లాగు సందేశం త్వరగా ప్రజల్లోకి వెళుతుంది. ప్రజల అభిప్రాయాలను కూడా అంత తొందరగా తెలుసు కోగలుగుతారు.

అయితే బ్లాగు పుట్టకముందు అంతర్జాలంలో చర్చావేదికలు ఉండేవి. ఆ చర్చా వేదికలన్నీ ఒక వెబ్ సైట్ లో నిర్వహించేవారు. ఒక చర్చనీయాంశాన్ని చెప్పిన తరువాత పాఠకుల అభిప్రాయాలన్నీ దానికింద వస్తుండేవి. 1983 -84 ప్రాంతంలో bren E red man అనే వ్యక్తి mod bar పేరుతో ఒక సంగ్రాహకగూడు ప్రారంభించాడు. ఇతని సైట్లలో టపా అయిన అభిప్రాయాల క్లుప్తీకరణలు ఆ సంగ్రహకగూటిలో ప్రదర్శిత మయ్యేవి. ఇతర గూళ్లకి లంకెలు ఉండటం వల్ల మూడ్ బార్ ని మనం ప్రపంచంలోనే తొట్టతొలి బ్లాగుగ పరిగణించవచ్చు. కాని అది ఎనిమిది నెలలకు 8 మించి కొనసాగలేదు. బ్రయన్ గారి సంగ్రహక గూడు మొట్ట మొదటి బ్లాగు అయినప్పటికి దాని సంగతి బ్లాగర్లు ఎవరికీ తెలియదు. మన ఆధునిక బ్లాగులు పరిమాణం చెందినది మాత్రం 1990లలో.

విస్తారంగా ప్రాచుర్యం పొందిన ఆన్ లైన్ డైరీల నుంచి జనం వాటిల్లో తమ వ్యక్తిగత జీవితాల గురించి రాసే వాళ్ళు. Journalists Journalers, Escribi tionists అని అలాంటి వారికి రకరకాల పేర్లుండేవి. బ్లాగు టపాల్ని అప్ డేట్స్ అనేవారు. కొన్ని సాలెగూళ్ళలో Whats now అనే బొత్తాము ఉండేది. ఇందులో సదరు సాలెగూటి నిర్వాహకుల అభిప్రాయాలు తేదీలతో సహా ప్రచురిత మయ్యేవి. వాటిల్లో ఇప్పటి బ్లాగుల్లా వ్యాఖ్యా సౌకర్యం ఉండేది కాదు. కాని సైటు కంతా కలిపి ప్రధానపుటలో అతిథి పంక్తులు అని ఒకటుండేది. అందులో సందర్శకులు తమ అభిప్రాయాలు రాయొచ్చు. ఇవికాక కేవలం వార్తాహరగూలళు కొన్నుండేవి. వాటిల్లో Matt Druge స్థాపించిన Drudge Report, ఇంకా Institute for public Accuracy వారి సాలెగూటిలో ఆ రోజుల్లో టపా అయిన సంక్షిప్త వార్తకథనాలు ప్రముఖమైనవి. అలాగే ఎఱఎవ అనే ఆయన తన సాలెగూటిలో తరచుగా రాసిన వార్తా వ్యాఖ్యాలు కూడా బ్లాగుల నిర్వచనానికి లోబడేవే.

2004లో బ్లాగులు అంతర్జాలంలో ప్రముఖ పాత్రను వహించాయి. వార్తా సంస్థలు, రాజకీయ వార్తల కోసం ఇతర విషయాలను సర్వే చేయటం కోసం జనాభిప్రాయాన్ని తెలుసుకోవటం కోసం బ్లాగుల్ని ఉపయోగించ సాగారు. బ్లాగుల్ని నిర్వహించుకోవడానికి, సృష్టించు కోవడానికి అనేక సంస్థలు బ్లాగర్లకి అవకాశాలు కల్పించాయి. "బ్లాగులకు సామాన్యంగా ఉండే రెండంశాలు బ్లాగ్చక్రాలు, వ్యాఖ్యాలు. బ్లాగ్ రోల్స్ అంటే ఒక బ్లాగ్ నుండి లింకులు ఇచ్చిన బ్లాగుల జాబితా తన బ్లాగుకు దగ్గర సంబంధం కలిగిఉన్న బ్లాగులకు లింక్ లు ఇవ్వడం ద్వారా బ్లాగరు తన బ్లాగ్ ఒక సందర్భాన్ని సృష్టిస్తారు. ఈ లింకుల ద్వారా ఒక బ్లాగు ఎన్నిసార్లు ఉదహరిం చబడిందో లెక్కవేస్తారు. బ్లాగర్లు వ్యాఖ్యలను చాలా కీలకమైనదిగా భావిస్తారు. దీనివల్ల బ్లాగుల సత్తాను తెలుసుకునే అవకాశం ఉంటుంది.

బ్లాగులు వర్గీకరణ :

వక్తిగతం :బ్లాగు అంటే ఆన్ లైన్ డైరీ లేదా జర్నల్ అని వ్యవహారంలో ఉంది. సరళమైన భాషలో రచనాను భవం లేనివారు కూడా తమ దైనందిన జీవన సరళిని వారి కవిత్వాన్ని లేదా కథలను లేదా లోకాభి రామాయణాన్ని ముచ్చట్లను ఈ బ్లాగులో రాసుకుంటారు. దీనిలో వ్యాఖ్యల రూపంలో పాఠకులు కూడా తమ అనుభవాలను రాస్తుంటారు. కాలేజి విద్యార్థులు, ఉద్యోగులు వారికున్న మనస్పర్థలను, కోపాలను, తాపాలను ఇతరులపై ప్రదర్శించటానికి ఈ బ్లాగులు బాగా ఉపయోగపడుతున్నాయి.

ఆలోచనాత్మకం :

పైన చెప్పుకున్న వ్యక్తిగత బ్లాగులు బ్లాగర్ల జీవితంలోని సంఘటనలకు సంబంధించి నవై ఉంటాయి. అయితే ఇందులో ఏదైనా ఒక సామాజిక అంశంపైన గాని, వార్తలలోని ప్రముఖ విషయం మీద గాని బ్లాగరు తన

ఆలోచనలను విమర్శను రాస్తాడు. ఈ విషయాలపై పాఠకుడికి కూడా ఆలోచన పుట్టిస్తాడు. ఇందులో కేవలం రాజకీయ అంశాలే కానక్కరలేదు. ఆధ్యాత్మిక, సినిమా రంగం, సాహిత్య సంగీత పరమైన అంశాలేవైనా కావొచ్చు. బ్లాగులు ప్రత్యేకంగా ఉన్నట్లుగా మనకు గోచరిస్తాయి.

మిత్రబ్లాగు :

ఒకే అంశం మీద ఒకే అభిప్రాయం కలిగిన వారు ఒకే బ్లాగును నిర్వహిస్తారు. వీటిని మిత్రబ్లాగులు అంటారు. దీనిలో చిన్న చిన్న టపాలు రాస్తారు. ఒకరి కేంట ఎక్కువ మంది ఈ బ్లాగును రాయటం వల్ల తరచుగా టపాలు కన్పిస్తుంటాయి. ఈ బ్లాగు రచయిత తన బ్లాగును తన స్నేహితుల బ్లాగులతో అనుసంధానించ గలిగే వీలు కల్పిస్తారు.

విషయాత్మకం :

ఒక ప్రత్యేకమైన విషయంపైన రాసే బ్లాగులను విషయాత్మక బ్లాగులు అంటారు. ఉదా: గూగుల్ బ్లాగులను చెప్పుకోవచ్చు. గూగుల్ కు సంబంధించిన వార్తలు మాత్రమే ఇందులో ఉంటాయి. సాంకేతిక పరమైన అంశాలను మాత్రమే రాసే బ్లాగులు కూడా విషయాత్మక బ్లాగులు అవుతాయి.

వార్తలు :

కొన్ని బ్లాగులు వార్తలను అందిస్తూ ఉంటాయి. వాటిలో రాజకీయమైన, దేశానికి సంబంధించిన, క్రీడలకు సంబంధించిన సంగీతానికి సంబంధించిన వార్తలను ఈ బ్లాగుల్లో మనమూ చూడవచ్చు.

సంయుక్తం :

ఒక విషయం గురించి ఒకే బ్లాగులో ఒకరికంటే ఎక్కువ మంది కాని లేదా ఎవరైనా రాసే బ్లాగులన సంయుక్త బ్లాగులు అని అంటారు.

రాజకీయ బ్లాగులు :

రాజకీయ బ్లాగులు బ్లాగుల్లో ఎక్కువగా కనిపిస్తాయి. రచయితకు ఆసక్తిగా ఉన్న ఏ అంశానైనా ఈ బ్లాగుల్లో రాస్తారు. వార్తల వెబ్ సైట్ లోని వార్తలకు లింకులిచ్చి వాటిమీద తమ అభిప్రాయాలను వార్తల పక్షపాతధోరణిని విమర్శిస్తూ రాస్తారు.

చట్టపరమైనవి :

న్యాయ, చట్టపరమైన విషయాలను చర్చించే బ్లాగులను చట్టపరమైన బ్లాగులు అంటారు.

డైరక్టరీ బ్లాగులు :

రకరకాల వెబ్ సైట్ల వివరాలను వర్గీకరించి క్రమ పద్ధతితో అమర్చిన బ్లాగులు, వార్తలకు సంబంధించిన బ్లాగులు కూడా ఈ బ్లాగుల కిందికి వస్తాయి.

ప్రసారమాధ్యమాల బ్లాగులు :

ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలలో వార్తల్ని ప్రసారం చేసేటప్పుడు ఏమైనా పొరపాటుగ చెప్పినా, చూపినా ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. అప్పుడు కొన్ని బ్లాగులు ఈ మీడియాకి అండగా ఉండే బ్లాగుల్లో సహకారమైన రచనల్ని అందిస్తుంటారు. లేదా వారు ఆ వార్తలను ఎందుకు అలా చూపించవలిసి వచ్చిందో వాటి వెనుక ఉన్న పరిస్థితులను వివరిస్తూ ఉంటారు. కొంతమంది బ్లాగర్లు ప్రసారమాధ్యమాలు చేసే తప్పులను ఎత్తి చూపిస్తూ టపాలు రాస్తుంటారు.

వ్యాపార సంస్థల బ్లాగులు :

వ్యాపార సంస్థలు తమ అధికారిక బ్లాగులు ప్రచురిస్తూ వారి వ్యాపారాభివృద్ధికి బాటలు వేసు కుంటారు. అనేక విశ్వవిద్యాలయాలు, సంస్థలు తమ సమాచారాన్ని తెలియజేయుట కొరకు ఈ బ్లాగులను ఉపయోగిస్తు న్నారు.

సలహా :

చాలా బ్లాగులు రకరకాల సమస్యలపై సలహాలు సూచనల్ని అందిస్తుంటారు.

మతపరమైనవి :

ఈ బ్లాగుల్లో మతపరమైన ఆధ్యాత్మిక సలహాలు, శ్లోకాలు మంత్రాలు, మత గ్రంథాలు, మతపరమైన విశ్లేషణలు చర్చిస్తూ ఉంటారు.

ఫార్మేట్లు : ఇవి ప్రత్యేకమైన ఫార్మెట్లను కలిగి ఉంటాయి. అంటే బొమ్మల బ్లాగులు, వీడియో బ్లాగులు, కార్టన్ బ్లాగులు మొదలైనవి.

ఆడియో బ్లాగులు :

ఇవి 2000 సంవత్సరాల నుండి బాగా అభివృద్ధి చెందాయి. సినిమా పాటలు, సంగీతం లేదా వ్యక్తిగతంగా పడుకున్న పాటలు ఉంటాయి.

ఫోటోగ్రఫి :

డిజిటల్ కెమెరాలు, మొబైల్ కెమెరాల ద్వారా తీసిన ఫోటోలను ఈ బ్లాగుల్లో ప్రదర్శిస్తారు. వీటిల్లో రకరకాల అంశాలకు చెందిన అంశాలుంటాయి.

వీడియో :

జనవరి 2005 న మొదటి వీడియో బ్లాగు సృష్టించ బడింది. దీనితో వీడియో బ్లాగింగ్ బాగా వ్యాప్తిలోకి వచ్చింది.

పిల్లల బ్లాగులు :

చిన్న పిల్లలకోసం కథలు, పాటలు, హస్తకళలు, వైజ్ఞానిక విషయాలు మొదలైనవి ఉంటాయి.

సైన్స్ బ్లాగులు :

విశ్వ రహస్యాలు, భౌగోళిక, శాస్త్రీయ విజ్ఞానం ఈ బ్లాగుల్లో కనిపిస్తాయి.

వంటల బ్లాగులు :

తెలుగు వంటలతో పాటు ఇతర ప్రాంతాల వారి వంటలను కూడా పరిచయం చేసే బ్లాగులు.

హస్త కళలు :

పెయింటింగ్, కుట్లు, అల్లికలు, వంటి హస్త కళలకి సంబంధించినవన్నీ ఇందులో ఉంటాయి.

ప్రాంతీయవాదపు బ్లాగులు :

ప్రస్తుత దేశ, రాష్ట్ర, రాజకీయ పరిణామాలకు, ప్రాంతీయవాదుల మనోభావాలకు అద్దంపుడుతూ రాస్తున్న బ్లాగులివి.

సాహిత్య బ్లాగులు :

కథలు, కవితలు, సాహిత్య వ్యాసాలు, పద్యాల రచయితల జీవిత విశేషాలను పొందుపరిచే బ్లాగులివి.

తెలుగు పాటల సాహిత్యం :

తెలుగు సినిమా, జనపదం, ఆధాత్మిక పాటల సాహిత్యం ఇందులో ఉంటాయి.

ముగింపు :

ఇలా తెలుగు సాహిత్యాన్ని బ్లాగులు చాలా వ్యాప్తి చేస్తున్నాయి అని చెప్పడానికి పై విషయాలే స్పష్టంగా తెలుస్తున్నాయి. ఇప్పుడున్న కాలపరిస్థితుల దృష్ట్యా సాహిత్యం బ్లాగుల ద్వారా వ్యాప్తి చెందుతూ ప్రపంచం ముందు తేటతెల్లం చేస్తున్నాయి. ఇతర మాధ్యమాల కన్నా బ్లాగు సందేశం త్వరగా ప్రజల్లోకి వెళుతుంది. దాని పైన విమర్శ సద్విమర్శలు కూడా అందుబాటులో ఉంటున్నాయి.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆదెళ్ళ శివకుమార్ నవలలు – వస్తు వైవిధ్యం

– ఆర్. విజయకుమారి, పరిశోధకురాలు, తెలుగు అధ్యయనశాఖ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

రచయిత సమాజాన్ని పరిశీలిస్తాడు. ఆ సమాజంలోని ప్రజల జీవన విధానాన్ని ఆకలింపుజేసుకుంటాడు. అందులోని మంచి చెడ్డలను వివేచించుకుంటాడు. సామాజిక స్పృహతో సమాజాన్ని మార్చాలనుకుంటాడు. సమాజానికి చక్కని సందేశాన్నిచ్చి ప్రజలను మంచిదారిలో నడిపించాలనుకుంటాడు. అందుకోసం తనకు నచ్చిన ప్రక్రియలో రచన చేయడానికి పూనుకుంటాడు. తాను చెప్పదలచిన అంశాన్ని పూర్తిగా ఆకలింపు చేసుకుంటాడు. దానికి నిర్ణీత ప్రమాణాలు ఏర్పరచుకుంటాడు. అలా ఏర్పరచుకునే అంశాన్ని వస్తువు అంటారు. దానిని ఇతి వృత్తమని కూడా అంటారు. ఆదెళ్ళ శివకుమార్ వివిధ వస్తువైవిధ్యంతో నవలలు రాశాడు.

వస్తు వైవిధ్యం దృష్ట్యా ఆదెళ్ళ శివకుమార్ నవలలను ఇలా వర్గీకరించవచ్చు.

1. ప్రవాస భారతీయుని పరివర్తన
   1. జీవితం మైనస్ ప్రేమ.
2. సినీ రంగం
   1. రంగుల వల
3. మహిళా చైతన్యం
   1. ఆమె జయించింది
4. అనైతిక జీవితం
   1. నికృష్టుడి ఆత్మకథ
5. కుటుంబం పట్ల ఉదాసీనత
   1. బహిర్ముఖం
6. దొంగ బాబాలు
   1. నర మేధం

ప్రవాస భారతీయుని పరివర్తన :

ఒక ప్రవాస భారతీయుని జీవితం ఎలాంటి మలుపు తిరుగుతుందో ఈ జీవితం మైనస్ ప్రేమ నవలలో రచయిత చిత్రించాడు..

అమెరికాలో ఉన్న నాసా పరిశోధనా కేంద్రంలో పనిచేసి కొత్త ఆవిష్కరణలు చేసి నోబెల్ బహుమతి పొందాలని అమెరికా వెళ్ళిన శంకర్ అనే యువకుడు చివరికి అనూహ్యంగా స్వగ్రామంలో స్థిరపడతాడు. అమెరికాలోని ప్రజల మధ్య ఉన్న కృతక మానవ సంబంధాలకు విరక్తి చెంది తన జన్మభూమి పల్లె ప్రజల ఆప్యాయత అనురాగాలకు ముగ్ధుడవుతాడు.

తానొకటి తలచిన దైవమొకటి తలచుననే సూక్తికి 'జీవితం మైనస్ ప్రేమ' నవల ఇత్తివృత్తం నిలుస్తుందని చెప్పవచ్చు. ఈ నవల వస్తువు ద్వారా ఈ విషయాలు బోధపడతాయి.

- అమెరికా కుటుంబ సంబంధాలు కృతకంగా ఉంటాయి.
- రియల్ ఎస్టేట్ వ్యాపారంలో డబ్బు సంపాదించ వచ్చేమో కానీ మనశ్శాంతి ఉండదు.
- సెల్‌ఫోన్‌ల వల్ల మంచితో బాటు చెడు కూడా ఉంటున్నది.
- గ్లోబలైజేషన్ మూలంగా పల్లెలకు కూడా విదేశీ సంస్కృతి చేరుతున్నది.
- జన్మ భూమికి సాటి ఏదీ రాదు
- గోవు పవిత్రత, నిరక్షరాస్యుల జంతు ప్రేమ మరియు వారి ఉదార గుణం.
- చెరగని పల్లెటూరి ప్రజల ఆప్యాయత
- ఇవన్నీ సమకాలీన సమాజానికి అన్వయించే విషయాలేనని గట్టిగా చెప్పవచ్చు.

సినీ రంగం :

సినీ వ్యామోహం ఎలాంటిదో రంగులవల నవల చిత్రిస్తున్నది.

ఒక సామాన్య రైతు కొడుకు తల్లి దండ్రులు వద్దంటున్నా వినకుండా నగరానికి వెళ్ళి సినీ రంగంలో చేరి అక్కడ అవమానాలు ఛీత్కారాలు పొందినా, పట్టు వదలని విక్రమార్కుడిగా అడుగడుగునా ముందడుగు వేసి, సినిమా తీస్తాడు. ఆ సినిమా అనూహ్య విజయాన్ని సాధిస్తుంది. నంది అవార్డు కూడా గెలుచుకుంటుంది. ఆ విజయాన్ని తన తల్లిదండ్రులకు అంకితం చేస్తాడు. పట్టుదల, సహనం, కృషి, చాకచక్యం, నేర్పు ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని 'రంగుల వల' నవల తెలియ జేస్తున్నది.

ఈ 'రంగుల వల' నవలలోని అంశాలను ఇలా పేర్కొనవచ్చు.

- రైతుకు వ్యవసాయం పై ఉండే ప్రేమ
- గ్రామీణ యువతకు ఉండే సినిమా వ్యామోహం
- సినీ పరిశ్రమలో ఉండే కష్ట నష్టాలు
- దొంగనోట్లు ముద్రణ
- సినీ అవకాశాల కోసం వచ్చే అమ్మాయిలను మభ్యపెట్టి లైంగికంగా అనుభవించడం
- కొత్తగా సినిమా రంగంలో చేరాలనుకునే వారు ఎదుర్కొనే అవమానాలు, సమస్యలు
- డైరెక్టర్, ప్రొడ్యూసర్ల ఆగడాలు
- దురలవాట్లకు బానిసయ్యే యువకులు
- ఫోస్ట్ రైటర్లు
- సినీ అవకాశాలు కల్పిస్తామని ప్రకటనలిచ్చి యువతీ యువకులను ఆకర్షించి వారి వద్ద డబ్బులు తీసికొని పరారవ్వడం
- కొడుకు ప్రయోజకుడైనపుడు తల్లిదండ్రులకు కలిగే ఆనందం
- మంచి సినిమాలకు ఆదరణ ఉండటం
- మంచి పుస్తకాలు మన జీవిత లక్ష్యాన్ని చేరుకునే టట్లు చేస్తాయనడం.
- పట్టుదల ఉంటే అనుకున్నది సాధిస్తారని చెప్పడం

మహిళా చైతన్యం :

మహిళలు పట్టుబడితే ఎలాంటి విజయాలనైనా సాధించగలరని ఆమె జయించింది నవల చిత్రిస్తున్నది.

పుట్టగానే చెత్తకుండీ పాలయిన ఓ శిశువు ఆ తర్వాత ఓ పూజారి ఇంట కొన్నాళ్ళు, ఆ తర్వాత ఓ ముస్లిం ఇంట పెరిగి, తన తెలివి తేటలతో పట్టుదలతో బాగా చదివి ఐఎఎస్ అధికారి అవుతుంది. ఆ అధికారిగా పలు సంస్కరణలు తెస్తుంది. ఎదురైన రాజకీయ ఒత్తిళ్ళను, బదిలీలను తృణప్రాయంగా చూస్తుంది. చివరికి రాజీనామా చేసి ఒక గ్రామాన్ని దత్తతగా తీసికొని సమిష్టి వ్యవసాయం చేయించి, విప్లవాత్మక మార్పులు తెస్తుంది.

ఈ నవల ద్వారా ఈ క్రింది అంశాలు స్పష్టమవు తాయని చెప్పవచ్చు.

- అనాథలను, అది కూడా చెత్త కుప్పలోపడిఉన్న శిశువును అగ్రవర్ణాల వారు (బ్రాహ్మణులు) ఆదరిస్తారని చెప్పడం ఈ కాలంలో ఒక విప్లవమని చెప్పవచ్చు.
- ఇరుగు పొరుగు స్త్రీలకుండే అసూయ
- ముస్లింల కున్న దయార్ద్ర హృదయం
- కల్లా కపటం, కల్మషం తెలియని చిన్న పిల్లల మనస్తత్వం
- కులమత భేదాలు పాటించని చిన్నపిల్లలు (రహీం భాయ్ పిల్లలు అభిజ్ఞతో కలిసి పోవుట)
- పిల్లలు లేని వారికి పిల్లలపై ఉండే ప్రేమ
- పట్టుదలతో ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరగలమని చెప్పుట (అభిజ్ఞ ఐఏఎస్ అధికారి కావటం)

- నిబద్ధతతో పని చేసే అధికారులపై రాజకీయ నాయకులు చేసే ఒత్తిళ్ళు.
- రాజకీయ నాయకుల మాటలు వినకుంటే అధికారులను బదిలీ చేయించుట
- బదిలీలకు వెరవక చట్ట ప్రకారం పని చేసే అధికారులు
- ఇసుక అక్రమ రవాణా
- మాఫియా చేసే హత్యలు, బెదిరింపులు. వాటిని తేలిగ్గా నక్సల్స్‌పై నెట్టి వేయుట
- చిన్న పిల్లలకు జీవకారుణ్య గుణం ఉండుట
- అధికారంలో లేకున్నా ప్రజాసేవ చేయవచ్చునని నిరూపించుట
- గ్రామాభివృద్ధి దేశాభివృద్ధి అని భావించుట
- సమిష్టి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడి సాధించుట
- గ్రామీణులను ఐక్యం చేయుటలో ఎదురయ్యే సమస్యలు
- పశువవుల పేడతో వ్యవసాయం చేసి అధిక దిగుబడి సాగించుట.
- గ్రామీణ ప్రజల్లో చైతన్యం తెచ్చుట
- స్త్రీల రక్షణకు ప్రత్యేక చర్యల తీసికొనుట
- భర్త చనిపోయినా స్థిత ప్రజ్ఞత్వం కలిగియుండుట
- గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి అని గుర్తించుట

అనైతిక జీవనం :

అనైతికంగా ఎంత డబ్బైనా సంపాదించవచ్చునని, అయితే ఆ డబ్బే ప్రాణాలు తీస్తుందని, ఇంత సంపా దించాడని వారసులు గుర్తించరని 'నికృష్ణుడి ఆత్మకథ' తెలుపుతున్నది.

ఒక సాధారణ పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి సమాజంలోని వివిధ వర్గాల ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని, ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ, వచ్చిన వారికి లంచాలు ఇస్తూ అనైతిక కార్యక్రమాలు చేసి, ప్రకృతి సంపద దోచి ఎలా వేలకోట్లు సంపాదిస్తాడో ఈనవల వస్తువులో రచయిత ఆదెళ్ళ శివకుమార్ అద్భుతంగా చిత్రించాడు. అలా సంపాదించిన వ్యక్తి పేరు వీరేంద్ర కుమార్.

ఈనవల ద్వారా మనకు ఈ విషయాలు బోధ పడతాయి.

- అక్రమ మార్గంలో తప్ప సక్రమ మార్గంలో అధికంగా సంపద సంపాదించలేమనుట
- ధనవంతుల స్త్రీలోలత్వం, విలాసాలు (వందలకోట్లు విలువ చేసే గృహాలు ఇతర స్థిరచరాస్తులు)
- ధనవంతులు పలుకుబడి కలిగినవారు భూకబ్జా లకు పాల్పడుట
- ప్రభుత్వ అధికారుల లంచగొండితనం
- రాజకీయ అధికార అండదండలతో ప్రకృతి సంపదను దోచుకొనుట
- కమ్యూనిస్టులు కాలగర్భంలో కలిసిపోయినందున దోపిడీ దారులకు ఎదురేలేకుండా పోయిందనుట
- చేసే దుర్మార్గాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా స్వంతంగా పెట్టుకొనుట
- ఎంత సంపాదించి ఇచ్చినా బిడ్డలకు తృప్తి లేదనుట
- బిడ్డలచేతనే తల్లిదండ్రులు చంపబడుట (ఆస్తి కోసం)

కుటుంబం పట్ల ఉదాసీనత :

కుటుంబ యజమాని భార్య బిడ్డలను నిర్లక్ష్యం చేస్తూ, తాను అన్నీ అనుభవిస్తూ జీవిస్తే చివరికి ఎలాంటి దుర్భర జీవితాన్ని గడపవలసి వస్తుందో 'బహుర్ముఖం' నవలన తెలుపుతున్నది. కుటుంబాన్ని పట్టించుకోకుండా, డబ్బు సంపాదన కోసం నానా గడ్డి తిని సంపాదించిన వ్యక్తి, ఆడబ్బును తన తండ్రి వైద్య అవసరాలకు కూడా ఖర్చు చేయడు. ఒక్క రోజులోనే కోటీశ్వరుడైపోవాలని భావించి ఒక సినిమా తీస్తాడు. అది ఫెయిల్యూర్ కావడంతో అప్పుల పాలవు తాడు. అప్పుడు అతనికి జ్ఞానోదయం కలిగి భార్య, కూతురు గుర్తుకు వస్తారు.

దొంగ బాబులు :

సర్వ మానవకోటిని రక్షిస్తానన్న బాబా, తన ప్రాణాలనే రక్షించుకోలేక ముక్కలు, ముక్కలుగా ఛిద్రమైపోవటం, లక్షలాది మంది జనం ప్రత్యక్షంగా, కోట్లాది మంది జనం పరోక్షంగా టీవీల్లో చూస్తారు. ఈ అంశం నరమేధం నవల్లో చిత్రించబడింది.

సెక్స్‌ను ఆయుధంగా చేసుకొని, అమాయక ప్రజల ఆధ్యాత్మికతనూ, దైవభక్తినీ, ఆసరాగా చేసుకుని ప్రళయం రాబోతుందనే భ్రాంతిని కల్పించి, ప్రజల్ని భీతావహుల్ని చేసి, ప్రభుత్వాలను సత్యయుగం పేరిట కూల్చేసి ఈ దేశానికి 'అధినేతగా' మారి ప్రజల అజ్ఞానం మీద, బలహీనతల మీద ఆడుకోవాలనుకున్న జైనీస్ బాబా ఉరఫ్ అమానుల్లాఖాన్ చరిత్ర ఆవిధంగా ముగిసి పోతుంది. ఈ నవలల్లోని అంశాలను ఇలా పేర్కొనవచ్చు.

- ఉగ్రవాదులు బాంబు పేలుళ్ళ కేసుల నుంచి తప్పించు కొనుటకు 'బాబా'గా అవతారా లెత్తుట
- అమాయక ప్రజలను మభ్యపెట్టి తాము దైవాంశ సంభూతులని బాబాలు ప్రకటించుకొనుట.
- బాబాలు విలాసవంతమైన జీవితాలను అనుభవించుట. (ఇందులో లైంగిక సుఖాలు, ధనధాన్యాలు ప్రధానంగా చేరతాయి)
- రాజకీయ నాయకులను తమ చెప్పు చేతల్లో పెట్టుకొనుట
- ఆశ్రమాల్లో మారణాయుధాలు, పేలుడు పదార్థాలు దాచుకొనుట
- ఆశ్రమాల్లోకి పోలీసులను అనుమతించక పోవుట
- ప్రజల విశ్వాసాలను తెలివిగా సొమ్ము చేసుకొనుట.

ఆదెళ్ళ శివకుమార్ తన నవలలకు వస్తువును సమకాలీన సమాజం నుంచి తీసుకున్నాడని పేర్కొనవచ్చు. ఈ నవలల వస్తు చిత్రణ ద్వారా ఆదెళ్ళ శివకుమార్ గారికి చక్కని సామాజిక స్పృహ, సామాజిక బాధ్యత ఉందని చెప్పవచ్చు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆధునిక సాహిత్యం జీవన చిత్రణ విద్యార్థులపై ప్రభావం

– వి. అనిత, అసిస్టెంట్ ప్రొఫెసర్, యూనివర్శిటి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయము, అనంతపురము.

సాహిత్యము మానవుని అంతరంగ జగత్తునకు సంబంధించినది. సమకాలిక సమాజంలో చైతన్య వంతు డైన మనిషి ఆలోచనల అక్షరగాన రూపమే సాహిత్యం. సాహిత్యము సామాజిక మేలు కోరుతుంది. నీతిని బోధిస్తుంది ధర్మ ప్రతిపాదన చేస్తుంది. ప్రకృతి సౌందర్యాన్ని చిత్రిస్తుంది. బాధ, ఆనందం, సమస్య, పరి ష్కారం, కష్టం, సుఖం, భక్తి, రక్తి, బంధాలు, అను బంధాలు, పేదరికం, రాజరికం, బానిసత్వం, లింగ వివక్ష మొదలగు అంశాలను సామాజిక, వ్యక్తిగత కోణంలో పరిశీలించడం, ప్రశ్నించడం చేసేదే సాహిత్యం. భూమి మీద మానవుడు ఉద్భవించిన నాటి నుండే సాహిత్యం అభివృద్ధి చెందడం ప్రారంభమైంది. మనిషి మాట్లాడే మాట, పాడే పాట, చేసే నృత్యం, వేసే నాటకం, వ్రాసే వ్రాత అంతా సాహిత్య రూపమే. అక్షరం ఆవిర్భవించినప్పటి నుండి ఒక రూపం, శిల్పం, నియమం ఏర్పడటం జరిగింది. నాటి నుండి నేటి వరకు సాహిత్యం సమకాలీన జీవన చిత్రణకు ప్రయత్నించింది. గ్రంధం, నాటకం, కథ, పాట, పద్యం వంటి వివిధ రూపాలలో సాహిత్యం రూపాన్ని సంతరించుకుంది. మానవ సమాజం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సాహిత్య ప్రయాణం జరుగుతూనే ఉంది. ఈ సాహిత్య ప్రయాణాన్ని ప్రాచీన సాహిత్యం మరియు ఆధునిక సాహిత్యం అని రెండు కాలాల సాహిత్యంగా సాహితీ పరిశీలకులు విభజించారు. సాహిత్యం సమాజానికి ప్రతిబింబం. సమాజంలోని మనుషులు, వారి జీవన విధానాలు, ఆలోచనలు, మనిషికి సంబంధించిన సమస్త విషయాలను గురించి సాహిత్యం చెబుతుంది. ప్రాచీన సాహిత్యంలో అన్ని ధర్మాలలోకెల్లా అహింస పరమ ధర్మమని చెప్పబడింది. ఇలాంటి సాహిత్య పఠనం విద్యార్థుల ఆలోచనల్లో సానుకూల దృక్పథాన్ని నింపుతుంది. ప్రాచీన సాహిత్యం దైవం, పాలకుల గుణ గణాల ప్రచారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. సమస్యలు వచ్చినపుడు ప్రశ్నించడం మొదలవుతుంది. దీనికి తార్కాణం తీవ్ర కరువు కాటకాలు సంభవించినపుడు శ్రీనాథుడు గంగను విడువు పార్వతి చాలు నీకు అని పరమేశ్వరున్నే ప్రశ్నించడం, దైవాన్ని పాలకులను పొగడడానికే ప్రాచీన సాహిత్యం అధిక ప్రాధాన్యం ఇచ్చి నప్పటికీ కొన్ని సందర్భాలలో కొందరు కవులు నాటి సామాజిక సమస్యలకు వారి రచనలలో స్థానం కల్పిం చారు. సామాజిక, వ్యక్తిగత సమస్యలను ప్రశ్నించే తత్వం, పరిష్కారం చూపే తత్వం ఆధునిక సాహిత్యంలో ప్రధాన భూమిక పోషిస్తుంది. ఆధునిక సమాజం అనేక సవాళ్ళను సమాజం ముందు ఉంచింది. ఆర్థిక, సామాజిక, లింగ కుల, మత అసమానతలు ఆధునిక సాహిత్యాన్ని కొత్త కోణంలో ప్రయాణించేలా చేసాయి. నేడు వ్యక్తిగత అవసరాలు, పోటీ తత్వం పెరిగిపోయాయి. ఈ సామాజిక పరిస్థితులు మనిషిలోని మానవత్వాన్ని ఆవిరి చేసేస్తు న్నాయి. తన పొరుగు వాడొకడున్నాడన్న సంగతే మరిచి పోయేలా చేస్తున్నాయి. విపత్కర పరిస్థితుల్లో మనిషిలోని మానవతా, నైతిక విలువలను బ్రతికించేది సాహిత్యం. ఆధునిక సాహిత్యం తన బాధ్యతను నిర్వర్తించాల్సిన సమయం ఇది. ఈ దిశగా ఆధునిక సాహిత్యం తన బాధ్యతను చక్కగా నిర్వర్తిస్తోంది. బాల గంగాధర తిలక్ 'అమృతం కురిసిన రాత్రి', శ్రీశ్రీ 'మహాప్రస్థానం', గురజాడ 'రాజశేఖర చరిత్ర' వంటి అనేక ఆధునిక రచనలు విద్యార్థులను ఎంతో చైతన్య వంతులను చేస్తాయి. ఒక సమాజం యొక్క సంస్కృతి, విజ్ఞానం సాహిత్యం వల్ల తెలియవచ్చినట్లు వేటివల్లా తెలియవు. విద్యార్థుల జీవితానికి సౌందర్యం, సౌశీల్యం కలిగేది ఉన్నతమైన సాహిత్య పఠనం వల్లనే.

ప్రాచీన సాహిత్యం మొదలు నేటి ఆధునిక సాహిత్యం వరకు ఆ రోజుల్లోని జీవితానికి దర్పణం పట్టేవే, ప్రాచీన సాహిత్యం భగవంతుడు, పాలకులకు ప్రజలను విధేయులను చేసేవి. ప్రాచీన సాహిత్యం సర్వం భగవంతుడి సృష్టి అని, పాలకులు ప్రజల శ్రేయస్సుకోసం పాటుపడాలి, ప్రజలు పాలకులకు విధేయులై ఉండాలి అని బోధించేది ప్రాచీన సాహిత్యం. ప్రాచీన సాహిత్యం సామాజిక సమస్యలకు పరిష్కారం మతంలో చూపేది. ఆధునిక సాహిత్యంలో మనిషే సాహిత్యానికి కేంద్ర బిందువు అయ్యాడు. ఆధునిక సాహిత్యం రాజ్య పాలనలోని లోపాలను, కుల మత వివక్షను, లింగ వివక్షను, మూఢ నమ్మకాలను, సామాజిక రుగ్మతలను ప్రశ్నిస్తుంది. మనుషులను చైతన్యవంతులను చేసే ప్రయత్నం చేసేది. ఆధునిక సాహిత్యం మానవ సంబంధాలకు దర్పణం పడుతోంది. "జీవితాన్ని గురించి విమర్శించేదే సాహిత్యమని ఆ సాహిత్యం ఏ రూపంలోనైనా వుండవచ్చు. వ్యాసాలు కావచ్చు, కథలు కావచ్చు, కావ్యాలు కావచ్చు, నవలలు కావచ్చు, కాని ప్రతిదీ మన జీవితాన్ని గురించి వ్యాఖ్యాలు, విమర్శలు తప్పకుండా చేయాలి" అంటారు ప్రముఖ రచయిత ప్రేమ్ చంద్. ప్రేమ్ చంద్ అభిప్రాయం ఆధునిక సాహిత్యానికి చక్కగా సరిపోతుంది. ఆధునిక సాహిత్యం జీవితంలోని సమస్యలను చర్చించి వాటికి పరిష్కార మార్గాలను అన్వేషిస్తోంది. విద్యార్థులకు జీవితం మీద సాహిత్యం కలిగించినంత అవగాహన మరి ఏ ఇతర కళ కలిగించదు. ఎందుకంటే ఆధునిక సాహిత్యం మానవజీవితం యొక్క ప్రతి పార్శ్వాన్ని స్పృశిస్తుంది. జీవితం అంటే ఏమిటో విద్యార్థులకు తెలియజేస్తుంది. ప్రతి విద్యార్థి జీవితానికి ఒక అర్థం ఉంది దాన్ని నిజం చెయ్యాలని విద్యార్థిలో చైతన్యాన్ని నింపుతుంది.

ఆధునిక సాహిత్యం విద్యార్థులపై ప్రభావం :

ఆధునిక సాహిత్యం వ్యక్తిత్వ వికాస రచనలకు ప్రాధాన్యం ఇస్తోంది. జీవితపు సమస్యలను కాల ప్రభావాలను చక్కగా చర్చిస్తుంది. ప్రతి విద్యార్థి జీవితంలో సాహిత్య పఠనం ఒక భాగం కావాలి. ఆధునిక సాహిత్యంలోని కథ, కవిత ప్రతి విద్యార్థి జీవితంలో భాగం కావాలి. ఆధునిక సాహిత్యం పట్ల అభిరుచి విద్యార్థిని మానసికంగా తనకు తాను దగ్గరయ్యేల చేస్తుంది. మానసికంగా తనతో తాను సత్సంబంధం కలిగిన విద్యార్థి ఏ రంగంలోనైనా రాణించగలడు. తన జీవితంలో ఎదురయ్యే విపత్కర పరిస్థితులను ఎదుర్కొని స్థిరంగా ముందుకెళ్ళడానికి సంసిద్ధుడవుతాడు. విద్యార్థులకు జ్ఞానం కావాలి. ఆ జ్ఞానాన్ని ఆధునిక సాహిత్యం విద్యార్థులకు పుష్కలంగా అందిస్తుంది. దుఃఖం, నిరాశ, నిస్పృహలు మానసిక శారీరక శక్తులను బలహీనపరుస్తాయి అనే వాస్తవాన్ని విద్యార్థులకు అర్థమయ్యేల ఆధునిక సాహిత్యం ఉంటుంది. ఆధునిక సాహిత్యం జీవితంలో ఎదురయ్యే సమస్యలను చర్చిస్తుంది. వాటికి పరిష్కార మార్గాలను చూపుతుంది. వ్యక్తిత్వ వికాస రచనలు విద్యార్థి పురోభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయి. ఏది ఉత్తమ సాహిత్యం? ఏది అధమ సాహిత్యం? ఏ సాహిత్యాన్ని చదవాలి అన్న మీమాంస విద్యార్థులలో కలుగుతుంది. మనం పుస్తకాలు ఎందుకు చదవాలి? ఎలాంటి పుస్తకాలను చదవాలి? అనే ప్రశ్నలకు స్వతంత్ర భారత తొలి ప్రధాని నెహ్రూ తన గారాల బిడ్డ ఇందిరకు వ్రాసిన ఉత్తరంలో చక్కటి పరిష్కారం చూపాడు. ఆ పరిష్కారాలు నేటి విద్యార్థులకు కూడా ఎంతో ఉపయుక్తం. ఆ ఉత్తరం ఇలా సాగుతుంది.

ఇందూ! సరిగ్గా నీ వయసులో ఉన్నప్పుడు నేను యైజెఏళ్ళ క్రితం వ్రాసిన పుస్తకాలు తప్ప మరేవీ చదవకూడదనుకున్నాను అది ఒకందుకు మంచిదే. ఎలానంటే యాభైఏళ్ళపాటు ఒక పుస్తకం నిలబడి, చదివితీరాల్సింది అన్న పేరు తెచ్చుకుందంటే నిస్సందేహంగా అది మంచిదనేగా అర్థం. ఎలాగూ చెత్త పుస్తకాలు కొట్టుకు పోతాయి. కానీ పాత పుస్తకాలే చదవాలన్న నియమం సైన్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్ వంటి

సబ్జెక్టుల విషయంలో చెల్లదు. ఎందుకంటే ఈ శాస్త్రాలలో నిరంతరం పరిశోధన జరుగుతూ ఉంటుంది. కొత్త కొత్త విషయాలు వచ్చి అదనంగా చేరుతుంటాయి. పాత విషయాలు కొన్ని తప్పులుగా తేలిపోతుంటాయి. సాహిత్యానికి సంబంధించిన పుస్తకాల విషయంలో మటుకు ఈ కాల నియమం అవసరమనిపిస్తుంది. ఎందుకంటే ఈ రోజుల్లో కట్టలు కట్టలుగా వందల వేల సంఖ్యలో పుస్తకాలు మార్కెట్లోకి వచ్చిపడుతున్నాయి. వాటిలో మంచివి చెడ్డవి అని గుర్తించటం కష్టం. అందుకే కొంత కాలం గడిచిందనుకో చెత్తంతా కొట్టుకుపోతుంది. చక్కటి పుస్తకమేదో తెలుస్తుంది.

ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన మహా కావ్యాలను చదవడం ఎంతో ఉపయోగకరం. ఆ పుస్తకాలు శతాబ్దాలుగా మనిషి ఆలోచనలను, జీవన విధానాలను ప్రభావితం చేస్తుంటాయి. ఈ గొప్ప పుస్తకాలు చదవడం వలన మరో ప్రయోజనం కూడా ఉంది. అదేంటంటే ఆధునిక సాహిత్యంలో ఏది మంచిది. ఏది ఉపయుక్తం అన్నది మనం ఇట్టే కనిపెట్టేయగలం. నువ్వు మహాకావ్యం చదువుతున్నప్పుడు సరిగ్గా అన్వయించుకుని చూడు నేటి కాలంలోని సమస్యలకు అందులో పరిష్కారాలు కనిపిస్తాయి. అంతేనా, నీ ఆలోచనా ధోరణి విస్తృతమయ్యే అవకాశం మరీ ఎక్కువగా ఉంటుంది కారణం వాటిలోని విషయ "గాఢత", అలా అని అన్నీ పాతపుస్తకాలనే చదువు అని నేననను. నాటి కావ్యాలు, గొప్ప పుస్తకాలతో పాటు, ఆధునిక సాహిత్యాన్ని కూడా మనం చదవాల్సిందే. అలా కాకుంటే మనం మన కాలంలో మన చుట్టూ జరుగుతున్న మార్పులను, అంతర్గత సంఘర్షణలను అర్థం చేసుకోలేం. ఇలా సాగిన నెహ్రూజీ 'పుస్తక పాఠం' పుస్తకాల ఔన్నత్యాన్ని చాటిచెప్పింది. విద్యార్థి జీవన మార్గంలో మంచి సాహిత్యం 'దిక్సూచి'లా పని చేస్తుంది. ఈ సత్యాన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలి.

ఎవరైనా ఆధునిక సాహిత్యాన్ని ఎందుకు చదవాలి? తమను తాము ఒక పద్ధతిగా తీర్చిదిద్దుకునేందుకు, విజ్ఞానం కోసం, వినోదం కోసం ఇలా చాలా ఉపయోగాల కోసం ఆధునిక సాహిత్యాన్ని చదవాలి. జీవితం మీద ఒక అవగాహనను కలిగించడంలోను, వైవిధ్య భరితమైన జీవితంలో మనమెలా జీవించాలో తెలుసుకోవటంలోను ఆధునిక సాహిత్యం పాత్ర ఎక్కువే. మన వ్యక్తిగత అనుభవాల పరిధి ఎక్కువగాను, సంకుచితంగానూ ఉంటుంది. వాటినే గనుక నమ్ముకుంటే మనం కూడా సంకుచిత స్వభావులుగా, అతి చిన్న పరిధిలోనే భ్రమిస్తూ ఉంటాం. రచయితల అనుభవాలు, ఆలోచనలను సాహిత్యం ద్వారా చదవటం ద్వారా మనం మన సంకుచిత ధోరణుల నుంచి బయటపడే అవకాశం లభిస్తుంది. ఆధునిక సాహిత్యంలో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన జీవిత సత్యాలు గోచరిస్తాయి.

ఆధునిక సాహిత్యం జీవితాన్ని మారుస్తుందా? దానికంత శక్తి ఉందా? అనే సందేహం విద్యార్థులకు కలగవచ్చు. కచ్చితంగా సాహిత్యానికి అంతటి శక్తి ఉంది. కొన్ని అపురూప గ్రంథాలు ఎందరి జీవితాలనో ప్రభావితం చేసిన సంఘటనలు అనేకం కలవు. సాహిత్యం మనిషిని ఆలోచింపచేస్తుంది. అనేక సందర్భాలలో ఎన్నో సమస్యలతో నిస్సహాయ స్థితిలో నలిగిపోతున్న మనిషికి ఊరటనిస్తాయి. ఆధునిక సాహిత్యం అందించే ఉత్తమ ఆలోచనలను మనుషులను క్రమంగా మారుస్తూ ఉంటాయి. చీకట్లో నుంచి వెలుగువైపుకి, నిరాశ నుంచి ఆశవైపుకి, అపజయం నుంచి జయం వైపుకి నడిపించే శక్తి ఆధునిక సాహిత్యానికి పుష్కలంగా ఉంది. ఎన్నో సంవత్సరాల క్రితం వైద్యవృత్తి మీద డా॥ కొమ్మూరి వేణు గోపాల రావు తెలుగులో "హౌస్ సర్జన్" అనే నవల వ్రాసారు. ఆ నవల ఆ కాలంలో యువతరాన్ని ఎంతో ప్రభావితం చేసింది. ఆ నవల ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో చాలా మంది విద్యార్థులను వైద్య రంగం మీద గొప్ప ఆసక్తిని కలిగేటట్లు చేసి వాళ్ళు వైద్యులుగా ప్రముఖ వైద్యులుగా రూపొందేందుకు దోహదపడింది. అలా వైద్య వృత్తిలోకి వచ్చిన వారిలో ఎంతోమంది ప్రముఖ కార్డియాలజిస్టులుగా, ఇంక ఇతర సూపర్ స్పెషాలిటికి

చెందిన ప్రఖ్యాత వైద్యులుగా సమాజానికి సేవ చేస్తున్నారు.

ఈ 20వ శతాబ్దంలో ప్రపంచంలోని శ్రీమంతుల్లో ప్రముఖులు. ధనాన్ని వ్యాపారంలో కపటత్వంతోనే కాదు దార్శనికతతో కూడా దరికి తెచ్చుకోవచ్చునని నిరూపించిన వాడు సాఫ్ట్‌వేర్ సామ్రాజ్యాధినేత బిల్‌గేట్స్. ఆయనను ధనం నుంచి దాతృత్వంవైపు నడిపించింది ఎవరో? ఏమిటో? ఆయన మాటల్లోనే తెలుసుకుందాం. ''స్వామి వివేకానంద సాహిత్యం నా జీవితాన్నే మార్చేసింది. ముఖ్యంగా స్వామీజీ 'కర్మయోగం' చదివిన తరువాత నాలో మేలుకున్న చైతన్యం మరచిపోలేనిది. నాలో చెలరేగే ప్రశ్నలెన్నింటికో ఆయన సాహిత్యం జవాబులు చూపింది. కర్మయోగ పుస్తకం జీవితానికి, కర్తవ్య నిర్వహణకు సంబంధించి నా దృక్పథాన్నే మార్చివేసింది. నా భవిష్యత్ కార్యాచరణకు మార్గదర్శకంగా నిలిచింది. ఇప్పటికీ ఊపిరి సలపని పనుల్లో కూడా ఆయన పుస్తకాలు చదవనిదే రోజు గడవదు. అందుకే నా ఆస్తుల్లో చాలా భాగం సమాజసేవకే చెందాలని నిర్ణయం తీసుకున్నాను'' అంటాడు బిల్‌గేట్స్. కంప్యూటర్ భవిష్యత్తును శాసిస్తుం దని దాదాపు యాభై ఏళ్ళ క్రితమే ఊహించిన బిల్‌గేట్స్‌నే స్వామి వివేకానందుడి సాహిత్యం ప్రభావితం చేసినప్పుడు విద్యార్థులను ప్రభావితం చెయ్యలేదా? ఆధునిక సాహిత్యం వ్యక్తిత్వ వికాసానికి ఇస్తున్న ప్రాధాన్యం ఎంతో ఉపయోగకరంగా ఉంది. విద్యార్థులకు సరి అయిన దిశా నిర్దేశం చేస్తోంది.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు ప్రజల జీవితాలలో భాగమైన జానపద కళా రూపాలు

- లక్ష్మి కుమారి కొయిలపల్లి, పరిశోధక విద్యార్థి, ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయం.

ఆదిమ వర్గరహిత సమాజాలలో కళలన్నీ కూటి పెంపుదల కోసం తోడ్పడే ప్రయోజకరమైన విద్యలే. వానరుని నుండి నరుడు పరిణమించాక, తన కాళ్ళపై తాను నిలబడ్డాక, చేయి తిరిగాక, పనిముట్లు చేసుకొనే విద్య పట్టుబడ్డాక, ఆదిమానవులు ప్రాథమిక కళలను సంఘజీవితానికి వాడుకునేవారు. శ్రమలోనుంచి శ్రమ కోసం కళలు పుట్టాయి.

ఒకరి వుద్దేశాలను ఇంకొకరికి సైగలతో చెప్పుకొంటూ వేటాడే దశలో కలిసికట్టుగా కూతలు పెట్టినా, కుప్పి గంతులు వేసినా, కూనిరాగాలు తీసినా, కూటపు చిందులు తొక్కినా! గోడలపై బొమ్మలు గీసినా, ఏ మానవ వ్యాపార మైనా కూటి కోసమే జరిగేదే. ఆదిమసమాజంలో మానవు లందరూ కలిసి ఉన్నట్లే కళలన్నీ కూడా కలిసి ఉమ్మడిగా వుండేవే. మొట్టమొదటి మోత (వాద్యం) కూత (శుష్క శబ్దాలు), ఆట (నృత్యం) మాత్రమే కలసి ఉండేవి. అప్పటిదశలో మానవజాతికి మాటలు పూర్తిగా రావు.

మాటలొచ్చి రాగానే పాటలు పుట్టాయి. మాటలు శ్రమలోంచి శ్రమకోసమే పుట్టినట్లు పాటలు కూడా పని కోసమే అవసరమయ్యాయి. శరీరకష్టం కావిస్తున్నప్పుడు కరచరణాల కదలికలకు అనుగుణంగానే లయ తాళం నిర్ణయమవుతాయి. పాటను ఆదిమ సమాజాలలో ఏ ఒక్కడో రాయడు. గుంపులోని అందరూ దానిని అల్లుకుంటూ పాడుకొంటూ పని చేసుకొంటారు. పని పాటలన్నీ కూటి కోసమే. ఆట (నృత్యం), మోత (వాద్యం), పాట (గీతం) విడదీయరాని కళలయ్యాయి. ఈ మూడింటినీ "కార్యత్రికం" అని అంటారు. కూటి కోసం వేటాడే ఒడుపులు చెప్పడానికి ఇతర విద్యలు కూడా అవసరమయ్యాయి.

మానవ సమాజం ఎంత పరిణితి చెందినా ఆహార సేకరణ దశలోనే ఇంకా జీవిస్తున్న ఆదిమజాతులు కొన్ని నేటికీ ఉన్నాయి. వీళ్ళు ఎక్కువగా కొండలలోనూ, అడవులలోనూ కొంచెం తక్కువగా పల్లపు భూములలో జీవిస్తూ అనాది జీవన విధానాలనే అనుసరిస్తూ వస్తున్నారు. జంతు జాలాన్ని వేటాడడానికి ఈ ఆదివాసులు వాడే ఆయుధాలు సర్వసాధారణమైనవి. వెదురుదెబ్బను విల్లుగా, వెదురునారను అల్లి తాడుగా గూర్చి వెదురుముక్క బాణంగా వుపయోగిస్తారు. వెదురు గొట్టాన్నే కలుగులు తవ్వడానికి గరిక కర్ర పనికొస్తుంది. చేపలవేటలో వలలు, కొడములు, ఊచలు, జువ్వలు అవసరాన్ని బట్టి అదునుకు వస్తాయి. కొన్ని జంతువుల కోసం ఉచ్చులు పన్నుతారు. వేటలో జంతువులు పడాలంటే వేటగాడికి ఆయా జంతువుల అలవాట్లు, ఇష్టాయిష్టాలు, నడకలు, వరుసలు, అరుపులు మొదలైనవన్నీ తెలిసిఉండాలి. ఆహార సముపార్జన చేసే ఆదిమవాసులు పిట్టలు కూసినట్టు, మృగాలు అరచినట్టు వేటలో ధ్వన్యనుకరణ చేయడం చిన్నప్పట్నుంచీ నేర్చుకుంటారు. పన్నిన వలలో గోరింకలను ఇరికించడానికి వాటిని ఏమార్చగల ఉపాయాలు వాళ్ళకు తెలుసు. తమ తలలకు పొదలు వలె కనపడే ఆకులను, కుండలను తగిలించుకొని ఎద్దులమాటు నుండి గోరింకల అరుపులను అనుకరించి ఆ పిట్టలను వంచించుతారు.

వేటకు వెళ్ళే ఆదివాసులు అడుగులో అడుగు వేసుకొంటూ ఎచ్చరికగా వుంటూ చిటుక్కుమన్నా నాలుగు పక్కలా కలయచూస్తూ పుట్టల చాటున, పొదల మాటున నక్కి అడవిపందినో, లేడిపిల్లనో పడవేయగలరు. వేటాడవలసిన చిన్న జంతువుల భోగట్టాలు. యావత్తు తెలుసుకొన్నట్టే పెద్ద జంతువుల వాత పడకుండా వీటిని కూడా బాగా పరిశీలించి వాటినడకలు, అరుపులు,

వగైరాలు నేర్చుకుంటారు. వీటిని తీరిక సమయాలలో అనుకరిస్తూ పిల్లలకు ఆ విద్య నేర్పుతారు.

ఆటవిక దశలోని ఈ పశుపక్ష్యాదుల అనుకరణే అభినయానికి ప్రాతిపదిక. భావకుని నాట్యశాస్త్రంలోనూ ఇతర గ్రంధాలలోనూ కనపడే హస్తాలూ, కరణాలు వగైరాలు పశు పక్షులకు సంబంధించినవే.

1. కర్తరీ ముఖం (అమ్మ ముక్కు), 2. మయూర (నెమలి) 3. శుక తుండం (చిలక ముక్కు) 4. సర్పశిరం (పాము పడగ) 5, మృగశీర్షం (లేడి తల) 6. లాంగూలం (తోక) 7. సింహవచనం (సింహం మోము) 8. హంసాస్యం (హంస ముఖం) 9. భ్రమరం (తుమ్మెద) 10. హంస పక్షం (హంస రెక్క) 11. సందంశం (గట్టి పట్టు) 12. ఊర్ణనాభం (సాలీడు) 13. ముష్టి (పిడికిలి) 14. కపోత (పావురం) 15. కటక (ఎండ్రకాయ) 16. మత్స్య (చేప) 17. కూర్మ (తాబేలు) 18. వరాహ (పంది) 19. గరుడ పక్షి (గెద్ద) 20. గజదంతం (ఏనుగుదంతం).

ఈ నృత్యహలలోనేగాక 108 కరణాలలో భుజంగ త్రాసికం, వృశ్చికం, గజ క్రీడితం, గరుడప్లుతం, సర్పితం, హరిణప్లుతం, సింహ క్రీడితం, వృషభ క్రీడితం మొదలైనవి కూడా వేటాడే ఆటవికదశలో మానవుడు గమనించి అనుకరించినవే. ఈ నృత్యహస్తాలూ, కరణాలూ, వివిధ కాలాలకూ, వివిధ ప్రాంతాలకూ, వివిధ మానవ పరిణామ దశలకు సంబంధించినవన్న సంగతి విస్మరించకూడదు. ఆహార సేకరణ దశలో ఆదిమ జాతులు తమతమ సంచార భూముల్లో తమకు ఆహార యోగ్యాలైనా జంతుజాలాన్నే పరికించి పరిశీలించి అనుకరించేవారు. ఏమైనా అభినయకళ ఈ దశలోనే మొలకెత్తింది. అట్లాగే సంగీతం కూడా ఈ దశలో ప్రాథమిక స్థితిలో ఉండేది.

చెట్టుని, జంతువునీ ఆరాధనా యోగ్యంగా భావించి, తమ మూలపురుషులు వాటి నుంచే పుట్టుకొచ్చారు కాబట్టి ఆ పవిత్ర చిహ్నాలని నరకడం కాని చంపడం గానీ పాపాలనే నమ్మకం ఈ దశలో వుండనే వుండదు. ఆడా మగ యధేచ్ఛగా జతకట్టడమే గాని పెళ్ళి తంతు ఏదీ వుండదు. మనిషి చచ్చిపోతే పాతి పెట్టడమే గాని మరే కర్మకాండా కనబడదు. అనురాగాలూ, అనుబంధాలూ అప్పటికి అంకురించలేదు. ఈ దశలోని ఆదివాసుల కళలన్నీ కేవలం జీవనోపాధికి సంబంధించినవే తప్ప అంతకుమించినవి కావు.

వేటలో జంతువులు పడనప్పుడు కడుపు నింపు కొనడానికి మానవుడు ఆకులూ, అలమలూ, కాయలూ, పళ్ళూ, దుంపలూ, వేళ్ళూ, పువ్వులూ, కంకులూ, తేనెపట్టులు మొదలైనవాటిని ఆహారంగా వాడుకొన్నాడు. ఈ సముపార్జనదశలోనే ఆహారోత్పత్తి ప్రాథమిక సత్యాలను మానవుడు తెలుసుకొన్నాడు. అయితే పనిముట్ల తయారీలో కొంత మెరుగైన ప్రావీణ్యం వచ్చే దాకా ఆదిమజాతుల వాళ్ళు ఆహారోత్పత్తికి పూనుకొనలేదు. సంచార జీవితానికి స్వస్తి చెప్పి ఊళ్ళు కట్టుకొని ఒక చోట నిలకడగా వుంటేగాని సేద్యానికి వీలుండదు. కట్టుకున్న ఊరు ఎంత చిన్నదైనా ఎంత ప్రాథమిక దశలో వున్నా అది స్వయంసమృద్ధిగా సాగాలంటే ఎన్నోవిద్యలు తెలుసుకోవాలి. వివిధ గ్రంధాలలో ప్రాచీనులు అరవై నాలుగు కళలుగా పేర్కొన్న వీటిలో ఏయే జీవనాధార విద్యలున్నాయో తెలుసుకుందాము.

1. పశువుల శరీరము నుండి చర్మములు తీసే నేర్పు.
2. చర్మాన్ని మృదువుగా చేసే నేర్పు.
3. మట్టితో, కర్ర, రాయి, లోహాలు మొదలైనవాటితో వివిధ వస్తువులు చేసుకునే విద్య.
4. పాలు పితుకుట మొదలుకొని నేయి కాచడందాకా గల వివిధప్రక్రియల జ్ఞానం.
5. నువ్వులు మొదలగువాటి నుండి నూనె తీయడం.
6. వస్త్రాలు నేయడం.
7. దున్నడం, విత్తడం మొదలైన సేద్యం పనులు
8. లోహాలుండే ప్రదేశాలు గుర్తించడం
9. ఇళ్ళు కట్టే విద్య
10. గడ్డి, వెదుళ్ళతో, వేముతో ఆసనాలూ, మంచాలూ, కంచాలూ అల్లడం.

ఈ విద్యలన్నీ గ్రామ సుఖజీవనానికి చాలా అవసర మైనవి. వ్యవసాయం చేసేవాళ్ళు, పశుపాలన చేసే వాళ్ళు గ్రామానికి కావలసిన ఆహారాన్ని సమకూర్చుతారు. ఈ అన్నదాతలకు కావలసిన పనిముట్లనూ, పరికరా లనూ, పాత్రసామాగ్రినీ, ఇళ్ళనూ, వాకిళ్ళనూ సమకూర్చే గ్రామ శిల్పులను 'పంచాణం' వారని తెలుగునాట పిలుస్తారు. వీళ్ళనే కంచరి (కంచుపనులు చేసేవాడు), కమ్మరి (ఇనుపపనులు చేసేవాడు), కంసాలి (బంగారపు పని చేసేవాడు), ముచ్చె (తోలుపనులు చేసేవాడు), వడ్రంగి (కర్రపనులు చేసేవాడు) ఈ అయిదుగురినీ పంచాణ లేదా పంచహాణం వారంటారు. కొన్ని గ్రామా లలో ముచ్చెకు బదులు కాసే (రాతి పనిచేసేవారు) కనబడుతాడు. ఈ గ్రామశిల్పులవల్ల ఊరివాళ్ళ అవసరా లన్నీ తీరుతూ వుండేవి.

ఊరు కట్టుకొన్నాక ఊరిపేర్లు వివిధ కుటుంబాల వాళ్ళు వేర్వేరు ఇళ్ళలో నివసిస్తూవచ్చాక ఇంటి పేర్లు ఏర్పడ్డాయి. ఒకే ఇంటి పేరున్న జంట జత కట్టకూడదనే అంక్ష వచ్చింది. చెట్టులోనూ, పుట్టలోనూ, పశువులోనూ, పక్షిలోనూ దేవతాశక్తులున్నాయనే భావనకు ఆస్కారం వచ్చింది. గ్రామాలు వెలిశాక గ్రామదేవతలు వెలిశారు. ఆహారోత్పత్తి సాధనాలు మెరుగుపడి పంటను నిలువ చేసుకోవడం పొరుగువూళ్ళతో సరుకులు మార్పిడి చేసుకోవడం, వ్యాపారాలు చేయడం మొదలైన పరి ణామాలు వచ్చాక గ్రామదేవతలు పుట్టుకొచ్చారు. గ్రామదేవతల ఉత్సవాలలో చిందులు వేస్తూ ఊరేగు తారు. జాతరలో బోనాన్ని వీధుల్లో జల్లుతూ "పొలి!పొలి!" అని కేకలు పెట్టే సందర్భంలో తప్పెటలు, కొమ్ము బూరలూ మొదలైన వాద్యాలు మోగుతూనే వుంటాయి. ఊరివారందరి ఊరేగింపు సాగుతూనే వుంటారు.

ఇదీ మన తెలుగు ప్రజలు చేసే మొట్టమొదటి ఆరాధనా నృత్యం అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఊరందరి మంచి కోసం ఊరి వారందరూ కలిసి జరుపు కునే కార్యక్రమాలు ఇవి. గ్రామదేవతల పురాణాలను, పేరంటాళ్ళ చరిత్రలను,వీరులగాధలను పాడేవారికి ప్రత్యేకస్థానాన్ని ఇచ్చారు.

ఆసాది :

దళితులలో పూజారివర్గానికి చెందినవారిని ఆసాదులు అంటారు. అమ్మవారిజాతరలో పోతును వేయటానికి ముందు ఆసాదులు అమ్మవారిపై పాటలు పాడుతారు. మాదిగ ఆసాదులు చేడిక వాయిస్తూ మాతంగ కన్యలతో సంచారం చేస్తూ వుంటారు. జాతరలో మాతంగకన్యలు ముఖ్యులు. పూనకం వచ్చాక నోటికొచ్చిన తిట్లు తిడతారు. చేతిలో వున్న కర్రతో ఊరి వాళ్ళను కొడుతూ వాళ్ళను పవిత్రులను చేసేది మాతంగికన్యే. ఈమెకూడా అమ్మ వారిపై పాటలు పాడుతూ చిందేస్తూంది, మాదిగ ఆసాదులు ఎల్లమ్మకథను గానం చేస్తూచెప్తారు.

ఉగ్గుగొల్లలు :

ఎల్లమ్మ కథను నృత్యగానాల ద్వారా ప్రదర్శిస్తారు.

బడ్డివారు :

నూతులు, చెరువులు నిర్మించే కులం వారు, సంచార జీవులు, తమతో పాటు ఎల్లమ్మ విగ్రహాన్ని తీసుకువెళ్తారు. ఏటా జాతర చేస్తారు. కులంలోనివాడే పూజారి. ఒడ్డె లేక వడ్డెవారు పచ్చబొట్లుకూడా పొడుస్తారు. ఆదిమదశలో చిహ్నాలను పచ్చపొడవడం ఆచారం. వడ్డెవారు తాము పచ్చ పొడుస్తున్నప్పుడు ఆయా వ్యక్తులకు బాధోపశమనం చేయడానికి తెలుగు పాటలు కూడ పాడతారు.

కొమ్ములవారు :

కథా కథనంలో గాధకులు వాడే వాద్యాలలో ముఖ్యమైన వానిని బట్టి వారిని పేరుతో పిలవడం సాధా రణమే. తిత్తి, తాళము, వీరణాలు, కొమ్ములూ ఉ పయోగిస్తూ గంగ కథలు, కాటమరాజు కథలను నృత్య గానాలతో ప్రదర్శించే గోసంగి బీరన్న సంతతివారైన మాదిగలను కొమ్ములవారని పిలుస్తారు. కార్యతికమైన నృత్య గీతవాద్యాలతోపాటు, వీరు అలేఖ్యం కూడా కథా కథనానికి ఉపయోగిస్తారు. పెద్ద చీరల మీద చిత్రించిన

గంగమ్మ చిత్రాలనూ కథలలోని వివిధ ఘట్టాలను చూపెట్టే చిత్రాలనూ గుడారం గోడలకు వేలాడదీస్తారు. ఈ గుడ్డలను తెరచీరలంటారు. కొమ్ముల వారిని తెరచీర భక్తులని కూడ పిలుస్తారు. వీరు యాదవుల గోత్రాలను చెప్తారు. గంగ తర్కం కథను చేసేటప్పుడు గంగమ్మ వేషం, కాటమరాజు వేషం వేసుకున్న వాళ్ళు నాట్యం చేస్తారు.

గంగిరెద్దులవారు :

పాడి పశువులంటే గ్రామీణులకు ప్రాణం, కొన్ని కొన్ని వికారాలతో పుట్టే లేగలను గంగిరెద్దులవారికి ఇచ్చేస్తారు. వాటిని తీసుకుపోయి ఎంతో ఓపికతో శిక్షణ ఇచ్చి ఆ దూడలను ప్రదర్శన ప్రవీణులను చేసి వాటి మీద గంగెద్దులవారు తమ జీవితాన్ని గడుపుకొంటారు. ఎద్దుతో పాటు ఒక చాలా పొట్టి ఆవును కూడా వెంట తిప్పుతూ ఆ రెండింటినీ భార్యా భర్తలని చెప్పి వాటి వాటి తగువులలో తలదూర్చి భంగపడి గంగెద్దువాడు బతిమాలి దూరంగా వెళ్ళిన ఎద్దుతో రాజీపడతాడు. మానవుల స్వభావాలను జంతువులచేత విమర్శింపచేసే వైదుష్యం గలది గంగెద్దులవారి కళ.

గరుడ స్తంభం దాసరి :

శంఖం, జేగంట, దీపపు సెమ్మా, రాగి చెంబు, హనుమంతుడి బిళ్ళ అనే ఐదు గుర్తులతో యాచించే గాయకులను దాసరులంటారు. వీరి దీపపు సెమ్మాని గరుడ స్తంభం అంటారు. కొందరిని శంకు దాసర్లనీ, కొందరిని గరుడ స్తంభం దాసరులని పిలుస్తారు. వీరు గాథలను గానం చేస్తారు.

గద్దె చెప్పువారు :

రాబోయే కాలంలో జరిగే మేలు కీడుల గురించి రాగవరసను సుదీర్ఘంగా చెప్పేవారు. సర్వసామాన్యంగా స్త్రీలే ఈ విద్యలో మేటివారు. (సోది చెప్పేవారు)

గొండలవారు :

ఆరె వారి లాగ వీరు మరాఠీ దేశం నుంచి వచ్చిన వాళ్ళు. అమ్మవారి

కొలువు జరిపాక వీళ్ళు కొరివి చిందులు వేస్తారు. దేశస్థ బ్రాహ్మణులను యాచిస్తారు.

గొల్లలు :

గొల్ల వారు పశుపోషకులు, వీరు గోపాలురేకాక భూపాలురని వారి వీర గాథలు చెప్తున్నాయి. కొన్ని శాసన ప్రమాణాలు దొరుకుతున్నాయి. వీరు ధనపాలురు అని కూడా చెప్పాలి. బొక్కసం గొల్లలు అనే పేరు మధ్య యుగాలలో వచ్చింది. వీరు యాచకులు తమ వీర గాథలను గానం చేసే కొమ్ములవారినీ, పిచ్చుకకుంట్ల వారినీ పోషిస్తూనే తమ వీరుల చరిత్రలు తామే గానం చేస్తూ కథనం చేస్తున్నారు. ఈ గాథకులు గొల్లవారిలో కొన్ని శాఖలకే పరిమితులయ్యారు.

చిందుమాదిగలు :

జాతరలన్నీ చాలా మట్టుకు పగటి పూట జరుగుతాయి. ఆ కొలుపులను పురస్కరించుకొని జానపద రూపాల ప్రదర్శనలు ఉండేవని వూహించవచ్చు. పగటిపూట బయలాటలాడే మాదిగలను చిందుమాదిగలంటారు. వీళ్ళ ఆహార్యం ఈకళారూపం యొక్క అత్యంత ప్రాచీనతను తెలియజేస్తుంది.

జంగంలు :

వీరు వీరశైవ గాథకులు, నుదట విభూతి, ఒంటికి పంచె కట్టుకొని చేతికి రుమాలు, తల పాగా ధరించి చేతిలో జోడు గుమ్మెటలు తట్టుతూ, చలికి మువ్వలు అందెలు ధరించి సితారా మోడుతూ వంతవాడితో కలిసి నాట్యం చేస్తూ శైవగాథలను ప్రసంగం చేస్తారు. వీళ్ళలో గంట జంగాలు, బుడిగి జంగాలు అనే తెగలున్నాయి. జంగం కథకులు చాలా ప్రాచీనులూ ప్రసిద్ధులూ ఈ గాథకులు దేవాంగులను ఆశ్రయిస్తారు.

జక్కులవారు :

ప్రాచీనకాలం నుంచీ జానపద రూపకాలను ప్రదర్శించేవారిని జక్కులవారంటారు. వీరి పేరు సంస్కృతీకరించితే వచ్చే యక్షులు అన్న పదం నుండి యక్షగానాలు

పేరు తెచ్చుకున్నాయి. శ్రీనాథుడు జక్కుల యక్షగానాలనూ పేర్కొన్నాడు. జక్కులవారు నాట్యాలనూ, నాట్య రూపకాలను ఆడతారు. తెలుగు దేశపు నృత్య సంప్రదాయంలో జక్కిడి అనే ప్రత్యేక నృత్యం వుంది. తమిళంలోనూ మళయాళంలోనూ వీరిని 'చాక్కియార్' అంటారు.

దాసరులు :

కురవ, గొల్ల, బలిజ, సాతాని కులాల నుండి వైష్ణవాన్ని స్వీకరించి దాని ప్రచారానికి అంకితమైన వారిని దాసరులంటారు. వీరితో గూళిందాసర్లు, చిన్న దాసర్లు, దండె దాసరులు, x పొగ దాసర్లు, బక్క దాసర్లు, బట్ట దాసర్లు, భాగవత దాసరులు, మాల దాసరులు అనే తెగలవారున్నారు. సంకీర్తనలు, నాట్య నాటకాలలో వైష్ణవగాథలను ప్రచారం చేయడం వీరి వృత్తి. పురుషులే స్త్రీ వేషాలను కట్టి నాట్యం చేస్తారు. వీరి స్త్రీలు, పూసలు, బుట్టలు మొదలైనవి అమ్ముతూ జీవిస్తారు.

దొమ్మరులు :

సాము గరడీ విద్యలను జనరంజకత్వానికి ప్రదర్శించే వారు. ఆడా, మగా కలసి ఆటలో పాల్గొంటారు. ఆడవాళ్ల కాళ్ళకు, మగవారి కాళ్ళకు ముువ్వలు ఉంటాయి. నేలమీద మొగ్గలు వేయడం, గెంతులు వేయడం మొదలయినవి చూపిస్తారు. త్రాడు మీద నడుస్తారు. తలమీద దొంతర కుండలను పెట్టుకొని విన్యాసం చేస్తారు. వీరు విద్యలు ప్రదర్శించేటప్పుడు డోలు మోగుతూనే ఉంటుంది. ఈలలు కేకలు హాస్య సంభాషణలు పాటలు రేగుతూ వుంటాయి. దొమ్మరులే దిమ్మరులు.

పంబలవారు :

అంకాళమ్మ, ఎల్లమ్మ మొదలైన శక్తుల కథలను పంబజోడు వాయిస్తూ కథనం చేసే గాథకులను పంబల వాళ్ళంటారు..

పగటి వేషగాళ్ళు :

పాత్రోచితమైన ఆహార్యం, నేపథ్యాలతో పాత్రోచిత భాషను ఉపయోగిస్తూ సంఘంలో వున్న వివిధ మనస్తత్వాలను ఆకళించుకొని అభినయిస్తూ పగటిపూట ఇళ్ళ ముంగిట ప్రదర్శనాలిచ్చే నటులను పగటి వేషగాళ్ళంటారు. సమకాలీక, సామాజిక విమర్శ వీళ్ళ వేషాలలో విన్యాసాలలో ఉట్టి పడుతూ వుంటాయి. గ్రామంలో కొన్నాళ్ళపాటు మకాం చేసి రోజుకో వేషం ధరించి ఇంటింటికీ వెళ్ళి ప్రదర్శనలు ఇస్తారు.

పిచ్చుకుంట్ల వారు :

గంట, తిత్తి వాద్యాలతో కాపులు, గొల్లలు, మొదలైన పోషకకులాల వారి బిరుదులు గోత్రాలు పఠిస్తూ ఆయా కులగాథలను గానం చేసేవారిని పిచ్చుకుంట్ల వారంటారు. వీరిలో తమ పోషకుల వంశచరిత్రలను వీరు పాటలలో భద్రం చేసే జానపద చారిత్రకులు, వీరగాథలు గానం చేస్తారు..

పొడపోతులవారు :

విశాఖ గోదావరీ మండలాల్లో యాదవులను యాచిస్తూ వారి గోత్రాలను చెప్పి కాటమరాజు కథలను గానం చేసేవారిని పొడపోతులవారని పిలుస్తారు. వీరు కథను రాగవరుసలు చెప్పేటప్పుడు వాద్యాలనేమీ ఉపయోగించరు. వంతలు "ఆ" అని దీర్ఘాలు తీస్తూ 'ఆ' కొడుతూ వుంటే కథ చెప్తారు.

బాలసంతువారు :

రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలలో వీరగాథలను గానం చేసేవారిని బాలసంతోషంవారనీ, బాలసంతువాండ్లని పిలుస్తారు. కర్నూలు ప్రాంతాలలో వీరు బొబ్బిలి కథలను నవాబుకథలను గానం చేస్తారు. ఆదిలో గంగా గౌరీ సంవాదం వంటి శైవకథలను పాడేవారు. తెల్లవారు జామున గంట వాయిస్తూ ఇళ్ళకువచ్చి జోస్యం చెప్పి వెళ్ళిపోవటం కూడా వీళ్ళ కార్యక్రమం.

బీదన్నలవారు :

శివుని చేతిలోని డమరుకం వంటి ఒగ్గువాద్యాన్ని మోగిస్తూ కథలు చెప్పే ఈ గాథకులను ఒగ్గోళ్ళు అని

కూడా పిలుస్తారు. అయితే బీదలన్న వారు వీరణాలను, తప్పెటలను కూడా వాడుతారు. బీరన్న వీరి ఇలవేల్పు. వీరు కురుమజాతి గొల్లలకు పౌరోహిత్యం చేస్తారు. కొమిరెడ్డి మల్లన్న కథలను గానం చేస్తారు.

బుడబుక్కలవారు :

ఒగ్గు, డమరువంటి బుడబుడిక అనే వాద్యాన్ని ఉపయోగించటం వల్ల ఈ శకునాలు చెప్పే సంచార జీవులను బుడబుక్కలవారంటారు. బాలసంతోషులు వారిలాగ వీరు కూడా తెల్లవారు జామున వచ్చి జోస్యం చెప్తారుగానీ వీరిని చూసి పిల్లలు భయపడతారు. బుడబుక్కలవారు మరాఠీ దేశం నుండి వచ్చిన వారు. అంబా భవానీని, ఆంజనేయుడిని వీరు ఆరాధిస్తారు. పంట రైతు చేతికొచ్చిన సమయంలో బుడబుక్కలవారు గ్రామాలకు వచ్చి యాచిస్తారు.

బైనీండ్లు :

బవనికలను వాయించడం వల్ల బననీలనీ, పంబలను వాయించడం వల్ల పంబలవారనీ ఈ బైనీళ్ళను పిలుస్తారు. నెల్లూరు ప్రాంతంలో వీరిని బైనాటి అని కూడా పిలుస్తారు. వీరు ఎల్లమ్మ పరశురాముని కథలు చెప్తారు. బదనిక అనే వాద్యాన్ని జమిడికి అని కూడా అంటారు. వీరు ఆంధ్రదేశమంతటా ఉన్నారు.

బొమ్మలాటలవాళ్ళు :

కర్రబొమ్మలు, కీలుబొమ్మలు, తోలుబొమ్మలు, బుట్ట బొమ్మలు, మొదలైన బొమ్మలను ఆడించేవాళ్ళను బొమ్మ లాటల వాళ్ళంటారు. నృత్య, గీత, వాద్యాల కార్యక్రమంతో పాటు అలేఖ్యాన్ని కూడా కలుపుకున్న కళ ఇది. కర్ర బొమ్మలనే కొయ్యబొమ్మలని కూడా పిలుస్తారు. కీలు బొమ్మలనూ, తోలుబొమ్మలను చీరమరుగుల ఆడిస్తారు. తోలుబొమ్మల నమూనాలోనే పిల్లల కోసం తాడెక్కు బొమ్మలు, తోలుబొమ్మలు చేసి సంతలలో అమ్ముతారు. బుట్టబొమ్మలలో రెండురకాలున్నాయి. గుర్రం. నెమలి వంటి వాటిని ఆటగాళ్ళు నడుముకు పెట్టుకొని నాట్యం చేయడానికి అనువుగా చేయడం, చిన్న ఈతచెట్టంత బుట్టబొమ్మను చేసి, దాని నడుము ఆటగాని నడుము దగ్గరికి వచ్చేటట్టు చూసి రంగులతో వివిధ రూపాలను నిర్మిస్తారు. కాళ్ళకు గజ్జెలు కట్టుకొని తప్పెట్లవాద్యానికి నాట్యంచేస్తూ బుట్టబొమ్మలను ఆడిస్తారు. ఈ బొమ్మ లాటలు ఉత్సవాలలో, ఊరేగింపులలో రక్తికడుతూ ఉంటాయి.

భట్రాజులు :

రాచకొలువులలో వందిమాగధులు తప్పనిసరిగా వుండాలి. వందులు స్తోత్రపాఠాలు చదువుతారు. మాగధులు వంశచరిత్రలు బిరుదులు చదువుతారు. వీరు ఆశుకవులు, మధుర గాయకులు, వీరిని తెలుగులో భట్టులంటారు. వీరు తమ పేరు చివర రాజు, మూర్తి అనే పదాలను చేర్చుకుంటారు. కాకతీయులకాలం నుంచీ వీరున్నారు. ఆ సామ్రాజ్యం చితికిపోయిన తర్వాత భట్టులు వెలమ, కమ్మ, కాపు కులస్తులను ఆశ్రయించారు. చిన్న చిన్న సంస్థానాధీశుల చెంత చేరారు. యుద్ధ యాత్రలలో వీర గీతాలను వీరు ఆలపిస్తారు. వీర మరణం చెందిన వారి సాహసకృత్యాలను ఆశువుగా వర్ణిస్తారు. మన తెలుగుప్రజల వాస్తవచరిత్రను పద్యరూపంలో భద్రపరచిన ఘనత భట్రాజులదే. వీరు తమ పోషకకులాల వారింటి పెళ్ళిళ్ళలో పెళ్ళికొడుకును అలంకరించి పీటల మీదకు తీసుకువస్తారు. తెలుగు సాహిత్యంలో గణనీయమైన కావ్యం రాసి తరువాత వాళ్ళకు వరవళ్ళు పెట్టిన కవి భట్టుమూర్తి. రాచరికాలు పోయాక భట్రాజులు సంపన్న గ్రామీణుల నాశ్రయించి స్తుతిస్తూ జీవిస్తున్నారు.

భాగవతులు :

పురాతనగాధలను నాట్యరూపకాలుగా, కలాపాలుగా, నృత్యగీత వాద్యాలతో ప్రదర్శించే మేళం వారిని భాగవతు లంటారు. మన రాష్ట్రంలో చాలా కులాలవారు నాట్య మేళాలుగా ఏర్పడి ఆట భాగవతాలను, కలాపాలను, వీధి భాగోతాలను ఆడుతుంటారు.

వీరఖడ్గాలు :

కొమ్ములు, జేగంట, డోలు, తప్పెట, రుంజులు, వీరంగం, శంఖం మొదలైనవాద్యాలు మోగుతూ వుండగా జాతరలో వీరభద్ర పళ్ళెం పట్టినపుడు ఖడ్గం పట్టుకొని చదివే పద్యాలను ఖడ్గాలంటారు. కోమట్ల కన్యకా పరమేశ్వరి పూజలలో, సాలెల చౌడేశ్వరి జాతరలో, కంసాలుల కాళికా దేవి ఆరాధనలో, అమరు బనారి వీరభద్రుని సేవలో వీటిని వంత గంగులు అశ్వరభ, శరభ, అంటూ వుండగా గానం చేస్తారు. చౌడమ్మ ఖడ్గాలు చౌడమ్మ జాతరలో చదువుతారు.

వీరముష్టివారు :

వీరు దొమ్మరివారిలాగే శరీర వ్యాయామ విన్యాసాలలో ఆరితేరినవారు. శైవులు కన్యకమ్మమీద పాడుతారు. దేవాంగులను, కోమట్లను, బేరి చెట్లను యాచించి చెట్లకింద బతుకుతారు. శివాలయాలు, మఠాలు మొదలైనవాటికి కాపలాకాస్తారు.

ముగింపు :

ఈ వ్యాసంలో తెలుగు ప్రజల కళారూపాల ఆవిర్భావం. కాయకష్టం చేసే ప్రజలు అందరూ, అన్ని కాలాలలో కష్టపడేవారు. వాళ్ళంతా ఒకటిగా ఉండాలన్న సత్యాన్ని గుర్తించారు. అందుకే పంచాణం వారూ, బేరిశెట్లు, దేవాంగాలు, బేడర్లు, మాదిగలూ వంటి కులాల వాళ్ళు ఎడమచేతి కులాలుగా ఏర్పడ్డారు. తాబేదారు లయిన కులాలవాళ్ళూ కుడిచేతి కులాలుగా ఏర్పడ్డారు. ఇప్పటికీ మన రాష్ట్రంలో కొందరు కుడిపైట వేసు కుంటారు. మన జానపద సాహిత్యాన్నీ, మనం నమ్మే సిద్ధాంతాలను జనం దగ్గరకు తీసుకు వెళ్ళాలంటే ఈ కళారూపాలే ప్రధాన సాధనాలు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలంగాణ సాహిత్యాన్ని జాగృతం చేసిన కవులు

– జి. కృష్ణవేణి, పరిశోధక విద్యార్థిని, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన కవులు, రచయితలు ఎంతోమంది ఉన్నారు. వీరు తమ బాల్యదశ నుండి సమాజంలో జరిగిన సంఘటనలను చూసి వారి సమస్యలను తమ రచనలు ద్వారా తెలియ జేశారు. వారిలో బూర్గు రామకృష్ణారావు, సుద్దాల హనుమంతు, హీరాలాల్ మోరియా,పల్లా దుర్గయ్య, సామల సదాశివ, రంగాచార్య, వట్టికోట, గడియారం రామకృష్ణ శర్మ, భాగ్యరెడ్డి వర్మ, డా॥ బోయి జంగయ్య మొదలగు వారు ఉన్నారు.

బూర్గుల :

శతకమైనా, కవితైనా, అనువాదమైనా, గీతమైనా, వాజ్మయ చరిత్రలైనా, పీఠికలైనా ఒక ప్రత్యేక శైలిలో తనప్రతిభ చాటుకుంటూ సాహిత్య సృజన గావించినవారు బూర్గుల రామకృష్ణారావు. న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా, నిజాం వ్యతిరేకోద్యమంలో కీలక పాత్రను నిర్వహించిన ఉద్యమకారుడిగా ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపినవారాయన. తెలుగు ప్రజలలో రాజకీయ, సామాజిక, సాంస్కృతిక చైతన్యానికి ఆయన అవిరళ కృషి సలిపారు.

"హైదరాబాద్ రాజ్యం భారతదేశంలో విలీనమవడానికి కృషి సల్పిన నాయకులలో ఆయన ప్రథమ శ్రేణికి చెందినవారు. పోలీసు చర్య అనంతరం 1950లో ఏర్పడిన ప్రభుత్వంలో రెవిన్యూ, విద్యాశాఖల మంత్రిగా పని చేశారు. 1952లో జరిగిన ప్రథమ సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించి ముఖ్యమంత్రయ్యారు. నాడు ఆయన హైదరాబాద్ రాష్ట్రానికి ఎనలేని సేవలందించారు. సాహిత్యరంగంలో బహుముఖీనమైన ప్రజ్ఞను కనపరిచిన బూర్గుల శ్రీకృష్ణ శతకం, పుష్పాంజలి, తొలిచుక్క నివేదన, కవితా మంజరి వంటి కావ్యాలను వెలువరించారు. అలాగే పండితరాజ పంచామృతం, సౌందర్యలహరి, కనకధారాస్తవము, ఉమర్ ఖయ్యాం , సర్మద్ గీతములు వంటి అనువాదాలను సాహిత్య లోకానికందించారు. సారస్వత ముక్తావళి, పారసీక వాజ్మయ చరిత్ర, బూర్గుల పీఠికలు అందించారాయన. ఆంగ్లంలో the dream of poetes and other poems, random reflections and other speeches, cultural synthesis of india వంటి గ్రంథాలను అందించారు. హిందీలో ఆంధ్ర మహాభాగవత సమీక్షను చేశారు బూర్గుల వారు పి.వి.నరసింహారావు సాహితీవేత్తగా, బహుభాషా కోవిదుడిగా, రాజకీయవేత్తగా ఉన్నత స్థానాలకు ఎదిగిన సంగతి అందరికి తెలిసినదే. ఆయన రాసిన పరిశోధనాత్మక వ్యాసాలు ఎందరో పెద్దల మన్ననలందుకున్నాయి. దాశరథి రాసిన 'గాలిబ్ గీతాలు'కు గొప్ప పీఠికను అందించారాయన. ప్రజా సేవకుడిగా, సాహిత్యకారుడిగా సాటిలేని కీర్తిని పొందిన బూర్గుల రామకృష్ణారావు 14-9-1967లో కన్నుమూశారు.

సుద్దాల హనుమంతు :

"ఈ భూమి నీదిరా ఈ నిజాం ఎవడురా ? ఈ జులం-ఈ జబర్దస్తీ నెగురదన్ని వేయరా" అంటూ ప్రజా చైతన్యాన్ని రగుల్కొపిన ఉద్యమకారుడు సుద్దాల హనుమంతు. ఆయన కవిగా, కళాకారుడిగా, తన జీవితాన్ని కష్టజీవుల కోసం అంకితం చేశారు. వీధిబడిలో ఉర్దూ, తెలుగు భాషల్లో కొంతవరకు చదువుకున్నారు. శతకాలు, కీర్తనలు, సీస పద్యాలు, కంద పద్యాలు కంఠస్థం చేశారాయన. కళారూపాల పట్ల ఆయనకు చిన్నతనం నుండి మక్కువ. ఈ మక్కువతో అంజనదాసు అనే వారి వద్ద హరికథలు నేర్చుకున్నారు సుద్దాల హనుమంతు. బుర్రకథ, యక్ష గానం, పాటలు పాడటం వంటివి సాధన చేశారాయన. ముఖ్యంగా తెలంగాణ సాయుధ పోరాటంలో ఈ కళారూపాల పాత్ర ప్రముఖమైనది.

కమ్యూనిస్టు పార్టీ దళసభ్యుడిగా చేరి తన పాటల ద్వారా ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు హనుమంతు. 11వ ఆంధ్రమహాసభకు వాలంటీర్‌గా పనిచేశారు. భువ నగిరిలో జరిగిన ఆ మహాసభ ప్రభావంతో సుద్దాల గ్రామంలో 'సంఘం' స్థాపించారాయన. ఆ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు, తిరుగుబాటు పోరాటాలు చేశారు. సంఘం పెట్టి, పాటలు కట్టి ప్రజల్ని ఉద్రేక పరుస్తున్నారని హనుమంతుపై నిజాం ప్రభుత్వం అరెస్టు వారెంట్ జారీ చేసింది. దీంతో హనుమంతు అజ్ఞాతవాసంలోకి వెళ్ళి పోరాటం కొనసాగించారు. ఒక సందర్భంలో రాజంపేట మండలం రేణుకుంట గ్రామంలో కమ్యూనిస్టుల గ్రామసభలో మాభూమి నాటకం, గొల్లసుద్దులు ప్రదర్శిస్తున్నారు. అక్కడ సుద్దాల హనుమంతుతోపాటు ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, కురారం రాంరెడ్డి, రేణుకుంట రాంరెడ్డి, ఎలుకపల్లి యాదగిరి వంటి పోరాట యోధులున్నారు. గ్రామసభను చెదరగొట్టటానికి నిజాం మూకీలు వస్తున్నాయని బాల కళాకారులు సమాచారాన్ని చేరవేశారు. ఆయన రాసిన "పల్లెటూరి పిల్లగాడ ! పశువులు గాసే మొనగాడా! పాలు మరచి ఎన్నాళ్ళందో.. కాలువై కన్నీరు గార - కండ్లపై రెండు చేతులాడ/ వెక్కి వెక్కి ఏడ్చుచున్నావా ? ఓ పాలబుగ్గల జీతగాడా " అనే పాట నేటికీ వినబడుతునే ఉంది. ఇదొక కరుణ రసాత్మక గీతం. ఆయన రాసిన "పల్లెటూరి పిల్ల గాడ" పాటను మా భూమి సినిమాలో పెట్టారు. సుద్దాల అశోకతేజ సుద్దాల హనుమంతు కుమారుడే. వారసత్వంగా వచ్చిన పాటలు అశోక తేజ కొనసాగిస్తున్నారు. విరామ మెరుగని పోరాట యోధుడైన సుద్దాల హనుమంతు 10 అక్టోబరు, 1982న కన్నుమూశారు.

హీరాలాల్ మోరియా :

మాకు వద్దీ రాజప్రముఖ్/ ఈ కఠిన పాషాణ సదృశు / ఓ నిరంకుశ లోహమూర్తి/మాకు వద్దు అంటూ తెగేసి తేల్చి చెప్పిన ఉద్యమ స్వరం హీరాలాల్ మోరియాది. నిజాం నిరంకుశ పాలన పోరు సలిపిన పోరాట యోధుడాయన. సర్దార్ జమలాపురం కేశవరావు వంటి వారితో కలిసి నిజాం వ్యతిరేక పోరాటం చేసినవారు మోరియా. ఇక సాహిత్యంలో కథలు, నాటకాలు, నవలలు, కవితలు ఇలా అనేక ప్రక్రియల్లో సృజన గావించారు. నిజాం ప్రభుత్వం ఆయనపై 17 వరకు కేసులు పెట్టింది. అనేకసార్లు ఆయన్ను జైళ్లలో బంధించింది.

"హీరాలాల్ మోరియా పూర్వీకులు ఉత్తర భారతదేశం నుండి వచ్చి ఖమ్మంలో స్థిరపడ్డారు. మోరియా 500 వరకు కథలు రాశారు. ఆయన రాసిన 'బతుకుబాటలు' కథా సంపుటిని వట్టికోట ఆళ్వారుస్వామి 'దేశోద్ధారక గ్రంథమాల' ద్వారా ప్రచురించారు. హీరాలాల్ మోరియా నిరంతర సాహిత్య సృజనకారుడిగా సుమారు 60 సంవత్సరాల పాటు 100వరకు రచనలు చేశారు. ఇంతటి గొప్ప సాహిత్యకారుడికి దక్కాల్సినంత గౌరవం దక్క లేదేమోననిపిస్తుంది. అక్షరాయుధాన్ని చేతబట్టి అనితర సాహిత్యమైన రచనలు వెలువరించిన మోరియా 2006 అక్టోబర్ 13న సాహిత్య లోకాన్ని వదిలి వెళ్లిపోయారు. నియోగిలో ఓ నిత్యపరిశోధకుడున్నాడు. నిత్య అధ్యయన శీలిగా ఆయన కనిపిస్తాడు. ఏదైనా ఒక గ్రంథం వెలువరించే క్రమంలో దానికి సంబంధించిన అంశాలను పరిశీలించి, పరిశోధించి అందిస్తాడాయన. అందువల్లనే ఆయన అందించే గ్రంథాలు, అందులోని విషయాలు అందరిని ఆకట్టుకుంటాయి. ఒక కవిని, కవి యొక్క సాహిత్యాన్ని అంచనా వేయడానికి సంబంధించిన సామాగ్రి నంతా సిద్ధం చేసుకొని ముందుకు సాగుతాడు నియోగి. తెలియని విషయాలను సాహిత్యలోకానికి తెలియజేయ డానికి ఎంతటి శ్రమనైనా పడతాడాయన.

పల్లా దుర్గయ్య :

కవిగా, పరిశోధకునిగా, అధ్యాపకునిగా, ఆచార్యునిగా బహుముఖ ప్రతిభాశాలి పల్లా దుర్గయ్య. వీరి కలం నుండి జాలువారిన పాలవెల్లి, గంగిరెద్దు తెలుగునాట విఖ్యాతమైనాయి. పాలవెల్లి దుర్గయ్య గారి తొలి పద్య గేయ కావ్యం. పాలవెల్లి కావ్యానికి విశ్వనాథ సత్య

నారాయణ పీఠికను రాశారు. వీరి గంగిరెద్దు కల్పిత కథాకావ్యం. ఈ కావ్యాన్ని సంప్రదాయబద్ధమైన పద్యంతో కూర్చిన ప్పటికీ వస్తుపరంగా కథ నవ్యంగా ఉండటం వల్ల ఎందరినో ఆకర్షించింది. ఇది కరుణ రసాత్మక కావ్యం. ''పల్లా దుర్గయ్య 'ప్రబంధ వాఙ్మయ వికాసం - రాయల యుగము' అనే అంశంపై పరిశోధన గావించారు. ఈ పరిశోధనకు ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షకులుగా వ్యవహరించారు. దుర్గయ్య ప్రబంధాలపై చేసిన పరిశోధన ప్రామాణికమైనదిగా పండితులంటారు. ఆయన తన పరిశోధనలో ఎన్నో విషయాలను తెలియజేశారు. ఆయన వద్ద పరిశోధన గావించిన వారు కూడా సాహిత్యంలో గొప్ప పేరు పొందారు. ఆచార్య మాదిరాజు రంగారావు, ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం, బొట్టు విజయలక్ష్మి, డా॥వై నర్సింహారెడ్డి, డా॥ముదిగంటి సుజాతరెడ్డి వంటి ప్రముఖులు దుర్గయ్య గారి పర్యవేక్షణలో పరిశోధన గావించారు.

కిరాతార్జునీయం ఆదర్శంగా మనుచరిత్ర, 'మాఘ' కావ్యం ఆధారంగా పారిజాతాపహరణం రచించబడినట్లు సోదాహరణగా తన పరిశోధనా గ్రంథంలో తెలియజేశారు. ఈ రెండు కావ్యాలు తెలుగు వారి హృదయాలలో నిలిచి వెలిగాయి. మహోన్నత వ్యక్తిత్వంతోను, చెరిగిపోని సాహిలీ ప్రతిభతోను కీర్తి గడించిన పల్లా దుర్గయ్య 19 డిసెంబరు 1983న కన్ను మూశారు.

సామల సదాశివ :

''కమ్మని ఉర్దూ భాషయను కాచిన తీయని పాలలో ననం/ తమ్ముగ దాగియున్న పరతత్వ మహత్తర నూత్న ప్రేమత /త్వముగ దీపి తెల్గు కవితా నవనీతము జేసి ఆంధ్రలో / కమ్మని బంచిపెట్టిన/యఖండ యశోవిభవా! సదాశివా !'' అంటూ సామల సదాశివ గురించి తెలుపు తారు ఖమ్మం జిల్లా భద్రాచలానికి చెందిన కవయిత్రి చక్రవర్తుల లక్ష్మీనరసమ్మ. నా జీవితమంతా సాహిత్య, సంగీతాలతోనే గడిపిన సామల సదాశివ మే 11, 1928న ఆదిలాబాద్ జిల్లా తెనుగుపల్లె గ్రామంలో జన్మించారు. చిన్నమ్మ, నాగయ్యలు వీరి తల్లిదండ్రులు. 'కథలు, కవిత్వం రాయడం మాత్రమే సాహిత్యం కాదు. సాహిత్యాన్ని రచించడం కూడా సాహిత్యమే' అన్న సురవరం వారి మాటలు సామల సదాశివకు ప్రేరణగా నిలిచాయి.

తెలంగాణలో తొలితరం విమర్శకులు శొంఠి కృష్ణ మూర్తి, కాళోజి సోదరులు వంటివారితోనూ ఇంకా మరెందరో సాహిత్యకారులతో సన్నిహితంగా మెలిగారు. సదాశివ పద్యరచన అందెవేసినచేయిగా నిరూపించు కున్నారు. నిరీక్షణ లఘుకావ్య సంపుటిలోని పద్యాలు ఎందరో ప్రశంసలందు కున్నాయి.2011 సంగీత నాటక అకాడమి పురస్కారం, కేంద్ర సాహిత్యం అకాడమి పురస్కారం పొందారు. ఆయన పొందిన పురస్కారాలలో ఇవి కొన్ని మాత్రమే. నిత్య సాహిత్య కృషీవలుడైన సామల తన సాహిత్య చరిత్రను ముగించుకొని ఆగస్టు 7, 2012న కన్నుమూశారు.

రంగాచార్య :

నైజాం రాజ్యంలో నిజాం పాలనా కాలంలో జన్మించిన దాశరథి రంగాచార్య మొదట ఆంధ్ర మహాసభ, ఆర్య సమాజాలు వేర్వేరుగా నిజాం పాలనలోని లోపాలను ఎదుర్కొంటున్న తీరుకు ఆకర్షితులయ్యారు. తండ్రి సనాతనవాది ఐనా అన్న దాశరథి కృష్ణమాచార్యులు ప్రఖ్యాత అభ్యుదయ కవి. ''ఆయన సాంగత్యంలో అభ్యుదయ భావాలను, విప్లవ భావాలను అలవర్చు కున్నారు రంగాచార్య. చిన్నతనం నుండి అన్యాయమని పించినదాన్ని వ్యతిరేకించడం ఆయన నైజం. తెలంగాణ సాయుధ పోరాటం నాటి స్థితిగతులు, ఆకాలంలోని దారుణమైన బానిస పద్ధతులను దాశరథి రంగాచార్య చిల్లరదేవుళ్ళు, మొదుగుపూలు, జనపదం నవలల్లో కళ్లకు కట్టినట్టు చూపించారు. చిల్లర దేవుళ్లు నవలలో సాయుధ పోరాటం ముందు స్థితిగతులు, మొదుగుపూలు నవలలో తెలంగాణ సాయుధ పోరాటకాలం నాటి పరిస్థితులు, అనంతర పరిస్థితులను 'జనపదం'లో చిత్రించారు.

తెలుగు సాహిత్యంలో చెరగని ముద్రను వేసిన రంగాచార్య 'చిల్లరదేవుళ్లు' నవలకుగాను ఆంధ్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్నారు. వేదాలను, మహాభారతాన్ని అనువదించినందుకుగాను అభినవ వ్యాసుడు బిరుదును పొందారు. 1994 ఖమ్మంలో సాహితీ హారతి ఆధ్వర్యంలో వెండి కిరీటం పెట్టి రంగాచార్య దంపతులను సత్కరించారు. తెలుగు విశ్వవిద్యాలయం విశిష్ట పురస్కారం అందించింది. ఇలా ఆయన 60 ఏళ్ల సాహిత్య ప్రస్థానం లెక్కకు మిక్కిలిగా సత్కారాలు అందుకున్నారు. తెలంగాణ జనజీవితాలను ప్రతిబింబించే రచనలతోనూ, ఇతర రచనలతోనూ రచయితగా ఒక ప్రత్యేక గుర్తింపును పొందిన ఈ దాశరథి రంగాచార్య తన 2015, జూన్ 8న తన 86ఏట కన్ను మూశారు.

వట్టికోట :

వట్టికోట ఆళ్వారుస్వామి నిజమైన 'ప్రజలమనిషి' జీవితమంతా తెలంగాణ ప్రజల కోసం పోరాడిన యోధుడాయన. ఆయన ప్రజలమనిషి నవలలో నిజాం రాజ్యంలోని నిర్బంధకాండను నిర్భయంగా ఎత్తి చూపారు. ఈ నవలలో తను చూసిన అరాచకాలను వర్ణించారు. ఇందులోని కఠీరవం పాత్ర ఆయన జీవితానికి చెందినదిగా భావిస్తారు. ఇదే తొలి తెలంగాణ నవల. ''ఒకరకంగా చెప్పాలంటే తెలంగాణ ప్రజా సాహిత్యానికి పునాదులు వేసినవారు వట్టికోట ఆళ్వారుస్వామి. గ్రంథాలయోద్యమంతో మొదలైన ప్రేరణ ఆళ్వారుస్వామిని నిజాం వ్యతిరేకోద్యమం దాకా నడిపించింది. ప్రజలతో కలిసి పనిచేస్తూ వారిలో చైతన్యానికి పాటు పడుతున్న తీరును చూసి నిజాం ఆయన్ను జైలుకు పంపాడు. మొదట్లో జీవనం కోసం ఆయన అనేక పనులు చేశారు. వంటపని చేయడం, హోటల్లో సర్వరుగా చేయడం, ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రూఫ్ రీడర్‌గా ఇలా దొరికిన పనులేవో చేసేవారు. ఎలాంటి భేషజాలకు పోయేవారు కాదు. ఇలా ఆయన పొందిన అనుభవాలే ఆయన్ను ప్రజలమనిషిగా నిలబెట్టాయి.

వట్టికోట ఆళ్వారుస్వామి జైలు జీవిత అనుభవాలు 'జైలులోపల' పేరుతో కథల సంపుటిగా వెలువడింది. తెలంగాణ ప్రజా జీవితంపై 1952లో ప్రజలమనిషి నవలను వెలువరించారు వట్టికోట. కనువిప్పు వంటి నాటికతో పాటు 14 ఏకాంకికలు రచించారు. హోటల్ కార్మికుడిగా జీవితం ప్రారంభించి స్వయంగా ఎదుగుతూ ఉద్యమ యోధుడిగా మారిన వట్టికోట ఆళ్వారుస్వామి 1961 ఫిబ్రవరి 5న తన 47వ యేట కన్నుమూశారు.

గడియారం రామకృష్ణ శర్మ :

కవిగా, పండితుడిగా, రచయితగా, చరిత్ర - శాసన పరిశోధకుడిగా, వాస్తు శాస్త్ర విజ్ఞానిగా గడియారం రామకృష్ణ శర్మ పేరెన్నికగన్న వారు. ''ఆయన సాహితీ వేత్తగానే గాక స్వాతంత్ర్య సమరయోధుడిగాను ప్రసిద్ధులు. స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొని ప్రజాచైతన్యానికి పాటుపడ్డారు. సంఘ సంస్కరణోద్యమాల్లోను ఆయన ముందుండేవారు. రంగస్థల నటుడిగా అనేక ప్రదర్శనల్లోనూ పాలుపంచుకున్నారు. తెలంగాణలో తెలుగు భాషా వికాసానికి ఎంతో కృషి సల్పారు. గడియారం రామకృష్ణ శర్మ వివిధ సాహిత్య ప్రక్రియల్లో అనేక రచనలు చేసి పండిత పామరుల చేత ప్రశంసలందుకున్నారు. బాలసాహిత్యం మొదలుకొని ఆయన చేసిన అనేక రచనలు ఆయనకు అపార కీర్తిని తెచ్చి పెట్టాయి.

''తెలుగు విశ్వవిద్యాలయం నుండి ప్రతిభ పురస్కారంతో పాటు డాక్టరేటు అందుకున్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును మరణానంతరం ప్రకటించారు. ''నేను విద్యాంసుడను కాను, నిత్య జీవితానికి తగిన సంపాదన పరుణ్ణి కాను. కానీ యోగ్యతను మించి గౌరవ సత్కారాలు పొందాను. దైన్యం లేని జీవితాన్ని సాగించాను. ఏమి ఉన్నా ఏమి లేపోయినా జగన్మాత అనుగ్రహమున్నదని చెప్పగలను'' అంటారు 'శత పత్రములు' పేరుతో రాసిన ఆత్మకథలో గడియారం వారు, జీవితమంతా సాహిత్య ప్రయాణం సాగించి

ఆదర్శవంతమైన జీవితం గడిపిన గడియారం రామకృష్ణ శర్మ 2006, జులైలో కన్నుమూశారు.

భాగ్యరెడ్డి వర్మ :

దళితులు విద్యలో వెనుకబడి ఉండటం గమనించిన ఆయన 1906-1933 మధ్యకాలం హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాల బాలికల పాఠశాలలు స్థాపించారు. బాల్య వివాహాలు, అంటరానితనం వంటి దురాచారాలపై ఉద్యమించారు. జగన్మిత్రమండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటక మండలి, అహింసా సమాజం వంటి సంఘాలను స్థాపించి సంఘసంస్కరణకు కృషి చేశారాయన. మద్యపాన నిషేధం, గ్రంథాలయాల ఏర్పాటు వంటి వాటిని నెలకొల్పి తనదైన ముద్రతో మందుకు సాగారు భాగ్యరెడ్డివర్మ.

"1913లో 'ఆర్యసమాజ్ వార్షిక సదస్సులో ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తుంపుగా వర్మ అన్న బిరుదును ప్రదానం చేశారు. దాంతో ఆయన భాగ్యరెడ్డి వర్మ గా గుర్తింపు పొందారు. ఆదిపత్య కులాల వారు నిర్వహించే కార్యక్రమాలకు మాల, మాదిగలను ఆ కాలంలో రానిచ్చేవారు కాదు. అందుకే భాగ్యరెడ్డివర్మ సభలు, సమావేశాల సందర్భంగా హరికథలను నిర్వహించే వారు. అస్పృశ్యతను పాటించే వైదిక ధర్మానికి, వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన బౌద్ధ ధర్మాన్ని పాటించేవారు. భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన భాగ్యనగర్ అనే పత్రికలో తాను రాసిన నవల వెట్టి మాదిగను తానే ప్రచురించాడు. దళితుల ఉన్నతినే నిరంతర పనిగా భావించిన భాగ్యరెడ్డి వర్మ ఫిబ్రవరి 18, 1939న క్షయ వ్యాధితో హైదరాబాదులో కన్ను మూశాడు.

సాహు :

సాహు (శనిగరం వెంకటేశ్వర్లు) ఒక ఉద్యమ కేతనం. జీవితమంతా పోరాటాలతోనే గడిపినవాడు. పాటలు, కథలు, నవల ఇలా ఏది రాసిన అది ఉద్యమ నేపథ్యాలు, జనహితం కోరే రచనలుగానే ఉంటాయి. 70వ దశకంలో ఎగిసిపడ్డ విప్లవాల ప్రభావంతో ప్రగతిశీల శక్తిగా ఎదిగినవాడు సాహు. అనేక నిర్బంధాలు, జైలు జీవితం వంటివి ఆయన్ను రాటుదేలేలా చేశాయి. సాహు చేసిన కృషి బహుముఖాలుగా విస్తరించింది. విద్యార్థి దశలోనే 1973 నుండి 1975 దాకా ఉద్యమాల్లో చురుకైన పాత్ర నిర్వహించాడు.

"1981లో జరిగిన ఇంద్రవెల్లి కాల్పుల తరువాత జననాట్య మండలి రూపొందించి రగల్ జెండా పాటను గోండుభాషలో ఉన్న "తాకరతాక మన్నే తాకా కోయ్ దాద" అనే పాటగా రూపొందించాడు. సాహు సేకరించిన గోండు గీతం కొమురం భీం జై బోలేరే కోయ్ దాదా/ కొమురం భీముకు జైబో లోరే కోలామ్ దాదా'లోని పల్లవిని తీసుకొని గద్దర్, గోరటి వెంకన్న వంటి వారు పాటలు రాశారు. అతడు విప్లవ కార్యకర్తగా అడవుల్లో ప్రవేశించి, అక్కడి గిరజనుల్లో ఒకడిగా జీవిస్తూ, వారి జీవితాలను కథలుగా రాశాడు. ఆయన రాసిన కన్నీటి కథ-నీటి కథ, పెళ్ళి కావాలి, భూమి కొరకు, ఐదు రూపాయల కథ, రక్తపింజెర, నిర్ణయం, జెండా కథ, ఆకలి, అమరుల రక్తం వృథా కాదు, మరట్ తుడుం పాయానా (మనందరం తుడుం కొట్టాలి) వంటివన్నీ ఆ కోవకు చెందినవే. ఇవిగాక సుడిగుండాల్లో సుళ్ళు తిరిగే జీవితాలు, పోలీసు దాడి, మనుషుల్ని తినేవాళ్ళ కోసం, ఓ సత్యం కథ, ఒక తల్లి, పిల్ల రక్కసులు, నాడె వంటి పల్లె ప్రజల కథలు రాశాడు. సాహు ఉద్యమం నుండి బయటకు వచ్చి సాహిత్య సృజనకే ఎక్కువ సమయం కేటాయిస్తున్న దశలో తన ముప్పై ఎనిమిదవ ఏట 16 మార్చి 1993న గుండె పోటుతో మరణించాడు.

డా॥ బోయి జంగయ్య :

పూజారి చేసిన గుడి గంటల సందడి విని / ఆలయ గోపురాల నుండి ఎగిరిన పావురాలు/ ప్రభువు ప్రార్థన కోసం/ఫాస్టరు చర్చి తలుపులు తెరిచినప్పుడు/ఎగిరిన పావురాలు/ అల్లా ఓ అక్బర్/మౌజస్ పిలుపుకు మసీదు మినారాల నుండి ఎగిరిన పావురాలు/ అన్నీ కలిసి

తిరుగుతున్నాయి/అన్నీ కలిసి తింటున్నాయి కాని పూజారి/ ఫాస్టర్/ మౌజన్...'' పక్షులు కలిసి మెలిసి ఉన్నాయి కానీ ఈ మనిషి కులాలుగా/ మతాలుగా విడిపోయి కని పిస్తున్నారని తెలుపుతాడు ఈ కవితా ఖండికను రాసిన కవి. ఆ కవే బోయ జంగయ్య.'

ఆయన సాహిత్య ప్రస్థానాన్ని చూస్తే మొదట నాటికతో ప్రారంభమైంది. కథల విషయానికొస్తే 1971 మొదటి కథ రాశారు. 1963లో కష్టసుఖాలు అనే నాటికను తొలి పుస్తకంగా ప్రచురించారు. లోకం, గొర్రెలు వంటి కథలు ఆయన్ను కథకుడిగా అగ్రస్థానంలో నిలిపాయి. వీటిని 1981లో ఆయన ముద్రించారు. ఎచ్చరిక (1984), దున్న (1989), రంగులు (1994), చీమలు (1996) తెలంగాణ తలు (1998) బోజ కథలు (2000), ఒమ్మలు (2002), ఉప్పనీరు (2002), ఇప్పపూలు (2003), ఆమె (2004) వంటి కథాసంపుటాలు వెలువరించారు. జంతువులకంటే క్రూరంగా ప్రవర్తించే దోపిడీదారుల గురించి గొర్రెలు పేరుతో కథా సంపుటిని తీసుకొచ్చారు బోయ జంగయ్య. దళితుల వెతల్ని కథలుగా రాసిన బోయ జంగయ్య అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్, గుర్రం జాషువ, కె.ఆర్.నారా యణ్ జీవిత చరిత్రలను రాశారు. ఇక బాలల కోసం బడిలో చెప్పిన పాఠాలు, గుజ్జన గూళ్ళు, ఆటలు-పాటలు, చిలుక పలుకులు మొదలైన రచనలు చేశారు. 1989లో జాతర పేరుతో ఒక నవలికను వెలువరించారు బోయ జంగయ్య. ఆయన రాసిన జాతర, జగడం, పుట్టుమచ్చ వంటి నవలలు ఆయన ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తాయి. తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ఇస్తే, మైసూరు విశ్వవిద్యాలయం జంగయ్య రాసిన జాతర నవలను 1995లో బి.ఏ.ఎడ్. ఉపవాచకంగా ఎన్నుకుంది. అలాగే బోయ జంగయ్య రాసిన 'గొర్రెలు' పుస్తకాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎం.ఏ. తెలుగుకు ఉప వాచకంగా తీసుకుంది. ఇదే పుస్తకాన్ని ఆంధ్రా విశ్వవిద్యాలయం కూడా ఉపవాచకంగా తీసుకోవడం విశేషం. ఆయన రాసిన 'డా॥అంబేద్కర్' వచన కవిత 8వ తరగతి వాచకానికి పాఠ్యాంశంగా తీసుకున్నారు. జీవితమంతా సాహిత్యంలోనే గడిపి, అపార సాహిత్య సృజన గావించి ప్రతిభను చాటుకున్న డా॥బోయ జంగయ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ 2016 మే, 7న హైదరాబాద్ లో కన్నుమూశారు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అమ్మకు ఆదివారం లేదా? కథలో – స్త్రీ జీవన చిత్రణ

– కె. నాగరాజు, పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.

సుప్రసిద్ధ మార్క్సిస్టు, స్త్రీవాద రచయిత్రి ముప్పాళ్ళ రంగ నాయకమ్మ. ఈమె రచనలో రామాయణాన్ని మార్క్సిస్టు దృక్పథంతో విమర్శిస్తూ రాసిన రామాయణ విషవృక్షం ఒకటి. స్త్రీవాద రచయిత కావడంవల్ల "పురుష వ్యతిరేకిగానూ, రామాయణ విషవృక్షం రాయడం వల్ల బ్రాహ్మణ వ్యతిరేకిగానూ ఈమెకి పేరు ఉంది. రంగ నాయకమ్మ పశ్చిమగోదావరి జిల్లా బొమ్మిడి గ్రామంలో 1939లో జన్మించారు. ఆమె జానకి విముక్తి, బలిపీఠం, కృష్ణవేణి, పేకమేడలు, కూలిన గోడలు, స్వీట్ హోం మొదలైన నవలలు, అమ్మకు ఆదివారం లేదా? కథా వ్రాసినారు.

'అమ్మకు ఆదివారం లేదా?' కథలోని అన్నపూర్ణమ్మ జగన్నాథం భార్య భర్తలు, వీరు పాతతరం మనుషులు. అంటే ఇంటిపని ఆడవాళ్ళది, బయట పనులు మగాళ్ళవి. ఆడవాళ్ళు మగవాళ్ళకి ఎదురు మాట్లాడకూడదు అనే భావాలు గలవారు. వీరికి ప్రసాద్, వాసు, వేణు, రేఖ పిల్లలు ఉన్నారు. ప్రసాద్, వాసు ఇద్దరూ పెళ్ళైనవారు, ఉద్యోగస్తులు. వీరిలో కమల ఉద్యోగస్తురాలు. చిన్న కొడుకు వేణు, కూతురు రేఖ అందరూ కలిసి ఉంటున్నారు. అన్నపూర్ణమ్మ తమ్ముడు హనుమంతరావు అతని భార్య శకుంతల అదే ఊరులో ఉంటున్నారు. ఈ కథలోని అన్నపూర్ణమ్మ, అరుణ, కమల, శకుంతల, రేఖ పనిమనిషి లక్ష్మి స్త్రీ పాత్రలున్నాయి. వీరిలో అన్నపూర్ణమ్మ పాతకాలపు మనిషిగా కనిపిస్తుంది. మిగితా పాత్రలు మార్పు కోరేవారిగా కనిపిస్తారు. కథలో వీరి జీవన చిత్రణ ఎలా సాగిందో చెప్పదలచుకున్నాను.

కమల :

అన్నపూర్ణమ్మ జగన్నాథం రెండో కొడుకు వాసు. వాసు భార్య కమల. ఇద్దరూ ఉద్యోగస్తులే. కమల బాగా చదువుకొని ఉద్యోగం చేస్తుంది. ప్రభుత్వం ఆడవాళ్ళకు ప్రకటించిన సెలవు గురించి మాట్లాడుకుని అరుణ, కమల ఆదివారం పనిచేయకూడదనుకున్నారు. కమల పొద్దున్నే లేచి చక్కగా జడ వేసుకుంది. హాయిగా కుర్చీలో కూర్చుని పేపరు చదువుకుంటుంది. మరదలు రేఖ, అత్త అన్నపూర్ణమ్మలని మనం ఒక కట్టుగా ఉండాలంటుంది. మరిది వేణు వచ్చి వదినలిద్దరూ నిజంగానే పోరాటం మొదలు పెట్టారా అంటే మా సెలవు రోజంటే మీకు వెటకారంగా ఉందా అని కస్సుమంటుంది. ఇంట్లో మొగాళ్ళ మీద పంతం నెగ్గాలంటే అత్తమ్మను తమవైపు తిప్పుకోవాలని భావించి అత్తకు నచ్చచెబుతుంది. బావగారికి, మొగుడికి కాఫీ పెట్టమని, ఉప్మా చేయమని, బట్టలుతకమని పనులు చెబుతుంది. పనులన్నీ మేము చేస్తుంటే మీరేమి చేస్తారంటే రోజూ ఈ పనులన్నీ మేము చేస్తుంటే మీరేమి చేస్తున్నారో ఈరోజు మేము అదే చేస్తాం' అని ధైర్యంగా అంటుంది. డబ్బు తీసుకొని వంట చేయమని అత్తగారంటే అందుకు ఊరుకోదు. హోటలు నుంచి తెప్పిస్తానంటే అంగీకరించదు. ప్రసాదు కొడుకుని కొడితే వాడు పెద్దవాడయిన తర్వాత తిరిగి కొడతాడని హెచ్చరిస్తుంది. హనుమంతరావు బాబాయి మగాళ్ళ పక్షాన మాట్లాడితే ఆడవాళ్ళ పక్షాన మాట్లాడుతుంది కమల.

గవర్నమెంటుతో మాట్లాడి వాసు తెచ్చిన 'డాక్టరు సర్టిఫికెట్' మీద 'స్టే' తెస్తుంది. పాలుపంచుకోవడానికి చేసిన హితబోధ పరమార్థానికి కమలే ముందుగ గ్రహించి మగవాళ్ళని దారిలోకి తేవటానికి, ఇంటి నుంచి వెళతా నంటుంది. తన భర్తకు తన మీద ప్రేమలేదు. పని పంచుకోవడం లేదు. కాబట్టి తాను ఇంటి నుండి వెళ్ళిపోతానంటుంది. మిగతావాళ్ళు కూడా కమలతో పాటే అనడంతో ప్రసాద్, వాసు, హనుమంతు లాంటి వాళ్ళు చివరికి దారికొస్తారు.

జగన్నాథం పరిష్కారం చూపిన తర్వాత సమస్యపూర్తిగా పరిష్కారం అవుతుంది. ఈ విధంగా కమల బుద్ధిసూక్ష్మత వల్ల చొరవ, ధైర్యం వలన అనుకున్నది సాధించింది.

రేఖ :

అన్నపూర్ణమ్మ జగన్నాథం కూతురు రేఖ. చదువు కుంటుంది. పెళ్ళి కాలేదు. ఇంట్లో అందరికంటే చిన్నది. ఆడవాళ్ళ కష్టాల గురించి అవగాహన లేనిది. అందరిపట్ల ప్రేమాభిమానాలు గలది. ఆదివారం పనిచేయ కూడదను కున్న వదినల నిర్ణయం తెలిసినా అది సరదాకేమో అనుకుంటుంది. రేఖ ఆదివారం పొద్దున్నే లేస్తే వదినలు రేఖను మరి కాసేపు పడుకోమన్నారు. అన్నయ్య లిద్దరిని లేపమన్నారు. పాలప్యాకెట్లు ఎవరూ తేకపోతే నేను తెస్తాంటుంది. అలాగే చిన్నిని దొడ్డికి తీసుకెళతాననడం, ఆకలి అంటున్న చిన్నికి పాలు ఇస్తాననడం రేకలోని మంచితనాన్ని తెలియజేస్తుంది. వదినలు ఆ పనులు చేయవద్దని అనడంతో ఆగిపోతుంది. హనుమంతరావు ఇంటికి వచ్చి ఇంటిపని, వంటపని విషయంలో మగవాళ్ళ పక్షాన మాట్లాడతాడు. అపుడు రేఖ 'నలభీమపాకం' అని మొగాళ్ళ పేర్లతోటి చెబుతారుగా పెళ్ళిళ్ళకి, వాటికీ మొగాళ్ళే వండుతారుగా? హోటళ్ళలో, స్వీటుషాపుల్లో ఎవరు వండుతున్నారు? ఇళ్ళల్లో కన్నా అవే రుచిగా ఉం టాయి. కావాలంటే ఎవరినన్నా అడుగు అంటుంది. ఇంకా సరిగా నేర్చుకొని చేస్తే ఎవరు చేసినా రుచి వస్తుంది. సరిగా చేయకపోతే ఎవరు చేసినా రుచి రాదు. మనిషి మనిషికి తేడా ఉంటే ఉండొచ్చు అని సత్యాన్ని కుండలు బద్దలు కొట్టినట్లు చెబుతుంది.

భారత సంస్కృతి గురించి స్త్రీల గురించి హనుమంతు రావు మామయ్య మాట్లాడుతుంటే, భారత ప్రభుత్వమే కదా మరి సెలవునిచ్చింది. ఏ ఇరానో, అరబ్బో ప్రభుత్వాలు కాదు కదా అని వాదించేటప్పటికి హను మంతు తెల్లబోయి చూస్తుంటాడు. రేఖ వాదనా పటిమను వదినలిద్దరూ మెచ్చుకుంటారు. చివరికి కమల ఇల్లు వదిలి వెళతానన్నప్పుడు రేఖ నేను కూడా నీతో వచ్చి ఏదన్నా ఉద్యోగం సంపాదించుకుంటా నంటుంది.

జగన్నాథం కలగజేసుకొని సమస్యకు పరిష్కారం చెపుతాడు. ఈ సమయంలో పెళ్ళిళ్ళ పేరయ్య వస్తాడు. రేఖను చూసుకోవటానికి సాయంత్రం పెళ్ళివారు వస్తున్నారని తెలియజేసాడు. రేఖ తనకు అప్పుడే పెళ్ళి వద్దంటుంది. స్వతహాగా సంపాదించే వరకు పెళ్ళి చేసుకోనని స్వతంత్రంగా బ్రతకాలని, ఆడ, మగ సమానం అని భావించే మనిషినే పెళ్ళి చేసుకుంటానని అంటుంది.

అరుణ :

అన్నపూర్ణమ్మ, జగన్నాథం పెద్దకోడలు, ప్రసాద్ భార్య. అత్తగారి లాగే ఇంటి పనులు చేస్తుంది. చదువు పెద్దగా లేకపోవడం వలన తనకు ఉద్యోగం రాదనుకుంటుంది. ఇంట్లో కుట్లు, అల్లికలు చేస్తుంది. భర్త ఏమైన అన్నా సర్దుకుపోతుంది. పాతికేళ్ళ అరుణ చదువు తక్కువైనా మంచి అభిరుచి కలిగింది. పొద్దుటే లేవగానే మొహం కడుక్కుని కుంకుమబొట్టు పెట్టుకుని పెరట్లో ఉన్న పూలతో ఏదో ఒక దాన్ని జడలో పెట్టుకుంది. ఆ తరువాత వంటింట్లోకి వస్తుంది. సెలవు అనగానే వంటింట్లోకి వెళ్ళడం తప్ప మిగతా పనులన్నీ చేసింది. పెద్ద పుస్తకం పట్టుకుని కూర్చుంది.

పాలప్యాకెట్లు వచ్చినా తీసుకురాలేదు. అత్తయ్య, మరదలు ఆ పని చేస్తామన్నా ఒప్పుకోలేదు. మరిది వేణుతో బాబాయి హనుమంతరావు, భర్తతో, మరిది వాసుతో సెలవు గురించి ఇంటిపనులు గురించి వాదిస్తూ గడిపింది.

అన్నపూర్ణమ్మ :

అన్నపూర్ణమ్మ, జగన్నాథం భార్యభర్తలు. భర్తకు దగ్గరగా ఉండి సమయానికి ఆయనకేమవసరమో స్వయంగా అందివ్వటం, ఇంట్లో ఆమె పని, భర్త పని తరువాత ఇంటిపని, వంట పనుల్లో తను చేస్తూ కోడళ్ళ చేత చేయిస్తూ ఉంటుంది. మగవాళ్ళ చేత మాటబడగుండా పనులు చేయడం స్త్రీల విధి అనుకుంటుంది. ఆడవాళ్ళ కష్టం చూస్తున్నా, తన చిన్నతనం నుంచి ఇలాగే జరుగుతూ ఉందని, దానికి విరుద్ధంగా వెళ్ళడం ధర్మం కాదు అనుకునే మనిషి. అయితే ప్రభుత్వం ''ఆదివారం ఆడవాళ్ళకు సెలవు'' అని ప్రకటించింది. కమల, అరుణ,

రేఖ, శకుంతల, లక్ష్మి, అన్నపూర్ణమ్మతో శనివారం రాత్రి మాట్లాడుకుని, ఆదివారం ఏ పనీ చేయకూడదనీ పనంతా మగవాళ్ళ చేత చేయించాలని నిర్ణయించు కుంటారు. ఇందుకు అన్నపూర్ణమ్మ సహకరిస్తుంది.

శకుంతల :

శకుంతల, అన్నపూర్ణమ్మ తమ్ముడు హనుమంతరావు భార్య. హనుమంతరావు వంట మనిషి, బయట వంటలు చేసి వస్తాడు కానీ, ఇంట్లో మాత్రం భార్యే వంట చేయాలి అనే మనిషి. ఇలాంటి మనిషిని ఏమనలేక ఇంటిపనంతా తానే చేసుకుంటుంది. ప్రభుత్వం "ఆడవాళ్ళకు ఆదివారం సెలవు" అనే చట్టం వచ్చినప్పుడు శకుంతల వెంటనే పనులు మానేసి భర్తను ఇంటి పనులు చేయమంది. ఆ పనులు తప్పించుకోవడం కోసం అన్నపూర్ణమ్మ ఇంటికి వస్తాడు. ఇక్కడ కూడా ఇంట్లో పరిస్థితి చూసి ఆశ్చర్య పోయాడు. పోనీ నీకు వంట చేయటం వచ్చు కదా చేయకపోయావా అని అక్కయ్య అంటే ఇంట్లో ఆడదాన్ని కూచోబెట్టి నేను వంట చెయ్యాలా పైగా మేము చేసింది బాగుంటే ఇక రోజూ మమ్మల్నే చేయమంటారు అంటాడు. అక్కయ్యతో ఇంట్లో వంటా వార్పూ ఆడవాళ్ళ నాజూకు చేతులతో చేస్తే అదెంత అందం. వంటింట్లో ఆడవాళ్ళు వండితేనే ముద్దూ ముచ్చట. ఎక్కడ ఉండవలసిన వాళ్ళు అక్కడ ఉండాలి అంటాడు. ఆడవాళ్ళు వంటితేనే రుచిగా ఉంటుందంటాడు. ఆడవాళ్ళకి వంట చేసి పెట్టడం సరైంది కాదంటాడు. మగవాళ్ళు వండినా పప్పు ఉడుకుతుందని, నలభీమపాకాలని పేరుందని ఆడవాళ్ళు వాదించే సరికి గెలవలేక వాదం మాను కుంటాడు.

హనుమంతరావు కోసం అన్నపూర్ణమ్మ ఇంటికి వచ్చిన శకుంతల ఇంటికొచ్చి కాఫీ ఇస్తారా? లేదా అని నిల దీస్తుంది. మగవాళ్ళు వంటచేయకూడదని వేదాల్లో ఉం దంటాడు. చూపిచ్చమంటే సమాధానం ఉండదు. చివరికి కమల ఇంటి నుంచి వెళ్ళిపోతాననడంతో శకుంతల నేను కూడా వస్తానంటుంది. ఇంత సేవ చేసినా కొంచెం కూడా నా మీద ప్రేమ లేదు. పచ్చల్లు పెట్టుకునో, అప్పడాలు చేసుకునో బతుకుతాను అని శకుంతల అంటుంది. జగన్నాథం చేసిన పరిష్కారంతో హనుమంత రావు కూడా ఇంటి పని చేయడానికి అంగీకరిస్తాడు.

లక్ష్మీ :

అన్నపూర్ణమ్మ వాళ్ళ ఇంట్లో పని మనిషి. ఇంటి పనితో పాటు బ్రతుకు తెరువుకు వేరే ఇళ్ళలో కూడా పనులు చేస్తుంటుంది. ఈమెకు ఆరోగ్యం బాగుండక పోతే భర్త ఇంట్లో పనులు చేస్తాడు. బాగుండక పోవడం వలన పనులు చేస్తాడు కానీ, బాగుంటే ఏ పని చేయడని లక్ష్మికి తెలుసు. అందుకు ఆదివారం తనకు సెలవు అనగానే సంతోషించింది.

'అమ్మకు ఆదివారం లేదా?' కథలో రచయిత్రి రంగ నాయకమ్మ మంచి పరిష్కారం చూపారు. ఇంటిపనిని ఆదివారంతో నిమిత్తం లేకుండా పంచుకోవాలన్నారు. భార్యాభర్తల్లో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనే భావం ఉండకూడదన్నారు. అందుకే ఆడవాళ్ళు ఇంటి పనితో పాటు బయటిపనులు కూడా చేసుకోవాలన్నారు. భార్యా భర్తలు మాత్రమే కాదు ఇంట్లోని చిన్నపిల్లలు, పెద్ద వాళ్ళు కూడా ఇంటిపనుల్లో భాగం పంచుకోవా లన్నారు. చిన్నప్పటి నుండి పిల్లలకి ఇది ఆడవాళ్ళు చేసే పని, ఇది మగవాళ్ళు చేసేపని అని భేదం చూపక 'మన ఇంటిపని' అనే భావన పెంపొందించాలని సూచించారు. దీనివలన కొంతమంది సుఖపడుతుంటే కొంతమంది పనిచేయటం మంచిది కాదనే నీతిని 'అమ్మకు ఆదివారం లేదా?' కథ ద్వారా తెలియజేశారు.

ఆధార గ్రంథాలు :

1. అమ్మకు ఆదివారం లేదా? కథ - ముప్పాళ రంగనాయకమ్మ
2. కథాశిల్పం - వల్లంపాటి వెంకటసుబ్బయ్య
3. కథానిక స్వరూప స్వభావాలు - పోరంకి దక్షిణామూర్తి

★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కాళోజీ కవిత్వం - రాజకీయాలు

- గంధసిరి రాజేష్, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

కాళోజీ నారాయణ రావు గారి కవిత్వమంతా నిరంతరం తన చుట్టూ జరుగుతున్న సామాజిక సంఘటనలను ఆశ్రయించి ఉంటుంది. కాళోజీ జీవితాన్ని, కవిత్వాన్ని వేరు వేరుగా చూడలేం. ఆయన జీవితంలో ప్రతి సంఘటనని తన కవిత్వంలో చూడవచ్చు. వైయక్తిక జీవితానికీ, కవిత్వానికి మధ్య ఏ విధమైన వైరుధ్యం కాళోజీ కవిత్వంలో కనిపించదు. తన భావాలను వీలున్నంత తేలికగా వ్యక్తం చేయటమే కాళోజీ లక్ష్యం. తన కవిత్వంలో ప్రజా జీవితాన్ని చిత్రించిన ప్రజాకవి కాళోజీ.

కాళోజీ తను తెలుసుకున్న సత్యాన్ని నిర్భయంగా ప్రజలందరికీ తెలియజెప్పాడు. కవిత్వం, కవిత్వం కోసం కాదని అది ప్రజలందరికీ తెలియజెప్పాడు.కవిత్వం కోసం కాదని అది ప్రజలకోసమని నమ్మాడు. తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని విశ్లేషించటమే కాదు దాన్ని వివేచించి సమగ్ర అవగాహనతో కవిత్వీంకరించాడు, ప్రజా జీవితానికి అద్దం పట్టిన కవిత్వాన్నే రాశాడు అందుకే తెలుగు సాహిత్య చరిత్రలో ప్రజాకవిగా వేమనకు ఎంత స్థానం ఉందో కాళోజీ నారాయణ రావు గారికి కూడా అంతే స్థానం ఉందని చెప్పాలి.

కాళోజీ తెలంగాణ నేలపై కదలాడిన కవి. తెలంగాణ ఆత్మను ఆవిష్కరించన కవి. తెలంగాణ ప్రజా జీవితాన్ని కవిత్వీకరించి తెలంగాణ సాహిత్య పునర్వికసానికి పూనుకున్న కవి. తెలంగాణలో సామాన్య జనాభి ప్రాయానికి అనుగుణంగా కవిత్వం శ్రామిక వర్గాలనుంచి పుట్టింది. అటువంటి శ్రామిక వర్గాల సాంఘిక, రాజకీయ జీవితాల నేపథ్యంగా కాళోజీ కవిత్వం ఉంటుంది.

"అవనిపై జరిగేటి అవకతవకలు జూచి
ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు ?
పరుల కష్టము జూచి పగిలి పోవును గుండె
పతిత మానవ జూచి చితికి పోవును మనసు"

అంటూ ప్రజలకోసం పరితపించిన ప్రజాకవి కాళోజీ.

కాళోజీ మొదట విశాలంధ్రను సమర్థించాడు. రెండు ప్రాంతాలు కలిసుంటే తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని నమ్మాడు. కానీ ఎక్కడా, ఎప్పుడు కాళోజీ ఆశించినట్లు జరగలేదు. జరుగుతున్న అన్యాయాన్ని చూసి కాళోజీ సహించలేకపోయాడు. కొందరి నాయకుల మోస పూరిత విధానాలకు ఖండిస్తూ తన కవిత్వంలో తూర్పార బట్టారు.

భారతదేశంలో భారత రాజకీయాలు మాత్రమే ఉంటాయని భావించాడు, భారతదేశంలో "ఆంధ్ర రాజకీయాలు" ఉన్నప్పుడు "తెలంగాణ" రాజకీయాలు కూడా ఉండక తప్పదు అన్నారు కాళోజీ. పంటలు, సంపద, పెట్టుబడి అధికారం క్రమ పరిణామమైనపుడు ఆ క్రమాన్ని చేధించక తప్పదు. ప్రత్యేక అధికారం, ప్రజల అధికారం కోసం ప్రత్యేక ఉద్యమాలు తలెత్తుతుంటాయి.

ప్రజాకవి కాళోజీ ముందుచూపుతో ప్రజలవైపు నిలిచాడు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో నడిచిండు, బాధ్యతగా ఆ చైతన్యాన్ని చిత్రించిండు.

'ఎవరనుకొన్నారు ? ఇట్టేనని ఎవరనుకొన్నారు ?' అనే కవితలో తెలంగాణకు జరిగిన అన్యాయాల్ని సాగుతున్న పక్షపాత వైఖరినీ తేటతెల్లం చేశాడు.

"ఎవరనుకున్నారు ఇట్లౌనని ఎవరనుకున్నారు/ఆంధ్ర తెలంగాణలకు అన్యత ఏర్పడుతుంనదని,
హామీలిచ్చినవారే అంతా స్వాహా చేస్తారని/తప్పుడు లెక్కలతో తమ్ములనెప్పుడు ఒప్పిస్తారని,
అంకెల గారడి చేస్తూ చంకలు ఎగిరేస్తారని/ప్రాంతాన్ని పాడు చేసి శాంతి శాంతి అంటారని

కడుపుల్లో చిచ్చుపెట్టి కళ్ళుతుడువ వస్తారని/
అభయమిచ్చి కుత్తుకనే అదిమి అదిమి పడతారని
ఆత్మహత్య ధోరణులను హంగామా చేస్తారని/
ఎవరనుకున్నారు. ఇట్లౌనని ఎవరనుకున్నారు"

1969లో ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమం సాగుతున్నప్పుడు కాళోజీ తెలంగాణ రాష్ట్రం కాంక్షిస్తూ కవిత్వం రాశాడు. అందులో తెలంగాణ వేరైతే, అన్న కవితలో ఇలా అంటాడు.

"తెలంగాణ వేరైతే/దేశానికి ఆపత్తా
తెలంగాణ వేరైతే/తెలుగు బాస మారుస్తారా?
తెలంగాణ వేరైతే/కిలోగ్రాము మారుతుందా?
తెలంగాణ వేరైతే/తెలివి తగ్గిపోతుందా?
తెలంగాణ వేరైతే/చెలిమి తుట్టి పడుతుందా?
తెలంగాణ వేరైతే/తొలి సంజల పూస్తున్నది
ప్రజల శక్తి ప్రజ్వలించి/ప్రభల ప్రసారిస్తున్నది
ప్రజల రాజ్య ప్రాభవమును/ప్రదర్శింపజేస్తున్నది"

కాళోజీ కవితల్లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రకాంక్ష ప్రజల్లో ఎంత బలంగా ఉందో తెలుస్తుంది.

ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సందర్భంగా 1969 మే నెల ఒకటవ తేదీన వరంగల్లులో జరిగిన ప్రజాసమితి సందస్సులో తెలంగాణా ప్రాంతంలో ఉంటూ తెలంగాణకు ద్రోహం చేసే నాయకుల్ని గుర్తించాడు. అమ్ముడుపోతున్న తెలంగాణ నాయకులను హెచ్చరించాడు."ప్రాంతం వాడే దోపిడి చేస్తే" అన్న కవితలో దోపిడి దారుడు ఎవరైనా సరే తన్ని తరమాలన్నాడు.

"దోపిడి చేసే ప్రాంతేతరులను/దూరం దాకా తన్ని తరుముతం
ప్రాంతం వాడే దోపిడి చేస్తే/ప్రాణంతోనే పాతర వేస్తం"

ప్రాంతేతరుని దోపిడికన్న, ప్రాంతం వాడి దోపిడిని తీవ్రమైనదిగా కాళోజీ పరిగణించడాన్ని గమనించాలి.

ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజానాయకులు ప్రజల క్షేమం మరిచి ప్రవర్తిస్తే ప్రజలనే కాదని లెక్కచేయక తిరుగుతుంటే కడుపుమండిన ప్రజల మనోభావాలు ఎట్టా ఉంటాయో కాళోజీ ఈ కవితలో కనిపిస్తుంది.

"నన్నే కాదంటే ఏట్లు?' అన్న కవితలో
నా ఓటుకు పుట్టిననన్నే/కాదంటే ఎట్ల కొడక?
మా ఓట్లకు పుట్టి మమ్మే/కాదంటే ఎట్ల కొడక?"

రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు జనం ఓట్లకు పుట్టినారని చెప్పడం కాళోజీ పరిశీలనాశక్తికి నిదర్శనం.

ఉద్యమానికి అడ్డుపడ్డ రాజకీయ వేత్తలను పేరు పేరునా నిలదీసాడు. కాళోజీ నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీని ఉద్దేశిస్తూ తేటతేల్లమయ్యే వ్యక్తికరణలో తెలంగాణ వేరు పడాలన్నారు.

"ఒప్పందాలను నమ్మి/ఒప్పుకుంది చాలమ్మ
ఎవరి ప్రాంతము వారిని/ఏలనియ్యి ఇందిరమ్మ
వేరు వేరుగ ఉంటే / పోరు ఉండబోదమ్మా
మరో రాజ్యమొకటి/భారత మాతకు బరువానమ్మ
తెగేదాక బిగియిస్తే/తెగును తాడు గదమ్మ"

అన్న మాటల్లో తెలంగాణ ఆక్షాంక్ష తెలంగాణ రాష్ట్రం తప్పక ఏర్పడుతుందనే విశ్వాసం కాళోజీలో కనిపిస్తాయి. తెలంగాణ ఉద్యమంలో జరుగుతున్న ప్రతి మార్పును, ప్రతి పరిణామాన్ని కాళోజీ అంచనా వేయగలిగాడు. తెలంగాణ ఉద్యమం తొలితరం నుంచి మలితరం ఉద్యమం దాకా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసుకోవాలన్న ప్రగాఢమైన కాంక్షను కాళోజీ తెలంగాణ ఉద్యమం కవిత్వంలో చూడొచ్చు.

పాతివ్రత్యం లాంటిదే పార్టీవ్రత్యం. పతి పట్ల సతి ధర్మం పాతివ్రత్యమైతే పార్టీ పట్ల రాజకీయ నాయకుల ధర్మం పార్టీవ్రత్యం. భర్త ఎటువంటి వాడైనా స్త్రీ అతనియందే గౌరవముంచి పతివ్రతగా ఉండాలనటంలో ఎంత మూర్ఖత్వం ఉందో పార్టీ ఏటువంటిదైనా రాజకీయ నాయకులు దానియందే గౌరవముంచి ప్రవర్తించాలనటంలో అంత మూర్ఖత్వమే ఉందని కాళోజీ ఈ కవిత ద్వారా ధ్వనింపజేశారు. ఆత్మ విమర్శనా శక్తిని అవతలకు నెట్టి పార్టీని పట్టుకొని వ్రేలాడటమే నేటి పార్టీవ్రత్యుల వ్యవహారంగా ఉండాటాన్ని,

"పార్టీ దేవుడు దైవము
పార్టీయే సర్వస్వము
పార్టీకిష్టము గాని
వ్రతము పూజ పనికిరాదు" అనటంలో ఆ విషయాన్ని స్పష్టం చేశారు.

పార్టీవ్రతులై అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల రాజకీయలే, చెల్లుబాటవుతున్నాయి కానీ ఏ పార్టీలో లేనివాళ్ళు మేదావులైనా, వ్యక్తిత్వమున్నవారైనా, కర్తృత్వ మున్న వారైనా, వక్తృత్వమున్నవారైనా వారికి ఆదరణ లభించడం లేదని ప్రస్తుత సమాజం లోని మేధావి వర్గం రాజకీయాలలో నిరాదరణకు గురికావటాన్ని చూచి ఆవేదన వ్యక్తం చేసారు కాళోజీ.

14-10-1974 దక్కన్ క్రానికల్ మొదటిపేజీలో ప్రకటింపడ్డ 'నూరుటన్నుల అక్రమా రవాణ ఉక్కు పట్టివేత' అన్న వార్తను చదివి 'ఇది ఈ దేశపు కథ' అనే కవితను వ్రాసారు కాళోజీ.

రైల్వేశాఖకు చెందిన ఒక పెద్దమనిషి మంత్రుల, ప్రభుత్వాధికారుల సహాయంతో ఉక్కును దొంగ రవాణ చేయటం ప్రారంభించారు. అనుకోకుండా అతడు 13-10-1947 నాడు నూరు టన్నుల ఉక్కును దొంగ రవాణ చేస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. దేశ సంపద దేశ ద్రోహులైన ప్రభుత్వాదికారుల సహాయంతొ కొంత మంది ఘరానా వ్యక్తులు నల్లబజారులో విదేశాలకు విక్రయించడం క్షమించరాని నేరం. వ్యవస్థలోని ఈ రాజకీయ నాయకుల'కు' బేరాలను చూచి కాళోజీ హృదయం గాయపడింది. ఆ గాయంలోనుండే ఈ కవిత ఆవిర్భవించింది, ఈ దొంగ వ్యాపారాలకు ప్రభుత్వాల మద్దతు, అదికార కాంగ్రెస్ పార్టీ అండదండ ఉండటం గురించి చెబుతూ ఎన్నికలలో ఓట్లకోసం కోట్ల ధనం ఇచ్చే వర్గాలకు, వాళ్ల చీకటి బజారు వ్యాపారాలకు అన్ని హంగులు గూర్చే ప్రభుత్వాల స్వరుప స్వభావాలను బట్టబయలు చేస్తూ 'ప్రభుత్వాల పోషణలో, జరుగు చూన్న శోషణ కథను ఈ కవితలో ఆవిష్కరించారు.

ప్రతిసారి గెలిచిన వారి పార్టీలో చేరి ఊసరవెల్లుల్లా రంగులు మార్చే రాజకీయ నాయకులను చూచి వ్రాసిన కవిత 'రాజీలొచనుడు'.

రాజకీయ నాయకులు స్వతంత్ర వ్యక్తిత్వం లేక పదవుల మీది ఆశతో గెలిచిన పార్టీలో చేరి వ్యక్తిత్వాన్ని అమ్ముకోని రాజీ పడుతుంటారు.

"నేనెప్పుడు గెలిచినోని బాపతు
ఓడినోనితో జలసూతకాలు రద్ధు
రాజీలోచనుణ్ణి నేను" అన్నారు.

కట్టుబాట్లు, ప్రజాస్వామ్య రాజకీయలు అన్ని కుటిలమాతులకనుగుణంగా ఏర్పడుతున్న నగ్నసత్యాన్ని -

"కుటిల మతులు దేబె, మొగాలు
జగతిలో రెండే రెండు రకాలు.
చతుల వర్గ విలాసం కొరకు
దేబెల సర్వస్వం ముడి సరకు"
.....
శాస్త్రకార్లు శాసన కర్తలు
జనులకు తాళి కట్టని భర్తలు
.....
చతురునిదే అన్నిటపైచేయి
అతడన్న పగలు కుడా రేయి" అంటూ స్పష్టం చేశారు కాళోజీ.

ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే భాతరదేశ సమైక్యత దెబ్బతింటుందని వనస పాలకులు ప్రచారం చేశారు.ధేశం నుండి విడిపోకుండా ఎన్ని రాష్ట్రాలు ఏర్పడితే ఏమయిందని కాళోజీ భావన. సమైక్యంగా ఉండాటానికి రాష్ట్ర ఏర్పాటు అడ్డంకి కాదని కాలోజీ వాదించారు. పాలనలో ప్రత్యేకమే తప్ప ప్రజల జీవనంలో , సంభం దాల్లో అరమరికలు ఉండనవసరం లేదని చెప్పారు. " సమైక్యతకు భంగం వాటిల్లకుండా బతుకు సౌకర్యం చేసుకోవచ్చని ఉపదేశించారు.

"హిందీ భాషియులంత ఒక రాజ్యంలో లేరు.
భారతీయులే వారు

తెలుగు భాష మాట్లాడే వారంతా
రెండు మూడురాజ్యాలుగా విడిపోతే
భారతదేశ సమైక్యత భావం ఇసుమంతైనా కుంటుపడదు"

అదే విధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనంత మాత్రాన దేశానికి ఏ ఆపద సంభవించదని వాదించిందు, కిలో గ్రాము బరువు తగ్గదని, రుపాయికి నూరుపైసలే ఉంటాయని హేతుబద్ధంగా ఒప్పించేటందుకు ప్రయత్నించిండు.

"తెలంగాణ వేరైతే దేశానికి ఆపత్తా
తెలంగాణ వేరైతే తెలుగు భాష మరుస్తార"

వేరే రాష్ట్రం ఏర్పడినంత మాత్రాన ఏ అసహజమైన పరిణామాలు ఏర్పడవని స్పష్టంగా చెప్పిండు. ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించటానికి వీర తెలంగాణ పోరాటం చేసిన వారసులు, వేరు తెలంగాణ కోరుకోరని కొందరు కవులు పదచమత్కారం చేస్తే కాళోజీ అంతే నైపుణ్యంతో చమత్కరించిండు.

"వీర తెలంగాణ నాది వేరు తెలంగాణ నాది
వేరై కూడ తెలంగాణ వీర తెలంగాణ ముమ్మాటికి"

వీర, వేరు రెండు తెలంగానటుండవని, చారిత్రక సందర్భం నుంచే రెండు దశలు ఉత్పన్నమయినాయని, అన్ని వేళల్లో వీర తెలంగాణగానే ఉంటుందని ప్రకటించిండు. సిద్ధాంతాల తోనో, వాదాల తోనో, నినాదాలతోనో స్వచ్ఛమైన తెలంగాణను మోసం చేస్తే సహించరని కూడా హెచ్చరించిండు.

"తీరం" కోస్తాంధ్ర ప్రతీక. భౌగోళికత ఆధారంగా చేసుకోని కుండబద్దలు కొట్టినట్లు తన అభిమతాన్ని వ్యక్తీకరించిండు.

"తెలంగాణమిది తెలంగాణమిది
తీరానికి దూరాన ఉన్నది
ముంచే యత్నం చేస్తే తీరము
మునుగును తానే తీరము తప్పక"

దూరాన ఉన్న తెలంగాణను కోస్తాంధ్ర సముద్ర తీరము ముంచే ప్రయత్నం చేస్తే తప్పకుండా తీరమే మునిగిపోతుందని చెప్పిండు. దోస్తుగ ఉండే దోస్తే చేస్తే ప్రాణం ఇచ్చే తత్వమున్న తెలంగాణ మోసం చేస్తే తత్వాన్ని భరించలేదని స్పష్టం చేసిండు. ఉమ్మడి రాష్ట్ర ప్రతిపాదన తెచ్చినపుడు అనుమానాల్తోనైనా ఆలింగానం చేసుకున్నాది తెలంగాణ, సోదర సంబంధం కలిపినప్పుడు మృదయోద్వేగంతో ఉప్పొంగింది కాళోజీ హృదయం. కానీ సెంటిమెంట్లను, భావోద్వేగాలను అడ్డం పెట్టుకోని అధికారం చేసిన దోపిడి చేసిన మోసం చేసిన సహించదని, తిరుగుబాటు చేస్తుందని కాళోజీ తెలంగాణ రాజకీయ తత్వాన్ని అవిష్కరించిండు.

కాళోజీ కల నిజమైంది. తెలంగాణ సాకారమైంది. ఇక నవ తెలంగాణను నిర్మించుకోవడమనే కర్తవ్యం మనముందుంది. 'రాజకీయాలు' పదానికి ప్రత్యామ్నాయంగా కాళోజీ సృష్టించిన పదం 'ప్రజాకీయాలు' ఆ శీర్షికతో కాళోజీ రచించిన కవితతో నా వ్యాసాన్ని ముగిస్తాను.

"రాజనీతి
నేతలకు అలవడింది దండిగ
అదే రాజరికాల నాటిది
పంచతంత్రం బాపతుది
రాజనీతికి బదులు నేతకు
ఉండవలసింది ప్రజాభీతి"

ఉపయుక్త గ్రంధాలు :

1. పాలపిట్ట - సెప్టెంబర్, 2013
2. 'ప్రజాకవి కాళోజీ' సాహిత్య సమాలోచన, తెలుగు శాఖ - ఆంధ్ర విద్యాలయ కళాశాల. గగన మహల్, హైదరాబాద్.
3. కాళోజీ కవిత్వం - వ్యక్తిత్వం - తూర్పు మల్లారెడ్డి, ఎం. ఫిల్. థీసిస్, తెలుగు శాఖ - కాకతీయ యూనివర్సిటి, వరంగల్, 1986

★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలంగాణ కథా ప్రక్రియలో కులవృత్తుల జీవన చిత్రణ

– గడ్డిమీద మల్లేశం, పరిశోధక విద్యార్థిని, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

సమకాలీన సమాజాన్ని ఆవిష్కరిస్తూ కులవృత్తి వర్గాల సమస్యలకు మూలాల్ని అన్వేషిస్తూ, సామాజిక వాస్తవికతకు దర్పణం పడుతూ పరిష్కారాల్ని సూచిస్తూ సాగింది ఇక్కడి తెలంగాణ కథా ప్రస్థానం. స్థిరీకృత, ఆధిపత్య భావజాలాన్ని ప్రశ్నించడంతో కథా రచయితలు తెలంగాణలో ఒకడుగు ముందు వేసినారు. తెలంగాణ ప్రాంతం సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సంక్షోభానికి గురవడం ఈ ప్రాంత కథా రచయితలకు బలమైన వాహికగా, కథా వస్తువుగా నిలచింది. ప్రధానంగా పరాయీకరణ, వలసలు, గ్రామాలు విధ్వంసమవడం, మనిషి వ్యాపారవస్తువుగా మారడం, సంస్కృతి విచ్ఛిన్నతకు పరాయి వారి భాషా, సంస్కృతుల ఆధిపత్య ధోరణులు, జీవనవిధానంలోని అంతరాలు, సామాన్యునికి చేరని స్వాతంత్ర్య ఫలాలు కథా రచయితల్ని తీవ్రంగా ఆలోచింప జేశాయి. తెలంగాణ కథా సాహిత్యంలో కులవృత్తుల జీవనచిత్రణలో పద్మశాలీల, గౌడ, బెస్త కులాల జీవన చిత్రణతో పాటు వారి సమస్యలను వివరించడమే ఈ వ్యాస ఉద్దేశ్యం.

ఏ ప్రాంత సాహిత్యానికైనా, ఆ ప్రాంత సమకాలీన సమాజమే వస్తువును సృష్టిస్తుంది. అలాగే తెలంగాణ కథా సాహిత్యానికి ఇక్కడి వివిధ కాలాల్లో, వివిధ రకాలుగా ఏర్పడ్డ అనేక సమస్యలు, సంఘర్షణలు, అసమానతలు, ఆధిపత్యాలు, వివక్షలు కథా వస్తువులైనాయి. ప్రధానంగా ఇక్కడి కథావస్తువులన్నీ ఆయా రచయితల అనుభవాల్లోంచి వచ్చిన సజీవ దర్పనాలు. తెలంగాణా అనేక ఉద్యమాలకు పురిటిగడ్డగా పేరు పొందింది. తెలంగాణ సాయుధ పోరాటం. కార్మికోద్యమాలు, గిరిజన పోరాటాలు, భూమికోసం జరిగిన తిరుగుబాట్లు, దొరల దౌర్జన్యాలకు గురైన పేద ప్రజల నిస్సహాయతలు ఇక్కడి కథలకు ప్రధానవస్తువులైనాయి.

తెలంగాణ రచయితలలో ఎక్కువ మంది కథలు గ్రామ నేపథ్యంలో వచ్చినవే. నశిస్తున్న వెనుకబడిన కులవృత్తులను, ప్రత్యామ్నాయం లేని బతుకులను, తప్పని వలస కష్టాలను ఇతివృత్తాలుగా చేసుకొని ఎన్నో కథలు రాశారు. తెలంగాణాలో గ్రామాలు సంఘర్షణలకు నిలయాలు, సర్వసంపదల ఉత్పత్తులకు సృష్టికర్తలు గ్రామ ప్రజలే. ఇక్కడి గ్రామలే పోరాట కేంద్రాలుగా ఎన్నో ఉద్యమాలను తనలో సంలీనం చేసుకున్నాయి. భూమి పంపకాలకు స్థాపరాలైనాయి. పోలీసుల రాకతో అల్లకల్లోలం అయినాయి. పట్టణాలు కూడా ప్రపంచీకరణ నేపథ్యంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. హైదరాబాదు లాంటి నగరాలకు వలసపోయి తమకు తెలిసిన, తామనుభవించిన పట్టణ జీవిత సంఘర్షణను గురించి వ్రాసిన కథలు కూడా తెలంగాణ కథల్లో దర్శనమిస్తాయి.

ఎదురుచూపు - కాలువ మల్లయ్య :

కాలువ మల్లయ్య పద్మశాలీల సమస్యలను వివరించిన మరోకథ 'ఎదురుచూపు'. పద్మశాలీల, చేనేత కార్మికుల దీనమైన జీవితం, వలసలు పోవాల్సిన అనివార్యత భీవండికిగాని, గల్ఫ్ దేశాలకు గాని పోయిన క్రమం, పడిన బాధలు, అనుభవించిన వేదన, భీవండిలో జరిగిన మతకలహాల్లో మృత్యువాత పడ్డ యువకులు మొదలైన అనేక చారిత్రక అంశాలు ఈ కథల్లో కనబడతాయి.

తెగిన బంధాలు- పెద్దింటి అశోక్‌కుమార్ :

'తెగిన బంధాలు' ''కులవృత్తులు ఈనాడు కాదు ఏనాడో పోయినయి కనీసం పెండ్లితో ముడిపడ్డ ఒకటి రెండు పనులైనా పట్టణాల్లో ఎప్పుడో పోయినాయి అవి ఇపుడు పల్లెలో కూడ''. అన్న వాక్యాలు గ్రామాలలో వస్తున్న

మార్పును సూచిస్తున్నాయి. యాంత్రికత పెరిగిపోవడం, అదీ చౌకగా పని ముగిసిపోవడంతో మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారిపోయాయి. మానవీయ సంబంధాలకు పెట్టనికోటగా ఉండే పల్లేటూర్లలోకి కూడ ఈ ఆర్థిక సంబంధాలు చొరబడి, మానవ సంబంధాలను దెబ్బతీశాయి. దీనితో చేనేత కులవృత్తులకు ఆదరణే లేకుండా పోయింది.

కొత్తపాట - అనిశెట్టి రజిత :

'కొత్తపాట' కథలో అనిశెట్టిరజిత పద్మశాలి కులంలో చైతన్యవంతమైన ఒక మహిళ కష్టపడి చదువుకొని సామాజిక న్యాయం కోసం ప్రజల జీవితాలలో వెలుగు కోసం నిత్య చైతన్యంతో అనేక ప్రాంతాలు పర్యటిస్తుంది. ప్రజలను అధ్యయనం చేస్తుంది. వారికి అనేక విధాలుగా సహకరిస్తుంది... ప్రజల జీవితాలు బాగుపడడానికి ఏదైనా చేయాలని నిరంతర తపనను రచయిత్రి అక్షరీకరించారు. రచయిత్రి అనిశెట్టి రజిత స్వయంగా జీవితాన్ని ఇలా ప్రజలకు అంకితం చేస్తూ జీవిస్తున్న కార్యశీలి. తెలుగు సాహిత్యంలో ఇలా సాహిత్యంతో పాటు మరో మాటలో చెప్పాలంటే సాహిత్యం కన్నా మిన్నగా సమాజం కోసం కృషి చేసే రచయితలు సాహిత్యాన్ని సామాజిక కర్తవ్యంలో భాగంగా భావిస్తూ రచనలు చేస్తుంటారు. అందువల్ల ఇలాంటి వారి రచనలు కేవలం సాహిత్యంగా పరిగణించలేం. అవి సామాజిక చరిత్ర పరిణామాల చరిత్రలో అంతర్భాగం.

అనిశెట్టి రజిత 'కొత్తపాట' కథ ద్వారా పద్మశాలి కులంలో చైతన్యవంతమైన ఒక మహిళ కష్టపడి చదువుకొని సామాజిక న్యాయం కోసం ప్రజల జీవితాలలో వెలుగు నింపడానికి చేసిన ప్రయత్నం ఇందులో కనిపిస్తుంది. ఈ కథా నాయకురాలు చదువుకుని జీవితాన్ని గెలిచిన తీరు కనిపిస్తుంది.

పొద్దుపొడుపు -వెల్దండి శ్రీధర్ :

తెలంగాణ నేపథ్యంలో చేనేత కార్మికుల దుఃఖిని చిత్రిస్తూ పేదరికం వల్ల ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనం 'పొద్దు పొడుపు' (2009) కథలో వెల్దండి శ్రీధర్ చిత్రించారు. బాల్రాజు చేనేత కార్మికుడు. తొమ్మిదో తరగతిలో చదువాపి భీవండి వెళ్ళి మరుమగ్గాలపై పని చేస్తాడు. ఈ లోగా భీవండిలో అల్లర్లు జరుగగా తిరిగి ఊరు చేరుతాడు. సిరిసిల్లలో సాంచెలు పడటంతో కుటుంబంతో వెళ్ళి స్థిరపడతాడు. భార్య బీడీలు చుట్టినా, తాను సాంచెలు నడిపినా పస్తుల బతుకే గడుపాల్సి వస్తుంది. కూళ్ళరేట్లు తగ్గడం, కరెంట్ పోవడం వల్ల కూలీ గిట్టుబాటులేక ఇబ్బందులు పడుతాడు. సేటు పగారా ఇవ్వకపోవడంతో మార్కెటంతా తిరిగి ఇంట్లోకి నూకలు కొనడానికి చిల్లిగవ్వలేక, అప్పుపుట్టక వట్టి చేతులతో రావడానికి ముఖం చెల్లక వాగొడ్డుకు వెళ్ళి గొడును బతిమాలి ఒక సీసా కల్లుతాగి వచ్చి గండంచెలో పడుకుంటాడు. 'అయ్యవ్వకు, పెండ్లాం బిడ్డలకు బుక్కెడు కూడు కూడా పెట్టక చాతగానోన్ని అయిపోయిన. నాకంటే బిచ్చగాళ్ళు నయం. అడుక్కుతిన్నా యాళ్ళకైన తింటారు..' అని చింతిస్తాడు. భార్య తన అసమర్థతను గురించి తిడుతుంటే మంచంలోంచి లేచి బయటపడి నాంపెల్లి గుట్ట వరకు నడుస్తాడు. తన చావుకు ఎవరూ కారణం కాదని కాగితంపై రాసి ఒక చెట్టుకు తాడుకట్టి ఉరి పెట్టుకోబోతున్నంతలో తెలంగాణ తల్లి సాక్షాత్కరించి కర్తవ్యం ఉపదేశించినట్లు తోచి నిర్ణయాన్ని మార్చుకొని తెలంగాణ ఉద్యమంలో చావో రేవో తేల్చుకోవాలన్న ఆలోచనలో పడుతాడు.

బతుకుపయనం - బి.యస్.రాములు :

ప్రపంచీకరణ ప్రభావాలతో పాత వృత్తులు, కొత్త వృత్తులు రెండూ కోల్పోతున్న తీరును 'ప్రశాంతం' కథ తెలుపుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచీకరణలో సాఫ్ట్ వేర్ రంగంలో పెరిగిన ఉపాధి అవకాశాలను పేదలు కూడా అందిపుచ్చుకొని ఎదిగిన తీరు 'బతుకుపయనం' కథ తెలుపుతుంది. అందర్ని గొట్టి ఈ పరిశ్రమలు ఎవర్ని బతికిస్తున్నాయి మామా? బక్కోడు, కుంటోడు కార్ల పోయేటోనితోని పోటి పడతారా?... పని చేసే రెండు

చేతులకు పని కల్పించని ప్రణాళిక లేందుకు? ప్రభుత్వా లేందుకు?"అని కులవృత్తులపైన, గ్రామీణ వ్యవస్థపైన ఆధారపడిన నేటి రాజకీయ వ్యవస్థను ఈసడించుకునే పరిస్థితి దాపురించింది. ఇలా మారిపోతున్న సామాజిక నేపథ్యంలో దాదాపు అన్ని కులాల, వర్గాల ప్రజలు వెతలకు గురైనారు. దాదాపు అన్ని కులాల వృత్తులు దెబ్బతిన్నాయి. ఇలా ఆయా కులవృత్తులు విధ్వంసమై, వారి బతుకుల్లో ఎలాంటి కష్టాలు వచ్చాయో అనే విషయాన్ని అనేక మంది కథాకారులు తమ కథలలో ప్రతిఫలించారు.

ప్రేమధార :

చేనేత కార్మికుల ఆత్మహత్యలు, వాటి వెనుక గల సామాజిక పరిణామాలు, ఆడపిల్లలకు పెళ్ళి చేయలేని తల్లిదండ్రుల దురవస్థ, ఆడపిల్లలు లేచిపోవడాలు తదితరాలను 'ప్రేమధార' కథలు రికార్డు చేశాయి.

చేనేత పద్మశాలి సామాజిక వర్గాలు పాత కుల వృత్తులు, కొత్త వృత్తులు కూడా కోల్పోయి ఎలా జీవితాలు శిథిలమౌతున్నాయో చిత్రించాను. అదిలాబాద్ జిల్లాలోని సర్ సిల్క్ బట్టల మిల్లును బిర్లా మూసివేశాడు. దానివల్ల తొమ్మిదివేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. పిల్లల పెళ్ళిల్లు చేయలేక పోయారు. వారి జీవితాలు ఎలా కొడిగట్టి పోయాయో 'ప్రేమధార' కథలో చిత్రించాను. పద్మశాలీల గురించి మీరు రాయకపోతే ఎవరు రాస్తారు అని అడిగినందుకు ఆ సామాజిక వర్గంలో పుట్టి పెరిగినవాడిగా కొన్ని రాయడం అవసరమేనని ప్రపంచ పరిణామాలను అన్ని సామాజిక వర్గాల్లో, దేశవ్యాప్తంగా వస్తున్న మార్పులను, కుటుంబాలను వాటి పరిణామాలను చిత్రిస్తూ వాటికి పద్మశాలీలు అని పేరు పెట్టాను. అంతే. ఎవరి జీవితమైనా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఈ కథల సంపుటిలో ఆధునిక అభివృద్ధి, సైన్స్, టెక్నాలజీ జీవితంలో ప్రవేశించిన మేరకు వస్తున్న మార్పులు... సామాజిక పరిణామాలు... మానవ సంబంధాల తీరుతెన్నులు... సంస్కృతిలో, ఆలోచనల్లో జీవన విధానాల్లో చోటు చేసుకుంటున్న మార్పులు చిత్రించబడ్డాయి.

వలస - జూకంటి జగన్నాధం :

జూకంటి జగన్నాధం 2004లో ప్రచురించిన కథల సంపుటిలో పద్మశాలి, చేనేత, పవర్‌లూమ్ నేత వృత్తి, జీవితాలను చిత్రించారు. 'వలస కథలో కరీంనగర్, సిరిసిల్ల ప్రాంతం నుండి కులవృత్తి కోల్పోయి. బొంబాయి, భీవండి వెళుతున్న పద్మశాలి యువకుల దయనీయ గాథను చిత్రించారు. 1964లోనే డా॥సి.నారాయణరెడ్డి పద్మశాలీల వలసల గురించి, బొంబాయి పోయిండు నా కొడుకు ఏడ తిన్నాడో, ఏడ వున్నాడో అని తల్లి హృదయాన్ని కన్నీరు కారేట్టుగా పాట రాశారు. కథలో అరబ్బు దేశాలకు వలస వెళ్ళిన బహుజనుల పేదరికం గురించి కష్ట నష్టాల గురించి, దూరమైన రక్తసంబంధాల గురించి క్యాసెట్లలో మాట్లాడి, క్యాసెట్లను మనిషితో పంపించే తీరును అక్షరీకరించారు.

రాత్రిపగలు - బి.వి.ఎన్.స్వామి :

'రాత్రిపగలు' కథలో విదేశీ వ్యాపారులతో ఈ దేశపు బక్కచిక్కిన చేనేత కార్మికుడు ఒంటరిగా పోరాడ గలుగుతాడా అన్నది ఒక పెద్ద ప్రశ్న. 'ఉన్నోనికి లేనోనికి మధ్య వ్యాపారం ఎటు దారితీస్తుందో తెల్వదా? అవులు అవులు కొట్లాడుకుంటే ల్యాగల కాళ్లు విరిగినట్లు అయింది. మా బతుకు' అని ఈ కథలోని పాత్ర ద్వారా అనిపిస్తాడు రచయిత. అక్కడితో ఆగకుండా, బట్ట కాల బెట్టడానికి ఒక్క గాంధీ కూడా లేకపాయె అంటూ నిట్టూరుస్తాడు. విదేశీ శక్తులు అడ్డగించుటలోనే తమ భవిష్యత్తు ఉంటుందని గాంధీ ప్రస్తావన తెస్తాడు. చేనేత కార్మికుడు వర్తమాన పాలకులు విదేశీ వ్యాపారుల ముందు సాగిలపడడాన్ని, ఎలాంటి ఆరోపణలు లేకుండానే స్వామి మన ముందు పెడతాడు.

నారిగాడి బ్రతుకు - గూడూరి సీతారాం :

'నారిగాడి బ్రతుకు' (1954) లో గౌండ్ల జీవితాలను గురించి రాసాడు. ఇందులో గౌండ్ల నారిగాడి బతుకు

శిథిలత్వం కనిపిస్తుంది. గౌడ కులంలో పురుషులు తాటిచెట్టు ఎక్కి కల్లు తీసుకురావడానికి వెళ్తూ వాళ్ళ స్త్రీలను ఇంటి దగ్గర గాని, తాళ్ళదగ్గరగాని కల్లు అమ్మ డానికి ఉంచుతారు. కల్లుతాగడానికి వచ్చిన వాళ్ళలో కొందరు దుర్మార్గులు లైంగికంగా వేధించడం కనిపిస్తుంది. నారిగాడికి ఇటువంటి అనుభవమే ఎదురవుతుంది. దీంతో స్త్రీలు కల్లు అమ్మవద్దని నిర్ణయించుకుంటాడు. తరువాత కాలంలో తన కొడుకుకు ఈ సూత్రాన్ని చెప్తాడు. కాని కొడుకు ఈ విషయాన్ని పెద్దగ పట్టించుకోడు. భార్యచేత కల్లు అమ్మించకపోతే దినం గడవదని ఆలోచిస్తాడు. ఈ విధంగా కల్లు కార్మికులకు చేదోడుగా వారి ఇల్లాలు ఎంతటి సాహసోపేతమైన పనిచేస్తుందో గమనించవచ్చు.

నారిగాడు వృత్తిరీత్యా గీతకార్మికుడు. కల్లు గీసి తేవడం వాడి దినచర్య. పల్లెల్లో భర్తతో పాటు భార్య, ఇంటల్లిపాదీ వృత్తిలో పాల్గొనడం మామూలే. వృత్తిని కేంద్రంగా చేసుకుని గూడూరి ఈ కథలో విభిన్న స్త్రీ మనస్తత్వాలను, గ్రామీణ జీవితాల్లో కులవృత్తుల స్థానాన్ని చిత్రీకరించారు. నారిగాని బతుకు' కథలో గౌండ్ల నారిగాని బతుకు శిథిలత్వం కనిపిస్తుంది. కల్లు గీసే ఇండ్లల్లో సాధారణంగా పురుషులు తాటి చెట్టు ఎక్కి కల్లు గీసుకొని వస్తే స్త్రీలు కల్లు విక్రయిస్తారు. అయితే 'తాగిన మత్తులో కష్టమర్లు కల్లు వంచిన స్త్రీలను లైంగికంగా వేధించడం కనిపిస్తుంది. ఇదే అనుభవం నారిగానికి ఎదురయింది. దాంతో నారిగాడు గౌండ్ల ఇండ్లలో స్త్రీలు 'కల్లు అమ్మనే వద్దని నిర్ణయించుకొని కొడుకుకు కూడా ఇదే సూత్రం చెబుతాడు. కానీ కొడుకు వినడు. కోడలి చేత కల్లు అమ్మిస్తాడు. కల్లు అమ్మకపోతే దినం గడవది, దరిద్రం దాపురిస్తుందని నారిగాని కొడుకు అనుభవం.

నారిగాడు వృత్తిరీత్యా గీతకార్మికుడు. కల్లుగీసి తేవడం వాడి దినచర్య. పల్లెల్లో భర్తతో పాటు భార్య, ఇంటల్లిపాదీ వృత్తిలో పాల్గొనడం మామూలే. వృత్తిని కేంద్రంగా చేసుకుని గూడూరి ఈ కథలో విభిన్న స్త్రీ మనస్తత్వాలను, గ్రామీణ జీవితాల్లో కులవృత్తుల స్థానాన్ని చిత్రీకరించారు.

కాటమయ్య - నేరెళ్ళ శ్రీనివాస్ :

'కాటమయ్య' (2008) కథలో గౌడ జీవితంలో సాధక బాధకాల్ని చిత్రించారు. కల్లుగీత వృత్తిలో ఎదురయ్యే కష్టాలను ఈ కథ చిత్రించింది. కాటమయ్య గీత కార్మికుడు. యాభై ఏళ్ళపాటు ఈ వృత్తిలో కొనసాగుతాడు. కొడుకుల్ని చదివించి ప్రయోజకుల్ని చేస్తే వాళ్ళు అమెరికాలో ఉంటూ సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా స్థిరపడతారు. కూతుర్ల పెళ్ళిల్లు జరిపించి తన బాధ్యతల్ని నెరవేర్చుకుంటాడు. ఎనభై ఏళ్ళు పైబడిన వయస్సులో తన కులం వారికి చేయూతనిస్తూ వాళ్ళ సమస్యల్ని పరిష్కరిస్తాడు. దొరలు, భూస్వాములు కక్షతో తమ భూముల్లో ఉన్న తాటి, ఈత వనాన్ని ధ్వంసం చేస్తే, గౌడులను సంఘటిత పరచి వారి పక్షాన పోరాడుతాడు. గౌడ సంగం తరపున స్వంత భూమిలో పెంచిన తాటి, ఈత చెట్లను గీసి కల్లు అమ్మ బోతే దొరలు గుడుంబా, బీరు. విస్కీ జనానికి పంచి కల్లుతాగ వద్దని కట్టడిచేస్తారు. ధనస్వామ్యం వ్యక్తుల మీది కోసం వాళ్ళ కడుపు నింపే వృత్తిమీద చూపిస్తున్నారని గౌడుల్ని ఏకం చేస్తాడు. సారా నిషేధం అమలయ్యే వరకు గౌడల్ని, మహిళలను కూడగట్టి దండోర కొనసాగిస్తాడు.

దొరమల్లావచ్చిండు - కె.వి.నరేందర్ :

'దొరమల్లావచ్చిండు' అనే కథలో కె.వి.నరేందర్ ఊర్లో దొర వల్ల ఒక గౌడ కుటుంబం విచ్ఛిన్నమైన తీరును ఆవిష్కరిస్తాడు. దొర గడీలో తండ్రి జీవితం మగ్గింది. కాని కొడుకు "గడీలో జరిగిన అత్యాచారాలు... గడీలో జరిగిన హత్యలు... గడీలో జరిగిన పంచాయితీలు... అన్నీ చూస్తుంటే నెత్తుటితో తడిసిన తాజ్ మహల్ గా కన్పిస్తుంది..." (ఊరు.పు. 109) అంటూ వాటిని కొడుకు గౌండ్ల రాజేందర్ జీర్ణించుకోలేక పోతాడు. నక్సలైట్లలో కలిసి దొరమీద దాడి చేసిన కొన్ని రోజులకు పోలీసుల చేతుల్లో ప్రాణాలు కోల్పోతాడు. కొన్నాళ్ళకు దొర మళ్ళీ ఊరికి రావడం గౌండ్ల మొగులయ్యను ఆత్మీయంగా పలకరించి పట్నానికి దవాఖాన కోసం తీసుకెళ్తాడు. ఎలక్షన్స్‌లో నేనే నిలబడుతా మీరంత సహకరించా

లనడంతో దొర మోసపూరిత ధోరణి మారని తీరును తిరిగి గొండ్ల మొగులయ్య పసిగడ్డాడు.

అగ్నితుఫాన్ - జాతశ్రీ :

'అగ్ని తుఫాను' బెస్త వృత్తి అంటే చేపలు పట్టడం. దీనికి సంబంధించిన కథ 'అగ్ని తుఫాను సముద్రంలో వేటే జీవితంగా చావు బ్రతుకుల నడుమ జీవితం గడిపే వారి జీవితాన్ని అద్భుతంగా చిత్రీకరించాడు రచయిత. బెస్తవాళ్ళు, చేపలు పట్టేవారు, జాలర్లు, కళాసీలు తదితరులు పేర్లతో వ్యవహరించినా వారిది ఒకే వృత్తి అదే బెస్త వృత్తి. వీరిని రచయిత కళాసీలుగా కథ మొత్తం సంభోదించాడు. ఇయ్యలేవూ ఆట నూసేటోడే కరువయిండు. చిత్రించా యిగ కడుపెవడు సూస్తడు' అని ధ్వంసమైన వృత్తి జీవితాన్ని చిత్రించాడు. హన్మంతు బెస్తవారి యజమాని. ప్రతిరోజు వారిని బెదిరించి శ్రమదోపిడి చేస్తాడు. వారు చేసిన కష్టానికి తగిన డబ్బులివ్వకుండా రేపిస్తా, మాపిస్తా అని బొంకుతాడు. ముందుగాల... సరుకు..... సరుకు..... అని నిరంతరం వారిని పనిచేయించాలనుకుంటాడు. ఇతడిని ఏ బెస్త వ్యక్తి అయిన అడ్వాంసుగా డబ్బులడిగితే ఇచ్చి ఎక్కువ పని చేయించుకొని శ్రమదోపిడి చేస్తాడు. సరుకు దించరేటి అని అరుస్తూ పని చెప్తాడు.

ఇందులో ఊరగల్లుది ప్రధాన పాత్ర ఊరగల్లు నిద్రలేచి పిల్లలను చూస్తూ తల్లి పిల్లలను చల్లంగా చూడు, ఏ కష్టం రాకుండా మంచి భవిష్యత్తు చూపించు అని గంగమ్మ తల్లికి నమస్కరిస్తాడు. ఇదంతా ఎందుకు చేస్తున్నాడంటే తాను చేసే వృత్తి చాలా కష్టమైంది. ఎట్టి పరిస్థితిలో ఈ పనిని పిల్లలకు నేర్పించొద్దు, పిల్లలను దీని జోలికి రానివ్వద్దని నిర్ణయించుకుంటాడు ఊరగల్లు బెస్తవాళ్ళ, చేపలు పట్టేవారు, జాలర్లు, కళాసీలు తదితరులు పేర్లతో వ్యవహరించినా వారిది ఒకే వృత్తి అదే బెస్త వృత్తి. వీరిని రచయిత కళాసీలుగా కథ మొత్తం సంభోదించాడు. నల్లమ్మ భర్త బలహీనతను బట్టి భర్త కళాసిగా కష్టపడుతుంటే ఈమె చేపలను మోస్తుంది. ఏడుస్తూ నవ్వగల మాతృమూర్తి నల్లమ్మ. నల్లమ్మ పాత్ర ద్వారా రచయిత చెప్పదలచుకున్నదేమిటంటే భర్త మాటను జవదాటరని, భర్తను గౌరవిస్తారని కూడా పరోక్షంగా తెలిపాడు. చదువుకునేవారే భర్తలను గౌరవిస్తారని లోకంలో అనుకుంటారు. కానీ జాతశ్రీ కూలీ నాలీ చేసుకొని బ్రతికేవారు కూడా భర్తలను గౌరవిస్తారని చెప్పాడు. తాగుడుకు బానిసై వృత్తిదారులు యజమానుల చేతిలో ఎలా మోసపోతారో జాత శ్రీ చక్కగా చిత్రీకరించాడు. బెస్తవారి జీవితాలు బాగుపడేదెప్పుడు? జీవితాంతం ఇదేనా వారి పరిస్థితి ? ప్రభుత్వాల నుండి సహాయం అందదా ? యజమానుల చేతుల్లో ఎన్ని వేల సార్లు మోసగించబడాలి ? అని పలు ప్రశ్నలను పాఠకుల ముందుంచుతాడు. నీళ్ళల్లో కొనసాగింపుగా ఉంటడం చేత అనారోగ్యం పాలవుతారు. కానీ యజమానులు వారిని క్షమించరు. ఆరోగ్యంగా ఉన్న లేకున్నా పనిలోకి రావాల్సిందేనని పట్టుబడతాడు ఈ కథలో ప్రధానంగా కష్టపడి చేపలు పట్టిన కళాసీలపై యజమాని హన్మంత్ దౌర్జన్యం కనిపిస్తుంది. అదేవిధంగా శ్రమను, ఒంటి నొప్పులను మరచిపోవటానికి తాగుడుకు ఏ విధంగా బానిసవుతారో ఊరగల్లు పాత్ర ద్వారా చెప్పాడు,

ఈ సంఘటన ద్వారా రచయిత ఏం చెప్పదలచుకున్నాడంటే శ్రమను కూడా గుర్తించని ఓనర్లు లెక్కకు మించి సమాజంలో పేరుకుపోయారని నిర్మొహమాటంగా యజమాని హన్మంత్ పాత్రను సృష్టించాడు. నెల పాడవు కథలో. చేపలు కడిగి ఇచ్చే వారి వృత్తి గురించి చిత్రించారు.

ముసలవ్వ మనసు కథలో చేపలమ్ముకుంటూ బతికే వారి జీవితాన్ని చిత్రించడం జరిగింది. అయితే చేపలమ్ము కోవడంలో వాళ్ళను హీనంగా చూడటంలాంటి అనేక విషయాలు ఇందులో కనబడతాయి.

చేపల చెరువు - బోయజంగయ్య :

బోయ జంగయ్య అనే చేపల చెరువు కథలో చేపల కోసం చెరువుపై హక్కు కోసం ఘర్షణ పడాల్సిన స్థితి

గురించి అందులో ప్రభుత్వ అధికారులు చేసిన నిర్వాకం గురించి రాశారు. బోయ జంగయ్య 'చేపల చెరువు' అనే కథలో చేపలపై జీవనం గడిపే సంబంధిత కులం గురించి తెలిపారు. గ్రామాధికారులు చెరువును పెట్టుబడి వ్యాపారులకు అమ్ముకోవడంవల్ల చెరువు మీద ఆధారపడి బ్రతుకును ఈడ్చే వారందరు ఎంతటి ఆవేదనకు గురవుతారో ఈ కథ తెలియజేస్తుంది.

వల - చైతన్య ప్రకాష్ :

చైతన్య ప్రకాశ్ అనేక కథల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా చిత్రించినవి బి.సి కులవృత్తుల జీవితాలే. చేపలు పట్టే పని 'బెస్త'. చెరువు కేంద్రం. నీళ్లలో పెరిగే చేపలు బెస్తవారి ప్రధాన ఆదాయ వనరు. చెరువు నిండితేనే వీళ్ళ పని సజావుగా సాగుతుంది. కుంటలు, బావుల్లో కూడా చేపలు పెంచు తుంటారు. యేర్లు, వాగులు, నదులు పొంగినప్పుడు ఎదురెక్కిన చేపల్ని పడుతారు. చేపల అమ్మకం ద్వారా వీరు జీవితం సాగిస్తారు. చెరువుల్ని పాడుకొని, అందులో చేప విత్తనం వేసి జాగ్రత్తగా పెంచుతూ కాపాడుకొని పెద్దయిన తర్వాత పట్టుకొని అమ్ముతారు. గాలాలు, వలలు వీళ్ల పరికరాలు. కరువొచ్చినప్పుడు, రాత్రుళ్ళు దొంగలు చేపలు పట్టుకున్నప్పుడు, చేపలు ప్రమాదవశాత్తు మరణించినప్పుడు, వరదలొచ్చినప్పుడు నష్టాలు సంభవిస్తుంటాయి. గ్రామాధికారులతో కాంట్రాక్టర్లతో సమస్యలు ఎదురవుతుంటాయి. ఆంధ్ర ప్రాంతీయుల మత్స్య పరిశ్రమ సముద్రం మీద ఆధార పడి వుంటే తెలంగాణ మత్స్య పరిశ్రమ చెరువుల మీద ఆధారపడి ఉంటుంది. చైతన్య ప్రకాశ్ 'వల' అనే కథ రాసినాడు. చెరువులు పట్టుకునుడు, చాపలు వేసుడు-కావలి కాసుడు చిత్రించాడు. రాత్రి ఆ చెరువులో దొంగతనంగా చేపలు పడుతుంటే బెస్తవారు దొరుక పడుతారు. 'తెల్లందాంక చెరువంతలూటి చేత్తండ్రు' అని శిక్షిస్తారు. ఒక వూరి చెరువు ఇంకొక వూరి బెస్తలు వేలంలో పట్టుకున్నప్పుడు సహజంగానే స్థానిక బెస్తలతో సంఘర్షణ వస్తుంది. వాళ్లు 'చెరువు మీ జాగీరనుకున్నారా' అని ప్రశ్నిస్తారు.

ఆధార గ్రంథాలు :

1. జాతశ్రీ కథా సంపుటాలు, నవ్యవీక్లి అక్టోబరు 27, 2004
2. భారతదేశంలో కులాలు వాటి పుట్టుక, పనితీరు, అభివృద్ధి - అంబేద్కర్ - హైదరాబాద్ బుక్ ట్రస్ట్ - ప్రథమ ముద్రణ 2006.
3. తెలుగు కథలు- కథన రీతులు- సంపాదకులు- సింగమనేని నారాయణ, 2008.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు భాష ఆధునీకరణలో నేడు జరుగుతున్న ప్రయత్నాలు

- జి. చైతన్య, పరిశోధక విద్యార్థిని

సాహిత్య పత్రికలు గురించి అనుకునే ప్రతిసారి నాకు ఎందుకో ఒక కవిత గుర్తొస్తుంది; ''ఎవరో నాటిన మొక్కలు/ ఇంకా వృక్షాలు కాలేదు/ ఎవరో చూపిన చుక్కలు/ ఇంకా ఇందు బింబాలు కాలేదు/ ఎక్కడ ఉన్నావు గొంగడీ అంటే/ అక్కడే ఉన్నానంటే సరిపోదు...'' అంటూ డా॥ సి.నారాయణరెడ్డిగారు దేని గురించి ఈ కవిత రాసినా... తెలుగునాట సాహితీ పత్రికల ప్రయాణ పదనిసలకి ఇది సరిగ్గా సరిపోతుంది. సుమారు ఒక శతాబ్దం పైబడే చరిత్ర ఉన్న సాహిత్య పత్రికలు చాలానే వచ్చాయి. 1864లో వచ్చిన 'సుజన రంజని' తొలి సారస్వత పత్రికగా చాలా మంది భావిస్తున్నప్పటికి, 1863లో వచ్చిన 'వృత్తాంతిని'లో కూడా మనం సారస్వత విషయాలనే చూస్తాం. అయితే పత్రికల సమాచారం, చరిత్ర, వాటి పరిణామం గురించిన విషయాలు కాకుండా, ఇన్ని పత్రికల ప్రభావాల నుండి, అని మనకిచ్చిన అనుభవాల నుండి భవిష్యత్‌లో సాహిత్య పత్రికల రూపురేఖా విన్యాసాలు ఎలా ఉంటాయి? ఎలా ఉంటే వాటి మనుగడ గతం కంటే భిన్నంగా, గొప్పగా ఉంటుంది? కొద్ది కాలానికో, కొన్నిసంవత్సరాలకో, ఒకటి రెండు నెలలకో ఆగిపోకుండా ఉండాలంటే సాహిత్య పత్రికలు ఎలా ఉండాలి ? తమదైన మార్పును, ప్రభావాన్ని భవిష్యత్ తరాలపై ఎలా చూపెట్టాలి ?

''పత్రికాధిపత్యము వలన స్వతంత్ర జీవనము చేయదగినంత ధనాగమము కలుగునని నాకెప్పుడూ నమ్మకము లేదు'' అని కందుకూరి వీరేశలింగం పంతులుగారు తన స్వీయచరిత్ర ములో రాసుకోవడము మనకు తెలిసిన విషయమే 1899లో నెల్లూరులో 'ఆనందాయిని' అనే పత్రికను ప్రారంభించిన శ్రీ జె.శేషాద్రి శాస్త్రి పత్రిక కొంటారనే నమ్మకం చేత కొందరు విద్యావంతులకి, కొని చదవగలిగిన వారికి రెండు రూపాయల వి.పి.పార్శిల్ పంపిస్తే దానిని కొందరు తిప్పి కొట్టేవారు. వారిని ఉద్దేశించే శేషాద్రిశాస్త్రిగారే 'భాషాభిమాని' పేరుతో పత్రికను కొని ప్రోత్సహించ వలసినదిగా విజ్ఞప్తి చేసేవారు. 1924లో ప్రారంభించబడి, ఇప్పటికీ-ఎప్పటికీ సాహిత్య పత్రికల రంగంలో రారాజు అనిపించు కున్న భారతి పత్రిక 1984లో అంటే వజోత్సవం జరుపుకున్న కొద్దిరోజులకే ఆగిపోవడం, 'ఎంత ప్రయత్నించినా పత్రిక అమ్మ కాలు పెరగడం లేదు' అని రాధాకృష్ణగారు ఆవేదన పడడం చదివినపుడు... అంతకు రెండుమూడు దశాబ్దాలకు ముందే పత్రిక స్వయం పోషక స్థాయిలో లేదని అర్థమౌతుంది.

భారతి తర్వాత చాలా సాహిత్య పత్రికలు తెలుగునాట వచ్చాయి. వస్తున్నాయి. యధా ప్రకారంగానే, చరిత్ర వేసిన దారిలోనే కొద్దికాలానికి అవి మూత పడుతున్నాయి. మళ్ళీ కొత్త కొత్త సాహిత్య పత్రికలు వెలుగు చూడడం లాంటివి జరుగుతూనే ఉన్నాయి. ఇది ఒక నిరంతర ప్రయాణం అయితే, 20వ శతాబ్దంలో పోల్చి చూసుకున్నప్పుడు 21వ శతాబ్దం శాస్త్ర సాంకేతిక రంగాలతో బాటుగా... మనుష్యుల జీవన విధానాలలోను మార్పులు తీసుకువచ్చింది. ప్రపంచీకరణ, సరళీకృత ఆర్థికవిధానాలవలన ప్రపంచం అంతా సమాచార విప్లవం వెల్లువెత్తింది. కేవలం నిమిషాలలో ఎటువంటి సమాచారాన్నైనా సేకరించగల సాంకేతిక సంపద ఇవాళ మనకు లభ్యమవుతోంది. చేతిలో అలవోకగా ఇమిడిపోయే ఒక చిన్న మౌస్ పట్టుకుని... ప్రపంచాన్ని వీక్షించడంతో బాటు అన్ని రంగాల సమాచార విశ్లేషణ కూడా తెలుసుకోవచ్చు. అప్పుడు మహాభారతాన్ని మహా గణపతి నిర్విరామంగా రాసినట్లు, ఇప్పుడు గణపతి వాహనం ఎలుక (mouse) ప్రపంచాన్ని నడిపిస్తోంది.

సౌకర్యవంతమైన, విలాస జీవితానికి అలవాటుపడిన ప్రజలతో నిండివున్న సమాజం ఇది. సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు కార్పోరేట్ రంగులు అద్దుకుంటేనే కాని మనలేని పరిస్థితి. అలా అద్దుకున్నా కూడా, ఆ మెరుపు కేవలం కొన్ని గంటలనే యదార్థం మనకు తెలుసు.

ఈ స్థితిలో సాహిత్య పత్రికలు తమ ఉనికిని ఎలా కాపాడుకోవాలి అన్న ఆలోచనకు ప్రాణంపోస్తే కొన్ని వర్గాలు మనకు కనపడుతున్నాయి. యువ భారతివారు తీసుకువచ్చిన గ్రంధం 'మహతి'లో 'తెలుగు సాహిత్య పత్రికలు' అన్న వ్యాసం రాస్తూ శ్రీ పి.యస్.ఆర్ ఆంజనేయశాస్త్రి "సాహిత్య పత్రికలు కానీండి, పత్రికా సాహిత్యం కానీండి ముతక గొంగళిగా తయారైంది; కప్పు కున్నంతసేపే దాని నిలువ; అది కూడా గుచ్చుకుంటోంది అంటూ గొణుక్కుంటూనే" అంటారు ఇది చదివినపుడు సాహిత్య పత్రికల కు తీసుకోవాల్సిన మొదటి జాగ్రత్త ఏమిటో తెలుస్తుంది. సాహిత్య పత్రికలు స్వయం ప్రతిపత్తిని పెంచుకోవడం కూడా పత్రిక మనుగడలో ప్రధాన భూమికను పోషిస్తుంది. అటువంటి స్వయం పోషకత లేకపోవడం లేదా కొంత కాలానికి సరిపోక పోవడం నూటికి తొంభైఐదు శాతం సాహిత్య పత్రికలు ఆగిపోవ డానికి కారణం. రేపటి మనుగడను గురించి మాట్లాడు కునే సందర్భంలో సాహిత్య పత్రికలు ఈ అంశం మీద గట్టి కృషి చేయాలి. కేవలం వ్యాపార ప్రకటనలమీద ఆధారపడడమే సరికాదు. ఎలక్ట్రానిక్ మీడియా దూకుడికి వ్యాపార ప్రకటన సాహిత్య పత్రికలో 'విజిటింగ్ కార్డ్ సైజు దగ్గరికి కూడా రావడంలేదు. అలాగే ముందు చెప్పు కున్నట్టు సభ్యత్వ రుసుమూ ఈ గండాన్ని గట్టెక్కించలేదు.

"ఈ పరిస్థితులలో సాహిత్య పత్రికలు మంచి సాహిత్యాన్ని ప్రచురించే దిశగా అడుగులు వేయాలి. నిజానికి ఇది కొత్త ఆలోచన ఏమీకాదు. వృత్తాంతిని, చింతామణి లాంటి పత్రికల దగ్గర్నించి 'భారతి' కూడా ఒకానొకదశలో మంచి గ్రంధాలను తిరిగి ముద్రించాలనే ఆలోచన చేసింది. అయితే అప్పట్లో, లేని సౌకర్యం ఇప్పుడు మనకు ఉంది. సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో గ్రంధాలయాలు పుస్తకాలను కొంటున్నాయి. మంచి రేటును ముట్టచెబుతున్నాయి. వచ్చిన కొంత ఆదాయం పత్రికను నడపడానికి ఉపకరించవచ్చు. అయితే, వీరేశలింగంగారు అన్నట్టు ఎన్ని ప్రయత్నాలు చేసినా పత్రిక ఖర్చు పత్రికే పెట్టుకునేటట్టు చెయ్యగలమేమో గాని, పత్రిక ఒక మనిషిని కూడా పోషించే స్థాయిలో లేక పోవడం ఇబ్బందికరం. ఇలాంటి స్థితిలో పత్రికలు అన్ని ప్రాంతా లకు వెళ్ళి అక్కడి సాహిత్యాన్ని సేకరించి రచయితలను సంప్రదించి ప్రముఖుల అభిప్రాయాలతో ఒకో సంచిక ఒకో ప్రాంతానికి కేటాయించ గలిగినట్లయితే. కొంతవరకు ఆ లోటు పూడ్చుకోవచ్చు.

గొప్ప పత్రిక అంటే జాతి తన ఆత్మ (తన)తో తాను మాట్లాడు కోవడమే" అన్న ఆర్డర్ మిల్లర్ మాట పత్రికలు అని ఒక స్ఫూర్తి వాక్యం. సాహిత్యం ఎప్పుడూ కూడా కదలికను ఇస్తూ ఉండాలి. గతం నుండి వర్తమానానికి నడవడానికి కావలసిన మార్గాన్ని, భవిష్యత్ లోకి వెళ్ళ డానికి కావలసిన బలాన్ని ఇవ్వగలగాలి. అటువంటి సాహిత్యాన్ని పత్రికలు ప్రచురించగలగాలి. ప్రజల అలవాట్లు, జీవిత విధానాలు, వారి ఆటపాటలు, అభిరుచులు, వారిచరిత్ర, వారిసంస్కృతి సాహిత్యంలో వ్యాఖ్యానించినపుడే పాఠకులు పత్రికల వెంట పరుగులు తీయగలుగుతారు. సీరియస్ సాహిత్యం అంటే కేవలం ఒక సిద్ధాంతానికో, వర్గానికో, ఆలోచనకో సంబంధించింది మాత్రమే కాదు. వీటన్నింటిని మించి జీవితాన్ని వ్యాఖ్యానించే రచనలకు ప్రాధాన్యత ఇస్తే... పత్రిక భవిష్యత్తు ఇబ్బంది ఉండదు. గడచిన రెండు సంవత్సరాలలో కొన్ని సామాజిక అధ్యయన సంస్థలు చేసిన సర్వే ప్రకారం.. మళ్ళీ పుస్తకాలను చదివే దిశగా సమాజం కదులుతోందని తెలుస్తోంది. మంచి సాహిత్యా నికి ఆదరణ పెరుగుతోంది. జీవిత చరిత్రలకి, స్వీయ చరిత్రలకి, చారిత్రక అంశాలకి పాఠకులాదరణ దక్కు తోంది. వీటిని గ్రహించి, ఈ దిశగా మంచి పుస్తకాలను

ముద్రించడంతో పాటూ.. సజీవ జీవనవ్యాఖ్యానాలని అందివ్వగలిగితే ''పత్రికయే పాఠేయం'' అన్నది యదార్థమవుతుంది. 1966లోనే తెలుగును అధికారభాషగా నిర్ణయించి ప్రకటించినప్పటికీ 40 ఏళ్ల పాటు పాలకులు, అధికారగణమూ "నిమ్మకు నీరెత్తినట్టు" కాలక్షేపం చేశారేగాని తెలుగువారై ఉండీ, తమ మాతృభాషను ఈ రోజు దాకా పట్టుదలతో అమలు జరపలేకపోవడం ఖండనార్హమే కాదు, ''చట్టధిక్కారం నేరమై, అది శిక్షార్హమైనప్పుడు'' ఈ విషయంలో కూడా పాలనా సిబ్బంది, పాలకులూ శిక్షార్హులే అవుతారు ! ఎంతో (వేల సంవత్సరాల) ప్రాచీన చరిత్ర గలిగిన ద్రావిడభాషా కుటుంబంలో అంతర్వాహినిగా తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం ''పూసల్లో దారం''లా కొనసాగుతూ ఉత్తరాది భాషలకన్నా భారతీయ సంస్కృతికి ఎన్నో విశిష్ట కానుకలందించినప్పటికీ, నేటి దక్షిణ భారతంలోని నాలుగు రాష్ట్రాలతోనూ, పొరుగున ఉన్న మహారాష్ట్రతోనూ పోల్చుకున్నప్పుడు పాలనాభాషగా, బోధనాభాషగా తెలుగును గౌరవించి, ఆదరించి, అమలు జరిపించుకోడంలో అధమస్థానంలో ఉన్నది ఒక్క మన తెలుగుభాషేనని సిగ్గుతో తలవంచుకొని అంగీకరించవలసి ఉంది. ఈ పరిస్థితిని ఏ మాత్రం ఆలస్యం కాకుండా వెనువెంటనే సరిదిద్దుకోవలసిన బాధ్యత, నిబద్ధత రాష్ట్ర పాలకులపైన, అధికారగణంపైనా ఉంది.

నన్నయ భారతంలో తెలుగు భాషకు చావుదెబ్బ తగిలింది. తెలుగు పలుకుబడి మృగ్యమైంది'. ఆనాటి నుంచి తెలుగు ఎదుగూ బొదుగూ లేకుండా నిలిచి పోయింది. 'సర్పంబు పడగనీడను కప్పవసించిన విధముగ' సంస్కృతం నీడలో తెలుగు బతుకు సాగించ వలసి వచ్చింది. నన్నయ అనువదించడానికి మొదలు పెట్టిన భారతం సంస్కృత భాషా గ్రంథం. అది ఉత్తర భారతవాసులైన ఆర్యుల నాగరికతను తెలిపే పుస్తకం. ఆర్యుల కట్టుబొట్టులూ, తీరుతెన్నులూ, తిండితిప్పలూ వగైరాలతో కూడిన గ్రంథం అది. అలాంటి విషయాలతో నిండిన గ్రంథాన్ని తెలుగులోకి అనువదించడానికి తెలుగులో మాటలు కొరవడటం సహజమే. అలాంటి పట్టులలో అంటే తెలుగు మాటలు దొరకనిచోట నన్నయ సంస్కృతం మాటలను మక్కికి మక్కి వాడాడు. సమాసాలను సమాసాలుగా గుప్పాడు. ఇంకా ఒక అడుగు ముందుకుపోయాడు. తెలుగు మాటలు లభ్యమయ్యే చోట కూడా సంస్కృతం మాటలు వాడాడు. నన్నయకు తెలుగు మీదకన్నా, సంస్కృతం మీద ఎక్కువ అభిమానం, అభిరుచి, మోజు ఉండటం వల్లే ఇలా జరిగింది.

సంస్కృత భాషలో ఉండే కొన్ని ధ్వనులూ, శబ్దాలూ, రాత గుర్తులూ తెలుగులో నన్నయకు కనిపించలేదు. అలాంటి సందర్భాల్లో సంస్కృతం నుంచి తెలుగులోకి అరువు తెచ్చుకున్న ధ్వనులనూ, మాటలనూ తెలుగులో ఉండే ధ్వని సంప్రదాయాలకు అనుగుణంగా మార్చడం సహజంగా జరిగే పద్ధతి. ఆ విధంగా మారి వచ్చిన ఇతర భాషలకు సంబంధించిన శబ్దాలను వ్యాకరణాల్లో తద్భవాలు (దాని నుంచి పుట్టినవి) అంటారు. ఇలాంటి శబ్దాలలో రూపం మారుతుంది కాని అర్థం మారదు. లోకంలో ఏ భాషలో అయినా కనిపించే ఇతర భాషా శబ్దాలు తద్భవ రూపంలోనే ఉంటాయి. ఈ పద్ధతికి విరుద్ధంగా నన్నయ తత్సమ (దానికి సమానమైన) రూపాలను తెలుగులోకి దిగుమతి చేశాడు. ఇక్కడ తత్సమ రూపాలంటే సంస్కృత శబ్దాలను ఉన్నవి ఉన్నట్లు మార్పులు చేయకుండా దిగుమతి చేశాడు.

''నన్నయ పై భాషా పరిణామరీతులకు విరుద్ధంగా సంస్కృతాన్ని తెలుగుకు ఊతగా చేశాడు. తెలుగును సంస్కృతానికి ఆధారం చేయలేదు. తెలుగు సంస్కృతంపై ఆధారపడవలసి వచ్చింది. తెలుగు తన ఉనికిని కోల్పోయింది. తెలుగులో సంస్కృత పదాలూ, సమాసాలూ పెచ్చు పెరిగి, చివరకు తెలుగు ఏసంస్కృత వాణికి పుత్రిక' అయిపోయింది. ఉత్తర దక్షిణ దిశలను తెల్పడానికి సంస్కృతం శరణ్యమైంది". సంస్కృత పదాలూ, పదబంధాలతో బాటు సంస్కృత పదనిర్మాణం, సంధి, సమాస

నిర్మాణాలను విస్తృతంగా ఆంధ్రభాషలోకి దింపాడు. ఒక్కొక్క భాషకు ఒక్కొక్క ధ్వని వ్యవస్థ ఉంటుంది. పరాయి భాషల నుంచి మాటలను అరువు తెచ్చుకునే టప్పుడు అవి ఆ మూల భాషా ధ్వని వ్యవస్థలో ఇమిడి పోతాయి. ఆ మూల భాషలోని ధ్వనులకు అనుగుణంగా పరాయి భాషాపదాలు మారిపోతాయి. సాధారణంగా మార్పు ఇలా జరగడం సహజ పద్ధతి. ఈ భాషా సూత్రానికి విరుద్ధంగా నన్నయ సంస్కృత పదాలను మన భాషలోకి మార్పులేకుండా దిగుమతి చేశాడు. ఈ కారణంగా మన భాషలో తత్సమ శబ్దాలకు ప్రయోగం ఎక్కువై,

నన్నయ ప్రాచీన తెలుగును ఆధునీకరించడంమాని, ఆనాటి తెలుగులో ఎక్కువపాళ్లు సంస్కృతం కలిపి కృతక భాషను ప్రవేశపెట్టాడు. శాస్త్ర సాంకేతికరంగాల అభివృద్ధి వల్ల ప్రపంచంలో అనేకానేక మార్పులు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా ప్రసారసాధనాలూ, ఇంటర్నెట్ మొదలైన వాటివల్ల ప్రపంచ ప్రజలు ఒకరికొకరు అత్యంత సన్ని హితమయ్యారు. ఈ ప్రక్రియలో భాగంగానే విశ్వవిపణిలో గ్లోబలైజేషన్ (ప్రపంచీకరణ) అనే కొత్త ఒరవడి వచ్చింది. దాంతో బహుళజాతి సంస్థలు భారతదేశంలో ప్రవేశిం చాయి. ఈ బహుళజాతి సంస్థలు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో బాటు ఆయా జాతుల సంస్కృతులనూ, భాషలనూ తీసుకువస్తున్నాయి. కంపెనీ మేనేజర్లూ, మార్కెటింగ్ సిబ్బంది వివిధ ప్రాంతాలవారితో మాట్లాడా లంటే ఇబ్బంది ఎదురవుతోంది. అంతర్జాతీయ భాషగా రూపుదిద్దుకుంటున్న ఇంగ్లీషు భాషను అందరూ నేర్చు కోవటమే దీనికి పరిష్కారంగా భావిస్తున్నారు. ఉన్నతస్థాయి ఉపాధి అవకాశాలను పొందగోరే వారిని ఇంగ్లీషు భాషలో ఎంత ప్రావీణ్యం గడించారని పరీక్షిస్తున్నారు. కంపెనీలు తమ మేనేజర్లూ, ఉద్యోగులూ ఇంగ్లీషు భాషా ప్రావీణ్యం కలిగి ఉండాలని ఆశిస్తున్నాయి. ఆ కారణంగా ప్రభుత్వాలు తమ పౌరులను ఆ భాష నేర్చుకోవాలని ప్రోత్సహిస్తున్నాయి. అంతంతమాత్రం భాషాజ్ఞానం ఉన్న వారిని నిష్ణాతులుగా మలిచేందుకు అటు కంపెనీలూ, ఇటు ప్రభుత్వాలూ ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నాయి. జపాన్, చైనా, దక్షిణ కొరియాలాంటి దేశాలు ఈ విషయంగా దృష్టి సారిస్తున్నాయి. వ్యాపార వినిమయంలో కమ్యూనికేషన్ భాషగా ఇంగ్లీషునే వాడుతున్నారు. దేశ భాషలు-ముఖ్యంగా తెలుగు-అంతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రపంచీకరణవల్ల ఆ క్రమం కూడా దెబ్బ తింటోంది. మన రాష్ట్రంలో తెలుగును అధికార భాషగా 1966లోనే గుర్తించినప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలలో తొంభైశాతం పని ఆంగ్ల భాషలోనే జరుగుతోంది. దీనికి కారణం ప్రభుత్వ అలసత్వం; దీనికితోడు బహుళజాతి సంస్థలలో తప్పనిసరిగా ఆంగ్ల భాషలో పరిజ్ఞానమున్న వారికే ఉద్యోగాలు లభించటం. ప్రైవేటీకరణవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొగ్గు చూపటంతో ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాలు క్రమంగా తగ్గుతున్నాయి. దేశంలోని ప్రైవేటు రంగాన్నంతటినీ బహుళజాతి సంస్థలు ఆక్రమించుకుంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగాలు సంపాదించాలంటే ఇంగ్లీషు భాషా ప్రావీణ్యం తప్పనిసరి. కాబట్టి ఆంగ్ల భాషకు ప్రాముఖ్యం ఏర్పడింది.

భారతీయ భాషలు క్రమంగా క్షీణించుకుపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు పరిస్థితి దారుణంగా ఉంది. ఒక భాష అభివృద్ధి చెందాలంటే దానికి సామాజిక ఉపయోగం ఉండటం తప్పనిసరి. వర్తమాన కాలంలో భాష అభివృద్ధికి విపణిలంకెగా ఉంది. బహుళజాతి సంస్థలు తమ వ్యాపార లావాదేవీలు ఎక్కువగా ఆంగ్ల భాషలోనే కొనసాగిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆర్థిక కారణాలవల్ల బహుళజాతి సంస్థలను ఆదరించి, వాటి కమ్యూనికేషన్ భాషగా ఎదిగిన ఇంగ్లీషు భాషను అభిమానించి స్వీకరిస్తున్నారు. ఆంగ్ల భాష అర్థం అయినా, కాకపోయినా ఆర్థిక భద్రతకోసం, మంచి ఉద్యోగం సంపాదించగల అవకాశం కోసం భారతీయులు తమ పిల్లలపై దానిని రుద్దుతున్నారు. ఈ రకమైన ప్రవృత్తి కేవలం పట్టణాలకూ, నగరాలకూ మాత్రమే పరిమితం కాలేదు. మారుమూల పల్లెలలో కూడా ఇదే ఒరవడి

కొనసాగుతున్నది. అందుకే వీధికో ఇంగ్లీషు మీడియం స్కూలు తెరుస్తున్నారు. గ్లోబలైజేషన్ ప్రభావం కేవలం వ్యాపార రంగానికే పరిమితం కాలేదు. ప్రచార ప్రసార రంగాలపైకి కూడా వ్యాపించింది. దీనివల్ల విదేశీ సంస్కృతి విచ్చల విడిగా మనపై దాడి చేస్తున్నది.

మన సంస్కృతిని అపహాస్యం చేస్తున్నది. దీన్ని మనం రోజూ రకరకాల ప్రైవేటు టి.వి. ఛానల్స్ ద్వారా చూస్తూనే ఉన్నాం. ఇకపోతే, గ్లోబలైజేషన్ వల్ల దేశంలో విదేశీ భాష అయిన ఆంగ్లం శరవేగంతో వ్యాపిస్తున్నది. భారతీయులు ఆంగ్ల భాషలో ప్రావీణ్యం సంపాదిస్తేనే తమ అవసరాలు తీరతాయనుకుంటున్నారు. అందుకే ఎన్ని కష్టాలుపడి అయినా సరే ఆంగ్లం నేర్చుకుంటున్నారు. నేడు ప్రపంచం రోజు రోజుకూ సాంకేతిక విజ్ఞానశాస్త్రాల అభివృద్ధితో చిన్నదైపోతున్నది. విమానాలూ, రాకెట్లూ, ఉపగ్రహాలూ, టి.వి., రేడియో మొదలైన ప్రసార సాధనాలూ, పత్రికలూ మొదలైనవి ప్రపంచాన్ని అందరికీ అందుబాటులో ఉండేలా చేస్తున్నాయి. అందుబాటులోకి వచ్చిన ప్రపంచాన్నీ, అవకాశాలనూ సద్వినియోగపరచుకోవటం మనకు చేతకాకపోతే ఎలా ? అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటానికీ, సుదూర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాబోయే తరాలలో ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉన్న భాషలను గురించి యోచించి ఒక సమగ్రమైన భాషా విధానాన్నీ, బోధనా మాధ్యమాన్ని రూపొందించుకోవలసిన అవసరం ఉంది.

మన దేశంలో అక్షరాస్యత ఏభైశాతం దాటలేదు. అందులో చాలామందికి కేవలం తమ తమ భాషలలో చిన్న చిన్న పదాలను చదవటం మాత్రమే వచ్చు. ఇలాంటి మనదేశంలో అక్షరాస్యతా వ్యాప్తి మాతృ భాషలను ఆశ్రయించటం వల్లే సాధ్యమవుతుంది. కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారతీయ భాషల అభివృద్ధిపట్ల చిత్తశుద్ధితో కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. లేకుంటే మాతృభాషలు కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉంది. భారతదేశం మాతృభాషల మృత్యుశాలగా మారిపోతోంది. మాతృభాష తల్లిపాల వంటిది. అది అశేష ప్రజల భాష. ఎన్ని మాండలిక భేదాలున్నా, ఆయా మాండలికాల నుంచి చక్కటి పదాలనూ, పదబంధాలనూ తనలో ఇముడ్చుకుంటూ సంపద్వంతమయ్యే జీవభాష మాతృభాష. ఆ భాషనే ప్రభుత్వ నిర్వహణలోనూ, న్యాయస్థానాలలోనూ ఉపయోగించటం ద్వారా సామాన్య ప్రజలకు ఆయా వ్యవస్థలు సన్నిహితమవుతాయి. ఈ క్రమాన్ని మరచిపోతే, నిర్లక్ష్యంచేస్తే ఆ మాతృభాష మృతభాషగా మారిపోతుంది. ఒక వ్యక్తి మాతృభాషలోనే మౌలికమైన ఆలోచనలు చేయగలడు. కొత్త కొత్త భావాలకు రూపకల్పన చేయగలడు. అతనిలో సృజనాత్మకత వెల్లివిరిసేది మాతృభాషలోనే. తమిళ ప్రాంతంలో నివసించిన త్యాగయ్య కీర్తనలు తన మాతృభాష అయిన తెలుగులోనే రాశారు. రవీంద్రనాథ్ ఠాగూర్ వంగభాషలోనే మొదట గీతాంజలి రాశారు. 'జనగణమణ'ను కూడా మొదట రాసింది బెంగాలీ భాషలోనే. వ్యక్తికి విషయ అవగాహన శక్తి మాతృభాషలో ఉన్నంత ఇతర భాషల ద్వారా సమకూరదు. మాతృభాష సులభగ్రాహ్య శక్తికీ, తార్కిక జ్ఞానానికీ, శక్తివంతమైన వ్యక్తీకరణకూ ఏకైక సాధనం. సృజనాత్మకతకూ, భావప్రకటనకూ, కాల్పనిక శక్తికీ మాతృభాష ప్రాణం పోస్తుంది. అందుకే ప్రతి జాతికీ మాతృభాష జీవగర్రలాంటిది. బాల్యం నుంచే పిల్లలు ఇంటిలోనూ, ఆట పాటల్లోనూ, పనిచేసే ప్రదేశాల్లోనూ పిల్లల జీవన పోరాటానికీ, ఆకాంక్షల సాఫల్యానికీ మాతృభాషాభ్యాసం ముఖ్య అవసరం. అంతేకాదు విద్యావంతులు తమ ప్రజల జీవనంతో సాన్నిహిత్యాన్ని సాధించే సాధనంగా మాతృభాషాభ్యాసం చాలా అవసరం. కాబట్టి మాతృభాషాభ్యాసం బలహీనపడితే, ప్రజలలో సృజనశక్తి లోపిస్తుంది.

తెలుగు ప్రజలకు మూడువేల సంవత్సరాల చరిత్ర ఉంది. ఈ సుదీర్ఘ చరిత్రలో తెలుగుభాష అనేక ఒడుదుడుకులకు లోనైంది. సంస్కృతం తెలుగును కబళించటానికి ప్రయత్నించిన ఘట్టం లాంటి అనేక క్లిష్ట

దశలను అతిక్రమించి తెలుగు భాష ప్రజల భాషగా రూపుదిద్దుకుంది. ప్రజల భాషకు చెందిన మౌఖిక జానపద సాహిత్యానికి గ్రాంథికాంధ్ర భాషా పండితవర్గం సాహిత్య గౌరవం ఇవ్వలేదు. మహాకవులైన వేమన, గురజాడ, నండూరీలను అకవులుగా తిరస్కరించింది. ప్రజాస్వామ్య భావాలకూ, వ్యావహారిక భాషకూ ఉన్న అవినాభావ సంబంధాన్ని తెలుగు ప్రజలు గుర్తించారు. ఎంతటి క్లిష్టమైన భావాన్నైనా గొప్ప అభివ్యక్తితో స్పష్టం చేయగల శక్తి తెలుగు భాషకు ఉంది. గొప్ప సాహిత్య భాషగానూ, వైజ్ఞానిక భాషగానూ రాణించగల సామర్థ్యం తెలుగు భాషకుంది. ఇతర భాషలలోని పద సంపదను సులువు గానూ, సామరస్యంగానూ తనలోకి సంలీనం చేసుకునే విశేష శక్తి తెలుగు భాషకుంది.

"సామాన్య ప్రజలూ, కొత్తగా అక్షరాస్యులవుతున్నవారూ సామాజిక కార్యకలాపాల్లోనూ, పరిపాలన రంగంలోనూ పాలుపంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అది మాతృభాష ద్వారానే సాధ్యమవుతుంది. అధిక సంఖ్యాకులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావటానికి మాతృభాషను ఆశ్రయించటం అనివార్యం. సాధారణమైన జ్ఞానాన్ని అధ్యయనం చెయ్యటానికీ, అవగాహన చేసుకోవటానికీ, అలా అవగాహన చేసుకున్న దాన్ని చెప్పటానికీ, వివరించటానికి మాతృభాషనే వాడ వలసి ఉంది. తెలుగువాళ్లు తెలుగులోనే మాట్లాడాలి. తెలుగులోనే గ్రహించాలి. అయితే ఒక భాషలో విశిష్టమైన జ్ఞానం ఉంటే దాన్ని ఆ భాష ద్వారా అధ్యయనం చేయవచ్చు." దేశ భాషలందు తెలుగు లెస్స' - అని పూర్వకవులు పొగడిన బాష ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని నికొలోకోంటి అనే ఇటలీ దేశీయుడు కీర్తించిన భాష - ఈనాడు ఉనికి కోసం కొట్టుమిట్టాడుతుంది. చిత్తశుద్ధి కరువైన అధికారులూ, మాతృ భాషాభిమానంలేని ప్రజాప్రతినిధులూ కారణంగా తెలుగు నిర్లక్ష్యానికి గురవుతోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంగ్లీషు రాజ్యమేలుతోంది. తెలుగు మాతృభాషగా ఉన్న అధికారులు సైతం ఇంగ్లీషులోనే వ్యవహారాలు సాగిస్తున్నారు. శాసనసభలో సభ్యులూ, మంత్రులూ ఇంగ్లీషులో మాట్లాడటం శోచనీయం. కొందరు మాత్రమే తెలుగులో మాట్లాడుతున్నారు. మంత్రులు ఇంగ్లీషులో ప్రసంగించటం తెలుగు భాషకు ద్రోహం చేయటం కాదా! తెలుగురాని శాసనసభ్యులున్నారంటే అది వేరే విషయం. తక్కిన వాళ్ళయినా తెలుగులో మాట్లాడటం లేదు. ఆడంబరం కోసం ఆంగ్లంలో మాట్లాడుతూ గొప్పతనాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రతి నాగరిక జాతికి తనదైన మాతృభాష ఉంది. ఆ జాతి ఆ భాషలోనే మాట్లాడుతోంది. భాషకు జాతివల్లా, జాతికి భాషవల్లా గుర్తింపు లభిస్తుంది. అయితే దేశంలో అత్యధిక సంఖ్యాకులు మాట్లాడే భాషలలో రెండోదైన తెలుగుకు పట్టిన గతి హృదయవిదారకం.

వివిధ కారణాలవల్ల ప్రభుత్వ విద్యాసంస్థల్లో బోధన సత్ఫలితాలనివ్వక పోవటంతో సామాన్యులు కూడా ప్రైవేటు విద్యాసంస్థలవైపు ఎగబడుతున్నారు. ముఖ్యమైన కారణం ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించక పోవడం. దశాబ్దానికి పైచిలుకు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న ఒక మహానుభావుడి చిలిపి చేష్ట ఇది. ఒకవేళ పరీక్షలు నిర్వహించినా, ఫలితాలకు విలువనివ్వకుండా విద్యార్థులందరినీ ఉత్తర్ణులుగా ప్రకటించాలనటం ప్రభుత్వ నిర్ణయం. ఈ కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు దిగజారిపోయాయి. ఆర్థిక స్థితిలేనివారు సైతం తమ పిల్లలైనా వృద్ధిలోకి వస్తారనే ఆశతో ఏదో విధంగా ఖర్చుకు తట్టుకుని ప్రైవేటు విద్యాసంస్థల్లోనే చదివిస్తున్నారు. అక్కడ తమ పిల్లలు ఇంగ్లిషు అక్షరాలు నేర్చుకుని మమ్మీ, డాడీ, ఆంటీ, అంకుల్లాంటి చిన్న చిన్న మాటలతో మురిపింపచేస్తుంటే తమ బిడ్డలను చూచి, మురిసిపోతూ ఇతరులతో బాగొప్పగా చెప్పుకుంటున్నారు. ఈ హోరులో తెలుగు విషయం అసలు పట్టించు కోవటం లేదు. ఉపాధ్యాయులు కూడా తలిదండ్రుల అభిరుచి మేరకే వ్యవహరిస్తున్నారు. తెలుగును దాదాపుగా వదిలివేస్తున్నారు.

కావాలంటే తెలుగును పెద్దవాళ్ళు ఇంట్లో చెప్పుకోవాలిగాని స్కూల్లో మేమెక్కడ చెప్పగలం అనే మాటలు కూడా వినవస్తున్నాయి. మరికొన్ని ప్రైవేటు పాఠశాలల్లో డ్రాయింగ్ టీచర్లు, డ్రిల్ మాస్టార్లు, క్రాఫ్ట్ టీచర్లు మొదలైన వాళ్ళను తెలుగు బోధనకు వినియోగిస్తున్నారు. తెలుగు చెప్పే వాళ్ళకూ పట్టదు. చెప్పించుకునే పెద్దవాళ్లకూ అక్కరలేదు. ఇంగ్లీషు ఉంటే చాలు.

విద్యాసంస్థలలో పరిస్థితులు ఇలా ఉంటే శాసన సభలో తెలుగు పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. శాసనసభా తెలుగులోని పదాలూ, వాక్యాలూ, వ్యక్తీకరణలూ అన్నీ కృతకాలే. అనువాదాల్లో తప్పులూ, ఒకే మాటకు వేర్వేరు అనువాదాలూ కనిపిస్తాయి. ఆర్డినెన్స్‌కు అధ్యాదేశము, కార్పొరేషన్‌కు సంస్థలాంటి అనువాదాలు తెలుగు అంటే పారిపోయేటట్లు చేస్తాయి. ఆ 'వసూలు చేస్తున్న సొమ్మును రోడ్లు, వంతెనల మరమ్మతులపై వెచ్చించబడుటలేదను విషయం వాస్తవమేనా ?'' ధవలేశ్వరం అనకట్ట యొక్క క్రెస్ట్ గేట్లను తెరవబడటం లేదా ?'' లాంటి అనువాద వాక్యాలూ, అయినచో, గాన, సదరు లాంటి కాలం చెల్లిన ప్రయోగాలూ శాసనసభ తెలుగుకు అద్దం పడతాయి. ఈ విధంగా శాసనసభలో తెలుగు నుడికారం పడరాని పాట్లు పడుతోంది. భాష ప్రజల నుంచీ, ప్రజల జీవనశైలి నుంచీ పుడుతుందనే విషయాన్ని అసెంబ్లీ తెలుగు పండితులు ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది. అందరికీ భాష అందుబాటులో ఉండాలన్న విచక్షణ ఉన్నవాడే భాషా పండితుడు. మాటకు చావు పుట్టుకలుంటాయి. ఎగుడు దిగుళ్లుంటాయి. వన్నె విలాసాలూ ఉంటాయి. అది పువ్వు కంటే మెత్తటిది. అది వజ్రం కంటే గట్టిది. భాషకొక నైజం ఉంది. అది ఒక అభ్యాసం. ఆ అభ్యాసాన్ని క్రమబద్ధం చేయడం కూడా అవసరం. అయితే ఆ క్రమంలో మడులూ దడులూ అనవసరం.

తెలుగు భాషా బోధనలో, వివిధ స్థాయిల పాఠ్యాంశాల రూపకల్పనలో మార్పులు తీసుకురావాలన్న అంశం నిర్వివాదమైంది. వివిధ స్థాయిలలోని మాతృభాషా బోధనలో, శిక్షణ విధానాల్లో కొత్త పద్ధతులను ప్రవేశ పెట్టాలని భావించటం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా అత్యంత అవసరం. బోధనా మాధ్యమం, పరిపాలన భాష, భాషా ప్రణాళికలు వీటి నేపథ్యంలో బోధనాంశాలను వైవిధ్య సంపన్నంగా రూపొందించే ప్రయత్నాలు సాగించ వలసిన అవసరం ఉంది. అంతేకాక వయోజన విద్యా పథకం, విసుతమవుతున్న ప్రచారసాధనాలూ, నేటి సామాజిక ఆర్థిక ప్రయోజనా ఉంచుకొని తెలుగు భాషను అభివృద్ధి పరచవలసిన అవసరం ఉంది. ఈ మార్గంలో తెలుగు భాషను దిద్దితీర్చాలి. అధ్యాపకులూ, పాత్రికేయులూ, రచయితలూ, ఉపాధ్యాయులూ, భాషా స్పృహ కలిగిన ప్రతి ఒక్కరూ తెలుగు భాషాభివృద్ధికీ, ఆధునికీకరణకూ దోహదం చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉంది.

భాషను ఆధునీకరించడమనేది సమాజ అవసరాలను బట్టి ప్రజలూ, రచయితలూ నిర్వహిస్తారు. మన ఆలోచనలూ, అభిప్రాయాలూ ఆధునికమైనపుడు మనం మాట్లాడే భాషకూడా ఆధునీకరణ పొందడం తప్పదు. ఆధునీకరణ పొందుతున్న బాషను వివరించి చెప్పడం, అవసరానికి అనుగుణమైన సూచనలను తెలియ జేయటం, ప్రపంచంలో త్వరితగతిని పురోగమిస్తున్న శాస్త్ర పరిజ్ఞానాన్నీ, సాంకేతిక విజ్ఞానాన్నీ, వార్తా ప్రసారాల రీతులనూ దృష్టిలో పెట్టుకొని స్వదేశ కాలపరిస్థితుల కనుగుణంగా పాత్రికేయులు, రచయితలు, భాషా స్పృహ కలిగినవారెవరైనా తెలుగు భాషాభివృద్ధికీ, ఆధునికీకరణకు దోహదం చెయ్యవచ్చు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పోతన భాగవతం – సామాజిక వ్యవస్థ

– ఆలకుంట్ల యాదయ్య, తెలుగు సహాయాచార్యులు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, జడ్చర్ల.

భారతీయ సంస్కృతిలో ఎన్నో వైవిధ్యాలున్నప్పటికీ దానికున్న గతిశీలత, నవ్యతలే దాని మనుగడకు జీవం పోశాయి. వేదాలు, ఉపనిషత్తులు, రామాయణం, భారతం, భాగవతం ఇవన్నీ భారతీయ ఉమ్మడి సంస్కృతిగా రూపొంది, జాతీయ సంస్కృతిని సుసంపన్నం చేశాయి. వ్యాసమహర్షి మానవజాతికి అందించిన భారతీయ సంస్కృతిని ఋషికల్పుడైన మహాకవి పోతన భాగవతానికి మార్గదర్శకంగా ఉన్నందునే నేటి వరకు ఆర్షధర్మము ఎక్కువై సజీవమై వర్ధిల్లుచున్నది. పుణ్య కర్మలు చేసిన కథలు ఇందులో ఉన్నాయి. ధర్మాన్ని నీతిని కర్తవ్యాన్ని సమాజానికి ఉపదేశించాయి. నేటికి తెలుగు నాట ఆబాలగోపాలం భాగవత కథలలోని గాథల్ని తెలుసుకొంటూ ఎంతో స్ఫూర్తిని పొందుతున్నారు. జరాసంధుడు, శిశుపాలుడు, నరకాసురుడు, బాణాసురుడు, కంసుడు మొదలైన దుష్ట రాక్షసశక్తులు ఆనాడు విజృంభించాయి. తద్వారా రాజకీయంగా, సామాజికంగా ఒక అవిశ్చితస్థితి, అల్లకల్లోల స్థితి ఏర్పడింది. సమాజ శ్రేయస్సు దృష్ట్యా శ్రీకృష్ణుడు అవతరించి ధర్మసంస్థాపన చేశాడు. సమాజ జీవితంలో సుఖశాంతులు కరువౌతున్న సమయంలో మన సనాతన ధర్మాన్ని, సంస్కృతిని సంప్రదాయాలను, జీవిత పరమార్థాలను ప్రజలకు ప్రచారం చెయ్యటానికే భాగవత రచనను పోతన చేపట్టాడని తెలుస్తుంది. భాగవతంలో ఎన్నో లోకజ్ఞత రీతులు, భారతీయ సంస్కృతి, జీవన సరళి జీవిత పరమార్థాలు అవిచ్ఛిన్నంగా నేటికీ సజీవంగానే ఉన్నాయి. తెలుగువారి పుణ్యఫలమున పోతన వంటి మహాభక్తకవి వ్యాసభాగవతాన్ని అనుసరించి తెలుగులో మహా పుణ్య గ్రంథంగా భాగవతాన్ని మనకు ప్రసాదించాడు.

'మధుమయ ఫణితీనాం మార్గదర్శీ మహర్షిః' అన్న సుకవి సూక్తికి సంస్కృతంలో వాల్మీకిలాగా తెలుగులో పోతన్న ఉజ్జ్వలమైన ఉదాహరణం. 'కవిత్వ'మనే పాలలో 'భక్తి' అనే పంచదార కలిపి భాగవత రసాయనాన్ని పాకంచేసి లోకానికి అందించిన అమృత హస్తం పోతన్న గారిది. ఆయన కావ్యకన్యక తెలుగు వారి గుండెల్లో 'మందార మకరందాలు' చిందించింది. తెలుగు జాతిని 'నిర్మల మందాకినీ వీచికల్లో' ఓలలాడించింది. 'విద్యావతాం భాగవతే పరీక్షా' అని కొమ్ములు తిరిగిన పండితులకు కూడా 'కొరకరాని కొయ్య' అయిన సంస్కృత భాగవతం సహజ పాండిత్యుని హస్తస్పర్శతో 'బాల రసాలం'గా పరిణమించి పల్లవించి పుష్పించి ఫలించి అబాలగోపాలానికి రసానందాన్ని అందించింది.

మహాభక్తుడైన పోతన్నగారు పొంగి పులకించిన హృదయంతో గజేంద్రమోక్షంలో, వామన చరిత్రలో, ప్రహ్లాద వృత్తాంతంలో, రుక్మిణీ కళ్యాణంలో, నరకాసుర వధలో, కృష్ణలీలల్లో, గోపికా గీతాల్లో, కుచేలోపాఖ్యానంలో తన ప్రతిభా పాండిత్యాలను ప్రకటించి మూలాన్ని పెంచి సర్వాంగసుందరంగా సాహిత్య మందిరంగా ఆయా ఘట్టాలను తీర్చిదిద్దాడు.

ధ్రువుడు - భగవదనుగ్రహం: చతుర్థ స్కంధమునందు గల ధ్రువ చరిత్ర జగత్ప్రసిద్ధమైన కథ. బాలుడిగా ఉన్న ధ్రువుడిని సాక్షాత్తు ఆ శ్రీమన్నారాయణుడే అనుగ్రహించి ప్రత్యక్షమవుతాడు. స్వాయంభువ మనువు వంశంలో జన్మించిన ఉత్తాన పాదునకు సునీతి, సురుచి అను ఇద్దరు భార్యలు. సునీతికి ధ్రువుడు, సురుచికి ఉత్తముడు అను పేరు గల కుమారులు జన్మిస్తారు. ఉత్తాన పాదునకు రెండవ భార్యపై గల మక్కువతో ఆమె కుమారుడైన ఉత్తముడిని చేరదీస్తాడు. అది గ్రహించలేని ధ్రువుడు తండ్రి దగ్గరికి చేరగా అది గమనించిన సురుచి ధ్రువుడిని అడ్డగించి 'మీ తండ్రి

అంకమున కూర్చోవలెనన్న నువ్వు నా గర్భంలో జన్మించి ఉండాల్సింది కాని అలా జరుగనందున నీకు ఆ అర్హత లేదు. నీవు భగవదనుగ్రహం సంపాదించి నీ తండ్రి వంచన కూర్చోవడానికి గాని, రాజ సింహాసనాన్ని అధిష్టించ డానికి గాని అర్హత సంపాదించుకొని రావాల్సింది' అని పరుషం మాట్లాడుతుంది. పినతల్లి మాటలకు ధ్రువుడు ఏడుస్తూ తల్లి దగ్గరికెళ్ళి రోదిస్తాడు. సునీతి కూడా చేసేదేమీ లేక భగవదనుగ్రహం తప్ప నీకు వేరే దిక్కు లేదని హితవు పలుకుతుంది. భగవదనుగ్రహం కోసం అరణ్య మార్గాన బయలుదేరిన ధ్రువుడికి నారద మహర్షులు దర్శనం ఇచ్చి 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అనే ద్వాదశాక్షర మంత్రాన్ని ఉపదేశిస్తారు. (ధ్రువుడు కఠినమైన నియమ నిష్ఠలతో, కఠోర తపస్సును ప్రాణాయామ పూర్వకంగా చేస్తూ భగవదనుగ్రహానికి ప్రయత్నం చేస్తాడు.

ఇంద్రియాలను జయించి ఒంటి కాలిపై నిలబడి ఏకాగ్రచిత్తముతో నిరాహారియై, భగవంతుని ధ్యానిస్తున్న ధ్రువుడికి శ్రీహరి ప్రత్యక్షమై అనుగ్రహిస్తాడు. 'నియమాలు ఎంత కఠినంగా ఉంటే ఫలితం అంత గొప్పగా ఉంటుంది' అని ధ్రువ చరిత్ర నిరూపిస్తున్నది. ధ్రువుడి ధ్యానానికి మెచ్చి శ్రీహరి ప్రత్యక్షమై అంత వరకు ఎవరికి లభించని ధ్రువలోకమును ధ్రువుడికి సృష్టించి ఇచ్చి, దీని చుట్టునే యముడు, కశ్యపుడు, ఇంద్రాదులు, నక్షత్రముల సహితముగ ప్రదక్షిణము చేయుదురని కల్పాంతము నందు ఇతర లోకములు నశించినను ధ్రువలోకము నశించదని అనుగ్రహించి ధ్రువ పదవిని ప్రసాదిస్తాడు. కొంత కాలము తర్వాత విష్ణుదూతలు వచ్చి ధ్రువుడిని విష్ణు పదము చేరుకోవడానికి శ్రీహరి విమానం పంపి నాడని చెప్పగా మృత్యువు తలపై కాలు పెట్టి విమానం ఎక్కి, తన పూర్వులెవరూ చేరుకోని కైవల్య పదమును చేరుకొంటాడు. భగవదనుగ్రహం చేత పావనమైన ధ్రువుడి చరిత్ర పవిత్రమేకాక శుభకరమైనది.) యశస్సును, కీర్తిని వృద్ధి చేసి ధ్రువ పదమును, దేవత్వమును ప్రసాదిం చును. శ్రీ మన్నారాయణుని భక్తితో, భజనతో, తపస్సుతో కొలిస్తేనే అనుగ్రహించడం కాకుండా మరణమయమున అష్టాక్షర మంత్రాన్ని ఉచ్చరిస్తే కూడా పాపాలు ప్రక్షాళన అయి, భగవదనుగ్రహాన్ని పొందవచ్చునని షష్ఠమ స్కంధంలోని అజామిళుని కథ నిరూపిస్తున్నది.

పుణ్యపురుషా ! నీవు యజ్ఞ పురుషుడనైన నన్ను సంపూర్ణ దక్షిణలతో కూడిన యజ్ఞాలచేత ఆరాధిస్తావు. ఈ లోకంలోని అనంత సౌఖ్యాలను అనుభవిస్తావు. మరణ కాలంలో నన్ను మనస్సులో స్మరిస్తూ, సకల లోకాలకూ వందనీయమై, పునరావృత్తి రహితమై సప్తర్షి మండలానికిపై ఉండే నా స్థానాన్ని పొందుతావు అని భగవంతుడు ధ్రువుడు కోరిన కోర్కెలను ప్రసాదించి, అతడు చూస్తూ ఉండగానే గరుత్మంతుణ్ణి ఆరోహించి ఆనందంగా తన పట్టణమైన వైకుంఠానికి వేంచేశాడు.

'ఏను షణ్మానంబులు భజియించి తత్పాద పద్మచ్ఛాయం బ్రాపించియు భేదదర్శనుండ నైతిఁ నక్కటాఁ యిట్టి భాగ్య హీనుండనైన యేను భవనాశకుం డైన యతనిం బొడఁగనియు నశ్వరంబులైన కామ్యంబు లడిగితి; నిట్టి దౌరాత్మ్యం బెందేనింగలదే? తమ పదంబులకంటె నున్నత పదంబు నొందుదునో యని సహింపంజాలని యీ దేవతలచేత మదీయ మతి గలుషితం బయ్యెం గాక! నాఁడు నారదుం డాడిన మాట తథ్యం బయ్యె! నతని వాక్యంబు లంగీకరింపక యే నసత్తముండనై స్వప్నావస్థలం బొందిన వాఁడు దైవికంబైన మాయం జెంది భిన్నదర్శనుండగు చందంబున నే నద్వితీయుండ నై నను భ్రాతయను శత్రువుచేఁ బ్రాప్తంబైన దుఃఖంబు నొంది జగదాత్మకుండును, సుప్రసాదుండును, భవనాశకుండును నైన యీశ్వరు నారాధించి తత్ప్రసాదంబు వడసియు నాయుర్వి హీనుండైన రోగికిం బ్రయోగించు నౌషదంబుం బోలె నిరర్థకంబులై, నశ్వరంబులైన యీ కామితంబులు గోరితి నని వెండియు.

అప్పుడు ధ్రువుడు ఇలా చింతించాడు. జితేంద్రియులూ, మహాత్ములూ అయిన సనందనుడు మొదలయిన మునీంద్రులు మిక్కిలి భక్తితో పెక్కు జన్మల సమాధి యోగం ద్వారా ఏ మహానుభావుని చరణ కమలాలను దర్శించగలుగుతారో అటువంటి అమేయుడు, అవికారుడు, అజయ్యుడు, అద్యుడు, పరమేశ్వరుడు, అయిన శ్రీహరిని నేను ఆరు నెలలు సేవించి ఆయన పాదపద్మాల నీడలో నిలిచి కూడా భేద దృష్టి కలవాడను అయ్యాను. నేను దురదృష్టవంతుడను. సంసార బంధాలను హరించే హరిని దర్శించి కూడ అనిత్యాలైన కోర్కెలను కోరుకున్నాను. ఇలాంటి దౌర్భాగ్యం ఎక్కడన్నా ఉంటుందా? తమ స్థానాలకంటె ఉన్నతమైన స్థానాన్ని నేను పొందుతానేమో అని ఓర్వలేక దేవతలు నా బుద్ధిని కలతపరచి ఉంటారు. ఆనాడు నారదుడు ఆడిన మాట యథార్థమైనది. అయన మాటలను నేను సరకు గొనలేదు. నేను అధముడను. నిద్రించేవాడు కలలో దైవమాయకు చిక్కి తానొక్కడే అయినా, తనకంటె వేరుగా అనేకులను తనయందు చూస్తాడు. అలాగే నేను ఒక్కడనే అయినప్పటికీ తమ్ముడనే శత్రువును కల్పించుకొని దుఃఖం పొందాను. జగత్ స్వరూపుడూ, దయా మయుడూ, సంసార వినాశకుడూ అయిన హరిని ఆరాధించి, అయన అనుగ్రహం పొంది కూడా ఆయుస్సు చాలని రోగికి ఔషధాలవలె కొరగాని కోర్కెలు కోరు కున్నాను.

పృథు చక్రవర్తి :

లోకాల నన్నిటినీ పరిపాలిస్తూ ప్రజానీకానికి వారివారికి తగిన వృత్తులను ఒడగూర్చి రక్షించడానికి, ధర్మం దెబ్బతినకుండా నిలబెట్టడానికి బ్రహ్మదేవుడు నన్ను నియోగించాడు. ఇటువంటి ధర్మబద్ధమైన ప్రజాపాలనం సమర్థంగా ఆచరించేవానికి కర్మసాక్షి అయిన భగవంతుడు సంతోషించి ఏ లోకాలను అనుగ్రహిస్తాడో అటువంటి అభీష్టదాయకాలైన పుణ్యలోకాలు సదాచారపరుడనైన నాకు లభిస్తాయి.

ప్రజలను ధర్మమార్గాన పరిపాలింపక అర్థకాంక్షతో ప్రజల నుండి పన్నులు గుంజుకొన్న రాజునకు ప్రజల పాపం సంక్రమిస్తుంది. అందుచేత ఆ రాజు తేజోహీనుడై నశిస్తాడు. కాబట్టి ప్రజలు రాజు మేలుకొరకూ తమ మేలుకొరకూ అసూయారహితులై పరమేశ్వరార్పణ బుద్ధితో ధర్మాన్ని ఎల్లప్పుడూ ఆచరించాలి. మీరు ఇలా చేయడమే నన్ను అనుగ్రహించడమని భావిస్తాను. మీరు నాకు తండ్రుల వంటివారు. దేవతలవంటివారు. ఋషుల వంటివారు. అటువంటి మీరు దీనికి సమ్మతించి మీ నాయకుడనైన నాకు పరలోకంలో ఏ ఫలం కలుగుతుందో అటువంటి ఫలానికి తగిన మంచి కార్యాలను ఆచ రించాలి. మీరు అలా చేసినట్లయితే నేను సంతోషిస్తాను.

నారాయణుడు జగత్తునకు ఆధారమైన భగవంతుడు. ఆయనతో సమానులు కానీ, ఆయనకంటే అధికులైన వారు కానీ లేరు. ఆయన మహాధీరుడు, అద్వితీయుడు. కట్టె తగులబడుతున్నప్పుడు దాని పొడుగు, పొట్టి, వంకర మొదలైన గుణాలు కట్టెలోని నిప్పునకు కూడా సంక్ర మిస్తాయి. అలాగే దేహలక్షణాలు దేహమందలి జీవునకూ సంక్రమిస్తాయి. అందుచేత అంతర్యామి దేహధర్మాలను అనుసరించియే వ్యక్తమవుతాడు. దేహం పుట్టుటకు కాలము, సంస్కారము, అదృష్టము కారణాలు. ఇటువంటి దేహంలో అంతర్యామిగా ఉండేవాడు ఆనందమయుడు. అతడే యజ్ఞేశ్వరుడు. యాగఫలం కూడా అతడే అని చెప్పి మహారాజు మళ్ళీ ఇలా అన్నాడు. ఈ లోకంలోని నా ప్రజలు దృఢనియమంతో యజ్ఞ భోక్తలైన దేవతలకు అధీశ్వరుడు, సర్వగురుడు, సర్వేశ్వరుడు అయిన శ్రీహరిని సర్వదా స్వధార్మనుసారం పూజిస్తున్నారు. ఈ విధంగా వారు ఎంతగానో నన్ను అనుగ్రహిస్తున్నారు. అని విష్ణుభక్తి పరాయణులైన మహానుభావులను కొనియాడి పృథుచక్రవర్తి మళ్ళీ ఇలా అన్నాడు.

మ. 'వరసంప ద్విభవ ప్రతాప సుమహైశ్వర్యంబులం బొల్చునీ
ధరణీనాథులతేజ మంచిత తపోదాంతి క్షమా విద్యలం

గర మొప్పారు ధరాసుపర్వహరిభక్త శ్రేణులం
దెప్పడున్;
భరలోనం బ్రభవింప కుండునని యద్ధాత్రీ
విభుం డిట్లనున్.'

గొప్ప సిరిసంపదలతోను, మహత్తరమైన ప్రతాపం తోను, అఖండమైన వైభవంతోను ప్రకాశించే రాజుల తేజస్సు తపస్సుతోను, శమదమాదులతోను, క్షమాగుణం తోను విరాజిల్లే బ్రాహ్మణులపైనా, విష్ణుభక్తులపైనా ఏ మాత్రం తన ప్రభావాన్ని చూపించలేదు.

పురంజనుడు :

పురంజనుడు కామాసక్తుడై కామ సాధనములైన కర్మములలో తగుల్కొని బుద్ధి అనే పట్టపుదేవి చేత మోసగింపబడ్డాడు. పురంజనుడు రాణి త్రాగితే తాను త్రాగుతాడు. ఆమె భుజిస్తే తాను భుజిస్తాడు. నడిస్తే నడుస్తాడు. నవ్వితే నవ్వుతాడు. ఏడిస్తే ఏడుస్తాడు. పాడితే పాడుతాడు. వింటే వింటాడు. చూస్తే చూస్తాడు. కూర్చుంటె కూర్చుంటాడు. దుఃఖిస్తే దుఃఖిస్తాడు. నిలబడితే నిలబడతాడు. నిద్రిస్తే నిదురిస్తాడు. ముట్టు కుంటే ముట్టుకుంటాడు. వాసన చూస్తే వాసన చూస్తాడు. పలికితే పలుకుతాడు. పవళిస్తే పవళిస్తాడు. ఆమె సంతోషిస్తే సంతోషిస్తాడు. ఒకనాడు పురంజనుడు బంగారు కవచాన్నీ, అక్షయతూణీరాలను, ధనుస్సును ధరించాడు. ఐదు గుర్రాలు, ఐదు బంధనాలు, రెండు చక్రాలు, రెండు యుగాలు, ఒక అక్షం, రెండు నొగలు, మూడు జెండాలు, ఒక పగ్గం, ఒక సారథి, ఏడు పై కప్పులు, బంగారు నగలు, ఐదు గతిప్రకారాలు, ఒక గూడు, అయిదు ఆయుధములు, ఆశువేగం కలిగిన రథాన్ని ఎక్కి పదకొండు మంది సేనాధిపతులతో కూడి వేగంగా పురం వెడలి బయలుదేరాడు.

పురంజనుడు పంచప్రస్థము అనే అడవికి వెళ్ళాడు. ఆ అడవిలో విడువదగని రాణిని విడిచి పెట్టాడు. వేటాడే కోర్కెతో ధనుర్బాణాలు ధరించి మదించి విహరించాడు. అసురవృత్తిని అవలంభించి పాపాత్ముడై దయమాలి వాడి బాణాలతో అడవిలోని మృగ గణాలను చంపాడు. రాజులకు వేట విధింపబడిన ఆచారమే. అయినా లాలసతతో వేటాడరాదు. సామాన్య నిత్యశ్రాద్ధాది సమయాలలో కాక, ప్రఖ్యాతము లైన శ్రాద్ధ దినాలలో మాత్రమే మేధ్యపశువులను మాత్రమే, వనములందు మాత్రమే, రాజు మాత్రమే, కావలసినన్నిటిని మాత్రమే చంపాలి అని నియమం ఉన్నది. కాబట్టి జ్ఞాని అయిన విద్వాంసుడు నియమాన్ని బట్టి నడచుకుంటాడు. కర్మాచరణవల్ల పుట్టిన జ్ఞానంచేత ఆ కర్మను పొందడు. అలా కాకుండా నియమం మీరి నడిచేవాడు, కర్తృత్వాభిమానాన్ని పొంది కర్మబద్ధుడై ప్రజ్ఞ చెడి సంసారప్రవాహంలో పడి అధోగతిపాలు అవుతాడు. అందుచేత సత్పురుషులు అన్ని విధాలా రాక్షస ప్రవర్తనను మానుకోవాలి.

భాగవత కథలలో కొందరు చిరంజీవులున్నారు వారు ఎన్ని యుగాలైనా మరణించరు. సమయం వచ్చినపుడు అవసరం అనుకున్నప్పుడు వారంతా తిరిగి సమాజ జీవితంలోకి వస్తారు. ప్రజలను రక్షిస్తారు. కాలం ఆగదు మనష్యులు తేజస్సు పొంది దివ్యపురుషులు అవుతారు. అన్ని ప్రశ్నలకు సమాధానం పరమాత్ముడు. భాగవత కథలను సామాజికంగా పరిశీలిస్తె మానవ వ్యవస్థలో స్థిరంగా నిలిచె విలువలు, ప్రమాణాలు, ప్రవర్తనలు అనె మూడంశాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు స్పష్టమౌతుంది. వ్యక్తి కర్మాచరణంతోనే జీవిత సాఫల్యత పొందుతాడు. ఆ జీవితసాఫల్యతకు మరొక సాధనం భక్తి అన్న విషయం ప్రతి కథలోను కన్పిస్తుంది. దానం, యోగం, భక్తి సమాజధర్మాలుగా కథల్లో ప్రకటితమౌతాయి. సమాజం జ్ఞానచైతన్యంతో నిరంతరం ఆదర్శవంతమైన జీవితాలు ఈ కథల్లో పాత్రలుగా దర్శనమిస్తాయి. ఈ ఆకాంక్షతో చేసిన ప్రయత్నమే ఈ సిద్ధాంత వ్యాసఫలం. ఈ కథల్లో శివకవియుగంలో ప్రేరితమైన భక్తి, ఛాయలు కన్పిస్తాయి. బాలభక్తులైన ధృవుడు, ప్రహ్లాదుడు జ్ఞానచైతన్యంతో కన్పిస్తారు. భారతంలో వ్యాసుడు కల్లోల కలుషిత సమాజాన్ని దర్శింపచేసినా. పరివర్తనచెంది భాగవత కథల

ద్వారా సమాజాన్ని సంస్కరించిన సంస్కర్త అయ్యాడు అన్న విషయం విశదమౌతుంది. భాగవత సమాజంలో వ్యక్తి పంచేంద్రియాలను ప్రభావితం చేసె భక్తి, జ్ఞాన, వైరాగ్య, తత్త్వ, ముక్తి మార్గాలు కన్పిస్తాయి. ఇవి వ్యక్తి నుండి సామాజిక వ్యవస్థకు వ్యాప్తమైన ఋజువులు కన్పిస్తాయి. నిజానికి మన సంస్కృతిపై బైట నుండి జరుగుతున్న ఆక్రమణలు అంతర్గతంగా పెచ్చు పెరుగుతున్న అవగాహనారాహిత్యం... ఈ నేపథ్యంలో భాగవత కథలు అందించిన ధర్మసూత్రాలను విస్మరిస్తున్న తరుణంలో నా వ్యాసం సాహితీ, సామాజిక రంగాలలో కొంత మార్పు తీసుకొస్తుందని ఆశిస్తున్నాను.

వ్యక్తిలో స్వార్థం మితిమీరితే సమాజంలో సహజీవన సంస్కృతి దెబ్బతింటుంది. భారతదేశం అనాదిగా వేదభూమి. వేదమంత్రం మొదలుకొని జానపదుల పలుకు వరకు విస్తరించిన సంస్కృతి మనది. ఇంత అనంత పరిధి కనుకనే మన సనాతనధర్మ వృక్షం అచంచలమై విస్తరిల్లింది. ఈ వృక్షంలోని కొమ్మలు భాగవత కథలు. ఈజాతి జీవనాన్ని సంస్కృతిని వేల ఏళ్లుగా నిర్దేశిస్తున్న మహాగ్రంథం భాగవతం. నేటికి మన ధర్మాన్ని రక్షిస్తున్న పెట్టనికోట భాగవతం. భాగవతం పవిత్రతను, భక్తుల ఔన్నత్యాన్ని తిరిగి సమాజానికి అందించాలని భాగవత ఔన్నత్యాన్ని తిరిగి ప్రతిష్ఠించకపోతే మన జాతికి మనుగడ ఉండదని పోతన భాగవత కథలు అనాటి సామాజిక వ్యవస్థ ద్వారా మనకు తెలియజేస్తున్నాయి.

ఆధార గ్రంథాలు :

1. తెలుగు సాహిత్య సమీక్ష - ఆచార్య జి.నాగయ్య.
2. తెలుగు సాహిత్య చరిత్ర - ద్వా.నా.శాస్త్రి, సెప్టెంబర్, 2001.
3. భాగవత రహస్యోపన్యాసములు - పులిపాటి వెంకట సుబ్బయ్య.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు కథా సాహిత్యం – మాతమ్మ వ్యవస్థ

– డా॥. యస్. ప్రకంతి, తెలుగు అధ్యాపకులు, సి.ఎస్.ఎస్.ఆర్ & ఎస్.ఆర్.ఆర్.యం
డిగ్రీ & పి.జి కాలేజ్, కమలాపురం, కడప జిల్లా.

భారతీయ సమాజంలో అట్టడుగు వ్యవస్థలో ఉన్న దళిత కుటుంబాలలో వివాహం కాని స్త్రీలను దేవుడికిచ్చి వివాహం చేసి, ఆ తర్వాత ఆ గ్రామ పెద్ద మొదటగా ఆమెను లైంగికంగా ఉపయోగించుకుంటాడు. ఆ తర్వాత ఊరందరి పురుషులకు లైంగిక వస్తువుగా మారుతుంది. ఈ సంప్రదాయాన్ని మాతమ్మగా వ్యవస్థగా పిలుస్తారు. ఈ సంప్రదాయం గ్రామానికి అరిష్టం వచ్చినప్పుడు, ఆ అరిష్టం నుండి గ్రామాన్ని కాపాడడానికి మొక్కుబడిగా వివాహం కాని ఆడపిల్లలను దేవతకు దత్తత ఇవ్వటం అనే సంప్రదాయం నుండి ఈ వ్యవస్థ ప్రారంభమయింది. సాధారణంగా ఒకే కుటుంబంలోని ఆడపిల్లలనే జోగినీలుగా మారుస్తారు. ఆడపిల్లను జోగినీగా మార్చే కార్యాన్ని 'జోగుపట్టం' అంటారు. ఆ స్త్రీని యల్లమ్మ, లేదా పోచమ్మ దేవాలయానికి తీసుకెళ్తారు. బ్రాహ్మణ పూజారి పోతరాజు పూజలు జరిపించి జంతుబలి ఇస్తాడు. ఈ తంతు ముగిసిన తర్వాత 'దీర్ఘసుమంగళి'గా మారుతుంది. దీని తర్వాతే ఆమె ఊరందరి లైంగిక వస్తువుగా మారుతుంది. వాత్సాయనుని "కామసూత్రా" లలో వీరు వివిధ కళలలో నైపుణ్యం కలవారని, 'గిరిక', 'విలాసవతి' అనే పేర్లతో ఈ సంప్రదాయాన్ని కొనసాగించేవారని పేర్కొన్నారు. దేవదాసీ వ్యవస్థ భారతదేశమంతా ఉండేదని 'హుయాన్‌త్సంగ్' పేర్కొన్నాడు.

మాతమ్మను భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో వివిధ రకాలుగా పిలుస్తారు. కేరళలో 'మహడి', అస్సాంలో 'నాట్యని', మహారాష్ట్రాలో 'మురళి', తమిళనాడులో 'దేవరణ్ డియర్', కర్ణాటక, రాయలసీమలో 'బసివిని', తెలంగాణాలో 'జోగిని', చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో 'మాతమ్మ' అని పిలుస్తారు. దేవదాసీల ప్రస్తావన మొట్టమొదట కాళిదాసు రచించిన 'మేఘదూతం' అనే నాటకంలో కనిపిస్తుంది. అలాగే అర్థశాస్త్రం, మత్స్య పురాణం, విష్ణుపురాణాలలో కూడా ఈ దేవదాసీ వ్యవస్థ కనిపిస్తుంది. ఆగమశాస్త్రంలో వీరు నృత్యం, గానంతోటి దేవున్ని ప్రార్థించేవారని తెలుస్తుంది. ఆ తర్వాత రాజుల ఆ స్థానాలలో వీరికి ప్రత్యేకమైన గౌరవమర్యాదలు ఉండేవని తెలుస్తోంది. చదువు, కళల్లో ప్రావీణ్యం సంపాధించి దేవుడి కార్యక్రమాలు చేస్తుండేవారు. ఆ తర్వాత కాలక్రమంగా వీరిని వేలం వేసి కొనేవారు. ఆ వేలంలో దక్కించుకున్న రాజాలకు వారిపై ఉన్న ఇచ్ఛ తీరే వరకు ఉపయోగించుకొని దేవాలయానికి అప్పగించేవారు. అప్పటి నుండి ఆ స్త్రీ ఊరందరి సొత్తుగా మారిపోతుంది. ఆ తర్వాత కాలక్రమేనా వీరి పరిస్థితి అగమ్మగోచరంగా మారిపోయి, చివరికి బిక్షమెత్తుకొని జీవించేవారు. ఈ విధంగా పరిణామం చెందుతూ నేడు అగ్రకులస్థుల చేతుల్లో నుండి ఊరందరి లైంగిక వస్తువుగా మారుతూ, వారి కోరికలను తీర్చుతున్నారు. వీరి పరిస్థితి చాలా దయనీయంగా మారిపోయింది. తినడానికి తిండిలేక, చేయడానికి పని దొరక్క, వారికి పుట్టిన పిల్లలకు తండ్రి ఎవరో తెలియక నానా అవస్థలు పడుతూ జీవిస్తున్నారు. వీరి బ్రతుకులను మన తెలుగు రచయితలు ఏవిధంగా తమ కథలలో ప్రతిఫలించారో తెలియజేయడమే ఈ వ్యాసం యొక్క ముఖ్యోద్దేశం.

గోగుశ్యామల రచించిన 'రడం' కథలో జోగినీ వ్యవస్థను నిరసించి, వ్యతిరేకించినందుకు ఆధిపత్యకులస్థుల చేతుల్లో బాధిత పక్షం హింసలకు గురై, ఉన్న ఊరిని, ఆస్తిని కూడా పోగొట్టుకొని అనాథల్లాగా బయటకు వెళ్లాల్సిన కుటుంబం కథే ఈ రడం.

ఈ కథలో అంటరానితనం, జోగినీ వ్యవస్థ, ఆధిపత్య భావజాలం, దోపిడీలతో పాటు హింసకు గురౌతాడు బాలయ్య. తన ఒక్కగానొక్క కూతురు సాయమ్మ, ఆమెను బాగా చదివించి ఉద్యోగస్థురాల్ని చేయాలనుకొంటాడు. కానీ ఊరిలోని అగ్రకులస్థులంతా కలసి, ఆ ఊరి జోగినీకి వయసైపోయిందని, ఆమె చనిపోయేంతలోపు పాటలు, పద్యాలు నేర్పించాలని ఆ అమ్మాయిని జోగినీని చేయాలనుకుంటారు. అందుకు అంగీకరించని బాలయ్య తనను హాస్టల్లో ఒదిలేసి టీచర్ ఇచ్చిన ధైర్యంతోటి ఊరికి తిరిగి వస్తాడు. ఆ విషయం తెలుసుకున్న అగ్ర కులస్థులంతా పోలీసులతో కుమ్మక్కై బాలయ్యను కొట్టి హింసిస్తారు. చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న బాలయ్యకు ఎవ్వరూ మంచి నీళ్ళు కూడా ఇవ్వరు. దీనికి కారణం ఆధిపత్య కులస్థుల చెప్పుచేతుల్లో బ్రతకడమే. చివరికి ఒక మాల స్త్రీ తన చనుబాలనిచ్చి అతనిని బ్రతికిస్తుంది. ఆ పరిస్థితుల్లో కూడా అతనితో నీ కుమార్తెను జోగినీని చేస్తే ఊరిలో ఉండు లేదంటే నీకున్నటువంటి ఆస్తినంతా ఒదిలేసి, ఊరు వదలి వెళ్ళిపొమ్మంటారు. బలవంతంగా ఆస్తి పేపర్ల పైన వేలిముద్రలను వేయించు కొని ఆ ఊరి నుండి వెలేస్తారు.

బాధిత కులం తన పిల్లలకి చదువు చెప్పించి మంచి ఉద్యోగం చేయించాలని నానా వెట్టి చాకిరీలు చేసి ఆడ పిల్లలని బాగా చదివించాలని నిర్ణయించుకున్న కుటుం బాన్ని చూసి ఓర్వలేక ఒక రాజకీయ పథకం ప్రకారం, ఆ దళిత పిల్లలను జోగినీని చెయ్యాలనీ, రంగమెక్కించాలనీ ఆధిపత్య కులం ఆశించింది. దానికి ఆ కుటుంబాన్ని ఉసిగొల్పిన విధానాన్ని గమనిస్తే తెలుస్తుంది. "ఉన్న ఊర్లో ఏర్పులకేస్తే మనందరి కళ్ళముందుంటాది. సదివితే ఏమున్నదిరా బాలిగా ఎంత చదివినా పని తప్పదు కదా. జర్రా పెద్దగైతే ఎవ్వనెంబడన్నా పడిపోదని ఏం నమ్మకం! యా ఛాయ కప్పులు కడిగేటోనెంబడో పోదని ఏం గ్యారంటీ?" (ఏనుగంత తండ్రికన్నా ఏకులబుట్టంత తల్లి నయం, పుట. 48) ఇందులోని కుట్ర మనకు స్పష్టంగా అర్థమవుతుంది. నయానా భయాన మనుష్యుల్ని మానసికంగా వశపరుచుకోవాలంటే మతానికి మించిన ఆయుధం మరొక్కటి ఉండదు. దీని మూలంగానే ఆ కుటుంబాన్ని దేవుని పేరు చెప్పి, నమ్మకాల ప్రాబల్యం తెలిపి, భయాన్ని రేకెత్తించి మరీ ఒక దురాచారాన్ని బాధితులే స్వయంగా తమ ఇష్టపూర్వకంగా అమలు చేయాలనుకోవడం దానికి పోలీసులు మద్ధతు ఇవ్వడం ఇందులో ప్రధానమైన విషయం.

ఈ కథలో దెబ్బలు తగిలి రక్తంతో తడిసిపోయి మరణించే స్థితిలో ఉన్న ఒక వ్యక్తికి మంచినీళ్ళు ఇస్తే తమ పురుషుల వల్ల కలిగే భయాన్ని అగ్రవర్ణ స్త్రీలు తెలియజేశారు. చివరికి ఎవరూ కూడా ఒక్క గ్లాసు నీళ్ళివ్వరు. మరో స్త్రీ దళితుల కోసం ఉన్న సత్తుగిన్నెలో నీళ్ళు తీసుకుపోయెసరికి నీళ్ళన్నీ కాళీ అయిపోతాయి. చివరికి పోయేప్రాణాన్ని నిలబెట్టడానికి కూడా అంటరానితనం అడ్డొచ్చింది. ఒక దళిత స్త్రీ తన చను బాలతో అతని ప్రాణం కాపాడుతుంది.

అగ్రకులాధిపత్యం తన ఆధిపత్యాన్ని బాధిత పక్షంలో నిలబెట్టుకొని కొనసాగించాలనే తాపత్రయం ఈ కథలో స్పష్టంగా కనిపిస్తుంది. అందుకే సాయమ్మను ఊరి క్షేమం కోసం జోగినీని చేయాలని తమకోసం కాదనిచెప్పి, ఎలాగైనా తమ పంతం నిలబెట్టుకోవడానికి చేసిన ప్రయత్నం చూస్తే "మీ బిడ్డను జోగినీకి వేయమన్నది మాకోసం కాదు, ఊరి కోసం, ఊరుబాగు కోసం అంటే మీ మొద్దు మెదళ్ళకు అర్థం కావటంలేదు. ఇంక మీతో మాట్లాడే ఓపిక లేదు. మీ పోరీని వేస్తే జోగుకు వేయండి లేదా మీరు ఊరు వదిలేసి పోండి ఇదే ఆఖరిమాట. ఆ పని చేయకుండా ఊర్లర్లా ఉండనీకే వీల్లేదు. మొండికేసి ఉంటమంటిరా నిరుడు మీ మాదిగ జంగానికి పట్టిన గతే మీకు వడుతది చూస్కోండి" (ఏనుగంత తండ్రికన్నా ఏకులబుట్టంత తల్లి నయం, పుట. 71) అని నయాన చెప్పిన వినినివాళ్లని భయాన బెదిరించి బలవంతంగా తమ ఆస్తినంతా లాక్కొని వారిని అనాథల్లాగా బస్సు

చార్జీలకు డబ్బులిచ్చి వెళ్ళిపొమ్మంటారు. అయినా ఏ మాత్రం జంకకుండా తమ బిడ్డను చదివించుకోవాలనే దృఢవిశ్వాసం వాళ్ళని నడిపిస్తుంది. చదువు కోసంవాళ్ళు పడ్డ తపన, శ్రమ, పోరాటం ఆదర్శనీయం.

ఈ కథలో ప్రబలమైన అంటరానితనం కనిపిస్తుంది. బాలయ్య కూతుర్ని జ్యోగినీని చెయ్యడం మాదిగ కుల ధర్మం అని భోదించి చెయ్యనన్న దానికి కొట్టి రక్తస్రావం జరిగితే ''ఈ జాగా అంతా వీడి రక్తంతో అపవిత్ర మయింది. వాడికేమన్నా అయ్యి ప్రాణం పోగళ్ల ఈ సంగతి ఊర్ల పొక్కాల్ల ఇక్కడి నుండి తీపించెయ్యి'' (ఏనుగంత తండ్రికన్నా ఏకులబుట్టంత తల్లి నయం, పుట.68) అని కనీసం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తారు. తేరుకున్నాక ఈ విషయం ఊర్లో వాళ్లకి తెలిస్తే నాకుంటదని భయపడి పారిపోతుంది. ఇలాంటి అంటరానితనాలను, సాంఘిక దురాచారాలను నిర్మూలించాల్సిన ప్రభుత్వం కూడా ఆధిపత్యకులస్తులకు మద్ధతిస్తూ సహకరించడం కూడా ఇక్కడ ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఎసై, ఐఏయస్‌లు అంతా కలసి పటేల్ వద్దనే ఉంటూ బాధితులను హింసించినా కూడా ఎటువంటి యాక్షన్ తీసుకోరు. ప్రభుత్వాలు, చట్టాలు కూడా అగ్రకుల ద్వారపాలకుల్లాగానే పని చేస్తున్నాయి. కనుక మన దేశంలో ఎన్ని చట్టాలు వచ్చినా బాధితులకు న్యాయం జరగట్లేదు.

ఈ కథలో జోగినీలు చేయాల్సిన పనులు కూడా తెలియజేయడం జరిగింది. ''రేపటి ఊరూడమ్మ పండగకు రంగమెవ్వరు ఎక్కుతారు? పోలెపల్లిలో 'సిడె' ఎవరు కడ్తారు? మనూర్ల జోగుకు తీసిన లస్మి ముసల్దైంది. దానికి కొలువులు చెప్ప నడుగులు డొల్లైనయి. ఊర్ల శానామందికి అమ్మవారు పోసినప్పుడు ఊరూడమ్మకు జీవులను, దున్నపోతులను కోసి పెద్ద పచ్చితునకను జోగిని నోటిలో ఏలాడదీసి ఊరు చుట్టూ దిప్పాలంటే ఏడ సాధ్యపడ్డది.'' (ఏనుగంత తండ్రికన్నా ఏకులబుట్టంత తల్లి నయం, పుట.63) ఈ వాక్యాలలో జోగినీ పడ్డ కష్టం, పడాల్సిన పాట్లు గమనించవచ్చు. ఊరు క్షేమం కోసం ఊర్లో జనాలకు, పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా, చావులు అరికట్టడం కోసం జోగినీలుగా మారాలని చదువులేని, సామాజిక జ్ఞానంలేని, అమాయకపు దళిత స్త్రీలను దేవుడి పేరు చెప్పి వారిని బయపెట్టి బలిపశువులుగా మారుస్తున్న వైనం మన భారతదేశ సంస్కృతిలో చోటుచేసుకున్నదని ఈ కథలో తెలియజేశారు రచయిత్రి.

గోగుశ్యామల రాసిన ''బైండ్లామె భూమి అడగదామరి'' కథలో అగ్రకులాధిపత్యం, అంటరానితనం, కులాంతర వివాహం కారణంగా ఒక బైండ్ల స్త్రీ ఎదుర్కొంటున్న సమస్యల చిత్రణే ఈ కథ. ఏర్పుల తనం చేసే సాయమ్మ ఇందులో ప్రధాన పాత్ర. బైండ్ల కులానికి చెందిన స్త్రీ.. తెనుగోళ్ళ సెంద్రప్పను ప్రేమించి పెళ్ళి చేసుకుంది. వైవాహిక జీవితం కొద్దికాలం సజావుగానే సాగింది. కొద్ది కాలానికి జబ్బు చేసి సెంద్రప్ప మరణించాడు.ఆ శవాన్ని భార్యాపిల్లలకు చూపించకుండా వారి ఆచార సంప్రదాయాలతో కర్మ జరిపించాలని తీసుకెళ్తారు అగ్ర కులస్థులు. చివరిసారిగా భర్తను చూడటానికి, ముట్టు కోవడానికి అవకాశం కూడా కల్పించరు. పెండ్లి చేసుకొని ముగ్గురు పిల్లల్ని కన్న తరువాత కనపడిందా అంటరాని తనం అంటూ మాదిగ పెద్దలకు, అగ్రకులస్థులకు మధ్య వాదోపవాదాలు, గొడవలు జరుగుతాయి. శవం దగ్గర ఇలాంటి వాదోపవాదాలేమీ వద్దని సాయమ్మ తన వాడకు తీసుకొచ్చి తన భర్త బట్టల్ని శవం ఆకారంగా చుట్టి మాదిగ సంప్రదాయంతో భూస్థాపితం చేయిస్తుంది.

శవాన్ని మట్టుకొనివ్వకపోతే... అంటరానివాళ్ళు అన్న మాటలే గుర్తుపెట్టుకోండి. అంటరాని పనులన్నీ మేము చేయమని దళితులు నిరసనలు వ్యక్తం చేస్తారే. భర్త మరణించిన తరువాత సాయమ్మను ఏర్పుల కేస్తారు. జోగినీని చేస్తారు. అప్పటి నుండి గ్రామదేవతల జాతరలో ఆమె రంగం ఎక్కాల్సివస్తుంది. ఆమెపైనే ఆ ఊరి పండుగంతా ఆధారపడుతుంది. ఈ ఏర్పుల తనం అన్నది వంశపార్యంపరంగా కొనసాగుతుంది. సాయమ్మ అత్తకు ఊరి పెద్దలు భూమిని పంచిస్తారు. సాయమ్మ ఆ భూమిని

తన పేర రాయిస్తేనే ఏర్పుల తనం చేస్తానంటుంది. అందుకు అగ్రులస్థులంతా కలిసి ఆ భూమిని మీ అత్త పేర ఇ్వలేదని వాదిస్తారు. కావాలంటే కూలి తీసుకో మంటారు. ఆ మాటలకు ఆగ్రహించిన సాయమ్మ కూలి నేనే ఇస్తాను మీ కూతుర్ని రంగమెక్కించు అని వాదిస్తుంది. భూమి ఇవ్వకపోతే ఊరి చుట్టూ మిమ్మల్ని పాలివడ్డా అప్పుడు ఊరికి పట్టిన పీడ వదులుతుంది అని దేవత పూనినట్టు మాట్లాడటంతో అగ్రకులస్థులంతా భయ భ్రాంతులవుతారు. స్పృహ తప్పిన సాయమ్మను తన తమ్ముడు తీసుకువెళ్తాడు. ఒక బైండ్లది బల్లగుద్ది మాట్లాడతుంటే గాజులు తొడుక్కోని కూర్చున్నారా అని దొర అగ్రమావేశానికి గురవుతాడు. బైండ్లది బల్ల గుదిందంటాడేంది! ఎందుకు భూమి అడగటానికే కదా అని వాడ మ్యాతర్లు,పెద్దలు సాయమ్మకు సపోర్ట చేస్తారు. ఇలా తనకు రావాల్సిన భూమిని తాను పొందగలుగు తుంది. ఏ మత విశ్వాసాలతో అయితే దళితులను ఆధిపత్యులు లొంగదీసుకుంటున్నారో, అదే మత విశ్వాసంతో తన హక్కును తాను సాధించుకుంది సాయమ్మ. దళితులకు కులాంతర వివాహం అనేది ప్రేమించి చేసుకున్నా, పెద్దలు కుదిర్చి చేసినా ఇటు స్త్రీలైనా, పురుషులైనా ఏదో ఒక సమయంలో అంటరాని తరాన్ని, కులవివక్షతను భరించాల్సిందే.అలాగే ఈ కథలో కూడా సాయమ్మ తనకన్నా ఎక్కువ కులానికి చెందిన సెంద్రప్పను ప్రేమించి పెద్దల సమక్షంలో పెళ్ళి చేసు కుంటుంది. భర్త బతికున్నంతకాలం జీవితం సాఫీగా సాగింది. భర్త మరణించిన తర్వాత చివరి చూపు చూడటానికి, మనస్ఫూర్తిగా ఏడవటానికి కూడా అంటరాని తనం అడ్డువచ్చింది. ఒక పీడిత కులానికి చెందిన స్త్రీ ఏడిస్తే అంటూ అని, ముట్టు అని నానా ఇబ్బందులకు గురి చేస్తారు. భార్యా, పిల్లల్ని చూడనివ్వకుండా మాకులంలో పెళ్ళి చేసుకోలేదు కాబట్టి నువ్వు ఉం చునున్న దానితో సమానం అని ఆధిపత్య ధోరణితో మాట్లాడతారు. ''సాయమ్మ...నీవు ఇంట్లకొచ్చి పీనుగు మీద పడి ఏడ్వకమ్మ బయటపో మీరు మాదిగోళ్ళ బైండ్లోల్లు, మిమ్ముల ముట్టకూడది బైటపోయి ఏడ్వుపో'' (ఏనుగంత తండ్రికన్నా ఏకులబుట్టంత తల్లి నయం, పుట.31) అని నిర్దాక్షిణ్యంగా మాట్లాడుతారు. ఈ విధంగా కులాంతర వివాహాల కారణంగా దళితులు ఏదోఒక సమయంలో అంటరానితనానికి గురికావలసివస్తోంది. అలాగే ఈ కథలో అగ్రకుల ధిక్కరణ కనిపిస్తుంది. భార్యాపిల్లల్ని శవాన్ని ముట్టుకోవడానికి అంటరానితనం గుర్తుకొచ్చిందా అంటూ ప్రశ్నిస్తారు. దళితులంతా కలిసి మూకుమ్మడిగా అగ్రకులస్థులకు చేయాల్సిన పనులేవీ చెయ్యమని వారిని వెలేస్తున్నామని తెలియజేస్తారు. కుల వివక్షతను వ్యతిరేకిస్తారు. బట్టలను శవాకారంగా పేర్చి భూస్థాపితం చేయడం ద్వారా వారి నిరసనను తెలియ జేస్తారు.

ఆధిపత్యకుల స్వభావులు బాధితకులాల వాళ్ళని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగానే కాకుండా సాంస్కృతికంగా కూడా ఎలా దోచుకుంటున్నారో ఈ కథలో తెలయజేశారు. ఎలాగంటే ''ఈ ఆడ గ్రామ దేవతలు అనే వారు మన హైందవ మతంలో లేరు. ఉన్నా లక్ష్మి, పార్వతి, సరస్వతులే ఉన్నారు. ఈ 'ఊరూడమ్మ', 'మైసమ్మ', 'పోచమ్మ', 'ఈదమ్మ', 'ఎల్లమ్మ' మన్కెక్కడ? ఈ మాలమాదిగలు పనిబాట కులాలోళ్ళు ప్రాణంతో అమ్మవార్లని కొల్సుకుంటారు. వాళ్ళను అట్ల చేసుకోని య్యాలే. వద్దంటే వ్యతిరేకమైతారు. తిరగవర్తరు.వారినట్లా చేసుకోనిస్తూ మన చేతి కింద పెట్టుకోవాలె. అందుకు ఇప్పుడు అమ్మవారి పండుగల్లో ఎన్నో చేయాల్సి ఉంది. సరిగ్గా మెయింటెన్ చేయకపోతే అసలకు ఎసకొచ్చినట్లు అసలు మోసం బైయటకొస్తది.'' (ఏనుగంత తండ్రికన్నా ఏకులబుట్టంత తల్లి నయం, పుట.27) ఇలా దళితలను సాంస్కృతికంగా కూడా దోచుకొని వారి ఆధిపత్యం కింద బతికేలా చేయడమే వారి ముఖ్యోద్దేశ్యం. దళితులు ఆడ గ్రామదేవతల్ని పూజించడం అన్నది వారిలోని మాతృ స్వామిక ప్రతీకలుగా చెప్పుకోవచ్చు. ఇలా హైందవ మత

రాజకీయాలను ఈ కథ ద్వారా బట్టబయలు చేశారు రచయిత్రి.

వి.ఆర్. రాసాని రచించిన 'మాత' కథలో మాతంగిని చేయాలనే అగ్రకుల పురుషాధిపత్యానికి బలైపోయిన స్త్రీ పరిస్థితి కనిపిస్తుంది. కర్ణాటకాలో వడ్డెకులం దళిత కులానికి చెందింది. వడ్డెకులానికి చెందిన చెంచయ్య కూతురు మాతంగి. ఈమె ఆ ఊరి అగ్రకులస్థుడైన రంగనాయడి కూతురైన త్రిపురసుందరి ప్రాణ స్నేహితులు. మాతంగి జయరామున్ని ప్రేమించింది. ఇద్దరూ పెళ్ళి చేసుకోవాలనుకుంటారు, పెద్దలు ఒప్పుకోరు. రంగ నాయుడు మాతంగిని తన కూతురితో ఉన్నప్పుడు చూసి ముగ్ధుడైపోతాడు. తన కోరికను తీర్చమని అడగటంతో చెంప చెల్లుమనిపిస్తుంది. ఆ కసితో ఆ అమ్మాయిని మాతమ్మను చేయాలని పన్నాగం పన్ని రంగసానితో దేవతపూనినట్టు నాటకమాడించి మాతమ్మను చేస్తారు. ఆ రోజు రాత్రి మొదటగా ఆమె రంగనాయాడితో గడపాల్సి వస్తుంది. ఈ పథకం గురించి తెలుసుకున్న తన కూతురు మాతంగిని రాములుతో పంపించి దూరంగా పోయి సంతోషంగా బతకమని చెప్పి తన స్థానంలో త్రిపురసుందరి వెళ్తుంది. చీకట్లో తన కూనుర్ని చూసి నిశ్చేష్టుడవుతాడు. ఇలా ఈ కథలో పురుషాధి పత్యాన్ని ఎదుక్కొని తన తండ్రికి బుద్ధిచెప్పే కూతుర్ని చూడొచ్చు. ఈ రచయిత రచించిన 'అక్షింతలు' కథలో కూడా ఈ వస్తువే కనిపిస్తుంది. ఇందులో కూడా ఊర్లో కలరా సోకి మనుష్యులు, జంతువులు చనిపోతున్నాయని చెప్పి భాగ్యమ్మ, మాదన్నల కూతుర్ని మాతమ్మను చేస్తారు. ఆమెకు చిన్నప్పుడే వివాహం అయింటుంది, కానీ అది బాల్యవివాహం కనుక చెల్లదని చెప్పి ఆమెను మాతమ్మను చేయాలని అగ్రకులస్థులంతా నిర్ణయించి ఆమెను మాతమ్మను చేసిన వైనం ఈ కథలో కనిపిస్తుంది. ఒక సాంఘిక దురాచారాన్ని కొట్టివేయగలిగారు అంటే దాని వల్ల వాళ్ళకు ఉపయోగం లేదు. కానీ అంతకన్నా హీనమైన దురాచారాన్ని పెంచి పోషించాలను కుంటు న్నారంటే అందులోని ఆంతర్యాన్ని రచయిత ఈ కథలో ప్రశ్నించారు.

మధురాంతకం నరేంద్ర రచించిన "ముక్కుపుల్ల" కథలో దళిత కుటుంబాల్లో ఉండే ఒక సాంఘిక దురాచారమైన మాతమ్మను గురించి ప్రస్తావించారు. అంతేకాకుండా ఒక నిరుపేద ఉమ్మడి కుటుంబంలో సంభవించే వైరుధ్యాలను తెలియజేశారు ఒక దళితస్త్రీ తన కుటుంబం కారణంగా అనుభవించే కష్టాలను తెలపారు. మాతమ్మకు, పెళ్ళైన స్త్రీకి వీరిద్దరి జీవితాలకు మధ్య ఉండే తారతమ్యాలను తెలియజేశారు. అలాగే ఒక అగ్రవర్ణ స్త్రీ తనకు నచ్చిన ఒక ముక్కుపుల్ల తన భర్తకు, పిల్లలకు, మనవళ్ళకు కనిపిస్తే తన పరువు పోతుందేమోనని ఆ స్త్రీ పడే మానసిక వ్యధను చిత్రిం చారు. ఇలా ఈ కథలో దళితస్త్రీ దళిత ఆచారాలు, దళిత కుటుంబ కలహాలు, పితృస్వామ్య వ్యవస్థలో దళితస్త్రీ, అగ్రవర్ణస్త్రీ పడే మానసిక సంఘర్షణలను తెలియజేశారు.

యం.ఆర్. అరుణకుమారి రచించిన 'పోస్ట్ చేయని ఉత్తరం' కథలో దేవదాసి వ్యవస్థ కారణంగా కుటుంబం, ఆ కుటుంబంలోని వ్యక్తులు పడే మానసిక సంఘర్షణను చిత్రించారు రచయిత్రి. దేవదాసీ వ్యవస్థ కారనంగా స్త్రీ కోల్పోతున్న వ్యక్తిగత విషయాలను, ఆనందాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ కథలో అహల్య అనే దళిత స్త్రీని ఊరంతా కలిసి దేవదాసీని చేస్తారు. ఆమెను ప్రేమించిన వ్యక్తి అభిరాంని తన చెల్లెలుకు ఇచ్చి వివాహం చేస్తుంది. తను మాత్రం తన కుటుంబం కోసం, అగ్రకులదౌష్ట్యానికి బలైపోయిన వైనం ఈ కథలో కని పిస్తుంది. దళితులు అంటరానితనానికి, అవమానాలకు లోనై పేదరికాన్ని అనుభవిస్తున్నారు. ఆ పేదరికం కారణంగా సమాజంలో ఆధిపత్యకుల అణచివేతలకు గురౌతున్నారు. ఆ అణచివేత ఒక స్త్రీ జీవితం మీద చూపిస్తున్న ప్రభావాన్ని అహల్య మాటల్లో "ఒకసారంటూ దేవదాసి శృంఖలాలు తగిలించుకున్నాక మరో పురుషుడికి

భార్య కావడమనే విశృంకలత నాకు లేదని పంచాయితీలో తేల్చి చెప్పారు. వాళ్ళు పంచాయతీలో'' (చిత్తూరు కథ, పుట 22) అని ఒక దళిత స్త్రీని ఊరందరికి లైంగిక వస్తువుగా మార్చడానికి అగ్రకుల పురుషాధిపత్య భావజాలం ఎంత ప్రభావవంతంగా పనిచేస్తుందో రచయిత ఈ కథలో చూపించారు. ఈ సమస్యకు రచయిత పరిష్కారాన్ని కూడా చూపించారు. ఆ పరిష్కారం కూడా బాధితురాలైన అహల్య మాటల్లో ''కానీ సుధా! నాకు తెలిసి అడుగుతున్నా! ఉల్లి మొక్కకు మల్లె పూస్తుందా? ఉల్లి మొక్కకు ఇల్లాలు అనే మల్లె పూయించాలన్న ఆదర్శాన్ని అడ్డుకొనే ఛాందస వాదులను ఎదుర్కోవాలంటే ముందు వ్యవస్థే మారాలి. వ్యవస్థ మారాలంటే వ్యక్తుల్లో మార్పు రావాలి.'' వ్యక్తులు మారితే వ్యవస్థ మారుతుందని రచయిత ఈ కథ ద్వారా తెలియజేశారు. ఈ మాటల్లో బాధితులుగా మారడానికి కారణమైన అగ్రవర్ణ వ్యవస్థ మారితేకానీ దళితుల స్థితి మారదు అని తేల్చారు.

అగ్రవర్ణాధిపత్య సమాజంలో దేవుడి పేరు చెప్పి తమ కామ కోరికలను తీర్చుకోవడానికి, పుట్టిన పిల్లల బాధ్యతలను తప్పించుకోవడానికి కేవలం పురుషాధిపత్య ధోరణితోనే స్త్రీలను దేవదాసీలుగా మారుస్తున్నారు. వారి కోరికను తీర్చుకున్నా దేవదాసీలకు వచ్చే ప్రతిఫలం రోగాలు, రొష్టులు, కడుపునిండా అన్నానికి కూడా నోచుకోకపోవడం. వీరికన్నా పట్టణాల్లో బతికే సెక్స్ వర్కర్లు నయం. చేసిన పనికి ప్రతిఫలమైనా అందుకుంటారు. అగ్రవర్ణ దురహంకారానికి బలైపోయిన స్త్రీల పరిస్థితిని ఈ కథలో తెలియజేశారు.

ఈ విధంగా పై కథలన్నీ పరిశీలించాక తేలిన విషయమేమంటే మాతమ్మలుగా మారడానికి ప్రధాన కారణం అగ్రకుల పురుషాధిపత్యం, ఈ ప్రతిఫలనంగానే దళిత స్త్రీలు ఊరుమ్మడి వస్తువులుగా మారుతున్నారు. దోపిడీలకు గురౌతున్నారు. చివరికి కనీస అవసరాలకు నోచుకోకుండా ఆకలితో, అవమానాలతో వాళ్లు, వారి పిల్లలు అగ్రకులాధిపత్య విషపూరితమైన కోరలకు బలైపోతున్నారు. ఈ వ్యవస్థ నేటికీ చిత్తూరుజిల్లా చంద్రగిరి ప్రాంతాల్లో అమల్లో ఉంది అంటే ఆధిపత్య భావజాలం ఎంత పటిష్టంగా నాటుకుపోయిందో అర్థమవుతోంది. నిర్భయ, దిశ వంటి ఎన్ని చట్టాలు వచ్చినా మాతమ్మల విషయంలో ఎందుకు పని చేయటం లేదో ప్రశ్నించాల్సిన అవసరం ఈ కథా సాహిత్యం మనకందిస్తుంది.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

"Karnan" – Film Review

- B. Arthi
Research Scholar of History, Bharathidasan University, Tamil Nadu.

- Dr. Y. Srinivasa Rao
Associate Professor of History, Bharathidasan University, Tamil Nadu.

While Dhanush recently identifiable in *The Gray Man* (2022), his Hollywood first feature, and has gained popularity worldwide, it is important to remember that *Karnan* (2021), his remarkable Tamil film, was released a year earlier. The movie, which has won numerous accolades, speaks out about the difficulties that Dalits confront in the villages.

The government's lowest inclination to force individuals to receive caste-psychosis vaccines has prevented in eradicating such nasty mental sickness from the Indian subcontinent, despite the invention of constitutional-democratic form of vaccines against it. There are innumerable atrocities committed against the downtrodden Dalits. Some of them remain ingrained in their minds and hearts for all time, providing the necessary rage and emotions to fight for their justice. Additionally, many Dalit villages are having difficulty getting access to the government's basic resources. Numerous Dalit communities still lack amenities like schools, bus stops, etc. The media is less interested in exposing and discussing the atrocities that Dalits have endured.

The popular media in India, including cinema, plays a less democratic and inclusive role. It has rarely in the past allowed for Dalit narratives. Before Pa Ranjith's works took place, Tamil films with the philosophies of Ambedkar and Phule were nonexistent. It might be said that Pa Ranjith's productions and directing were responsible for the genuine emergence of Dalit storylines in Tamil film. Through his Neelam production firm, which serves as a platform for the gifted Dalit creators, Pa Ranjith has demonstrated a deep interest in investing in the stories of those who are oppressed.

Mari Selvaraj, a talented Dalit creator, began his career on the same platform as a director. His 2018 directorial debut, *Parierum Perumal*, sparked controversy and societal change in Tamil society. His second piece, *Karnan*, depicts the atrocities Dalits have endured in Indian villages. I have tried to use textual, semiotic and narrative analysis in this article to discuss about the movie *Karnan*.

In the film *Karnan*, the Kattu Peatachi, the male protagonist's teenage sister who was abandoned to die as a result of the caste system, was placed at the centre of the narrative. She waits on the outskirts of the village to witness the revolutionary acts of the oppressed to achieve justice. She later transformed into a spirit and a social memory. Due to centuries-long caste psychosis, which also safeguards their unquestionable and privileged socio-economic status, intermediate caste groups that consider themselves "superior" to Dalit villagers interpret the socially emerging oppressed masses with annoyance and make them suffer in any way possible.

In his role as Karnan, Dhanush plays a young man who indulges in full-fledged entertainments but ends up saving his village's residents and

stirring up injustices. He felt a strong emotional connection to the young people in our nation who are being persecuted for various reasons. His character had an emotional connection to the young people in our country who were being repressed by every means.

It is a powerful narrative with Mari Selvaraj's usual symbolism. In the film *Pariyerum Perumal*, he used the 'blue' color symbolically to politicize and raise discussion and debates on the questions of reservation, essentiality of education and the minds of the intermediate castes on the inter-caste marriage. Now in *Karnan*, he portrayed the Dalits as justice seekers even at the cost of their life. He necessitates the assertion of Dalits but also did not ignore informing the audience about consequences of such assertion which may be more painful, torturous and disastrous. Yet, for him, time has arrived for assertion and freedom.

At this moment, the youth from the marginalized sections of the society who are living with comfort have forgotten one thing, there were many like the young girl (*Kaattupeatchee*) on the road who were left to die or the elder of the Dalit colony who were subjected to torture and eventually succumbed to police brutality and sacrificed valuable lives. They were the victims and rebels born out of our unequal society.

For the minimal freedom that the marginalized sections are enjoying today, there were billions of "*Kaattupeatchees"*, who have lost their blood, life, body, tears, youth, food, desire, love, lust, friendship, family, hometown, and country. And they are staring at you, longing for justice to come through you. On the outskirts of your village, in the village well, in the coconut grove, in the banana grove, in the cotton field, in the peanut garden, in the river, in the mud, in the fields, on the street, on the tracks, even in the middle of the house - they are all staring at you with the blood stains, with the amputated arms, legs and head, and by losing dignity and life. They look down on you, with the hope that you will somehow "fight" for denied justice through your enlightened knowledge, hand-held power, head-turning progress, uncompromising determination, fearless valor, laughter that does not lose self-respect, and ultimately through your victory. They stand besides you; hoping that you will find a way out for their pain.

In *Pariyerum Perumal*, he showed the Dalit youth who endured all the oppressions but would expect for the attitudinal change from the oppressors, but now he has shown that Dalit youth would not wait but fight to seek justice. As of my understanding "*It is enough to be remained silent, let's get provoked and fight for the rights and self-respect*," is the ultimate message of the story.

From the scenes :

Mari Selvaraj's extreme courage for exposing the realistic story is extremely admiring. The film is set in the south of Tamil Nadu before 1997, when the vigorous conflicts were taken place between the Hindu intermediate caste groups and the outcastes (Dalits).

The film pronounces that, the bus stop is a government-recognized right for the every people through which one can be brought to the outside world and shine. But it is a stom-

ach-turning act to prevent only Dalits from accessing it. Karnan is a young man who is outraged to see the government's indifference and government employee's strategies to prevent Dalits accessing the resources.

Symbolism of restrained donkey and its release has been paralleled with Karnan's assertion towards the fight for his village's rights. In the beginning, the head less statue connotes the destruction of Buddhism by the Bhramanism and the Dalit people venerating it spotlight the cultural history of the same. And the headless figure on the wall reminded of the contemporary Dalit leader Immanuvel Sekar, who worked towards uplifting the Dalits have been brutally killed by the goons of Muthuramalinga Thevar for not standing up while he enters one common meeting.

The government, through its own policy, should act to provide equal resources to its subjects, but it has never been fulfilled in our country especially if it is for the Dalits and the minority groups. Such repression by the state turns the Dalit aspirant's destiny. Here, Karnan who wants to be a military servant faces usual hurdles created by the caste psychos. Eventually, qualifies for the post. But his village's situation became a blockage to his aspiration again.

The crude mindset and behaviors of the caste patrons have been spotlighted in the scene, wherein the police officer gets annoyed after knowing the Dalit village headman who has had a name from the character of Mahabharatam. And that becomes the immediate reason for humiliating and charging the village people. The scene portrayed that; even having the names from the epics would irritate and make the Caste Hindus uncomfortable.

Another side of the coin – Mari's mythical women :

The female characters in Ranjith's films tend to be very brave, arrogant, and usually the plot will be set around a woman. For example, in his films, he keeps long and informative verses that are spoken by women. Moreover, women are even portrayed as rebels who go down and fight. In short, his heroines are politically savvy. Instead of portraying women as powerful like his counterpart Pa Ranjith, Mari Selvaraj took a different direction that is portraying women as the weaker sex. It is similar to other patriarchal films that portray female characters as mythical ideals.

Both of his films are born out of patriarchal ideas and designed exclusively for men as like other Tamil films. The heroine of his debut film *Pariyerum Perumal*, has been portrayed as a beautiful childish woman who knows nothing about society and politics. She is portrayed as one who does not understand the caste atrocities that have been done over to her friend (the male protagonist) until the very end. In this age, where even small children think intelligently, won't a woman understand the torture that happens to her friend? I would have been happy if she had realized the injustices that happens to her friend and had a verse in which she says that "this community will definitely change one day."

Instead, Mari gave such verses to her father in the climax and ended the film by showing her as an immature woman who is unaware of the happenings in the society. Throughout the film *Pariyerum Perumal*, the male protagonist calls many women as 'angels' – kind of mythical women, and at the end of the film

the camera is zooming a jasmine flower (the heroine) who stuck between the two different tea cups, that is, the milk mixed tea and dark black tea (her father and Pariyen, respectively), discloses the notion that being an angel (one who knows nothing) is enough for a women.

Similarly in *Karnan*, his elder sister warns by beating him after knowing that he is having relationship with a girl, but she keeps quiet without fighting when her village is in danger. Those who visited the rural villages would know that, women, especially rural Dalit women, would go down and fight aggressively during the quarrels.

Here too, a man only comes forward to sacrifice his life to save his hometown. And another man, who comes as a typical Tamil hero who could fight single-handedly and save the whole village. But, history says that there were many women who have sacrificed their lives to safeguard their town and people. Thus, such heroic portrayal of *Karnan* didn't touch the realistic lens in the context of gender.

Emotions - reserved for women :

Majority of the films portrays women as very sacred and emotional. Motherhood is projected as the ultimate pride available to women who are more willing to achieve it than anything else in their life. Dialogues like "*A woman's life is complete only when she has attained marital status and motherhood*" are all come out of *Manu*'s psychology. In the bus breaking scene, a little boy gets angry and throws a stone on the bus for not stopping at the Dalit village and fights to save his pregnant mother, which is based on the idea that women as a pettiest being and men are meant to protect them in times of chaos. In the scene, being a pregnant woman, she is calm and waiting for men to come and protect her. Here, the scene may have been set as if the woman have had broken an arm or leg, but portraying as a pregnant women could enhance the emotion of the narrative. Even the character of the *'Kaattupeatchi'*, a girl who dies in the middle of the road at the very beginning scene, has been used for emotional touches.

Women are connected with emotions, not as rebellious is also a *Manu* informed psychology. As like what *Manusmiriti* says that, "In childhood a girl should be under her father's control, in youth under her husband's, and when her husband is dead, under her sons" (9.2 & 9.3). *Manu* Psychology lives in almost every cinema, and *Karnan* is not an exception.

Let's imagine. How Ranjith would have directed the same scene? Undoubtedly he would have turned the camera towards the pregnant woman who would have broken the bus instead of the small boy. Here is where Mari's gender stereotyping should be noted.

Women in the film are portrayed as sinful humans. Firstly, *Kaattupeatchi* died; then the Karnan's elder sister who remains unmarried and become the reason for the family's sorrow; pregnant women; girl who stops her higher studies because of the sexual molestation that have happened to her and the heroine who knows nothing than loving the hero. It can be seen that all the majestic characters in the film have been reserved for the male. Most of the problems are centered on women and men are fighting to save them – which reflects the sexist society as it is rather than challenging the norms revolutionarily.

Since, women are being marginalized in our society; the cinema as a mass entertainer and influencer, should at least take a role to convey its audience that how women should be treated. On the contrary, it is not wise and useless to take films by literally presenting of how they are being oppressed in this society. It is expecting that, Mari has to adopt *Marx-Ambedkar-Periyar-Phule's* ideas of liberation within his films.

Arthi Baskaran is currently a Ph. D Research Scholar of History, Bharathidasan University, Tiruchirappalli, Tamil Nadu, India. Her research concentrates on Tamil Cinema, Women, Caste, Color and Religion, and so on. She has earned two years of research fund from Indian Council for Historical Research (ICHR) as JRF (2018-2020). Reach her at arthibaskaran11@gmil.com

Dr. Y. Srinivasa Rao is currently working as an Associate Professor of History, Bharathidasan University, Tiruchirappalli, Tamil Nadu, India. His research concentrates on Indian & Tamil Cinema, Gender, Subaltern Studies, Science and Technology, and so on. Reach him at hisrisri@gmail.com

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(3), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Culture and Psychology : A Perspective on Perspectival Discourse

- ***Sivannarayana Bandela***, Research Scholar, Centre for Folk Culture Studies, University of Hyderabad.

Abstract :

Culture is a way of life which regulates social and individual conduct. It consists of traditional values and codes communicated and shared in a society. It comprises mentifacts and artifacts regarding thought processes, patterns of ideas, speech acts and cultural objects produced and consumed from one generation to another. This paper attempted to study culture and Psychology, outlining the discourse and critical concerns for cultural psychology's continued development and maturing as a field.

Keywords : Culture, Psychology, Mentifacts, Artifacts, Discourse, Human Behaviour, and Thought.

Introduction :

The concept 'culture' denotes the transmission of social values, codes of conduct, traditional belief system, rules of social organization, patterns of economic behavior and arrangement of political power from one generation to the other in a given society. It also includes modes of thought, production processes and speech behavior that is inherited by a cultural group through the years. Human being as a social animal learns and transmits knowledge to succeeding generations. As a member of a society, the human being acquires an identity through cultural practices. The dos and don'ts that a person to follow is regulated by cultural practices. They are expressed through art, religion, language and philosophy. All the social habits and customs are related these expressions.

The concept of culture has two dimensions; one is found in the form of 'artefact' i.e., physical construct which is also known as material culture and other is 'mentifact' i.e., mental construct associated with verbal culture including ideas and knowledge connected with the world at large. The artefacts include all things which are associated with goods and their production processes, distributary systems and consumption patterns. The mentifacts are associated with all types of knowledge manifested both in terms of verbal and non-verbal expressive traditions. Material culture may change as the culture advances in a more rapid manner than the non-material culture, which may include beliefs and practices associated with man's relationship with man and nature. Hence, the non-material culture takes a longer time to change.

Culture: A Conceptual Frame :

The Latin root for culture comes from '*cult*' or '*cultus'* which means tilling or cultivating[1]. The idea is basically coming from the agrarian practice of converting a non-cultivable land for cropping. However, this idea is transported to the human activity of all kinds in the process of progression to civilization. All Social Sciences promoted this idea and in general accepted to the notion of man's adaptation to nature in the process of bettering the livelihood. In this due course, man as a social animal acquire all beliefs, practices, manners, customs and the knowledge systems. What is interesting to note is that these acquired traits are passed through the generations through language and other sym-

bolic actions. E.B. Tylor, an English Anthropologist came up with a definition similar to this idea in 1871.

The concept of culture is very difficult to define or to cognate. Many scholars from Literature, Sociology, Anthropology and Political Science define the term culture in different eras. Firstly, Matthew Arnold[2]said that, "culture referred to special intellectual or artistic endeavors or products"which is equivalent notion to the present-day term"high culture" which is antithetical to "popular culture" (or "folkways"). Secondly, Edward Tylor defined cultureasthat "complex whole which includes knowledge, belief, art, morals, law, custom, and any other capabilities and habits acquired by man as a member of society". Thirdly, Franz Boas highlighted on the distinctiveness of every culture. Moreover, they lay off the European biased views on culture which are found in both Arnold and Tylor. According to Boas, "one should never differentiate high from low culture, and one ought to not differentially valorize cultures as savage or civilized".

Johan Huizinga[3], a historian and one of the pioneers in historiography of modern cultural history, viewed that the word 'culture' is originated from the German language. From thence onwards it was adopted by the western European[4] languages. The same connotation is also accepted in the countries of Spain, Italy, and America. In French and English it is still debated in spite of well-defined and traditional meanings associated with the word culture. However, it is not interchangeable with the concept of civilization in these two language traditions. French and English are not relaying on the German nomenclature or the German phraseology connected with culture because of abundant development in their scientific vocabulary.

Disciplinary approaches to the Culture :

Not only the scholars those who are professionals in their field of research defining about culture, but also discipline like Psychology has given their own definitions.

Discourse, Interdependences: Psychology and Culture :

In psychology, most of the researchers have noticed culture both in universal (etic) and specific (emic) ways by applying psychosomatic codes[5]. Generally, the "Cross-Cultural Psychologists" studied from etic perspective whereas, the "Cultural Psychologists" looked from emic point of view. According to the school of "Cross-Cultural Psychology", "culture is learned by groups' behavioural norms, values, beliefs and symbols"[6]. They thought that cultural bonds explain relationships and differences through psychological process[7]. Various methods such as qualitative (i.e., interviews), quantitative (i.e., survey) and computational methods are used in their studies.

Most of the "Cultural Psychologists" also adopted the same methods. Theyused ethnographic and experimental approaches to examine connection between culture and cognition with a focus to observe how socio-cultural practices inûuence mental processes?"[8] Culture deals with functional aspect of psychological processof members or individuals, covertly or overtly, to understand function of cultural systems[9]. Surface Theory, also known as 'situationalism', argues that "social context creates potent forces for producing or constraining behavior"[10]. Culture operates on circum-

stantial forces and manifests as cultural values/ beliefs by which members of a cultural group cognate their own actions. Culture overtakes "life apart from situations that gives rise to them and can endure well beyond demise of those situations[11]". Cultural group's values and beliefs cannot be unswervinglymeasured and evaluated. In fact, values and beliefs of a group are judged based on their own actions. Researchers of this school of thought resort to actions as a parameterto measuresocial value. Relative strength of values and beliefs are recognized by following such methods.

Only for particular values and beliefs connected with behaviours can be measured through traditional surveys of measurement. Constructing multiple scenarios, individuals are asked to select one among them and by which values and beliefs are measured. This method was followed in India by a group of scholars headed by Sinha and in Canada by the group led by Kwantes[12]. For instance, if an individual have two job offers i.e., one with less salary in his/her home town where the family leaves and the other which is far away from the home town with a higher salary. This is observed by the option which is given by the individual in relation to values. If the individual chooses home town though with less salary, it is considered that the individual values more for his/her family rather than status and salary.

The method applied in Surface Theory can be useful for inferring the cultural values and behaviours. However, culture is multifaceted and multi layered and therefore the inferences drawn through this method may not give accurate results. Much of the research in industrial and organization psychology resulted in organizational theory by focusing on specific aspects in culture. Basically it is a reductionist approaches which as both positive and negative implications. Organizing the data related to culture on the lines of categorical labels to evaluate the behaviour of the cultural groups having similar backgrounds may help in understanding some facets of culture. However, this method may not give holistic picture of culture and its impact on human behaviour. The connection between values and behaviour is not directly correlated but depends on circumstantial actions. As a matter of fact 'values' developed as parameter are not good factors for prediction of behaviors. Nevertheless, the creation of categorical labels may not lead to measure properly cultural factors and their impact on human behavior[13].

Yet another method known as "Social Axioms Survey" is advanced to measure cultural behavior taking individuals who experience is concomitant to larger social behavior in a given specific context[14]. This method explains cultures effect on behavior specific to value system. Though 'Social Axioms' are created at individual level, they reflect in general cultural behaviour at large.

Conclusion :

